
www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 10 పుటలు : 68+8 (కేలండర్ 33-40)

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ పుష్య శుద్ధ చవితి
15-21 జనవరి 2024
వెల : ₹25/-




రామలల్లా
ప్రాణప్రతిష్ఠ
ప్రత్యేక సంచిక

ప్రత్యేక కేలండర్

## జగదానందకారకా..!

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


nEDFi
NEDFI PAVES THE WAY FOR ENTREPRENEURSHIP GROWTH IN NORTHEAST INDIA
Providing credit to Industries
Capacity Building and Market Linkages
Advisory and Consultancy Services
Shri P.V.S.L.N. Murty
Chairman & Managing Director
For Investment Opportunities In The North East, Please Contact Us.
North Eastern Development Finance Corporation Limited
नॉर्थ ईस्टर्न डेवलपमेंट फायनेंस कॉर्पोरेशन लिमिटेड
www.nedfi.com
0361 2222200



ఐదు శతాబ్దాల అపురూప స్వప్నం
అయోధ్యపురిలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం
అందుకే ఉప్పొంగిపోతోంది
'కేశవరెడ్డి' విద్యాప్రపంచం!



సర్వ శుభ దాయకం శ్రీరామ రూపం... సకల పాప హరణం శ్రీరామ నామం
ఆదర్శ భరితం శ్రీరామ చరితం... జన్మ సాఫల్యం శ్రీరామ స్మరణం

ఐదు శతాబ్దాల కల నేటికి సాకారం అవుతూ అయోధ్యపురిలో ఆదర్శమూర్తి శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా యావత్ భారతావనిలో సంబరం అంబరాన్ని అంటుతున్న ఈ శుభ తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా వున్న హిందూ బంధువులందరికి

హృదయపూర్వక శుభాకాంక్షలు

యన్.కేశవ రెడ్డి
వ్యవస్థాపక అధ్యక్షులు

Estd. 1993

# కేశవరెడ్డి విద్యాసంస్థలు

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ

వ్యక్తిత్వ నిర్మాణం నిరంతరం సంస్కృతి, సంప్రదాయాలతో మమేకం
విషయ పరిజ్ఞానం నిత్యం సాంకేతికత, నాణ్యతలతో నవీనం !

కేశవరెడ్డి లో తప్ప ఇంకెక్కడా కనిపించని అపురూప విద్యాదృశ్యం !!



వందల ఎకరాలలో సువిశాల స్కూల్ క్యాంపస్‌లు | అత్యున్నత విద్యాప్రమాణాలు | కంప్లీట్ ఆల్‌రౌండ్ డెవలప్మెంట్ | పటిష్టమైన IIT, మెడిసిన్ ఫౌండేషన్ | ప్రీప్రైమరీ, ప్రైమరీ చిన్నారుల కోసం 'టెండర్ స్టెప్స్' | SSC లో టాప్ 10 స్టేట్ ర్యాంకులతో 'హ్యాట్రిక్' | స్టేట్ బెస్ట్ రెసిడెన్షియల్ సిస్టం

## తెలుగు రాష్ట్రాలలో 30 అద్భుతమైన స్కూల్ క్యాంపస్‌లు

ఆంధ్రప్రదేశ్ : కర్నూలు : వెంకటరమణ కాలని - 9100032842, 9000978699, సంకల్‌బాగ్ - 9618605123, చిత్తారి స్ట్రీట్ - 9849590406, మేడమ్ స్ట్రీట్ - 9100032810, ఓల్డ్ కృష్ణానగర్ - 9652709444, న్యూ కృష్ణానగర్ - 9652709666, శ్రీ లక్ష్మీనగర్ - 9100032806.
నంద్యాల : బాలాజీ కాంప్లెక్స్ - 9959234449, టెక్కె - 7893790606, పాణ్యం - 9000202999.
అనంతపురం : మారుతినగర్ - 7702999049, సాయినగర్ - 9989850099, వడియం పేట - 9618573444.
తిరుపతి : మామండూరు - 7893070222, యం.ఆర్.పల్లి - 9963840999, జయనగర్ - 9618619345, చంద్రగిరి - 7893977723.
చిత్తూరు : న్యూ బాలాజీ కాలనీ - 9100032807, మురుగాని పల్లి - 9100032808, అన్నమయ్య : మదనపల్లి - 7893079444.
కడప : చెమ్ముమియా పేట - 9100766688. ప్రొద్దుటూరు : వై.యం.ఆర్. కాలనీ - 9618514234, రాజమండ్రి : ధవళేశ్వరం - 7893098883.
శ్రీకాకుళం : ఎచ్చెర్ల - 9618994345, అరసవల్లి - 7893092111, అంపోలు - 9701344952.
తెలంగాణ : హైదరాబాద్ : బాచుపల్లి - 9100032844, మహబూబ్‌నగర్ : అప్పనపల్లి - 9618605345.
వికారాబాద్ : మన్నెగూడ - 7893074111, సంగారెడ్డి : కంది - 9100032843.

అడ్మిషన్ల వివరాలకు - 91003 30121, 91000 65505
www.keshavareddy.edu.in

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | |
|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ |
| సబ్ ఎడిటర్ | **9959991304** |

**డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ**

అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా యావన్మంది హిందూ బంధువులకు హృదయపూర్వక శుభాకాంక్షలు... పెద్దలు ఇచ్చిన సూచనలు 22వ తేదీన పాటిద్దాం.. వివరాలు పే..55



గమనిక : ఇది అయోధ్య ప్రత్యేక సంచికగా వెలువడుతున్నందున వారం వారం ఇచ్చే శీర్షికలను అందించలేకపోతున్నాం..

పురాతన ప్రపంచ నాగరికతలకే ఊయల భారతీయ నాగరికత. ఆధునికకాలంలో ఈ నాగరికత చూపిన అద్భుతమే అయోధ్య మందిర నిర్మాణం. ఒక మహా పోరాటం తరువాత నిర్మించుకున్న భవ్యమందిరంలో చిన్నారి రాముడు జనవరి 22, 2024న తిరిగి ప్రవేశిస్తున్నాడు. హిందువుల హృదయాలలో ఒక గొప్ప స్పృహకు ప్రాణప్రతిష్ఠ కూడా జరిగింది. విశ్వవ్యాప్తంగా ఈ శుభ ఘడియలను నాగరికతతో అనుసంధానించి చూడడం, సనాతన ధర్మ పునరుజ్జీవనోద్యమంగా మన్నించడం వింత కాబోదు. భారతీయ ఆధ్యాత్మికత, జాతీయవాద దృష్టుల సంగమంతో సాధించిన అసాధారణ విజయం కాబట్టే అంత గౌరవం. అతిశయోక్తి కాదు, భారతీయుల భావైక్యత కాలగర్భంలో కలసిపోయిందన్న నమ్మకం ఇప్పుడు మందిరం పునాదుల కిందకు చేరింది. ఆ మందిరం, వేయేళ్లయినా చెక్కుచెదరని రీతిలో కట్టారు. వైవిధ్యం కారణంగా కనిపించే రాజకీయ వైరుధ్యాలు, ఇకపై జాతీయతకు తలొగ్గి ఉండేటట్టు, ఈ మట్టిని గౌరవించేటట్టు నిరంతర నిఘా పెట్టుకోవలసిన బాధ్యత హిందువుల మీద పెరిగింది. చరిత్ర పాఠాలు నేర్పిన మన జాతి తమదైన అస్తిత్వాన్ని మరొకసారి కోల్పోవడానికి సిద్ధంగా లేదన్న విషయాన్ని క్షుద్ర రాజకీయాలకి రామమందిరం స్ఫూర్తిగా నిరంతరం గుర్తు చేయడమూ అవసరమే.

అయోధ్య పరిణామాలను అవలోకిస్తే భారతజాతి కోల్పోయినదేమిటో గ్రహిస్తున్నదన్న వాస్తవం ఎవరికైనా అవగతం కావాలి. అందులో వినిపించేది చారిత్రక తప్పిదాల పట్ల ఆక్రోశమే. దీనికి నేపథ్యం ఒక జాతి ఏం కోల్పోకూడదో చెప్పే మర్యాదా పురుషోత్తముడు రామయ్య గాథ. మనదైన కళ, శాస్త్ర పరిజ్ఞానం, ధార్మికదృష్టి, అన్నింటికీ మించి మన వాస్తవ చరిత్ర అన్నీ వదులుకోవలసి వచ్చింది. విషయపరంగా అవి తక్కువవేమీ కావు. విషపుటాలోచనలతో తక్కువ చేశారన్నది చరిత్ర. ఒక జాతి తనను గొప్పగా చిత్రించుకోవాలంటే మరొక జాతిని తక్కువ చేసి చూపించే నీచత్వం ఒక

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ పుష్య శుద్ధ చవితి**

## లోపలి పేజీలలో...





జగదానందకారకా...! 6లో




అది హిందూ సమాజంలో వచ్చిన కదలిక
కమలానంద భారతితో ముఖాముఖీ 30లో

‘అయోధ్య ధర్మప్రచార కేంద్రంగా విలసిల్లాలి’
కంచిస్వామితో ముఖాముఖీ 18లో



కరసేవకులకో స్మారకం కట్టాలి!
విద్యారణ్యస్వామితో ముఖాముఖీ 52లో





అయోధ్య రథికుడు 26లో



కరసేవాకాండ 56లో

# జాగృతి

## సంపాదకీయం

నిజం. ఈ నేపథ్యంలోనే మూలాల కోసం అన్వేషించ డమంటే చిన్నతనమో, నేరమో ఎప్పటికీ కాకూడదు. విదేశీ పాలన, విదేశీబుద్ధితో స్వదేశీయుల పాలన కారణంగా ప్రాప్తించిన బానిసత్వం నుంచి బయటపడాలను కోవడం ముమ్మాటికీ హర్షణీయం. అయోధ్య మందిర ఉద్యమం, నిర్మాణం ఆ పని చేయగలిగాయనే ఎక్కువ మంది ప్రగాఢంగా నమ్ముతున్నారు.

'అయోధ్య' పుణ్యమా అని ఆత్మ విస్మృతి నుంచి బయటపడుతున్న హిందువు దృష్టికోణంలో ఇక్కడి మేధావులు తప్ప ఎవరూ విధ్వంసాన్ని వెతకడం లేదు.

## ప్రాణప్రతిష్ఠ

ఈ మేధావులు బాబ్రీ శిథిలాలను లోకానికి చూపించే యత్నం చేస్తుంటే, లోకం మాత్రం భారతదేశ చరిత్ర నిండా కనిపిస్తున్న ముప్పయ్ నుంచి నలభయ్ వేల హిందూ దేవాలయాల శిథిలాలను విస్తుపోయి చూస్తోంది. నానాటికీ మసీదుల కింద బయటపడుతున్న ఆలయాల జాడలను కోర్టులూ గుర్తిస్తున్నాయి. అయినా హిందువులు సంయమనంతోనే ఉన్నారు. ఉంటారు కూడా. ఎందుకంటే హిందువుల బాధ్యత ఇప్పుడు మరింత పెరిగింది. సాధించిన దానిని చూసి గర్విస్తూనే ఆత్మగౌరవాన్ని అహరహం నిలుపుకునే బృహత్కార్యం ఇక ఎప్పటికీ వారి భుజాల మీద నుంచి గుర్తు చేస్తూనే ఉంటుంది. దేశ సమైక్యతే ఎప్పటికీ వారి మతం, మంత్రం.

అయోధ్య మందిరంతో హిందువుల ఆత్మ గౌరవ నినాదాన్ని ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షర లిఖితం చేసిన, దాని శక్తిని చాటిన సాధుసంతులు, ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ, బీజేపీ, కోట్లాది రామభక్తులు, హిందూ సంఘాలు, ఇతర మతాల వారు అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు చెప్పుకుందాం. కోర్టులకు ప్రణమిల్లుదాం. అంతకంటే ముఖ్యంగా భారతగడ్డ మీద రాముడి వంటి మహోన్నత పురుషుడిని ప్రతిష్ఠించిన వాల్మీకి మహర్షికి శిరసు వంచి



రామాలాలీ.. దశరథ గచ్ఛామి లాలీ...

మనం, భవిష్యత్తు భారతీయుల తరపున కూడా నమశ్శతములు సమర్పించుకుందాం. అయోధ్య ప్రాణప్రతిష్ఠ, శివాజీ 350వ పట్టాభిషేక దినోత్సవం ఒకే ఏడాది రావడం పండుగలో పండుగ. ★

15 జనవరి 2024, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



బాధ్యత, దాతృత్వమే ఆయన మూర్తిమత్వం

64లో

అయోధ్య శ్రీరామచంద్రుడిదే

అలనాటి సుప్రీం తీర్పు



68లో



అయోధ్య.. అశోక్ సింఘాల్

73లో


శిల్పసుందరం... శీల బంధురం - 06

ఆధునిక భారతంలో అయోధ్యాకాండ - 08

మహేతిహాసం - 22

రామాయణం– రాష్ట్రీయ దృక్పథం - 24

సుప్రీం ఎదుట ఆధారాలు - 33

ఆసేతు హిమాచలం రామకథా గానం - 46

రామటంకాలు - 48

నాకు తెలిసిన సత్యం, నేను చెప్పిన సత్యం - 50

'రాముడిని తొలగిస్తే జనం సహించరు' - 66

రామరాజ్యం అంటే..! - 70

'శిల్ప సుందరం.. శీల బంధురం'... అయోధ్యలో నిర్మించ తలపెట్టిన రామమందిరం గురించి అవధాన సరస్వతి డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మ అన్న మాటలివి. భూమిపూజ సందర్భంగా ఒక టీవీ చానల్‌లో ఆయన ఎన్నో గొప్ప గొప్ప ఉపమానాలతో అద్భుత భాషణం చేశారు. అయోధ్య రామాలయం అంటే ఇటుకలు, స్తంభాల మిశ్రమం కాదు. అది ఆత్మ గౌరవ వ్యక్తీకరణ. ఆ మందిర ప్రాథమిక నమూనా రెండు దశాబ్దాల క్రితమే రూపొందింది. శతాబ్దాల పోరాటం, దీక్ష, త్యాగాల ఫలితంగా నిర్మించుకున్న రామాలయం ఎలా ఉండాలి? ఎంతటి ఆధ్యాత్మిక అనుభూతి పొందాలి? ఎలాంటి జాతీయతా ధారలలో తడిసి ముద్ద కావాలి? అంతటి భవ్యమందిరం ఆకృతి ఎలా ఉండాలి? ఇటు సంప్రదాయం, అటు సంఘర్షణల సమాహారమది. అది రాములవారి సన్నిధానం. రాముడంటేనే శీలం. రామో విగ్రహవాన్ ధర్మః అని కదా! మూర్తీభవించిన ధర్మమే రామయ్య. అంటే భారతజాతి ఔన్నత్యానికి ఆయన ప్రతీక. 'రామో దీపయతి' అంటారు. అంటే దీపింపచేసేవాడు రాముడు. ఆయన రాజ్యం అంటే శాసనంతో కాదు, హృదయంలో ఆసనం సాధించడం ద్వారా పాలించేది.



స్థపతి సోంపుర

అయోధ్య గర్భాలయం



# శిల్ప సుందరం... శీల బంధురం

సరయూ తీరాన ఉన్న అయోధ్యాపురి ప్రాశస్త్యం గురించి ఎవరు ఎంతని వర్ణించగలరు? సప్త మోక్ష క్షేత్రాలలో ఒకటి అయోధ్య. త్రిమూర్తులు తపస్సు చేయడానికి ఇష్టపడే స్థలమే అయోధ్య అని ప్రతీతి. దేవతలు నివసించేది అని కూడా చెబుతారు. ఇవి వేద భాగమైన అరుణంలో ప్రస్తావించి ఉన్నాయి. అథర్వం అయితే దేవతలే నిర్మించిన నగరమని ఘోషిస్తున్నది. అంతటి స్థల మహాత్మ్యం కలిగిన చోట, అంతటి పురాణ పురుషుడి మందిరానికి ఆకృతి ఇచ్చినవారు గుజరాత్‌లోని అహమ్మదాబాద్‌కు చెందిన సోంపురా కుటుంబీకులు. పదిహేను తరాల నుంచి ఆ కుటుంబీకులు ఈ పవిత్ర వ్యాపకంలో ఉన్నారు. అయోధ్య ఆలయం చంద్రకాంత్ బి సోంపురా పర్యవేక్షణలో జరిగింది. ఈ వంశీకులు ఇంతవరకు 200 గుడులు నిర్మించారు. చంద్రకాంత్ ఒక్కరే 131 ఆలయాలకు ఆకృతిని ఇచ్చారు.

అయోధ్య రామమందిరం నాగర శిల్ప శైలిలో నిర్మిస్తున్నారు. భారత్‌లో ఆలయ నిర్మాణానికి అనుసరించే మూడు విధాలైన నిర్మాణ శైలులలో ఇదొకటి. మిగిలినవి ద్రావిడ, బసార్. నాగర, ద్రావిడ

శైలులలో దేనికదే భిన్నమైనవి. ఈ రెండింటి శైలుల కలయిక బసార్‌లో కనిపిస్తుంది. నాగర శైలిలో ఆలయాల నిర్మాణం ప్రధానంగా ఉత్తర భారతంలోనే ఉంది. దీని ప్రకారం గర్భాలయాన్ని అష్టభుజి ఆకృతిలో నిర్మిస్తారు. సోమనాథ్ ఆలయం ఈ శైలిలోనే నిర్మించారు. అయోధ్య ఆలయం మూడు అంతస్తులతో నిర్మించారు. పొడవు 360 అడుగులు, వెడల్పు 235 అడుగులు, ఎత్తు 161 అడుగులు. ఐదు గోపురాలు ఉన్నాయి. మొదటి అంతస్తులో 160, రెండో అంతస్తులో 132, మూడో అంతస్తులో 74 స్తంభాలు ఉంటాయి. పది ఎకరాల స్థలంలో ఈ భవ్య మందిరం నిర్మించారు. ఇసుక, ఇనుము ఉపయోగించలేదు. వేయేళ్ల పాటు పటిష్టంగా ఉండే విధంగా గుడి కట్టారు.

విశ్వహిందూ పరిషత్ ఉద్యమం మహోధృతంగా ఉన్న కాలంలోనే, అంటే 1989లోనే ఒక నమూనాను సోంపురా కుటుంబీకులు రూపొందించారు. పరిషత్ ప్రముఖుడు అశోక్ సింఘాల్‌కు బిర్లా కుటుంబీకులు సోంపురా కుటుంబాన్ని పరిచయం చేశారు. కొన్ని తరాల నుంచి బిర్లాలు కట్టే ఆలయాలకు వీరే నమూనాలు గీస్తున్నారు.

సోంపురా కుటుంబీకుల వాస్తు పరిజ్ఞానం అంచనాకు అందనిది. గుజరాత్ సోమనాథ్ ఆలయానికి ఆకృతిని ఇచ్చినవారు వారే. అనేక ముస్లిం దాడుల తరువాత నామమాత్రంగా మిగిలిన ఆ ఆలయాన్ని తొలి హోంమంత్రి సర్దార్ పటేల్ పునర్ నిర్మించే కార్యక్రమం చేపట్టారు. అంటే ఆ దివ్య ధామం కూడా భారతీయ ఆత్మకు గర్వకారణమే. అక్షరధామ్ కూడా వారి మస్తిష్కం నుంచి రూపుదిద్దుకున్నదే. లండన్‌లోని స్వామి నారాయణ్ ఆలయం, అమెరికాలోని హిందూ దేవాలయాలకు రూపకల్పన చేసిన వారు వీరే. అయోధ్య ఆలయం రూపకల్పనను ఆ కుటుంబంలో చిన్నవారైన నిఖిల్, ఆశిష్ చేపట్టారు. తండ్రి చంద్రకాంత్ (77) పర్యవేక్షణలో వీరిద్దరు పనిచేస్తున్నారు.

**– జాగృతి డెస్క్**



- **మందిర ప్రధాన ఆలయాన్ని రాజస్థాన్, భరత్‌పూర్ జిల్లాలోని బన్సీపహాడ్‌పూర్ నుంచి తీసుకువచ్చిన గులాబీ రంగు రాయి, తెల్లరాతితో నిర్మిస్తున్నారు. మందిరంలో 17,000 గ్రానైట్ రాళ్లు, తెల్ల మక్రానా, రంగు పాలరాతితో తాపడం చేస్తున్నారు.**
- **గ్రానైట్ రాళ్లు తమిళనాడు, తెలంగాణ నుంచి తెప్పించగా, రంగు పాలరాతిని మధ్యప్రదేశ్‌లోని మాండ్లా నుంచి తెప్పించారు.**
- **మందిర ద్వారాలను మహారాష్ట్రలోని బాలర్షా, అల్లపల్లి అడవుల నుంచి తెచ్చిన టేకు చెక్కతో తయారు చేస్తున్నారు. వీటితో 44 ద్వారాలను తయారు చేస్తుండగా, ఇందులో బంగారు తాపడంతో 14 ఉంటాయి.**
- **సుమారు 4000 కు పైగా కార్మికులు, 400 శిల్పకళాకారులు రాత్రనక పగలనక పని చేస్తుండగా, లక్షలాదిమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మందిర నిర్మాణంలో పాలు పంచుకుంటున్నారు.**



**తనయులతో దశరథుడు**

- కేవలం భారతీయులే నిర్మించుకుంటున్న మందిరమిది. నిర్మాణ ఏజెన్సీలు కూడా భారతీయ ఏజెన్సీలే.
- రోజుకు 2 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకోవచ్చు.
- ఉత్తమమైన నిర్మాణ నమూనాను ఎంపిక చేసేందుకు దేశవ్యాప్తంగా 550 ఆలయాలను అధ్యయనం చేశారు.
- ఆలయం ఆవరణలో ఏకకాలంలో 1500 మంది భక్తులు ఉండవచ్చు.
- ఆలయం చుట్టూ భక్తులు ప్రదక్షణం చేసే సమయంలో రామాయణాన్ని పూర్తిగా అర్థం చేసుకునేందుకు వాల్మీకి రామాయణం నుంచి 100 ఘట్టాలను గోడలపై చెక్కారు. ఇదే 'రామ కథాదర్శన్'.
- ఆలయానికి వెళ్లే రహదారి 'ధర్మమార్గ్'పై సూర్యుడి ఇతివృత్తంతో సూర్యస్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 30 అడుగుల ఎత్తు ఉండే ఈ స్తంభాలపై అలంకారంగా ఒక గోళాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వెలిగించినప్పుడు అది సూర్యుడిని పోలి ఉంటుంది. ★

# ఆధునిక భారతంలో అయో

ఇక ఏ చరిత్రకారుడు ఈ విజయాన్ని నిరాకరించలేడు. చీకటికోణంలోకి విసిరివేయలేడు. ఇది సత్యం! విదేశీయుల మీద పోరాడి గెలిచిన భారతీయ యోధుల చరిత్ర, హిందూ పాలకులు అందించిన సుభిక్ష పాలన చరిత్ర, శాస్త్రవేత్తల ఆవిష్కరణలు ఏవీ భారత దేశ చరిత్రలో సరైన స్థానం దక్కించుకోలేకపోతున్నాయి. అక్కడ కూడా హిందువులది పోరాటమే. చరిత్రలో తమదైన స్థానం కోసం చేస్తున్న ఆ పోరాటంలోనూ ఇప్పుడు హిందువులు గెలిచారు. అయోధ్యలో విజయం సాధించి తొలిసారి విస్పష్టంగా విజయగాథను చరిత్రలో నమోదు చేసుకున్నారు. అదే అయోధ్య రామమందిర నిర్మాణ చరిత్ర. మొగల్ వంశ స్థాపకుడు జహరుద్దీన్ మహమ్మద్ బాబర్ దగ్గర సేనాపతి మీర్ బకి అయోధ్య రామాలయాన్ని కూల్చి మసీదు నిర్మించిన ఘటన (1528) నుంచి, హిందూ సంఘాలు, సాధుసంతులు, కరసేవకులు, విశ్వహిందూ పరిషత్, బజ్రంగ్‌దళ్ చేసిన పోరాటం, దీనికి పరాకాష్టగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా భూమిపూజ (2020), ఆపై పూర్తయిన ఆలయంలో విగ్రహాల ప్రాణప్రతిష్ఠ (2024) వరకు ప్రస్థానాన్ని, పరిణామాలను చూడాలి. అంత సుదీర్ఘ పోరాటమిది. ప్రపంచ చరిత్రలోనే అరుదు.

'అయోధ్యలో మహ్మదీయుల ఆగడం: 89 మంది అరెస్టు' (జాగృతి, 11.6.1954, పే.12), అనే వార్త బహుశా మనకు ఆ అంశం మీద అందిన తొలి వార్త కావచ్చు. అది: 'అయోధ్యలో శ్రీరామ జన్మభూమి విషయంలో గత కొన్ని సంవత్సరాల నుంచి తగాదా జరుగుతున్నది. దీనిపై కేసు కూడా కోర్టులో నడుస్తున్నది. స్థానిక మహమ్మదీయులు ఈలోగా దౌర్జన్యానికి తలపెట్టి దేవమందిరాన్ని స్వాధీనం చేసుకోవడానికి ఎగబడ్డారు. జిల్లా కలెక్టరు 144 సెక్షను ప్రకటించినా వ్యతిరేకించినందువల్ల 89మందిని ఇంతవరకు నిర్బంధించారు. అయినా వాళ్లింకా తమ దౌర్జన్య పద్ధతిని మానుకోలేదని వార్త.' అయోధ్య విషయంలో ముస్లింల దృక్పథం ఆది నుంచి ఒకే విధంగా ఉందని ఈ వార్త సాక్ష్యం చెబుతుంది. అది అయోధ్య కోసం జరిగిన పోరులోని ఒక శకలం మాత్రమే. 16వ శతాబ్దం నాటి ఆలయం కూల్చివేత దుర్ఘటన, 1885 నాటి ఫైజాబాద్ కోర్టులో హిందువుల ఓటమి (19 శతాబ్దం), 1980 దశకంలో విశ్వహిందూ పరిషత్ ఉద్యమం అయోధ్య చరిత్రలో కొన్ని మైలురాళ్లు మాత్రమే. అలా అని ఆ మధ్యకాలమంతా హిందూ సమాజం అవమానాన్ని దిగమింగుతూ మౌనంగా ఉండిపోయిందని చెప్పడం తొందరపాటు. చరిత్ర పట్ల ద్రోహం కూడా. అది వెలుగు చూడవలసిన చరిత్ర మాత్రమే.

హిందూదేశ చరిత్ర లేదా ప్రత్యేకంగా హిందువుల ఆధ్యాత్మిక పోరాటాల వాస్తవ చరిత్ర అంటూ ఎవరు రాసినా అయోధ్య చరిత్రను విస్మరించడం సాధ్యం



# ధ్యాకాండ

కాదు. స్వతంత్ర భారతదేశ చరిత్ర మీద అయోధ్య పరిణామాల ప్రభావం నిరుపమానమైనది. సాంస్కృతిక, సామాజిక, రాజకీయ రంగాల కోణం నుంచి చూస్తే ఆ ఉద్యమానికి ముందు నాటి భారతదేశం, తరువాతి భారతదేశం అన్న విభజన సుస్పష్టం. ఆ మహోద్యమం హిందువులకు మెజారిటీలమన్న స్పృహను ప్రసాదించింది. జాతిని ఆత్మవిస్మృతి నుంచి తట్టిలేపింది. శతాబ్దాల తరువాత ధార్మికపంథాలో హిందువుల మధ్య ఐక్యత దోహదం చేసింది. 16వ శతాబ్దంలో ఆరంభమైన ఆ పోరు 21వ శతాబ్దంలో తుది అంకానికి చేరుకుంది. అందుకే జనవరి 22, 2024 తేదీ భారతదేశ నాగరికతా చరిత్రలో ఉజ్జ్వలమైన రోజు.

### 1. 84 స్తంభాల భవ్య మందిరం

అయోధ్య రాముడి జన్మస్థలమని హిందువుల విశ్వాసం. ఆ ప్రశస్తి, ఆక్రమణకు గురైన తరువాత అలుపెరుగని ఆ పోరాటం వెనుక ఉన్నది ఆ విశ్వాసమే. కాబట్టి అయోధ్య వైశిష్ట్యాన్ని పురాణాల కోణం నుంచి కూడా చూడాలి. రాముడు అంటే సూర్యుడు. సీత అంటే భూమి. ఇదొక ప్రతీకాత్మక చింతన. అక్కడి రామమందిరం ఎంత పురాతనమో ఎవరికీ తెలియదు. చారిత్రక ఆధారాలను అనుసరించి క్రీస్తుపూర్వం మొదటి శతాబ్దంలో ఉజ్జయనీని పాలించిన విక్రమార్క మహారాజు 84 మూల స్తంభాలతో భవ్య మందిరాన్ని నిర్మించాడని ప్రతీతి. మరొక ఐతిహ్యం ప్రకారం గంధర్వసేనునికి ఇద్దరు కుమారులు– భర్తృహరి, విక్రమార్కుడు. భర్తృహరి గోరఖ్‌నాథ్ శిష్యుడై, సన్యసించాడు. విక్రమార్కుడు పట్టాభిషిక్తుడయ్యాడు. ఇతడే ఒకనాడు అయోధ్యలో ఆఖేట్ వనంలో జమ్‌ధరాగాట్ దగ్గర ఒక ఆమ్రవృక్షం కింద నిద్రిస్తుండగా రామదర్శనమైందని కథ. ఫలితంగా అక్కడ విక్రమాదిత్యుడు రామమందిరాన్ని పునర్నిర్మించాడు. అంటే అంతకు ముందే ఆలయం అక్కడ ఉంది. ఆ పాత దేవాలయాన్ని రాముని కుమారుడు కుశుడు, ఆయన తరువాతికాలంలో బృహద్బలుడు నిర్మించినట్టు ఆధారాలు ఉన్నాయి. క్రీస్తుశకం 600 ప్రాంతంలో అయోధ్యనే సాకేతపురం అని పిలిచేవారు. గుప్తుల కాలంలో ఇది కొద్దికాలం రాజధాని. తరువాత రాజధాని కనౌజ్‌కు తరలడంతో సాకేత్‌కు ప్రాధాన్యం తగ్గింది. మళ్లీ ఘడవాలా వంశీకుల కాలంలో అయోధ్యకు వైభవం వచ్చింది.


### 2. విదేశీయులతో పోరాటం

1526లో మొదటి పానిపట్టు యుద్ధంలో లోడీ వంశీకుడు ఇబ్రహీం లోడీని మధ్య ఆసియా నుంచి వచ్చిన బాబర్ ఓడించి దేశంలో మొగలాయి పాలనకు పునాది వేశాడు. 1528లో ఇతడి సేనాని మీర్ బకీ అయోధ్య ఆలయాన్ని కూల్చి మసీదుగా మార్చాడని చరిత్ర. ఇదొక్క ఆలయమే కాదు, మొగల్ పాదుషాలు, వారికి ముందు పాలించిన బానిస వంశ సుల్తాన్లు (1206–1526) నుంచి అనేక హిందూ ఆలయాలకు ఇదే గతి పట్టించారు. బాబర్ ఆత్మ చరిత్ర బాబర్ నామా, 173వ పేజీలో ఇది స్పష్టంగా ఉంది. "హజరత్ ఇ కుల్ అబ్బాస్ మూసా అషిఖాన్ ఖిలందర్ సాహిబ్ గారి అనుమతితో నేను (రామ)జన్మభూమిని ధ్వంసం చేశాను. ఆ ధ్వంసిత స్థలంలో అదేచోట మసీదును నిర్మింపచేశాను" అని. అటు తర్వాత ఏ హిందువు అయోధ్యలో అడుగుపెట్టరాదనే నిబంధన కూడా విధించారు. ఔరంగజేబ్ పాలనలో తిరిగి ఆ స్థలాన్ని హిందువులు ఆక్రమించారు. కాని క్రీ.శ. 1624లో ఔరంగజేబ్ సైన్యాలు దాన్ని మరల ఆక్రమించాయి.' ఔరంగజేబ్ మునిమనుమరాలు ఒకామె 'సహీఫా ఇ చిహిల్ నిసాహి బహదూర్ షాహి' అనే పుస్తకంలో రాసిన ఒక అంశం ముఖ్యమైనది. విగ్రహారాధకుల మందిరాలను ధ్వంసం చేసి మధుర, బెనారస్, అయోధ్య తదితర ప్రాంతాలలో మసీదులు నిర్మించినట్టు 18వ శతాబ్దానికి చెందిన ఈ పుస్తకం చెప్పింది..

కొన్ని గాథల ప్రకారం రామజన్మభూమి విముక్తి కోసం బాబర్ కాలంలోనే సాధుసంతుల నేతృత్వంలో హిందూ సమాజం మొగలులతో నాలుగుసార్లు పోరాడింది. హుమాయూన్ కాలంలో పదిసార్లు, అక్బర్ కాలంలో ఇరవైసార్లు పోరాడింది. జహంగీర్, షాజహాన్ పాలనా కాలాలలోనూ విముక్తి పోరాటాలు జరిగాయి. ఔరంగజేబు కాలంలోనైతే ముప్పయ్ సార్లకు పైగా అయోధ్య కోసం హిందువులు పోరాడారు. లక్నో, అవధ్ నవాబుల ఏలుబడిలోను హిందూ సమాజం పోరుబాటను వదిలి పెట్టలేదు (సుప్రీంకోర్టుకు మందిర్ మద్దతుదారులు సమర్పించిన ఆధారాల గురించి ఇదే సంచికలో ఉన్న మీనాక్షి జైన్ వ్యాసంలో చదవండి).

### ఆంగ్లేయులతో యుద్ధం

1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో చివరి మొగల్ చక్రవర్తి బహదూర్




తమ్ముళ్లతో బాలరాముడు

షా జఫర్‌ను విప్లవకారులు నాయకునిగా ప్రకటించిన తరువాత, హిందువులు, ముస్లింలు కలసి పోరాడిన ఫలితంగా ఒక సయోధ్య ఏర్పడింది. అమీర్ అలీ అనే విప్లవకారుడి చొరవతో అయోధ్యను బాబా రామచరణ్ దాస్‌కి అప్పగించారు. కానీ ఆ సంగ్రామం విఫలమైంది. సెప్టెంబర్ 20, 1857న ఈస్టిండియా కంపెనీ సేనలు ఢిల్లీ ఎర్రకోటలోకి ప్రవేశించాయి. అయోధ్యను అప్పగించిన, స్వీకరించిన విప్లవకారులు అమీర్ అలీ, బాబా రామచరణ్‌లను మార్చి 18, 1858న ఈస్టిండియా కంపెనీ సైన్యం జన్మభూమికి సమీపంలోనే చింతచెట్టుకు ఉరితీసింది. అలా అయోధ్య కట్టడం ముస్లింల నుంచి ఆంగ్లేయుల చేతికి వచ్చింది. తర్వాత హిందువులు బాబ్రీ కట్టడం వద్దకు ప్రవేశించకుండా కటకటాలు నిర్మించారు. అప్పటివరకు కట్టడం లోపల హిందువులు పూజలు చేసుకునేవారు. కానీ హిందూ–ముస్లింల మధ్య వైరుధ్యాలే ఆంగ్లేయుల ఆశయం. బాబ్రీ (మొదట బాబరీ అన్నారు) మసీదు ప్రాంతానికి పక్కనే దేవాలయ నిర్మాణానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతూ మహంత్ రఘుబీర్‌దాస్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని

1885లో ఫైజాబాద్ న్యాయస్థానం కొట్టివేసింది. 1934లో బ్రిటిష్ ఇండియాలో హిందువులు జన్మభూమి విముక్తి కోసం ఒక ప్రయత్నంగా వేలాది మంది అక్కడికి వచ్చారు. ప్రభుత్వం అటకాయించింది. అయినప్పటికి శ్రీరామజన్మభూమి వేదికను హిందూ సమాజం తమ స్వాధీనంలో ఉంచుకోగలిగింది.

### 3. స్వతంత్ర భారతదేశంలో..

1947లో విదేశీ పాలన నుంచి భారత్ విముక్తమయింది. స్వతంత్ర భారతంలో అయినా విదేశీ దురాక్రమణదారుల చేతుల్లో ధ్వంసమైన ఆలయాల పునర్నిర్మాణం జరుగుతుందని హిందువులు ఆశించారు. అయితే చీదరింపులే ఎదురయ్యాయి. అయినా బానిసత్వానికి చిహ్నంగా ఉన్న శిథిలం సోమనాథ్ మందిర స్థానంలో భవ్య మందిరాన్ని నిర్మించాలని గుజరాత్ ప్రజలు సంకల్పించారు. తొలి ప్రధాని నెహ్రూ సెక్యులరిజం పేరుతో వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ అండగా నిలిచారు. సోమ్‌నాథ్ మాదిరిగానే అయోధ్యలో రామమందిరం నిర్మించాలని గోరఖ్‌నాథ్ మఠాధిపతి దిగ్విజయ్‌నాథ్ నేతృత్వంలో హిందువులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. స్వతంత్ర భారతంలో అయోధ్య ఉద్యమంలో మొదటి నుంచి కీలక పాత్ర పోషించినది గోరఖ్‌నాథ్ పీఠమే.



శిలలతో రామచంద్రదాస్ పరమహంస

దిగ్విజయ్‌నాథ్ ఉద్యమిస్తున్న కాలంలోనే, డిసెంబర్ 22, 1949న ఆలయంలో బాలరాముని విగ్రహం వెలిసిందని అంటారు. కానీ దిగంబర్ అఖాడా మహంత్ రామచంద్రదాస్ పరమహంస ఆదేశాలతోనే దిగ్విజయ్‌నాథ్, కొంతమంది బైరాగులు బాబ్రీ కట్టడంలోకి ప్రవేశించి రామ్‌లల్లా (బాలుడైన రాముడు) విగ్రహం పెట్టారని కొందరు ఆనాడు ఆరోపించారు. ఆ డిసెంబర్ 23న కేసు నమోదయింది. దాదాపు ఐదు నుంచి ఆరువేల మంది సాధువులు కీర్తనలు పాడుకుంటూ వచ్చి పూజలు చేశారని పోలీసులు రికార్డు చేశారు. అప్పటి నుంచి అక్కడ అర్చనలు సాగుతున్నాయని ఈ రికార్డులు చెబుతున్నాయి. హైకోర్టు ఇంజంక్షన్ ఆర్డర్‌ను అమలుపరచడంలో ఆనాటి యూపీ ప్రభుత్వం విఫలమైంది. నెహ్రూ ప్రభుత్వం కూడా రామ్‌లల్లా విగ్రహం తొలగించాలని అప్పట్లో స్థానిక ఐసీఎస్ అధికారి కె.కె.కె.నాయర్‌పై వత్తిడి తీసుకువచ్చింది. విగ్రహాలు తొలగిస్తే మతపరమైన అల్లర్లకు దారితీసే ప్రమాదం ఉందని నాయర్ నిరాకరించాడు. భద్రత పేరుతో హిందువులు ప్రవేశించకుండా తాళాలు వేసిన సమయం అదే. మళ్లీ బయట నుంచే అర్చనలు చేసుకోవాలని ఆంక్షలు పెట్టారు. ప్రభుత్వం నియమించిన పూజారిని మాత్రం లోపలికి అనుమతించారు. అయోధ్య-ఫైజాబాద్‌కు చెందిన కొంతమంది ముస్లింలు ఆ నిత్యపూజలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మళ్లీ కోర్టుకు వెళ్లారు. జనవరి 16,1950న కోర్టు తాత్కాలిక ఇంజంక్షన్ ఆర్డర్ ఇచ్చింది. విగ్రహాలను యూపీ ప్రభుత్వం, జిల్లా అధికారులు తొలగించేందుకు వీలులేదని శాసించింది. ముస్లింలు మళ్లీ సివిల్ జడ్జి కోర్టులో దావా వేశారు. కానీ హిందువుల పక్షాన్నే తీర్పు వచ్చింది. దాంతో ముస్లింలు హైకోర్టుకు వెళ్లారు. ఇరుపక్షాల వాదాలు, ఆధారాలు పరిశీలించిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఇంటెరిం ఇంజంక్షన్‌ను ధృవపరిచింది. అంతేకాదు జన్మభూమికి సంబంధించిన దావా మొత్తాన్ని శీఘ్రంగా పరిష్కరించాలని కింది కోర్టుకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. వివాదాస్పద స్థలాన్ని తమకు అప్పగించాలని నిరోహి అఖాడా 1959లో కోర్టును ఆశ్రయించింది. 1961లో వివాదం కొత్త మలుపు తీసుకుంది. డిసెంబర్ 18, 1961న ఉత్తరప్రదేశ్ సున్నీ వక్ఫ్‌బోర్డు ఫైజాబాద్ సివిల్ కోర్టులో శ్రీరామ జన్మభూమి-బాబరి కట్టడాన్ని మసీదుగా ప్రకటించాలని, మొత్తం స్థలాన్ని తమకు అప్పగించాలని మళ్లీ దావా వేసింది. నిజానికి వివాదం ఎన్నటికీ కోర్టులలోనే నలిగిపోవాలన్నది ముస్లింల వ్యూహం. దీనికి నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంతపాడాయి.

నెహ్రూ సర్కార్ ఆదేశాలతో అయోధ్య రామమందిరానికి పడిన తాళాలు, ఆయన మనుమడు రాజీవ్‌గాంధీ హయాంలో గాని తీయలేదు. మధ్యలో ఇందిర హయాంలోనే 1984లో ఆధునిక అయోధ్య ఉద్యమ ఘంటికలు మొదలైనాయి. తరువాతి పరిణామాలన్నీ ఇటీవలి తరం హిందువులు సాగించిన ఆఖరి పోరాటం ఫలితాలే.

### 4 ఆఖరి పోరాటానికి ఆరంభం

1984లో యాభయ్‌వేల మంది పాదచారులై ఊరేగింపుగా దాదాపు నూట యాభయ్ మైళ్లు నడిచారు. గుడిని కూల్చి కట్టిన బాబరి మసీదు ఎదురుగా మహాసభ జరిగింది. మహాసభలో పాల్గొన్న 50,000 హిందువులు సరయూ నదిలో స్నానం చేసి దేవాలయ విముక్తికి ప్రతిజ్ఞ చేశారు. అయోధ్య ఉద్యమాన్ని మొదటి నుంచి కొందరు ముస్లింలు వ్యతిరేకిస్తూనే ఉన్నారు.

శతాబ్దాల తరబడి వివాదం కోర్టులలోనే ఉండిపోవడం, అందుకోసం వరుస కేసులు వేస్తూ ముస్లింలు అడ్డుపడడం హిందూ సమాజ సహనాన్ని పరీక్షించింది. ఈ ధోరణికి వ్యతిరేకంగా ఉద్యమించాలని హిందూ ధర్మాచార్యులు 1984లో ఆదేశించారు. వారి నిర్ణయం మేరకు విశ్వహిందూ పరిషత్ సరికొత్త ఉద్యమ కార్యాచరణకు సిద్ధమైంది. 1984 ఏప్రిల్ 7,8, తేదీలలో న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో హిందూ ధర్మసంసద్ నిర్వహించారు. అయోధ్య రామజన్మ భూమిని, కాశీ విశ్వనాథ మందిరాన్ని, మధుర శ్రీకృష్ణజన్మభూమిని అప్పగించాలని తీర్మానం చేశారు. గోరఖ్‌నాథ్ పీఠం మహంత్ అవైద్యనాథ్ అధ్యక్షులుగా శ్రీరామ జన్మభూమి ముక్తి యజ్ఞ సమితిని ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 25, 1984న బిహార్ లోని సీతామర్హి నుంచి శ్రీరామజానకి రథయాత్ర నిర్వహించి ఆయన ప్రజలను జాగృతం చేసే పనిని మొదలు పెట్టారు. ఆంజనేయస్వామి పేరుతో యువజన సంఘాన్ని ఏర్పాటు చేయాలని ధర్మసంసద్ నిర్ణయించింది. బజరంగ్ దళ్ ఏర్పాటుతో లక్షల సంఖ్యలో యువకులు ఈ సంఘటన యజ్ఞంలో చేరడం మొదలు పెట్టారు.

1985 అక్టోబర్ 31, నవంబర్ 1న రెండు రోజులు ఉడిపిలో పూజ్య పెజావర్ స్వామీజీ అధ్యక్షతన హిందూ ధర్మసంసద్ సమ్మేళనం జరిగింది. మార్చి 8, 1986 శివరాత్రికి శ్రీరామ జన్మభూమిని హిందూ సమాజానికి దత్తం చేయకపోతే దేశమంతటా సత్యాగ్రహం చేయాలని తీర్మానించారు. రామ జన్మభూమిని స్వాధీనం చేయకపోతే ఆత్మాహుతి చేసుకుంటానని అయోధ్య లోని దిగంబర్ అఖాడాకు చెందిన మహంత్ శ్రీరామచంద్రదాస్ (1950 నుంచి ఫైజాబాద్ సివిల్ కోర్టులో న్యాయపోరాటం చేసినవారు) అప్పుడే ప్రకటించారు. అప్పటికి ఆయన వయసు 75 సంవత్సరాలు.

ఈ పరిణామాలతో అయోధ్య జాతీయ ప్రాముఖ్యం కలిగిన అంశంగా మారింది. నాటి యూపీ ముఖ్యమంత్రి వీర బహదూర్ సింగ్ అక్కడికి వెళ్లాడు. ఆయన్ను కలిసిన విశ్వహిందూ పరిషత్ పెద్దలు జన్మభూమి ద్వారానికి అక్రమంగా తాళం వేశారని ఇది చట్టవిరుద్ధమని సింగ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం



**Yogi Adityanath**

CHIEF MINISTER
UTTAR PRADESH

CHIEF MINISTER
UTTAR PRADESH

Lok Bhawan,
Lucknow - 226001

Date : 08 JAN 2024

## Message

I am happy to know that Telugu weekly magazine Jagriti is publishing its special issue on the occasion of consecration of Bhagwan Shri Ram Lala at the grand Shri Ram Janmbhoomi Temple, Ayodhya on 22nd January, 2024.

Bhagwan Shri Ram is the inspiration, ideal and the root of faith and belief for countless devotees around the world. His divine personality motivates all for a meaningful life. The virtues and qualities of Bhagwan Shri Ram serve as a beacon of hope and guidance for the humanity.

It is commendable that on the historic occasion of the consecration ceremony Jagriti magazine is publishing its special issue. I hope that this publication would be successful in achieving its objectives.

My best wishes for the entire endeavour.

( Yogi Adityanath )

Tel : 0522-2289017 / 2289010 / 2289167 Fax - 0522-2239234 E-mail - cmup@nic.in

తెలిసిన న్యాయవాది అశోక్ చంద్రపాండే శ్రీరామజన్మభూమి కట్టడం తాళాలు తెరిపించాలని కోరుతూ ఫిబ్రవరి 1,1986న ఫైజాబాద్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 1949లో తాళాలు ఎవరు వేశారు? వేయాలని ఎవరు ఆదేశించారు? వంటి విషయాలకు సంబంధించి యూపీ ప్రభుత్వం వద్ద ఎలాంటి రికార్డులు లేవని తెలియడంతో జిల్లా సెషన్స్ జడ్జి కె.ఎం.పాండే వెంటనే తాళాలు తెరవాలని ఆదేశించారు. అయితే జిల్లా పోలీసులు తాళాలు తెరిచేందుకు ముందుకు రాలేదు. శ్రీరామజన్మభూమి ట్రస్ట్ సభ్యులు సత్యాగ్రహానికి దిగుతామని హెచ్చరించడంతో చివరకు తాళాలు తెరిచారు.

చాలా సంక్లిష్ట పరిస్థితుల మధ్య, ఇంకా చెప్పాలంటే చాలా అనివార్యతల నడుమ ఫిబ్రవరి 1, 1986న అయోధ్య రామయ్యను దర్శించుకునే అవకాశం హిందువులకు వచ్చింది.

ఇంతవరకు పరిణామాలను గమనిస్తే ముస్లింలలో పేరుకుపోయిన ఒక విచిత్ర ధోరణి, మధ్యయుగాల నాటి మానసికస్థితి వర్తమాన సామాజిక పరిస్థితులలో ఒడుదుడుకులకు కారణమని అర్థమవుతుంది. బాబ్రీ వివాదంలోని



సాగతీతకు ఇదే మూలం. నిజానికి మధ్య యుగాల మనస్తత్వం కలిగిన ముస్లింల సిద్ధాంతం మాత్రమే కాదు, బుజ్జగింపు ధోరణితో ఉన్న పార్టీల కోరిక కూడా ఇదే. సమస్యను సాగతీయడం. ఆ సమయంలో కేంద్రంలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఉంది. షాబానో కేసులో సుప్రీం తీర్పును నీరుగార్చే విధంగా రాజీవ్‌గాంధీ పూర్తిగా ముస్లింలకు వంతపాడారనే ప్రచారం జరగడంతో ఆయన ప్రభుత్వమే తెరవెనుక ఉండి అయోధ్య తాళాలు తెరిపించిందనే వారూ లేకపోలేదు! తాళాలు తెరిపించారనే వార్తలతో కొంతమంది ముస్లింలను రెచ్చగొట్టారు. కశ్మీర్‌లో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి. 1986 డిసెంబర్‌లో ముస్లిం ఎంపీలందరూ ఏకమయ్యారు. జనవరి 26,1987 రిపబ్లిక్ దేను బహిష్కరిస్తామంటూ హెచ్చరికలు చేశారు. వీరికి కుహనా రాజకీయ పార్టీలు తోడయ్యాయి.

కానీ తాళాలు తెరవడంతో హిందూ సమాజంలో ఉత్సాహం ఉప్పొంగింది. ఫిబ్రవరి 1,1986న అయోధ్యలో సమావేశమైన హిందూ ధర్మాచార్యులు, సాధుసంతులు శ్రీరామజన్మభూమి దేవాలయంతో పాటు, పరిసర ప్రాంతాలను పునరుద్ధరించి అభివృద్ధి చేసేందుకు శ్రీరామజన్మభూమి ట్రస్టును ఏర్పాటు చేశారు. సమాజంలో శాంతిని కాపాడు కుంటూనే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళతామని విశ్వహిందూ పరిషత్ నేత అశోక్‌సింఘాల్ ప్రకటించారు.

## 5 కరసేవ

నవంబర్ 9,1989న అయోధ్యలో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన– శిలాన్యాసం– జరిగింది. కరసేవ అని పిలవకపోయినా రామభక్తులు అయోధ్యకు వెల్లువెత్తున తొలి ఘటన ఇది. రాజీవ్ ప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరించింది. అంతలోనే బోఫోర్స్ వ్యవహారం దేశాన్ని కుదిపివేసింది. దానికి తోడు 1989 డిసెంబర్‌లో తొమ్మిదో లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. కేంద్రంలో వీపీ సింగ్ నేతృత్వంలో నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చింది. దీనికి బీజేపీ బయట నుంచి మద్దతు ఇచ్చింది.

శిలాన్యాసం జరిగిన కొద్దిరోజులకే రామభక్తులతో 1990 ఫిబ్రవరిలో కరసేవ నిర్వహించాలని వీహెచ్‌పీ పెద్దలు భావించారు. కానీ వీపీ సింగ్ ప్రభుత్వం సమస్య పరిష్కారానికి నాలుగు నెలల సమయం అడగటంతో కరసేవ నిర్ణయాన్ని వాయిదా వేశారు. ఈ వ్యవధిలో వీపీ సింగ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదు. చర్చలకు రాబోమని బాబ్రీ యాక్షన్ కమిటీ తెగేసి చెప్పడంతో మళ్లీ సమస్య మొదటికి వచ్చింది.

వీపీ సింగ్ ప్రభుత్వం కోరిన, లేదా విశ్వహిందూ పరిషత్ విధించిన నాలుగు నెలల గడువు ముగింపునకు వచ్చింది. 1990 జూన్ 23–24 తేదీల్లో హరిద్వార్‌లో సమావేశమైన సాధుసంతులు తాజా రాజకీయ పరిస్థితులను కూలంకషంగా చర్చించి అక్టోబర్ 30, 1990 వ తేదీన కరసేవ ప్రారంభించాలని ఆదేశించారు. కరసేవ అంటే మందిర నిర్మాణమే లక్ష్యంగా పనిచేయడం! ఉద్యమంలో భాగంగా 1990 సెప్టెంబర్‌లో నిర్వహించిన శ్రీరామజ్యోతి కార్యక్రమం... అటక్ నుంచి కటక్ వరకు, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని సమైక్యం చేసింది. సెప్టెంబర్ 18, 1990న అయోధ్యలో తమ ప్రయాణాలను ఆరంభించిన శ్రీరామజ్యోతులు సరిగ్గా నెల తర్వాత అక్టోబర్ 18వ తేదీ దీపావళి పర్వదినాన లక్షలాది గ్రామాల్లోని కోట్లాది మంది హిందూ గృహాలకు చేరాయి. ప్రతి గ్రామం నుంచి కరసేవ కోసం ప్రతినిధులు కదిలారు.

## అడ్వాణీ రథయాత్ర

అయోధ్య ఉద్యమాన్ని పెను తుపానుగా మార్చిన ఘనత ఈ రథయాత్రదే. 1986లో ఊపందుకుని, 1989 నాటి రామశిల కార్యక్రమంతో వేడెక్కిన అయోధ్య ఉద్యమం నుంచి బీజేపీ దూరంగా ఉండలేని పరిస్థితిని కల్పించాయి. 1989 జూన్‌లో పాలంపూర్ (హిమాచల్‌ప్రదేశ్)లో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం రామజన్మభూమి ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించింది. అక్టోబర్ 30న విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన కరసేవకు తమ వంతుగా ప్రజలను సమాయత్తం చేయడానికి అడ్వాణీ రథయాత్రకు సంకల్పించారు. అక్టోబర్ 23న బిహార్‌లోనే సమస్తిపూర్ వద్ద రథయాత్రను ఆపి, అడ్వాణీని అరెస్టు చేసి దుమ్కాలోని నీటి పారుదల శాఖ అతిథిగృహంలో నిర్బంధించారు. ఇది వీపీ సింగ్ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు ఇస్తున్న కమ్యూనిస్టుల సలహా. మరుక్షణమే వీపీ సింగ్ ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఉపసంహరించుకుంది. ప్రభుత్వం పడిపోయింది. వీపీసింగ్ తరువాత చంద్రశేఖర్ ప్రధాని అయ్యారు. వీరంతా అయోధ్య ఉద్యమ తీవ్రతను, హిందువుల పట్టుదలను, బీజేపీ నిబద్ధతను తక్కువ అంచనా వేశారు (పూర్తి వివరాల కోసం ఇదే సంచికలో అయోధ్య రథికుడు వ్యాసం చదవండి).

## అక్టోబర్ 30, 1990

అడ్వాణీ రథయాత్రను ఆపినా, అక్టోబర్ 30 నాటి కరసేవ ఆగలేదు. కానీ దీనిని నిరోధించడానికి 24వ తేదీ నుంచి యూపీలోని వేలాదిమంది ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల అరెస్టులు మొదలైనాయి. 24వ తేదీన దాదాపు లక్షన్నర మందిని యూపీ ప్రభుత్వం అరెస్టు చేసి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన జైళ్లకు తరలించింది. 29వ తేదీనాటికి (దేశంలో) అరెస్టైనవారి సంఖ్య

ఏడున్నర లక్షలు. ఆజ్, స్వతంత్ర భారత్, దైనిక్ జాగరణ్ మొదలైన వార్తాపత్రికలు ప్రజలకు చేరకుండా పోలీసులే అడ్డుకునేవారు. చాలామంది విలేకర్లను సైతం జైళ్లలో పెట్టింది ప్రభుత్వం! యూపీలోని రెండువేల పాఠశాలలు, కళాశాలలు, సత్రాలు అన్నీ తాత్కాలిక కారాగారాలుగా మారాయి. వేలాది మందితో వస్తున్న జోతిష్యపీఠం శంకరాచార్యులను పావపావ్ వద్ద అక్టోబర్ 24వ తేదీన పోలీసులు నిర్బంధించారు. ఈ అరెస్టు మొదట పోలీసులకు అలవిగాని పని అయింది. దాంతో యూపీ పోలీసులు లాఠీచార్జీ చేశారు. మహిళలు సహా అనేకమంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల పాలయ్యారు.

అక్టోబర్ 27 తేదీ నాటికి ఢిల్లీ, హరియాణా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్‌ల నుంచి వెల్లువలా కరసేవకులు యూపీలోకి ప్రవేశించారు. ఆ రోజున విశ్వహిందూ పరిషత్ అగ్రనాయకులు అందర్నీ రాష్ట్రంలో అరెస్టు చేసింది యూపీ ప్రభుత్వం. ఘజియాబాద్ నుంచి వేలాది మంది కరసేవకులతో వస్తున్న బీజేపీ నేత మదన్‌లాల్ ఖురానాను అరెస్టు చేసింది. అదే రోజున బిహార్ నుంచి పార్లమెంట్ సభ్యుడు సుశీల్ మోదీ (తరువాత బిహార్ ఉప ముఖ్యమంత్రి), బీజేపీ యువనేత అశ్వనీకుమార్ నాయకత్వంలో అయోధ్యకు బయలుదేరిన 15వేల మంది కరసేవకులపై బిహార్ పోలీసులు దమనకాండకు పాల్పడ్డారు. అక్టోబర్ 28వ తేదీన మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్ వద్ద బీజేపీ నేత రాజమాత విజయరాజె సింధియాను అరెస్టు చేశారు. ఆమె నేతృత్వంలో 50 వేల మంది కరసేవకులు బయలుదేరి యూపీలో ప్రవేశించారు. బీజేపీ అగ్రనేత అటల్ బిహార్ వాజ్‌పేయి, కేదార్‌నాథ్ సహానీలు విమానంలో లక్నోకు చేరుకోగానే వారిని పోలీసులు అరెస్టు చేశారు. దక్షిణ భారతం నుంచి వచ్చిన కరసేవకులకు బీజేపీ నేత నరేంద్ర నాయకత్వం వహించారు. ఆయన నాయకత్వంలో దాదాపు 50 వేలమందికిపైగా కరసేవకులు యూపీలో ప్రవేశం చారు. అక్టోబర్ 29న 2 వేల మంది కరసేవకులు కర్ఫ్యూను ధిక్కరించి అయోధ్యలో ప్రవేశించేసరికి ములాయం ప్రభుత్వం ఉలిక్కిపడింది. ఇది కరసేవకుల మొదటి విజయం! ఉద్యమనేత, విశ్వహిందూ పరిషత్ నాయకుడు అశోక్ సింఘాల్ పోలీసులు, గూఢచారుల కళ్లుగప్పి అయోధ్యలో ప్రవేశించినట్లు వర్తమానం అందడంతో అంతా మళ్లీ ఉలిక్కిపడ్డారు.

అక్టోబర్ 30 ఉదయం 9.44 నుంచి 11.44 మధ్య కరసేవకు ముహూర్తంగా నిర్ణయించారు. కరసేవకులు, భద్రతాదళాల మధ్య మొదటి పోరాటం ఆ తెల్లవారు జామున 3 గంటల వేళ సరయూ వంతెన వద్ద ప్రారంభమైంది. గోండా జిల్లా నుంచి వేల సంఖ్యలో కరసేవకులు ఆ వంతెన వద్దకు రాసాగారు. ఆరు గంటలు అయ్యేసరికి 30 వేల మందికి పైగా చేరుకున్నారు. వారిని నిలువరించడం పోలీసులకు అసాధ్యమైంది. అరెస్టుల పర్వం కొనసాగించారు. లాఠీచార్జీ చేశారు. ఆ తర్వాత కాల్పులు జరిగాయి. చాలామంది కరసేవకులు సరయూలో దూకారు. వారిలో కొంతమంది మహిళలు.

మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు దాదాపు వెయ్యి మందికి పైగా కరసేవకులు అన్ని అడ్డంకులు తొలగించుకుని బాబ్రీ కట్టడం–రామ జన్మభూమి వద్దకు చేరుకున్నారు. నాలుగు నిమిషాల్లో ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. రామ్‌లల్లా హమ్ ఆయే హై.... అంటూ ఆనందోత్సాహాలతో జన్మస్థాన్‌పై సాష్టాంగపడ్డారు. లేచి కరసేవను ప్రారంభించారు. అక్కడ కొద్దిగా మట్టి తవ్వి సంకేతరూపంలో పునాది వేయడమే కరసేవ! వారి వద్ద ఎలాంటి ఉపకరణాలు లేవు. బారికేడ్‌లను ఛేదించుకుని వచ్చిన సమయంలో దొరికిన ఇనుపరాడ్లే కరసేవకు పనిముట్లు.

నదిలో పడవలపై ఉన్న పోలీసులు ఆ నీటిలోనే మళ్లీ కొట్టారు. కొందరు మునిగిపోయారు. కొందరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. మూడు గంటల భీకర సంగ్రామం. ఎంతమంది కరసేవకులు మరణించారో ఎవరు లెక్క చెప్పలేకపోయారు. ఆ రోజంతా నదిలో శవాలు దొరుకుతూనే ఉన్నాయి!

విశాల హిందూ జనవాహిని మధ్యలో విశ్వహిందూ పరిషత్ నేతలు అశోక్ సింఘాల్, మరో నేత యూపీ మాజీ డీజీపీ శిరీశ్‌చంద్ర దీక్షిత్, సంత్ వామదేవ్‌జీ మహరాజ్ ఉన్నారు. వీరిని అరెస్టు చేసేందుకు యూపీ ప్రభుత్వం 10 రోజులుగా విఫలయత్నమే చేసింది. కరసేవ ముహూర్తం సమీపిస్తుండటంతో కరసేవకులు సింఘాల్ నేతృత్వంలో జైశ్రీరాం నినాదాలు చేస్తూ రామ జన్మస్థాన్ వైపునకు కదిలారు. ఒక్క ఉదుటన పోలీసులు సింఘాల్‌పై పడ్డారు. ఆయన తలపై లాఠీ దెబ్బ పడడంతో రక్తం ధారకట్టింది. దెబ్బలు పడుతున్నా ముందుకే కదులుతుండటంతో పోలీసులు అరెస్ట్ చేసి ఫైజాబాద్ ఆసుపత్రికి తరలించారు.

ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు వేలాది మంది కరసేవకులు కర్ఫ్యూను ధిక్కరించి చిన్న చిన్న సందులు గుండా పోలీసులతో పోరాడుతూ హనుమాన్ గఢీ వద్దకు చేరుకున్నారు. ఈ సమాచారం జిల్లా మేజిస్ట్రేట్ రామశరణ్



దశరథ తనయులకు వసిష్ఠుడి అస్త్ర విద్యా శిక్షణ


శ్రీవాస్తవకు చేరింది. కరసేవకులను వెనక్కి వెళ్లాలని బెదిరించాడు. కరసేవకులు తగ్గలేదు. జన్మభూమికి వెళ్లే చిట్టచివరి బారికేడ్‌ను సైతం ధ్వంసం చేశారు. శ్రీరామ జన్మభూమికి–కరసేవకులకు మధ్య సరిహద్దు భద్రతాదళాలు, సీఆర్పీఎఫ్ అడ్డుగోడగా నిలిచాయి.

జిల్లా మేజిస్ట్రేట్ శ్రీవాస్తవ కరసేవకులపై కాల్పులు జరపాలని బీఎస్ఎఫ్ సైనికులను ఆదేశించారు. నిరాయుధులైన కరసేవకులు, ఇంకా వృద్ధులపై కాల్పులు జరపడానికి బీఎస్ఎఫ్ అంగీకరించ లేదు. దాంతో కరసేవకులు ముందుకు దూకారు. శ్రీవాస్తవ మరోసారి ఫైరింగ్ ఆదేశాలు ఇచ్చాడు. ఈసారి సీఆర్‌పీఎఫ్ జవాన్లు కాల్పులు ప్రారంభించారు. మొదటి వరుసలోని 12 మంది కరసేవకులు అక్కడే కుప్పకూలిపోయారు. సహచరులు బలి అవ్వడం చూసిన మిగిలిన కరసేవకులు చొక్కా గుండీలు విప్పి ఛాతిని చూపిస్తూ ముందుకు దూకారు. కొందరు కాల్పులకు ఆదేశాలిచ్చిన జిల్లా మేజిస్ట్రేట్ శ్రీవాస్తవ వైపునకు ఉరికారు. అటు ఇళ్లపై నుంచి కాల్పుల మోత విన్న అయోధ్య ప్రజలు కూడా పోలీసులపై రాళ్ల వర్షం కురిపించారు. ఈ మధ్యలో అక్కడి నుంచి శ్రీవాస్తవ పలాయనం చిత్తగించాడు.

మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు దాదాపు వెయ్యి మందికి పైగా కరసేవకులు అన్ని అడ్డంకులు తొలగించుకుని బాబ్రీ కట్టడం–రామ జన్మభూమి వద్దకు చేరుకున్నారు. నాలుగు నిమిషాల్లో ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. రామ్‌లల్లా హమ్ ఆయే హై.... అంటూ ఆనందోత్సాహాలతో జన్మస్థాన్‌పై

సాష్టాంగపడ్డారు. లేచి కరసేవను ప్రారంభించారు. అక్కడ కొద్దిగా మట్టి తవ్వి సంకేతరూపంలో పునాది వేయడమే కరసేవ! వారి వద్ద ఎలాంటి ఉపకరణాలు లేవు. బారికేడ్‌లను ఛేదించుకుని వచ్చిన సమయంలో దొరికిన ఇనుపరాడ్లే కరసేవకు పనిముట్లు. యువకులు ఒకరి భుజాలపై ఒకరు ఎక్కి గోపురాలపైకి చేరుకున్నారు. జాతికే కళంకమైన బాబ్రీ కట్టడాన్ని తొలగించే పనిని ప్రారంభించారు. అది కూడా ప్రతీకాత్మకంగానే! మరికొందరు యువ కరసేవకులు భగవ జెండాలను ఎగురవేశారు. అది చూసి కరసేవకులు, అయోధ్య పట్టణ ప్రజలు ఆనందంతో రోడ్లపై నాట్యాలు చేశారు. కొందరైతే భద్రతా దళాలకు దండం పెట్టారు. దాదాపు 20 నిమిషాలపాటు బాబ్రీపై కరసేవకుల పెత్తనం నడిచింది.

విశ్వహిందూ పరిషత్ నాయకుడు, యూపీ మాజీ డీజీపీ ఎస్సీ దీక్షిత్‌ను కొందరు పోలీసు అధికారులు జన్మస్థాన్ వద్దకు తీసుకువచ్చారు. లక్ష్యం నెరవేరింది, వెనక్కి రమ్మని ఆయన కరసేవకులకు విజ్ఞప్తి చేశాడు. చాలామంది వెనక్కి మరలి వస్తున్నారు కూడా. అప్పుడే ఒక హెలికాప్టర్ తక్కువ ఎత్తులో ఎగురుతూ బాబ్రీ కట్టడం వద్దకు వచ్చింది. అందులో ఉన్న ములాయం సింగ్ యాదవ్,



రామశిలలు

మంత్రి మహమ్మద్ ఆజం ఖాన్‌ను కరసేవకులు గుర్తుపట్టారు. కరసేవ జరిగిందని అర్థం చేసుకున్న ములాయం, భద్రతా దళాలకు రెడ్ అలర్ట్ సందేశాలు ఇచ్చాడు. వెంటనే ఒక అధికారి మందిరంలోపల కరసేవకులపై కాల్పులకు ఆదేశాలు ఇచ్చాడు. మళ్లీ సీఆర్‌పీఎఫ్ జవాన్లే కాల్పులకు తెగబడ్డారు. ఇది ఆ రోజున నిరాయుధులైన కరసేవకులపై కాల్పులకు తెగబడిన మూడో ఘటన. ఇద్దరు మరణించారు. ఒకరు సాధువు. రెండోవారు 14 సంవత్సరాల రాజేంద్ర కుమార్‌యాదవ్. ఈ బాలుడే మొదటి సారిగా బాబ్రీ కట్టడం గోపురంపైకి ఎక్కి భగవాపతాకాన్ని ఎగురవేశాడు. ఆ విధంగా శ్రీరామజన్మ భూమిలో అమరుడైన మొట్టమొదటి కరసేవకుడిగా రాజేంద్ర కుమార్ నిలిచారు. సరయూ వంతెనపై జరిగిన కాల్పులకు ఎంతమంది మరణించారో లెక్కలేదు. హనుమాన్ గఢీ వద్ద, ఆ తర్వాత జన్మభూమి వద్ద జరిగిన కాల్పుల్లో 20మందికి పైగానే కరసేవకులు రామకార్యంలో బలిదానమయ్యారు!

అక్టోబర్ 30 నాటి పరిణామాలతో గుండె బరువెక్కినా, 31, నవంబర్1వ తేదీలలో అయోధ్యలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్ని ఉన్నా పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. 30వ తేదీ నాటి కరసేవకు చేరుకోలేకపోయిన వేలాదిమంది వచ్చి చేరారు. ఇంతలో పోలీసుల కస్టడి నుంచి తప్పించుకున్న అశోక్ సింఘాల్, ఎస్సీ దీక్షిత్‌లు నవంబర్ 1వ తేదీ సాయంత్రానికి మహంత్ నృత్యగోపాల్ దాస్ నివాసం మణిరాం ఛావనీ చేరుకున్నారు. మరోసారి శాంతియుతంగా మందిర ప్రవేశానికి ప్రయత్నిం చాలని నవంబర్ 2న మరోసారి ఊరేగింపుగా బయలుదేరారు. ఉదయం మణిరాం చావనీ నుంచి రెండు దిశలలో యాత్రలు ప్రారంభమయ్యాయి. కొద్ది దూరం వెళ్లగానే భద్రతా దళాలు ఎదురుపడ్డాయి. వెంటనే కరసేవకులు రోడ్డుపైనే బైఠాయించి రామనామ జపం మొదలు పెట్టారు. తనను గుర్తుపట్టకుండా తలనీలాలు సమర్పించుకున్న సాధ్వి ఉమాభారతి హిండాల్‌కో వసతిగృహం నుంచి తప్పించుకుని అయోధ్య చేరుకున్నారు. ఆమె నాయకత్వంలో ఉత్తర భారతానికి చెందిన వందలాది కరసేవకులు మరో మార్గం గుండా ముందుకు కదిలారు. మొత్తం మూడు మార్గాల్లో కరసేవకులు రోడ్లపైన ఉన్నారు. కొద్దిదూరం రాగానే మొదట ఉమాభారతిని పోలీసులు అరెస్టు చేశారు. దాంతో కరసేవకులు రోడ్డుపై పాకుతూ రామభజన చేసుకుంటూ కదిలారు.

ఇంతలో ఎక్కడి నుంచి ఆదేశాలు వచ్చాయో తెలియదు. మూడు మార్గాల్లో పాకుతూ వస్తున్న కరసేవకులపై పోలీసులు ఒక్కసారిగా బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. తుపాకులను కాళ్లకు కాకుండా తలలకు గురిపెట్టారు. ఇండ్లలో తలదాచుకున్న వారిని బైటకు ఈడ్చి కాల్చారు. కరసేవకుల మృతదేహాలను తీసుకుని పోవడానికి వచ్చిన వారిని సైతం కాల్చారు. అయినా కూడా కొంతమంది కరసేవకులు ముందుకే కదిలారు.

మరణించిన కరసేవకుల్లో కలకత్తాకు చెందిన రామ్‌కొఠారీ, శరత్‌కొఠారీ అనే యువకులు ఉన్నారు. ఇద్దరు కూడా 30వ తేదీన గోపురాలపై మొట్టమొదట ఎక్కిన బృందంలో ఉన్నారు. ఈ అన్నదమ్ములను పోలీసులు పాయింట్ బ్లాంక్ రేంజిలో కాల్చి చంపారు. కరసేవకుల బలిదానం చూసి కన్నీళ్లు పెట్టుకున్న పోలీసులు కూడా ఉన్నారు. నవంబర్ 2న జరిగిన కాల్పుల ఘటనపై అయోధ్య ప్రజలు ఆగ్రహంతో ఊగిపోయారు. ఆ రోజు సాయంత్రం కనిపించిన పోలీసునల్లా రాళ్లతో కొట్టారు. బీజేపీ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంతాప సభలు, తిలాంజలి కార్యక్రమాలు నిర్వహించారు. వాటిలో కోట్లాది హిందూ సోదరులు పాల్గొన్నారు. అయోధ్యలో సమాజ్‌వాదీ పార్టీ ప్రభుత్వం కరసేవకుల మీద సాగించిన దమనకాండ మొగలులు, ఆంగ్లేయుల పాలన నాటి అణచివేతనే గుర్తు చేసిందంటే అతిశయోక్తి కాదు. జలియన్‌వాలా బాగ్‌ను మరిపించేలా సాగిన ములాయంసింగ్ ప్రభుత్వ దమనకాండ, పోలీసుల దౌర్జన్యం, కాల్పులతో నవంబర్ 2న మరణించిన కరసేవకుల సంఖ్య చెప్పడం కష్టం! కరసేవకుల మృతదేహాలను భద్రతాదళాలు మాయం చేశాయి.

## 6 బాబ్రీ కూల్చివేత

మూడో కరసేవ డిసెంబర్ 6, 1992లో జరిగింది. ఆ ఉదయం కూడా వాతావరణం ప్రశాంతంగానే ఉంది. రామకథా కుంజ్‌లో సభ ఏర్పాటు చేశారు. ఆ సభకు 70,000 మంది వచ్చారు. స్థలం వద్ద దాదాపు ఐదు వందల మంది సాధువులు పై భాగాన పూజలు చేయడానికి వెళ్లారు. కుంజ్‌లో ప్రసంగాలు సాగుతూ ఉండగానే కొందరు బయటకు వెళ్లారు. అక్కడ పోలీసులతో ఘర్షణ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో దాదాపు ఎనభైమంది కట్టడం పైకి ఎక్కి గుమ్మటాలను ధ్వంసం చేసే పని మొదలుపెట్టారు. కట్టడం నేల మట్టమైంది. ప్రధానమంత్రి పీవీ నరసింహారావు చేత కొందరు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు నాలుగు బీజేపీ పాలిత రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లలో ప్రభుత్వాలను వెంటనే రద్దు చేయించారు. ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్‌లను నిషేధించారు. కాంగ్రెస్ ఆర్ఎస్ఎస్‌ను నిషేధించడం అది మూడోసారి.

1989, 1990, 1992–ఈ మూడు సంవత్సరాలలోను రామభక్తులు అయోధ్యకు వెళ్లారు. నాల్గవసారి కూడా యాత్ర నిర్వహించారు. అప్పుడే కరసేవకులు ప్రయాణిస్తున్న సబర్మతి ఎక్స్‌ప్రెస్ రైలు బోగీని దుండగులు గోధ్రాలో (గుజరాత్) దగ్ధం చేశారు. మాఘ శుద్ధ పంచమి (ఫిబ్రవరి 17, 2002) నాడు అయోధ్యలోని కరసేవాపురంలో రామజప యజ్ఞ పూర్ణాహుతి ప్రారంభమైంది.


Tapana
FOUNDATION
Initiate · Involve · Transform
తపన ఫౌండేషన్
విద్య
ఉపాధి
మంచినీరు
ఆరోగ్యం, పారిశుద్ధ్యం
గ్రామీణ మౌలిక సదుపాయాలు
వృద్ధుల సంక్షేమం
మీ... గారపాటి సీతారామాంజనేయ చౌదరి
తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఏలూరు
గత 16 సంవత్సరాలుగా సేవలందించాలనే మా 'తపన' కు
ప్రోత్సాహమందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
TAPANA FOUNDATION

దీని తరువాత మార్చి 15న మందిరం కోసం చెక్కిన శిల్పాలను వివాదాస్పద స్థలానికి తరలించే కార్యక్రమం నిర్ణయించారు. అప్పటివరకు పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుంది. దీనికి కూడా రావాలని ధర్మాచార్యులు పిలుపునిచ్చారు. ఈ యజ్ఞవిధిలో పాల్గొని తిరిగివెళుతున్న రామసేవకులను గుజరాత్‌లోని గోధ్రా స్టేషన్‌లో సజీవ దహనం చేశారు. నిజానికి ఆ సమయంలో కరసేవకులు అయోధ్య చేరకుండా స్టేషన్‌లలో వారిని దింపేశారు. కడప, విజయవాడ, వరంగల్‌లలో కూడా ఇది జరిగింది. సబర్మతి రైలు బోగీ దహనం తరువాత గుజరాత్ అల్లర్లు చెలరేగాయి. గోధ్రా అనంతర దుర్ఘటనలు దేశాన్ని కుదిపివేశాయి. అప్పటికి కొత్తగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీని బాధ్యులను చేయడానికి ప్రపంచవ్యాప్తంగా కుట్ర జరిగింది.

అయోధ్య, హిందువుల మధ్య మానసిక, ఆధ్యాత్మిక, నైతిక బంధం ఉంది. ఇది ప్రాచీనమైనది. తమ ఆరాధ్యదైవం శ్రీరామచంద్ర ప్రభువు అక్కడే జన్మించాడని వారి విశ్వాసం. ఈ విశ్వాసాన్ని తృణీకరించే, అవమానించే పరిస్థితులు స్వైర విహారం చేస్తుంటే హిందూ సమాజం సహజంగానే మేల్కొన్నది. హిందువులు మేల్కొంటే దానిని హిందూ మతోన్మాదంగా చిత్రించడం వారిని ఆలోచింప చేసింది. పురాణాల ప్రకారం అయోధ్య హిందూ ధార్మిక కేంద్రం. తరువాత అక్కడ రామాలయాన్ని కూల్చి మసీదు కట్టారని చారిత్రకాధారాలు చెబుతున్నాయి. అలహాబాద్ పురావస్తు ప్రదర్శనశాల సంచాలకుడు డాక్టర్ ఎస్‌పీ గుప్తా పురాణ, చారిత్రక ఆధారాలు రెండింటిని ఒక వ్యాసంలో చర్చించారు. వాల్మీకి రామాయణం ప్రకారం 'సరయూ నది తీరంలో ఉన్న అయోధ్య నగరం కోసల రాజధాని. ఈ నగరంలో కోసల రాజు (దశరథుడు) పెద్ద భార్య కౌసల్య శ్రీరాముని కన్నది. రాముడికి సీతతో పెళ్లయింది. దశరథునికీ ఆయన చిన్న భార్య కైకేయికీ మధ్య చెలరేగిన వివాదం ఫలితంగా రాముడు 14 ఏళ్లు వనవాసం చేయవలసి వచ్చింది' అని అందరికీ తెలిసిన సమాచారం ఇస్తూనే అయోధ్యలో మసీదు సంగతిని కూడా చెప్పారాయన. అది: 'అయోధ్యలో ముస్లింల మసీదు ఒకటి ఉంది. మధ్య ఆసియాలోని ఫర్ఘనా ప్రాంతం నుంచి వచ్చి మనదేశంపై దురాక్రమణ జరిపిన బాబర్ కాలంలో ఈ మసీదును కట్టినట్టు మసీదులో పారసీ భాషలో చెక్కిన రెండు రాతలవల్ల తెలుస్తోంది. ఈ నిర్మాణం హిజరి 935 సంవత్సరం (క్రీ.శ. 1528) జరిగినట్టు ఈ రాతల వల్ల తెలుస్తోంది. నిజానికి దీన్ని నిర్మించినవాడు మీర్ బక్షి అని కొన్ని రాతల వల్ల తెలుస్తున్నది. బహుశా ఇతడు బాబర్ సేనాధిపతులలో ఒకడై ఉండవచ్చును' అని ఒక నిజమైన చరిత్రకారునిగా చర్చించారు. ఇంకా 'ఈ మసీదులో 14 నల్లరాతి స్తంభాలు ఉన్నాయి. ఈ స్తంభాలపై అందమైన చిత్ర, శిల్పకళ ఉంది. అయితే అనేకచోట్ల శిల్పకళలను చెరిపివేయడానికి ప్రయత్నం జరిగింది' అని కూడా పేర్కొన్నారాయన. పలువురు చరిత్రకారులు ఇప్పుడు అయోధ్యగా పిలుస్తున్న ప్రాంతం అసలు అయోధ్యేకాదంటూ వాదన ముందుకు తెస్తున్నారు. ఇది సరికాదనే డాక్టర్ గుప్తా అభిప్రాయపడ్డారు. 'బౌద్ధసాహిత్యంలో కూడా అనేకచోట్ల అయోధ్య అని వాడారు' అని గుర్తు చేశారు.



భవ్య మందిరానికి భూమిపూజ ఆగస్ట్ 5, 2020

చరిత్ర వక్రీకరణ, అది ప్రధానంగా హిందువులకు అవమానకర ధోరణిలో జరగడం గురించి ఇటీవల వాదనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వక్రీకరణ కళాశాలలకీ, పాఠ్యపుస్తకాలకీ సంబంధించిన అంశం కాదు. ఈ దేశంలో మొత్తం హిందువుల ఉనికిని ప్రశ్నించే కుట్రతో సాగిన వక్రీకరణ. ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లో ఉన్న అయోధ్య, వాల్మీకి పేర్కొన్న అయోధ్య ఒకటి కాదని రొమిలా థాపర్ అనే చరిత్రకారిణి వాదన తీసుకువచ్చారు. మసీదు కింద హిందూ కట్టడపు స్తంభాలు బయటపడినాయి. వాటిని ఎవరో పట్టుకు వచ్చి తరువాతి కాలాలలో అక్కడ పాతిపెట్టారని ఇంకొకరు వాదించారు. అసలు అయోధ్య వివాదం తారస్థాయికి చేరక ముందే అక్కడ హిందూ ఆలయ కట్టడ అవశేషాలు బయటపడిన మాట నిజం. రెండోసారి అలహాబాద్ హైకోర్టు ధర్మాసనం పర్యవేక్షణలో జరిగాయి. ఈ రెండు తవ్వకాలను బీబీ లాల్ అనే పురావస్తు శాస్త్రవేత్త నిర్వహించారు. నిజానికి అయోధ్య అవశేషాల విషయంలో ఈ వర్గం చరిత్రకారుల ధోరణిని సుప్రీంకోర్టు కూడా తప్పు పట్టింది. అయోధ్యలో బాబ్రీ మసీదు కంటే ముందు ఉన్నది రామాలయమేనని బలంగా చాటిన మరొక ప్రఖ్యాత చరిత్రకారిణి డాక్టర్ మీనాక్షి జైన్. ఆమె రచనలు 'రామ అండ్ అయోధ్య', 'ది బ్యాటిల్ ఫర్ రామా' పుస్తకాలు ఎంతో ప్రసిద్ధమైనవి.

అయోధ్య వివాదం ఇంత పెద్ద సమస్యగా మారడానికి కుహనా సెక్యులరిస్టులు కారణమని సంఘ పరివార్ మొదటి నుంచి వాదించింది. నిజానికి ఈ వక్రీకరణను మొదటి నుంచి జరిగిన దుశ్చర్యలో భాగంగానే జాగృతి పరిగణించింది. అయోధ్య తవ్వకాలలో బయటపడిన స్తంభాలన్నీ ఎవరో తెచ్చిపెట్టిన వంటూ చరిత్రకారుడు డాక్టర్ ఆర్ఎస్ శర్మ వాదించారు. అసలు అయోధ్యలో లభించిన సాక్ష్యాలన్నీ బయట నుంచి తెచ్చిపెట్టినవట. ఆయన సాక్ష్యాలను పరిశీలించ లేదు. తీర్పు మాత్రం చెప్పారు. ఆఖరికి పురాతత్వ సర్వేక్షణ శాఖ మీద కూడా నింద వేస్తూ ఆ సంస్థ విశ్వహిందూ పరిషత్ ప్రభావానికి లోనయిందని కమ్యూనిస్టు చరిత్రకారులు దిగజారి మాట్లాడారు. రామ జన్మభూమి వివాదాన్ని తమ పార్టీ దృక్కోణానికి అనుకూలంగా మార్చుకోటానికి కుహనా చరిత్రకారులను కమ్యూనిస్టులు ఉపయోగించుకునే ప్రయత్నం చేశారని ఆర్ఎస్ఎస్ అనుబంధ పత్రికల ఆరోపణ సత్యదూరం కాదనే అనాలి.

## 7. అంతిమ తీర్పు

వివాదాస్పద కట్టడం కూలిన తరువాత తలెత్తిన సమస్య అక్కడి 2.77 ఎకరాల స్థలం మీద యాజ మాన్యపు హక్కు ఎవరిది అన్నదే. దీని మీదే నవంబర్ 9, 2019న భారత అత్యున్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పును వెలువరించి, 130 ఏళ్ల న్యాయపోరాటాన్ని సుఖాంతం చేసింది. 1045 పేజీల ఈ తీర్పును ధర్మాసనం ఏకగ్రీవంగా వెలువరించింది. సున్నీ వక్ఫ్ బోర్డు, హిందూ సంస్థలు నిర్మోహి అఖాడా, రామలల్లా విరాజమాన్ అనే మూడు పక్షాల మధ్య స్థల వివాదంగానే సుప్రీంకోర్టు తీసుకుని తీర్పు చెప్పింది. ఇది రామ్‌లల్లాకే చెందుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్, జస్టిస్ ఏఎస్ బోబ్డె, జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ అబ్దుల్ నజీర్‌లతో

కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ప్రకటించింది. ఆ భూఖండాన్ని మూడు ముక్కలు చేయాలంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు (2010) సమస్యను పరిష్కరించేది కాదని అభిప్రాయపడింది. ఆ తీర్పు మీదే 14 అప్పీళ్లు దాఖలైనాయి. అయోధ్య హిందువులదని చెప్పడానికే ఎక్కువ ఆధారాలు ఉన్నాయని కూడా ధర్మాసనం తేల్చింది. మసీదు నిర్మించుకోవడానికి ఐదెకరాల స్థలాన్ని అయోధ్యలోనే ఇవ్వాలని కూడా సూచించింది. 40 రోజుల పాటు ఏకబిగిన విచారించి సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ఇందుకు పురావస్తు శాఖ ఇచ్చిన నివేదికను పరిగణనలోనికి తీసుకుంది. శతాబ్దాలుగా హిందువులు ఆ స్థలంలో పూజాదికాలు చేసు కుంటున్న వాస్తవాన్ని మన్నించింది. ఇది స్థిరాస్థికి సంబంధించిన వివాదంగానే పరిగణిస్తూ విశ్వాసాలు, నమ్మకాల ఆధారంగా కాకుండా సాక్ష్యాల ప్రాతిపదికన కేసును పరిష్కరిస్తున్నట్టు పేర్కొన్నది. ఈ కేసులో రామలల్లా తరఫున మనకాలంలో న్యాయశాస్త్ర పితామహులుగా చెప్పదగిన పరాశరన్ వాదించారు. 92 ఏళ్ల వయసులోను ఈ అసమాన న్యాయపోరాటానికి వారే నాయకత్వం వహించారు. గెలిపించారు. 40 రోజులు వాదనలు సాగినా అన్ని రోజులు పరాశరన్ నిలబడే రాముడి వ్యాజ్యాన్ని వాదించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గొగొయ్ కూర్చుని వాదించమని కోరినా పరాశరన్ వృత్తి ధర్మాన్ని మనసా వాచా పాటించారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు తరఫున వాదిస్తున్న రాజీవ్ ధావన్ అసహనంతో కొన్నిసార్లు పుస్తకాలు విసిరేసినా పరాశరన్ ఏనాడూ సహనం కోల్పోలేదు. తీర్పు వెలువడిన తరువాత ధావన్‌ను ఆలింగనం చేసుకున్నారు. తీర్పు వెలువడిన తరువాత పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత పరాశరన్‌కు ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ అందించిన కానుక – శ్రీరాముడి ప్రతిమ.

శతాబ్దాల నిరీక్షణ ఫలించిన క్షణమది. ఎంత నిరీక్షణ... అక్షరాలా 491 సంవత్సరాలు. ఇప్పుడు మందిరానికి ఆగస్టు 5, మధ్యాహ్నం 12.44, అభిజిత్ లగ్నంలో ప్రధాని నరేంద్ర మోదీ భూమిపూజ చేశారు. కర్ణాటకలోని బెళగావి సిద్ధాంతి ఎన్ఆర్ విజయేంద్ర ఆ ముహూర్తం నిశ్చయించారు. కొవిడ్ జాడలూ, జాగ్రత్తల నడుమ 175 మంది ఆహ్వానితుల సమక్షంలోనే భూమిపూజ జరిగింది. ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్‌జీ భాగవత్, అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షులు మహంత నృత్యగోపాల్‌దాస్, ఆలయ ధర్మకర్తల మండలి ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ పాల్గొన్నారు. తొలి ఆహ్వానం అయోధ్య వ్యాజ్యంలో ముస్లింల తరఫు కక్షిదారు అన్సారీకి అందింది. ఈ సందర్భంలో మోదీ ఇచ్చిన ఉద్వేగభరిత, చరిత్రాత్మక ఉపన్యాసంలోని ఒకమాట అద్భుతం. అది–'రాముడు అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయకుండా నేనెలా విశ్రమించగలను!' ఈ మాట మోదీ గొంతు నుంచి వచ్చి ఉండవచ్చు. కానీ అది దృఢదీక్షతో, కంకణబద్ధులై రామమందిర నిర్మాణం కోసం అనుక్షణం ఆకాంక్షించిన, అహరహం శ్రమించిన లక్షలాది హిందువుల గుండె చప్పుడే.

అయోధ్య ఉద్యమం అంటే ఇంత సుదీర్ఘ చరిత్రలో హిందువులు సమైక్యంగా జరిపిన తొలి సాంస్కృతిక పోరాటం. విజయం సాధించిన ఉద్యమం కూడా ఇదే అనుకోవచ్చు. అయోధ్య ఉద్యమాన్ని తక్కువ అంచనా వేసినందుకు కేంద్రంలో విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రభుత్వం కూలింది. కట్టడం పతనమైన తరువాత నాలుగు బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ కూల్చింది. అంటే ఐదు ప్రభుత్వాలు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ రాజకీయాలలో దాదాపు సగభాగాన్ని అయోధ్య అంశమే శాసించింది. ఈ అంశం గురించి గళమెత్తని సంఘ పరివార్ సభ్యుడే



యాగరక్షణకు రాజర్షి వెంట రామలక్ష్మణులు

లేరు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా స్పందించని హిందువులు కూడా లేరనే చెప్పవచ్చు. ఇందులో మహిళల పాత్ర ప్రత్యేకమైనది. ఇంతకీ అయోధ్యలో నిర్మించే కొత్త మసీదు పేరు ఏమిటి? కూలిన కట్టడానికి గుర్తుగా అదే పేరు–బాబ్రీ పేరు పెట్టారా? లేదు. కొత్త పేరు మహమ్మద్ బిన్ అబ్దుల్లా మసీద్ మాత్రమే.

జై శ్రీరామ్

– జాగృతి డెస్క్






# 'అయోధ్య కేంద్రంగా

**భారతీయతపై శ్రీరాములవారి ప్రభావం ఎంతటిది? మీ అభిభాషణం ద్వారా మా పాఠకులకు...**

అందరూ రాములవారి పేరు పెట్టుకుంటారు. ఉత్తరం, దక్షిణం, తేడా ఏమీలేదు. వెనుకబడిన ప్రాంతాలు, వర్గాలు అని మనం భావించే వారిలో కూడా రామభక్తులున్నారు. ప్రతి ఒక్కరూ ఆయన పేరు పెట్టుకుంటారు. కారణం– ఆ పేరు విలువలకు, ఆదర్శాలకు ప్రతీక. ఇంకా శక్తి సామర్థ్యాలను ప్రసాదిస్తుందనే, ప్రతిబింబిస్తుందనే. ఆ శక్తినే సద్వినియోగం చేసుకోవాలి. భారతీయ ధర్మం స్వీయ నియంత్రణను నేర్పుతుంది. మానవ జాతిలో సెల్ఫ్ అనేది ఉంటుంది. కానీ ఏ పని ఎంతవరకు చెయ్యాలి, ఏది చెయ్యకూడదు వంటి విలువలను నేర్పుతుంది ధర్మం. భారతీయత అనేది ఆదర్శ మానవ జీవితం. ఆచరణీయ ధర్మం, ఆదరణీయ ధర్మం. అందరికీ ఆనందాన్ని కలిగించేది ధర్మం. భారతీయత, సనాతన సంస్కృతి రెండూ ఒకటే. అటువంటి ధర్మానికి ఆదర్శం శ్రీరాముడు. అందుకే రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు.

ఈ మధ్యకాలంలో కొందరు విగ్రహాలను నిగ్రహం చేశారు. మన ధర్మంలో విగ్రహారాధన అనేది చాలా ముఖ్యం. జడంలో చైతన్యాన్ని నింపింది మన ధర్మం. చైతన్యంతో కూడిన మనుషులు స్పందించారు. జడత్వంతో ఉండకూడదు. అంటే, పేదరిక నిర్మూలన, వైద్యసేవ, వృద్ధులసేవ, పసిపిల్లలను బాధ్యత అంతా వహించాలి. భార్యాభర్తలు మనస్పర్థలతో దూరంగా ఉంటే అది పసిపిల్లల మనోబలాన్ని దుర్బలం చేస్తుంది. ఈ విషయాల పట్ల సమాజాన్ని చైతన్యవంతం చేయాలి. ఇదే భారతీయత. మనది కేవలం నేషనాలిటీ (జాతీయత) కాదు, కేవలం సిటిజన్‌షిప్ కాదు. ఇది నాగరికత–అంటే సివిలైజేషన్. భారతీయత అంటే వ్యక్తులను కాదు వ్యక్తిత్వం చూడాలి. అలా చూసినప్పుడు రాముల వారి చరిత్ర ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ఆయనది వినయయుక్తమైన విక్రమం, వివేకంతో కూడిన విక్రమం, సదుద్దేశం కోసం ఉపయోగించిన విక్రమం. వినయ విధేయతలతో కూడిన విక్రమం. మహర్షులను పూజించి, సత్కరించడం వంటివన్నీ చేశారు కనుక సమస్త మానవాళికి ఆయన చరిత్ర

# ధర్మప్రచార విలసిల్లాలి'

- సౌజన్యం లోపించడం వల్లనే అయోధ్య ఉద్యమం
- అలాంటి ఉద్యమాల అవసరం మళ్లీ రాకూడదు
- సనాతన ధర్మంపై దాడి దురదృష్టకరం

**విగ్రహారాధనకు హిందూమతంలో ఎంతో ప్రాశస్త్యం ఉన్నది. ప్రతి చైతన్యానికీ మన పూర్వీకులు ఒక రూపం ఇచ్చి పూజించారు.. విఘ్నాలు హరించే విఘ్నహర్తగా వినాయకుడి రూపం, జ్ఞానానికి రూపంగా సరస్వతి.. ఇలా అనేకానేక రూపాలను కల్పించారు. మరి ధర్మానికి రూపం ఇస్తే ఎలా ఉంటుంది అంటే శ్రీరాముడిలా అన్నది ఏకాభిప్రాయం. వాల్మీకి మహర్షి రామాయణంలో సకల గుణాభిరాముడిని మనకు పరిచయం చేస్తాడు. అరిషడ్వర్గాలను అధిగమించి, సత్యాన్ని, ధర్మాన్ని అనుసరించే ఒక వ్యక్తిత్వమే శ్రీరాముడు. 'రామో విగ్రహవాన్ ధర్మ:' అంటూ అభివర్ణించారు. రాగద్వేషాలకు అతీతమైన, సార్వజనీనమైన, సర్వవ్యాపకమైన, సర్వాత్మభావన – ఏకాత్మ భావనతో కూడిన ధర్మానికి పోతపోస్తే శ్రీరామచంద్రుడు అవుతాడు అంటారు కంచి కామకోటి 70వ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారు. అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా 'జాగృతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వారు రాముడు, భారతీయత, ధర్మం సహా పలు అంశాలను స్పృశించారు. ఆ ముఖాముఖిలోని కొన్ని అంశాలు జాగృతి పాఠకుల కోసం–**

స్ఫూర్తిదాయకం. కర్మ, భక్తి, జ్ఞానమార్గాల త్రివేణి ఆయన. మహర్షులను కలిసినప్పుడు ఆయనది జ్ఞానమార్గం..శబరి వంటివారితో కలిసినప్పుడు భక్తిమార్గం. అమాత్యమండలితో అంటే సుమంతుడు వంటివారితో వ్యవహరించినప్పుడు కర్మమార్గం.ఆ విధంగానూ ఆయన జీవితం స్ఫూర్తిదాయకం.

**అయోధ్య పోరాటం నుంచి, చరిత్ర నుంచి ఈ తరాలు, భవిష్యత్ తరాలు ఏం చూడాలి, ఏం నేర్చుకోవాలి? ఎలాంటి స్ఫూర్తి పొందాలి?**

సంఘశక్తి మనకు ముఖ్యమైనది. చట్టం, సర్కారు, సంఘం. వీటి నిర్మాణం జరగాలి. ఇంకా, శాస్త్ర నిర్మాణం– ఇవి జరగాలి. వాటిలో సర్కారు నిర్మాణమనేది కొంతవరకు జరుగుతోంది. ఒక ప్రభుత్వం, చట్టం, అధికారి, నాయకుడు ఇలా ఒక ప్రక్రియ జరుగుతోంది. వ్యవస్థీకృత నిర్మాణం జరుగుతోంది. దానిలో ఇంకా ఏ మంచి జరగాలో అది మనం చెయ్యాలి. రాజ్యం అంటే సర్కారు. స్వామి అంటే నాయకుడు. అమాత్య అంటే మంచి మంత్రులు. ఇంకా మంచి మిత్రులు, కోశాగారం అంటే ఆర్థిక వ్యవస్థ, స్థోమత వృద్ధి కావాలి. పర్యావరణ వ్యవస్థ ఇంకా బలోపేతం కావాలి. కేంద్రానికీ, రాష్ట్రాలకూ మధ్య సంబంధాలు చాలా ముఖ్యమైనవి. సరిహద్దులు, దళాలు ఇవన్నీ రాజ్యానికి సప్తాంగం. అదే ఆరోగ్యానికైతే అష్టాంగం. పూజలకు పంచాంగం. ఈ విషయాలలో మనం ఎక్కడ ముందున్నామో, ఎక్కడ వెనకున్నామో తెలుసుకోవాలి. మనది ప్రజాతంత్రం కాబట్టి ప్రతి వ్యక్తి ఒక అంగమే. ఇదంతా సర్కారు నిర్మాణం.

సమాజ నిర్మాణం అంటే వారి వారి చదువులు, ఇళ్లు, ఆదాయం, వారి పరివారం ముఖ్యంగా ఉంటాయి. ఏ వర్గానికీ, వ్యక్తులకీ మధ్య విభేదాలు ఉన్నప్పటికీ, కుటుంబమనేది చాలా ముఖ్యం. అది కేంద్ర బిందువు. అలాగే మన పరిసరాలు, వాతావరణం కూడా ముఖ్యమే. అటువంటి విలువల ఆధారిత వాతావరణం మనుషుల్లో నిర్మాణం కావాలి. ఇవాళ రేపు ప్రతి చోట సీసీ టీవీలు పెడుతున్నారు.. అవి కాదు ముఖ్యం – మనుషుల ప్రవర్తనను గమనించేందుకు కాంటాక్ట్, కల్చర్, కాన్ఫిడెన్స్, టాలరెన్స్, టాలెంట్, వాల్యూస్ అనే సీసీటీవీలు కావాలి.

గతంలో శాస్త్రం మందిరాల ద్వారా ప్రచారమైంది.. ధర్మసంస్థానాల ద్వారా, వేద పాఠశాలల ద్వారా ప్రచారమైంది. అలాగే, గురుకులం వంటి వాటిద్వారా విద్యాభ్యాసం అన్నది ఆధ్యాత్మ విద్యా విధానం. అధ్యాత్మ విద్యా విద్యానాం అని



అస్త్ర శస్త్ర ప్రయోగాలను రామలక్ష్మణులకు ఉపదేశిస్తున్న విశ్వామిత్రుడు

భగవద్గీతలో చెప్పినట్టుగా వేదాన్ని, శాస్త్రాన్ని, ట్రెడిషనల్ ఆర్ట్ అండ్ మ్యూజిక్‌ని ప్రచారం చేయాలి. ఈ నేపథ్యంలో శబ్దార్థం, భావార్థం, పరమార్థం అన్నీ ముఖ్యం.

ఇక, అయోధ్య పోరాటం అంటే– శాస్త్రాన్ని గౌరవిస్తున్న, ఆచరిస్తున్న, నమ్ముతున్న మనుషుల సంఖ్య తగ్గిన ఫలితం, వారిలో సౌజన్యం తగ్గిన ఫలితం కూడా. సమస్యకు సరైన ప్రభుత్వ స్పందన లేకపోవడం వల్ల జరిగింది అది. అలాగే ధర్మం గురించి లోకంలో సరైన అవగాహన లోపించడం వల్ల కూడా. ఇంకా భారత్ గురించి అవగాహన లేకపోవడం. విదేశీయులు దీనిని ఒక రాజకీయ లేదా వ్యాపార కేంద్రంగా వాడుకున్న పరిణామం కూడా. విదేశాలతో ఎంతమేరకు సంబంధాలు ఉండాలో అంతమేరకు ఉంటే ఇలాంటి పోరాటం అవసరం ఉండదు. ఇంకా చెప్పాలంటే ఆత్మనిర్భర్ భారత్‌ను పటిష్టం చేయాలి. కుటుంబ విలువలు, నిజాయతీగా పని చేయడం, దేశభక్తి, దైవభక్తి ఇక్కడ ఉండే అందరికీ కూడా ముఖ్యం. అప్పుడు 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశాన్ని కాపాడటం తేలిక అవుతుంది. ఎవరి భాష, ఆచారం ఏదైనా గానీ 'దేశం' విషయంలో, భారతీయ సంస్కృతి విషయంలో ఐకమత్యంతో వ్యవహరించాలి. అయోధ్య పోరాటం అనేక దశలలో జరిగింది. ఏయే కారణాలతో పోరాట పరిస్థితి వచ్చిందో ఆ పరిస్థితులను నివారించేందుకు ఇక చర్యలు తీసుకోవాలి. ప్రతి మనిషీ దేశ సంక్షేమం గురించి కూడా ఆలోచించి సహకారం, సహమతి,

ఏకమతి అందించాలి. 'సహమతి' చేయడానికి 'సన్మతి' కావాలి.

**అయోధ్య ఉద్యమంలో కంచి పీఠం, జయేంద్ర స్వాముల వారి పాత్ర ఎలాంటివి?**

శ్రీ జయేంద్రస్వామివారు కీలకపాత్ర పోషించారు. జన్మభూమి అనేది విముక్తం కావాలి, అవుతుందనేది ఆయన నమ్మకం. అందువల్లే అయోధ్యలో కంచి పీఠానికి కొంత భూమి కొనుగోలుచేశారు. కిటికీ తెరవడం నుంచీ కీలక పాత్ర పోషించారు. పాత కట్టడంలో దర్శనానికి అనుమతి తెప్పించడం నుంచి స్వామివారు పోషించిన పాత్ర ముఖ్యమైంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన అనేక కార్యక్రమాలు చేశారు. ధార్మిక అనుష్ఠానాలు చేయించారు. పలు యాత్రలు చేశారు. అవగాహన ప్రబోధన, ఉద్బోధన సదస్సులు, ప్రోత్సాహక సదస్సులు, శాంతి సదస్సులు, హిందువులు, ఇతర విశ్వాసాల వారితో సౌజన్య సభలు నిర్వహించారు.

1986 ఫిబ్రవరిలో రెండో సప్తాహ ద్వార ఉద్ఘాటన జరిగింది. అప్పుడు మొదటిగా ప్రవేశించినవారు జయేంద్రస్వామి. కల్యాణకృష్ణ అనే దక్షిణాది వారు అప్పుడు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. కంచిలో పెద్ద స్వామివారు (పరమాచార్య) ఉండేవారు. వారితో నేనూ ఉన్నాను. రాములవారికి ఛత్ర, చామరాలను పెద్దస్వామి పంపించారు. జయేంద్రస్వామివారు ప్రయాగలో ఉండేవారు. ప్రయాగ నుంచి వారు అడియబళం నీలకంఠ దీక్షిత, మండకుళత్తూరు రామ్మూర్తి శాస్త్రి చేత వాల్మీకి రామాయణం, తులసీరామాయణం పారాయణ చేయించారు. కంచి పరమాచార్యుల ఆశీస్సులతో శ్రీ జయేంద్రసరస్వతి స్వామి కరకమలాల ద్వారా మొదటిపూజ రాములవారికి చేయించారు 1986లో.

శక్తిపీఠం కనుక నవరాత్రికి మేము కూడా అయోధ్యలో ఉన్నాం. ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకొన్నాం. అయోధ్య పంచభూత శక్తి పీఠాలలో ఒకటి. అంటే పృథివీ (మట్టి) క్షేత్రం. అయోధ్యాదిషు పీఠేషు పృథ్వ్యాదిషు అనుక్రమాత్॥ అంటుంది సౌభాగ్య చింతామణి. ఈ గ్రంథం ప్రకారమే కంచి అమ్మవారి పూజలన్నీ చేస్తారు. అందులో ఈ ప్రస్తావన ఉంది. అక్కడ రాములవారి వంశీయుల కులదేవత గుడికి వెళ్లాం. సమస్యపై హిందు, ముస్లింలతో చర్చలు జరిపినప్పుడు జయేంద్రస్వామివారు కూడా ఆ గుడికి వెళ్లారు. రాముని పూర్వీకులకు అంటే సూర్యవంశీకులు–అయోధ్యాధీశులకు ఒక కులదేవత ఉంది. ఆ అమ్మవారే దేవకాళి. వారంతా ఆ దేవతను పూజించారు. జయేంద్ర స్వామి సంకల్పం, ప్రకల్పం మందిర నిర్మాణంతో పరిపూర్ణమవడం సంతోషమే.

**సనాతన ధర్మంపై దాడితో సాధారణ హిందువు క్షోభకు గురి అవుతున్నాడు. అలాంటి వారికి తమవంటి వారి సాంత్వన ఏమిటి?**

దురదృష్టం అది. దేశ దుస్థితి అది. ఈ పరిస్థితి నుంచి మనం బయట పడతాం. అందుకు ఆత్మవిశ్వాసం, ఈశ్వరునిపై విశ్వాసం, ప్రజల మధ్య పరస్పర విశ్వాసం రావాలి. ఈశ్వర వచనం, అంటే మాతృదేవోభవ, పితృదేవోభవ వంటి వాటిలో నమ్మకం పెట్టాలి. ఇంకా, క్షేత్ర స్థాయి నుంచి ధర్మ ప్రచారం చేయాలి. ఇందుకు దాతలు, నేతల నుంచి మైక్రో స్మాల్ ఛారిటీ (సూక్ష్మ, చిన్న స్థాయిలో దాతృత్వం) జరగాలి. గుళ్లల్లో ధూపదీప నైవేద్యాలు జరగాలి. చిన్నచిన్న హోమాలు, యాగాలు జరగాలి. 'యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషినాం' అన్నారు. యజ్ఞం, దాతృత్వం, క్రమశిక్షణ కావాలి. ఇదే హిందూధర్మం. మనది 'ఆత్మదర్శనం' తప్ప 'ప్రదర్శనం' కాదు. అన్ని మతాల మధ్య సిఎంపి ఉండాలి. 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ కాదు, కామన్ మాగ్జిమమ్ ప్రోగ్రాం' కావాలి.

ఈ దేశంలో ఇప్పటికీ కుటుంబం, సేవ అంటే గౌరవం ఉన్నాయి. ఎవరైనా మంచి పని చేస్తుంటే గౌరవించడం ఉంది. నామరూపాలు మారినా భావనలో ఈ రోజుకీ సనాతన సంస్కృతిని గౌరవించడం చాలావరకూ ఉంది. కనుకనే ఇంత శాంతి సాధ్యమైంది. భారతీయ మట్టిలోనే మంచి స్వభావం ఉంది. దాన్ని అందరూ కలిసి కాపాడాలి. చరిత్రలో ఏదోజరిగింది. అదంతా గతం. వర్తమానంలో మన నిజరూప దర్శనం చేయించాలి. మధ్యలో వచ్చిన మార్పులు, ఏర్పడిన ద్వేషాల నుంచి ముక్తిని పొందాలి. సమాజ వికాసానికి ప్రయత్నం చేయాలి. ప్రార్థన, ప్రయత్నం రెండు కళ్ల వంటివి. అదే రాములవారి సందేశం, బలం విష్ణోః ప్రవర్ధితాం అనేది. ఇది సహానుభూతికి అభివ్యక్తి. జనవరి 22వ తేదీ జరుగబోతున్న కార్యక్రమం సహానుభూతి, సౌజన్యం...దీన్ని మనం పోటీ కాకుండా చూడాలి. ఇంకా సమాజంలో కానీ ప్రభుత్వంలో కానీ చేయాల్సిన



# అయోధ్యకు కంచికి

ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న ప్రతి మనిషి పాటుపడేది జ్ఞానం, మోక్షం కోసమే.. అంతటి మహత్తర వరాలను ప్రసాదించే గొప్ప నగరాలుగా ప్రసిద్ధి చెందినవాటిలో అయోధ్యది ప్రథమ స్థానం కాగా, కంచి మరొకటి. ముక్తిని ప్రసాదించే ఏడు నగరాలలో కంచి ఒకటి. ఇవి ఈ రెండు క్షేత్రాల మధ్య పోలిక మాత్రమే. ఎక్కడో ఉత్తరాన ఉన్న అయోధ్యకు, దక్షిణాన మరొక చివరనున్న కంచికి మధ్య మరొక రకమైన అనుబంధం కూడా ఉన్నది. అదే సంతానం కోసం పరితపిస్తున్న దశరథ మహారాజు కాంచీపుర సందర్శనం. దీనికి సంబంధించి లలితోపాఖ్యానంలో ప్రస్తావనలు కనిపిస్తాయి.

లలితోపాఖ్యానంలోని 39, 40వ అధ్యాయాలలో దీని గురించి విశదంగా వర్ణించారు. సూర్యవంశానికి చెందిన దశరథ మహారాజుకు అమ్మవారు కలలో దర్శనమిచ్చారుట. సూర్యవంశీయుల కులదైవం కూడా అమ్మవారే. సూర్యవంశీయులు ప్రార్థించిన అమ్మవారి ఆలయం అక్కడ నెలకొని ఉంది. అమ్మవారు దశరథునికి కలలో కనిపించి, మీకు సంతానం లేదు కదా? సంతాన ప్రాప్తి కోసం కామకొష్ఠం వెళ్లండి. కామాక్షి దర్శనం చేసుకోండి అని చెప్పింది.

స్వప్నంలో అమ్మవారిని దర్శించిన దశరథ మహారాజు సంతాన ప్రాప్తి కోసమని అయోధ్య నుంచి కంచికి వచ్చి అమ్మవారిని స్తోత్రం చేసినట్టుగా లలితోపాఖ్యానం చెప్తుంది. దీనికి సంబంధించిన పద్యాలు అందులో కనిపిస్తాయి. దశరథ మహారాజు కౌసల్యకు తన కల గురించి వివరించి, అయోధ్యను విడిచి కామకొష్ఠానికి బయలుదేరారు. దాదాపు 12వేల మైళ్లకు పైగా ప్రయాణించి ఆయన కంచీపురం చేరుకుని, ఏడు రాత్రులు, ఏడు పగళ్లు కఠిన నియమాలను పాటిస్తూ తపస్సు చేశారు. కామాక్షీదేవిని పలురకాలుగా కీర్తించారు. అందులో భాగంగా వచ్చిందే దశరథ మహారాజ కృత కామాక్షి స్తోత్రం. ఇది చాలా ప్రాచుర్యం

పనులు ఉన్నాయి. కనుక, సకారాత్మక ఆలోచన ద్వారా దేశ పురోగతిలో అందరూ కీలకపాత్ర వహించాలి. కీచక పాత్ర కాదు...

ధైర్యమనేది మనలో వ్యాపించాలి. ఉద్దేశం మంచిగా ఉండాలి. ద్వేషభావం లేకుండా చూడాలి. భగవంతుడు గాలి, నీరూ ఇచ్చారు. మనం సమంగా పంచుకోవాలి. అధికారాన్ని పంచుకున్నాం. బాధ్యతను కూడా పంచినప్పుడే మనం వసుధైక కుటుంబకాన్ని సాకారం చేయగలం.

అఖండ భారతానికి సంబంధించిన విషయం, హిందూత్వ వ్యాప్తి అనేది ముందు మనలో వ్యాపించాలి. ఇంటిని బాగు చెయ్యాలి, కంటిని బాగు చెయ్యాలి. మిత్రస్య చక్షుష అంటారు... అంటే ద్వేషభావం లేకుండా మనం అందరినీ చూడాలి అని. *'ఈశావాశ్యం ఇదం సర్వం యత్కించ జగత్యాం జగత్ తేన త్యక్తేన భుంజీతా మా గృధా కశ్యస్విత్ ధనం'* మరొకరి సొమ్ముకు ఆశపడకూడదు.

**అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ గురించి రెండు మాటలు...**

దేవానాం పుర అయోధ్య.. అన్నారు అక్కడ గుడి కట్టారు. ధార్మిక విద్యా కేంద్రాలు కూడా రావాలి. ఉత్తర శక్తి– దక్షిణ భక్తి. వారి కృతి, మన సంస్కృతి కలిపి చేయాలి. అవి ఒకటైనప్పుడే భారత్ మహాన్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్, మాజీ ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్ వచ్చినప్పుడు పరమాచార్య చంద్రశేఖరస్వామి 'భారత్ మహాన్' అని ప్రస్తావించారు. ఆ మహత్వం మనకు ఇప్పుడు రావాలి. ప్రభుత్వం వచ్చింది. మహత్వం కూడా రావాలి. పరమాచార్య చెప్పిన పిడికెడు బియ్యంలాగా పంచయజ్ఞంలో వైశ్వ దేవ ప్రతినిధి కింద ముష్టి తండులం అని స్వామివారు చెప్పారు. అలా అందరూ కలుసుకోవాలి. దానం, యోగదానం జరగాలి. ప్రతి గ్రామంలోని రామాయంలో ప్రజలు దీనిని ఆచరించి ఆశీస్సులు పొందాలి.

**అయోధ్య ఒక అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం కాబోతోంది కనుక ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా అక్కడ ఎలాంటి వ్యవస్థ ఉండాలని తమ వంటి వారు భావిస్తున్నారు?**

స్వాతంత్ర్యానంతరం లౌకిక విద్యలో ప్రావీణ్యం వచ్చింది. కానీ లౌకిక విద్యలో కూడా మనం ఆత్మనిర్భరం కాలేదు. ఇంకా మనవాళ్లలో విదేశం వెళ్లి చదువుకోవాలనే అభిప్రాయం కనిపిస్తోంది. అనవసరమైన చదువులకు కూడా నేడు విదేశాలకు వెళుతున్నారు. అది ఒకవైపు ఉన్నా, ధర్మవిద్యలో ఆంధ్రప్రదేశ్‌లోనూ దక్షిణ భారతం సహా మొత్తంగా భారత్‌లో ధర్మ విద్యాసంస్థలు ఉండేవి. వాటి సంఖ్య తగ్గకుండా చూసుకోవాలి. అయోధ్యలో ధర్మ విద్యాకేంద్రం ఏర్పాటు కావాలి. వివిధ స్థాయుల్లో ధర్మ ప్రచారం కొనసాగే విధంగా ఉండాలి. అయోధ్యకు అనుబంధంగా– వజ్ ప్రాంతం, అవధి, పూర్వాంచల్‌లో కూడా ఈ కార్యక్రమాలు కొనసాగాలి. తిరుమల తిరుపతి దేవస్థానాలలో ఉన్నట్టు ధర్మ ప్రచార పరిషత్తు ఏర్పాటు చేయాలి. పండా, పూజారి, పురోహిత్ కల్యాణ యోజన ద్వారా వారికి ఉపాధి, ఉపకారం వంటివి ఏర్పాటు చేయాలి. నాద నీరాజనం వంటి కార్యక్రమాలు నిర్వహించాలి. *'హర్ పంచాయత్ మె పండిత్ హోనా! హర్ మందిర్ తిరుపతి హోనా!'*

**కాశీ, మధురల మీద అయోధ్య ప్రభావం ఎలా ఉంటుంది?**

మనకు కావలసింది భావన. మిగిలినది భగవదనుగ్రహం. శాంతి భద్రతలు మనకు చాలా ముఖ్యం. కాలం, సమయం అన్నీ కలిసి వచ్చినప్పుడు సందర్భం కూడా వస్తుంది. అంతా మంచి జరగాలనే కోరుకుందాం.

**హిందూధర్మం ఇతర మతాలకన్నా ఎలా భిన్నం?**

ధర్మమనేది సార్వజనీనం, రాగద్వేషాలకు అతీతం. జడం, చైతన్యం అన్నింటినీ సమానంగా చూడగలది, చూసేది సనాతన ధర్మం. ఇది సర్వవ్యాపకం. సర్వాత్మభావం– ఏకాత్మభావం మనది. దేహానికీ, దైవానికీ మధ్య 'దేశాన్ని' మరవద్దన్నదే యువతకు మేము ఇచ్చే సందేశం. భారతం విశ్వగురువు కావాలి...

*మంగళం కౌసలేంద్రాయ మహనీయ గుణాత్మనే*
*చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళం* ★



తాటక వధ

# మధ్య అనుబంధం

పొందింది. దశరథుడు అక్కడి పండితులను పట్టువస్త్రాలతో సత్కరించారు. దశరథుని భక్తికి మెచ్చి, అమ్మవారు దర్శనమిచ్చి *'చత్వారంతే జనుష్యంతి మదంశాః'* అంటూ, నలుగురు కుమారులు, నా అంశతో కలుగుతారు' అని చెప్పింది. అమ్మవారి అనుగ్రహంతో రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు కలిగారు.

రాముని అవతార ప్రాధాన్యత:

ఈ మానవాళిని కాపాడేందుకు, ధర్మాన్ని పరిరక్షించేందుకు ఆ భగవంతుడు పలు మానవ రూపాలలో మనుషుల మధ్య అవతరించి, తన ఆదర్శ నడవడిక ద్వారానే అనుసరించవలసిన మార్గం ఏమిటో తెలియచెప్పి, వారు అనుసరించేలా చేస్తుంటారు. అలాగే, దశరథుని కుమారునిగా జన్మించిన శ్రీరాముడు ప్రతి మనిషి తన జీవితంలో ప్రేమతో, శ్రద్ధతో అనుసరించవలసిన ధర్మాన్ని ప్రదర్శించాడు. అలాగే, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం, సామాజిక కార్యకలాపాలలో సామరస్యపూర్వకంగా పాలుపంచుకోవడం ఎలాగో చేసి చూపాడు. అందుకే హిందూ మతంలో శ్రీరామునికి అంత ప్రాధాన్యత. అందుకే, శ్రీరాముడు 'మర్యాదా పురుషోత్తముడ'య్యాడు. ఆదర్శపురుషుడుగా శతాబ్దాలుగా గౌరవాన్ని, పూజలను అందుకుంటున్నాడు.

అయోధ్య శక్తిపీఠం:

*అయోధ్య కూడా ఒక శక్తి పీఠం.* పంచభూత స్థలములలో మనకు కంచి, జంబుకేశ్వరం, అరుణాచలం, శ్రీకాళహస్తి, చిదంబరంలాగా అయోధ్యాధిష పీఠేషు పృధివ్యాధిష్వనుక్రమః అని శక్తి పంచభూత స్థలములలో పృధ్వీ క్షేత్రం అయోధ్య. శివ పంచభూత క్షేత్రములలో పృధ్వీ క్షేత్రం కంచి. అదీ కంచికీ, సరయూ నది ఒడ్డున ఉన్న అయోధ్యకు మధ్య సంబంధం.

కలియుగంలో ధర్మం దారితప్పి, ప్రజలు అలమటిస్తున్న క్రమంలో శ్రీరాముని అవసరం ఎంతో ఉన్నది. అందుకే, అయోధ్యలోని శ్రీరాముని ఆలయం అంత ప్రాధాన్యతను సంతరించుకుంది. అక్కడ శ్రీరాముడు విగ్రహరూపంలోనే ఉన్నా, ఈ మానవాళి ఆదర్శవంతమైన, ధర్మబద్ధమైన జీవితాన్ని సాగించేందుకు ఆయన ఆలంబనగా ఉంటారు. అందుకే, రామాలయ నిర్మాణం గురించి భారత దేశం ప్రజలు అంతగా పులకించిపోతున్నారు. శ్రీరాముడే వారి బలం. ★

# మహేతిహాసం

వేదం ద్వారా తెలిసే పరమపురుషుడు శ్రీరామునిగా అవతరిస్తే, వేదం ప్రాచేతసముని వలన రామాయణాకారంలో అవతరించింది. వేదంతో తుల్యం శ్రీమద్రామాయణం.

రామాయణం ఆర్షం. ఋషి ప్రోక్తం. అంటే స్మృతి. దీనిలోని ఉపదేశాలను ఆచరిస్తే ధర్మశాస్త్రానుగుణంగా నడిచినట్లే.

రామాయణం ఇతిహాసం, మహేతిహాసం. ఇతిహ = ఈ విధంగా, ఆస= జరిగింది. ఇది జరిగిన వృత్తాంతం. పురాతన మహాచరిత్ర.

రామాయణం కావ్యం ; ఆదికావ్యం, మహాకావ్యం. "పరం కవీనా మాధారం" తరువాతి కవులకిది ఆధారమైంది. దీనిద్వారా అలంకార శాస్త్రజ్ఞులు కావ్య లక్షణాలు రాసుకున్నారు. కావ్యం వల్ల కీర్తి, ధనం, వ్యవహార జ్ఞానం కలుగుతాయి. అశుభం తొలగుతుంది. చదివినపుడు అలౌకికమయిన ఆనందం కలుగుతుంది అని మమ్మటుడనే అలంకార శాస్త్రజ్ఞుడు చెప్పాడు.

రామాయణం చెప్పిన వక్తకు ఇప్పటికీ కీర్తి, ధనం లభిస్తున్నాయి. పఠితకు, వక్తకు, శ్రోతకు మిగిలిన ప్రయోజనాలు కలుగుతున్నాయి.

కవిత వింటే బాగుందనిపించవచ్చు. కాని రామాయణ పఠన, శ్రవణాలవలన పారవశ్యం, ఆనందం కలుగుతాయి. ఇలాంటి అనుభూతి కలిగించే కావ్యాలు చాలా అరుదు.

ఆదికావ్యం బయలుదేరాక, కొన్ని కావ్యాలు రచించిన తరువాత, గొప్ప కావ్యాలు బయలుదేరడం లోకంలో సహజం. అప్పటికి పరిణతి వస్తుంది. కాని ఆది కావ్యమయిన రామాయణం వంటిది మళ్లీ ఇంతవరకు బయలుదేరలేదు. దాని అనువాదాలకు నేటికీ మూలానికి లభించిన ఖ్యాతి లభించలేదు. దీనిలో శబ్దాలు, అర్థాలు, శైలి సుందరంగా ఉంటాయి. లోకంలో కొన్ని కావ్యాలలో శబ్దాలు బాగుంటాయి. కొన్నింటిలో అర్థాలు మనోహరాలు. కొన్నింటిలో శైలి రమణీయం. ఈ మూడు కమనీయంగా ఉండే కావ్యాలు అరుదు.

రామాయణం ఒక మహాయంత్రం. మాలామంత్రం. అందుకే దీనికి అంగన్యాసం, కరన్యాసం, ధ్యానం మొదలయినవి ఉంటాయి. ఇవి మంత్ర జపానికి చేసే విధులు. ప్రతి వెయ్యి శ్లోకాలకు గాయత్రీ మంత్రాక్షరాలను పొదిగారు. దీనికి మంత్రత్వం వచ్చింది. గాయత్రీ మంత్రాక్షరాలను పొదిగిన శ్లోకాలను విడిగా తీసి గాయత్రీ రామాయణమనే పేరుతో పారాయణం చేసేవారుంటారు.

'పరం కవీనా మాధారమ్' తరువాతి కవులకిది ఆధారమయ్యింది. రామకథ రాయకపోతే కవి కాదనే ఒక వాదు ఏర్పడింది. కాబట్టి ప్రతి కవి ఎంతో కొంత రామకథ రాసే రీతి ఏర్పడింది. దీనివలన దేశ భాషలలో అసంఖ్యాకంగా రామకథా కావ్యాలు, పద్యాలు, గద్యాలు, గేయాలు, వచనాలు, నాటకాలు ఇలా అన్ని ప్రక్రియలలో ఏర్పడ్డాయి. ఇపుడింకా కొత్త రామాయణాలు ఏర్పడుతున్నాయి.



రామసేతు

మహాత్మాగాంధీజీ జీవితాంతం రామనామం వదలలేదు. భారత రాజ్యాంగం పైన శ్రీరామ జీవిత చిత్రాలున్నాయి. రామరాజ్యం గొప్పదని ప్రసిద్ధి. లక్షల జనాల పేర్లు శ్రీరామ కథాపాత్రలకు సంబంధించినవి. నవమినాడు దేశంలో, ఊరూరా, పేట పేటల్లో సీతారామ కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు. విదేశాల్లో కూడా పలు భాషల్లో శ్రీరామకథ గ్రంథాలుగా అవతరించింది. కానీ వింతేమిటి అంటే ఇదే దేశంలో ప్రభుత్వం రాముడే లేడని సుప్రీంకోర్టుకు నివేదించింది.

అయోధ్యలో రామజన్మస్థానమని ఒక ప్రదేశం ఉంది. అక్కడి పోస్టాఫీసును జన్మస్థానం పోస్టాఫీసు అంటారు. అక్కడ ఒక మందిరం ఉండేది. శ్రీరాముడు జన్మించడం వల్ల ఆ ప్రదేశం పవిత్ర క్షేత్రమని స్కాందపురాణం చెప్పింది.

అయోధ్యలో సురసాదేవి ఆలయం ఉంది. దానికి పడమర పిండారక క్షేత్రముంది.

**శ్లో॥ తత్పశ్చిమ దిశాభాగే విఘ్నేశం కలపూజయేత్ (స్కాందపురాణం, వైష్ణవ ఖండం, 10 అ. 16 శ్లో. దానికి పడమట విఘ్నేశుని పూజించాలి.)**

**శ్లో॥ తస్మాత్ స్థానత ఐశానే రామజన్మ ప్రవర్తతే**
**జన్మస్థానమిదం ప్రోక్తం మోక్షాది ఫలసాధనమ్**
**విఘ్నేశ్వరా త్పూర్వభాం వాసిష్ఠాదుత్తరే తథా**
**భౌమశాత్పశ్చిమే భాగే జన్మస్థానం తతః స్మృతమ్. (పై గ్రంథం 18, 19శ్లో.)**

ఆ స్థానానికి ఈశాన్య దిశలో రామజన్మ జరిగింది. దీనిని జన్మస్థానమంటారు. విఘ్నేశ్వరునికి తూర్పున, వాసిష్ఠ క్షేత్రానికి ఉత్తరంలో, లోమశ క్షేత్రానికి పడమట శ్రీరామజన్మస్థానము అని నాలుగువైపులా కొండ గుర్తులతో ఈ క్షేత్రాన్ని పేర్కొన్నారు. శ్రీరామ జన్మస్థానం దర్శించడం వల్ల ప్రతిదినం వేయి కపిల గోవులు దానం చేసిన ఫలం లభిస్తుంది. ఆశ్రమంలో నివసించే తాపసులు ప్రతిపర్వాగ్ని హోత్రం, వేయి రాజసూయాలు చేయడంవల్ల కలిగే పుణ్యఫలం శ్రీరామ జన్మస్థానంలో నియమం పాటించడం, పాటించినవారిని దర్శించడంవల్ల కలుగుతుంది. తల్లిదండ్రుల పట్ల, గురువుల యెడల భక్తితో ఉన్నవారికి లభించే ఫలం శ్రీరామజన్మస్థానం దర్శించినందువల్ల కలుగుతుంది – అని ఆ గ్రంథంలో చెప్పారు. పై గ్రంథం 20 నుండి 25వ శ్లో॥వరకు.

ఈ స్కాంద పురాణం శక సంవత్సరం 1831లో క్షేమరాజశ్రేష్ఠి శ్రీ వేంకటేశ్వర ముద్రణాలయం, ముంబయివారు ముద్రించారు. అంటే క్రీ.శ. 1909 అన్నమాట.

# శ్రీరామ జన్మస్థానం –

సంప్రదాయం ప్రకారం పురాణాలను వ్యాసమహర్షి ద్వాపర, కలియుగ సంధిలో రచించారని చెబుతారు. చరిత్రకారులది అంగీకరించరు. ముదిగంటి గోపాలరెడ్డి పురాణాల కాలం క్రీ.పూ. 1200 నుండి క్రీ.శ. 500 వరకు అని చెప్పారు. (సంస్కృత సాహిత్య చరిత్ర 152 పుట) పురాణాల కాలం క్రీ.శ. ఆరవ శతాబ్దిలోపు అని పాశ్చాత్య పండితులు, ఆరేడు శతాబ్దుల లోపు అని మల్లాది సూర్యనారాయణ శాస్త్రి భావించారు. (సంస్కృత వాఙ్మయ చరిత్ర 70వ పుట) కాబట్టి సుమారు 1300 సంవత్సరాలకు పూర్వమే శ్రీ రామజన్మస్థానము, శ్రీరామసేతువు భారతదేశంలో ప్రచారంలో ఉన్నాయి.

రామాయణం కవులను తయారుచేస్తుంది. దేశ భాషలలోనే కాదు, విదేశీ భాషలలో కూడా కొన్ని కొన్ని మార్పులతో రామాయణాలు వెలిశాయి.

సంస్కృతంలో మహా కవులయిన భాసుడు, కాళిదాసు, మురారి, జయదేవుడు, భోజుడు మొదలైన వారెందరెన్ని కావ్యాలను వెలయించారో! హనుమంతుడే హనుమన్నాటకమనే పేరుతో ఓ నాటకం రాశాడని ప్రసిద్ధం.

వాసిష్ఠ ఆనందరామాయణం, ఆధ్యాత్మ రామాయణం, ఆశ్చర్య రామాయణం, విచిత్ర రామాయణం.. ఇలా ఎన్ని రామాయణాలు రాశారో! ఇవేవీ వాల్మీకి రామాయణాన్ని మించలేకపోయాయి.

రామాయణ సారోద్ధారమనే పేరుతో 24 రామాయణాలలో ఉండే కథలను కలిపి ములుకుట్ల నరసింహశాస్త్రి ఒక గ్రంథం రాశారు. ఆయనకు రామాయణ శాస్త్రి అనే పేరు వచ్చింది.

పూర్వకాలమే భారతంలో రామకథ ఉంది. భాగవతంలో, జైమినీ భారతంలో రామకథ ఉంది. ఇలా ఎన్ని పురాణాలలో రామకథ చేరిందో పరిశీలిస్తే అదో గ్రంథం అవుతుంది.

రామాయణానికి మొదట బయలుదేరిన 'మానిషాద' అనే శ్లోకంలోనే- మ ని స ద ప- అనే స్వరాలున్నాయి. రామాయణం వాద్యాలతో లయాత్మకంగా ఆలాపించవచ్చు. మొదటి వక్తలయిన లవకుశులు గానం చేశారు. ఇది గొప్ప శ్రావ్యమైన గేయం కూడా. అందుకే 'పాఠ్యేగేయే చ మధురం' అన్నాడు కవి.

బాలకాండలో విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు ఓ కథామాలికను చెప్పాడు. దీనిలో నాటక లక్షణాలు కూడా కనబడతాయి.



డా॥ చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మ
భాషా ప్రవీణ, విశ్రాంత అధ్యాపకులు

రామాయణం ప్రసన్న గంభీరం. కథ సాఫీగా సాగు ఓతాంటుంది. లోతుకు చూస్తే విశేషార్థాలు గోచరిస్తాయి. మానిషాద అనే మొదటి శ్లోకంలోనే విశేషార్థాలు చెబుతారు. రామాయణ గాంభీర్యాన్ని వెలువరించడానికి ఎందరో వ్యాఖ్యాతలు వ్యాఖ్యానాలు రాశారు.

రామాయణానికి మరో రెండు పేరులు కూడా ఉన్నాయి. 'సీతాచరితం', 'దశగ్రీవ వధ' అని.

ఇపుడు రామాయణంతో వ్యక్తిత్వవికాస పాఠాలు చెబుతున్నారు. 'రామాదులవలె ప్రవర్తించాలి. రావణాదులవలె ప్రవర్తించకూడదు' అని రామాయణం బోధించే ఉపదేశం. మనం రామాయణం చదువుతూంటే రాముని వలె ప్రవర్తించాలి అనే ప్రేరణ కలుగుతుంది.

రామాయణంలో ఒక వాక్యం కూడా అనృతం ఉండదని బ్రహ్మదేవుని వరం. దీని వలననే రాముని రహస్య చరిత్ర, ప్రకట చరిత్ర వాల్మీకికి దర్శనమివ్వడం చేత వాల్మీకి ఈ మహాకావ్యం రచించగలిగాడు.

గిరులు, నదులు భూమిపై ఎంతకాలం ఉంటాయో రామకథ అంతకాలం ఉంటుందని బ్రహ్మవాక్కు. దానికి తిరుగులేదు. ఈ విషయాన్ని సోదాహరణంగా వివరిస్తే అదో గ్రంథం అవుతుంది. అంత గొప్పది శ్రీమద్రామాయణం.



కౌశిక యాగ రక్షణ

రామజన్మస్థానం లాగే రామసేతువు కూడా వివాదాస్పదమయ్యింది. దానిని కూలగొట్టడానికి కూడా గత ప్రభుత్వం ప్రయత్నించింది. రాముడే లేనందువల్ల అది శ్రీరాముడు నిర్మించింది కాదని వారి అభిప్రాయం. అది శ్రీరామసుతేవే అని 1637 ప్రాంతంలో ఉన్న ప్రముఖ కవి వేంకటాధ్వరి విశ్వగుణదర్శమనే చారిత్రకమైన విలువ కలిగిన గ్రంథంలో చెప్పాడు. వేంకటాధ్వరి తన కాలంలో భారతదేశంలో అనేక విషయాలను వర్ణించాడు. ఆయన వర్ణించిన శ్రీరామసేతువిది. (సంస్కృతీ సాహిత్యచరిత్ర, 695వ పుట)

**శ్లో॥ పాతుల పాతకినో జనా న శరణాన్ పాతుం తమ స్సాగరమ్**
**యాతుం యాతు పురీ మరన్ రణముఖేజేతుం దశాస్యాదికాన్**

# శ్రీరామసేతువు

**సేతుం భూతనయాం ముదం విహరిణపి మేతుం యశశ్శాశ్వతం**
**దాతుం శర్మచ రాఘవేణ రచితం సేతుం సమస్యుర్మహే**
**(విశ్వగుణాచార్య చంపువు, 752 శ్లో.)**

దిక్కులేని పాపాత్ములను కాపాడేందుకు అజ్ఞాన సముద్రాన్ని త్రాగి వేయడానికి, రాక్షస పట్టణమైన లంకకు పోయేందుకు, రావణాది శత్రువులను చంపేందుకు సీతను తీసుకు వచ్చేందుకు, శాశ్వత యశస్సును పొందేందుకు, సుఖానిచ్చేందుకు రాఘవుడు నిర్మించిన సేతువుకు నమస్కరిస్తున్నాము.

సేతువుకు ఉపయోగించిన రాళ్లకొక ప్రత్యేకత ఉంది. అవి నీళ్లలో తేలతాయి. అవి అలా తేలడానికి కవి చమత్కారంగా ఒక హేతువు నూహించాడు.

**శ్లో. లంకాపురే పఙ్త్తిముఖేన రుద్ధాం**
**భూమే స్సుతాం భూమి భృతానుబన్ధాత్**
**సేతూభవన్త స్స్వయమాప్లవన్తే**
**ప్రీతిం పునః ప్రాపయితుం పయోధౌ**
**(పై గ్రంథం 754 శ్లో.)**

రావణుడా లంకాపురంలో సీతను బంధించాడు.ఆ సీతకు భూమి తల్లి. కొండలు భూమిలో ఉంటాయి. ఆ అనుబంధం వల్ల భూపుత్రియైన సీత దగ్గరకు శ్రీరాముని పంపడం కోసం కొండలు సముద్రంలో సేతువయి తామే తేలుతున్నాయి.

**శ్లో. అంభోరాశిం వానరా లఙ్ఘయన్త్వి**
**త్యేత ద్వ్యాజీకృత్య రాజీవనేత్రః**
**అంహోరాశేర్లఙ్ఘనార్థం నరాణాం**
**ముద్రాం రాశౌ సేతు ముచ్చై రబధ్నాత్ (పై గ్రంథం 754 శ్లో.)**

వానరులు సముద్రాన్ని దాటుదురు గాక అని ఈ వ్యాఖ్యలతో శ్రీరాముడు మనుష్యుల పాపాలు పోగొట్టుకోవడం కోసం సముద్రంలో పొడవుగా సేతువును కట్టించాడు. దీనివల్ల తేలే రాళ్లు గల ఆ సేతువు శ్రీరాముడు నిర్మించిందని, అది పాప పరిహారం చేస్తుందని వేంకటాధ్వరి కాలానికి ధార్మిక హిందువులకు విశ్వాసం ఉందని స్పష్టం. ఇప్పటికీ ధార్మిక హిందువుల భావన ఇదే. ★

# రామాయణం–రాష్ట్రీయ దృక్పథం

రామాయణం చదవడం, వినడం, చెప్పడం వల్ల రాష్ట్రీయ దృక్పథం ఏర్పడుతుంది. ఈ మహత్తర ప్రయోజనం కోసమే రామాయణం రచించారు. తన జాతినీ, తన ధర్మాన్నీ, తన దేశాన్ని, తన సంస్కృతిని రక్షించుకోవడానికి వ్యక్తిని సంసిద్ధం చేసే గుణం రామాయణానికుంది. అదే లేకపోతే హిందుత్వం ఇన్నాళ్లుండేది కాదు. హిందుత్వమే ఈ దేశ రాష్ట్రీయత. రాష్ట్రీయత అంటే జాతీయత– భారతీయత. రాష్ట్రీయత, రాష్ట్రీయులు అంటే? అది ఇది అని స్పష్టంగా తెలినప్పుడు ఆ భావాలు రామాయణంవల్ల ఎలా నాటుకొంటాయో, లేదా నాటుకొన్నాయో స్పష్టంగా తెలుస్తుంది.

ప్రతి దేశానికి ఒక రాష్ట్రీయ ధ్వజం ఉంది; తమదంటూ భావించే స్థిరంగా ఎల్లలున్న ఓ భూభాగముంది; ఏర్పరచుకున్న రాజ్యాంగముంది; తమలో పుట్టిన శ్రేష్ఠ మానవుల పరంపర ఉంది; తీర్థక్షేత్రాలున్నాయి – నదీనదాలున్నాయి; వేల యేండ్ల చరిత్రలో జరిగిన మరపురాని సంఘటనలకు సాక్షీభూతంగా నిల్చున్న కొండలున్నాయి; గుట్టలున్నాయి; వనాలున్నాయి; గ్రామాలున్నాయి; నగరాలున్నాయి; పుస్తకాలున్నాయి; వీటన్నిటికీ ఓ చరిత్ర ఉంది. భౌతిక సంస్కృతి ఉంది. భావచైతన్యముంది.

ఇవన్నీ నావి అని యెవడనుకుంటాడో, ఎవడు పరిరక్షిస్తాడో, పునరుద్ధరిస్తాడో



వాడు రాష్ట్రీయుడు– ఆ భావనే రాష్ట్రీయత. ఇవి నావి వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత నా మీద ఉంది; అనే భావన, ఒక గ్రంథంవల్ల కలిగినా, ఒక వ్యక్తివల్ల కలిగినా, ఒక సంఘటనవల్ల కలిగినా, ఒక్క వాక్యంవల్ల కలిగినా – ఒక పదంవల్ల కలిగినా చివరికి ఒక అక్షరంవల్ల కలిగినా చాలు, ఆ దేశం, ఆ జాతి స్థిరపడతాయి. ఆ ధర్మం విస్తరిస్తుంది; ఆ సంస్కృతి పరిమళాల పూలు పూస్తుంది. ఈ పని రామాయణ గ్రంథం చేస్తుంది. అందులోని పాత్రలు చేస్తున్నాయి; సంఘటనలు చేస్తున్నాయి. దృశ్యాలు చేస్తున్నాయి; అక్షరాలు చేస్తున్నాయి.

ఆశ్రమాల్ని, యజ్ఞకార్యాల్ని విధ్వంసం చేస్తున్న రాక్షసులను అణచివేయడానికి రాజు సహకారం తీసుకోవాలి. అది నాడైనా నేడైనా తప్పదు. విశ్వామిత్రుడు దశరథుని దగ్గరికి వచ్చి రామలక్ష్మణుల్ని పంపాలని అడిగాడు. విశ్వామిత్రుని వెంబడి రామలక్ష్మణులు బయలుదేరారు. విద్యలు నేర్చుకొన్నారు; లోకమంటే ఏమిటో తెలుసుకొన్నారు. సంస్కారాలు అలవడ్డాయి. ధైర్యం, సాహసం, విజిగీష నాటాడు విశ్వామిత్రుడు. విశ్వామిత్రుడాశించింది తాత్కాలిక ప్రయోజనం కాదు. రామునికి సుదీర్ఘమైన భవిష్యత్తున్నది. ఆయన చేసే కార్యాలు రాష్ట్ర హితకారకమై ఉండాలి. ఈ జాతి జీవన సాంస్కృతిక మూల్యాల్ని పరిరక్షించే రాష్ట్రీయ శక్తి నిర్మాణానికి రామాయణంలోని ఇలాంటి సంఘటనలెన్నో దోహదం చేశాయి.

శ్రీరాముని ప్రస్థానంలో మరో ఘట్టం అయోధ్యను వదలి అడవికి వెళ్లడం. ఇది పితృవాక్య పరిపాలన అని మనం మురిసిపోవచ్చు. కాని అంతర్గతార్థం మరొకటున్నది. ఏ దేశానికైనా పరిశ్రమలు (వ్యవసాయం, గోపాలన, వస్త్రోత్పత్తి) మూలకందాలే, అయినా ఆయువు పట్టులు మాత్రం విద్యానిలయాలే. ఆనాడు అలాంటి విద్యానిలయాలు ఎక్కువగా అరణ్యాల్లోని ఆశ్రమాల్లోనే ఉన్నాయి. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభువులది. పదునాలుగేళ్లు అరణ్యవాసంలో ఉన్నాడు. తోడు సీత వున్నది; లక్ష్మణుడు ఉన్నాడు. చివరి సంవత్సరంలో మాత్రమే సీతాపహరణం జరిగింది. అయితే ఈ పదమూడేళ్ల పైచిలుకు కాలంలో ఈ ఆశ్రమాల్ని, ఈ విద్యాలయాల్ని పరిరక్షిస్తూ వచ్చాడు శ్రీరాముడు. ఎందుకీ పరిరక్షణ! వ్యక్తిగా తనకు కలిగే లాభాలేం లేవే! ఇది రాష్ట్ర హితకార్యం. ఈ కార్యంలో రామునికి మనుష్యుల సహకారమే కాదు; సర్వప్రాణుల సాయం లభించింది.

ఒక్కోసారి అధర్మం ధర్మం నెత్తిన కూచుంటుంది. ధీర చిత్తంతో ధార్మికుడు ఆ అధర్మాన్ని యెదుర్కోవాలి. రాముడు ధీరచిత్తుడైన ధర్మమూర్తి; రావణుడు అధార్మికుడు; సీత ధర్మం. రాముని హృదయం చలించినా అధర్మాన్ని అణచాలనే నిశ్చయించాడు. సుగ్రీవునితో స్నేహం చేశాడు. ఆంజనేయుడు పెద్ద బంటయ్యాడు. నలనీల అంగదాదులు బాసటగా నిలిచారు. రావణునితో యుద్ధం జరిగింది. రావణుడు మరణించాడు. అధర్మం అంటగంటింది. ధర్మం ప్రకోపించింది. దీని వెనుక రాష్ట్రీయ శక్తులకొక ఉపదేశమున్నది. అలాంటి దుర్మార్గులకు బుద్ధి చెప్పడానికి ధర్మవారధి నిర్మాణం కావాలి; ధార్మిక శక్తుల పునరేకీకరణ జరగాలి. అదే జరిగింది, రామాయణంలో!

నిజమే మరి ఈనాడు రాష్ట్ర హిత శక్తులు ఆ విజయాన్ని భావించి ఎలాంటి స్ఫూర్తి పొందాలి! తన దేశమే తన ఇల్లుగా భావించాలి. ఈ ఇంటిని ఆక్రమించి, ఈ సంపదను అనుభవించి తమ సొంతం చేసుకోవాలనుకొనే అసురీశక్తులే దురాక్రమణ శక్తులుగా భావించాలి. ఈ అధార్మిక అసుర శక్తులనే తరిమిగొట్టడానికి భారతీయులందరూ ఏకం కావాలి. కుల, వర్ణ, వర్గ, భాష, ప్రాంతీయ భేదాల్ని విడనాడాలి. ఈ ఆదర్శాన్నే రామాయణం ప్రతి భారతీయుని హృదయంలో నాటుతుంది.




ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి

తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఉ.వి.

రావణ వధ జరిగింది. ఇక అయోధ్యకు వెళ్లాలి. ఆ సమయంలో లక్ష్మణునికో చాపల్యం కలిగింది. ఈ సుందర శ్రీలంకలోనే ఉందాం అన్నాడు. రామునికామాట రుచించలేదు. 'లక్ష్మణా! ఈ లంక బంగారుది కాని గాక, నాకు రుచించదు సుమా! కన్న తల్లీ, కన్న నేల స్వర్గం కన్నా మిన్నరా తమ్ముడా!' అన్నాడు. **'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి'** అన్న రామన్న మాట ఈనాటికీ తారకమంత్రమే.

ఎందుకామాట రామన్న నోట వచ్చింది. ఏనాడైనా ఈ హైందవీ సంతానం కన్నతల్లినీ, కన్న నేల తల్లినీ మరచిపోతారని ఆనాడే రాముడనుకొన్నాడా! మరచిపోతే పారతంత్ర్యంలో పడి గిల గిల కొట్టుకొంటారని చేసిన హెచ్చరికనా ఇది! ఇంత దూరదృష్టి ఆ రామయ్య తండ్రికెందుకు కలిగింది!

నిజమే! ఆ హెచ్చరిక ఈ జాతి మరచిపోయింది. తీర్థయాత్ర ప్రాధాన్యం – పరమార్థం 'రాష్ట్రీయ చైతన్యమే' అన్న సంగతి మరచిపోయారు. కుల, వర్ణ, వర్గ వైషమ్యాలు పెల్లుబికాయి. అంటరానితనం వెంటాడింది. అంతర్యుద్ధాలు మొదలయ్యాయి. పరాయి కిరాతక సైన్యాల దోపిడీకి దేశం గురయ్యింది. ఫలితం వేయేండ్ల బానిసత్వం. విషాదయోగంలో మునిగిపోయిన అభినవ భారతార్జునులు మేల్కొన్నారు. "హతోవా ప్రాప్యసే స్వర్గం – జిత్వావా భోక్ష్యసే మహీం" (చనిపోతే స్వర్గం – విజయం సాధిస్తే దేశం) అనుకొన్నారు. రామాయణ భారతాది గ్రంథాలే రాష్ట్రీయోద్యమానికి ఊపిరి పోశాయి. ఆ గ్రంథ నాయకుల ఆదర్శాలే ఈ ఉద్యమ నిర్మాతల కనుసరణీయాలైనాయి. ఆ కారణాన్నే రామాయణం రాష్ట్రీయ గ్రంథమయింది. మరీ ఉత్తర భారతంలో పంచమవేదమయ్యింది. ఏ నోట విన్నా ఈనాడు ఆ రామన్న నోటి మాట వినబడడానికి కారణం ఇదే.

సీతా పరిత్యాగం

ఈ రాముని ప్రస్థానంలో ఎందరో తోడ్పడ్డారు. రాముడు రాష్ట్ర దేహమైతే, ఆ తోడ్పడ్డ వారందరూ అవిభాజ్యమైన అవయవాలు. దేహ గమనానికి అవయవాల సంపూర్ణ సహకారం అవసరం. ఆ రాష్ట్ర దేహానికి రాష్ట్రీయతే ఆత్మ; ఆ ఆత్మకు నాశం లేదు. ఉంటే ఈ దేశం ఉండదు. ఈ దేహం ఉండదు.

ఆనాడు జటాయువు సీతామాతను భారతమాతగానే భావించిందని ఈనాడు మనం అర్థం తీసుకోవాలి. కన్నతల్లిని కాపాడడానికి, కన్నకొడుకు పూనుకోకుంటే మరెవరు పూనుకొంటారని ప్రశ్న వేసుకోవాలి. రామాయణంలో ఋష్యశృంగ, విశ్వామిత్ర, వశిష్ఠాది మహామునులు కనిపిస్తారు. 'దురాక్రమణ శక్తుల ధాటికి తట్టుకోలేక రాజదండం మట్టి గరచినప్పుడల్లా ధర్మదండం ప్రజల్ని మేల్కొల్పుతుంది'. సరిగ్గా ఆ మహర్షులందరూ ఇదే పని చేశారు. రాష్ట్ర హితార్థం వారు బ్రతికారు, మరణించారు. రామయ్ణి నది దాటించిన గుహుడు, తన ఎంగిలి తినిపించిన శబరి అహితం చేస్తున్నాననుకొని హితమే చేసిన మంథర, రావణునికి ధర్మాధర్మాల్ని ఉపదేశించిన మండోదరి, అన్న అన్యాయాల్ని భరించలేక రాముణ్ణి శరణన్న విభీషణుడు, అధికారాన్ని ఆశించక పాదుకలతో పరిపాలన కొనసాగించిన భరతుడు ఒక్కరా ఇద్దరా అందరికి అందరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించినవారే; రాష్ట్ర దేవోపాసన చేసినవారే. ఈ మట్టిని ప్రేమించేవాడే రాష్ట్రీయుడవుతాడు; నిందించేవాడు రాష్ట్ర ద్రోహి అవుతాడు. ఈ సనాతన ధర్మంలో అనాదికాలం నుండి గురువుగా సంకేతింపబడుతూ వస్తున్న భగవధ్వజం ముందు తలవంచేవాడు రాష్ట్రీయుడవుతాడు; తలవంచని వాడు రాష్ట్రద్రోహి అవుతాడు. ఇక్కడి దేవాలయాల్ని, విద్యాలయాల్ని, మఠ మందిర ఆశ్రమాల్ని, పరమ పవిత్రంగా భావించేవాడు రాష్ట్రీయుడవుతాడు; భావించని వాడు రాష్ట్ర ద్రోహి అవుతాడు.

ఈ విధంగా ఈ దేశ పౌరునిలో రాష్ట్రీయ దృక్పథం ఏ గ్రంథం కలిగించినా, ఆ గ్రంథం సమాదరణీయమే అవుతుంది. మనసు విడదీసి మన ఇంటికి చిచ్చుపెట్టి, మన నాశనాన్ని కోరే గ్రంథాల కన్నా, మనల్ని కలిపి ఉంచి మన అభ్యుదయాన్ని ఆకాంక్షించే గ్రంథాలు నిత్యపారాయణ గ్రంథాలవుతాయి. అవి నింగీ, నేలా, నీరూ, నిప్పూ ఉన్నంతకాలం ఉంటాయి; అన్నీ పోయినా ఆ నాదాలు రోదసి కుహరంలో ప్రతిధ్వనిస్తుంటాయి. కడుపులో కెలుకుతుంటాయి. గుండెను కదలిస్తుంటాయి. సుప్తరాష్ట్రీయాత్మను మేల్కొల్పుతుంటాయి. రామాయణం లాగా సార్వకాలీనమైన సార్వజనీన పరంజ్యోతిలా వెలుగుల్ని చిమ్ముతుంటాయి.

రామాయణం అప్పుడూ – ఇప్పుడూ – ఎప్పుడూ అవసరమే అంటారు –సాధ్వి నిర్మలానంద భారతీ మాతాజీ. మనుషులలో ఎన్ని రకాల స్వభావాలు ఉన్నాయో క్లుప్తంగా చిత్రీకరించిన గ్రంథం; మానవ మనస్తత్వ దర్శనం రామాయణ. మానవునికి ఎన్నో అవస్థలు, ఏ అవస్థలో ఏమి చేస్తే సమాజం సుస్థిరంగా ఉండగలదో వేదాలను ఆశ్రయించి నిర్ణయించినది రామాయణం. రాజనీతి, రాజ ధర్మం, ప్రజాతంత్రం, న్యాయం, శిక్ష సమాజంలో దేని దేనికి ఎప్పుడు ఎంత ప్రాముఖ్యం ఇవ్వాలి అని విశదీకరించేది రామాయణం. లక్ష్మణరేఖ లాంటి అద్భుత విజ్ఞానాన్ని ప్రకటించింది రామాయణం. నైతిక విలువలు సుఖశాంతులను స్థాపించడానికి కావలసిన వ్యవస్థ గురించి వర్ణించినది రామాయణం. ఎవరితో ఎవరు ఎట్లు ప్రవర్తించవలెనో, వ్యవహరించవలెనో వివరించినది రామాయణం. ఋషులు – వైజ్ఞానికులు, రాష్ట్ర రక్షకులు, లోక కళ్యాణమునకు పాటుపడేవారు అని, ఆ పరంపర పవిత్రతను, కర్తవ్యాన్ని సూచించినది రామాయణం.

తల్లి, తండ్రి, గురువు, సోదర, భార్య, భర్త, స్నేహితుల, బంధువులు, రాజు,



అహల్యా శాపవిమోచనం

ప్రజల పరస్పర కర్తవ్యం ఎలా నిర్వహించాలో నేర్పి జాలి మర్యాదలను కాపాడిన శాస్త్రం రామాయణం. బలహీనులు, రోగగ్రస్తులు, వికలాంగులు, పేదవారి పట్ల సమాజ కర్తవ్యం, రాజు బాధ్యతను స్పష్టం చేసిన కర్తవ్య దర్శనం రామాయణం. అన్ని మర్యాదలను కాపాడిన మర్యాదా పురుషోత్తముని దివ్య చరిత్ర రామాయణం.

నిద్రలేస్తూనే "రామా! నీ చల్లని చూపు నాపై ఉండాలి తండ్రీ!" అని అంటారు. కష్టాలొస్తే రామా! ఎక్కడున్నావయ్యా! అని అంటారు. ఎవరైనా అపవాదు వస్తే – రామ్! రామ్! నేను చెయ్యలేదు అని అంటారు. అయ్యో రామా! నేనట్లా అనలేదు అని అంటారు. విచారం ప్రకటిస్తే– హా! రామా! ఎంత పని అయినదయ్యా అంటారు. ఒకరికొకరు కలిస్తే – రామ్ జీ కి కసమ్! అంటారు. అలసిపోతే – హమ్మ రామా! అయిపోయిందిరా పని అని అంటారు. చనిపోతే – రామ్ నామ్ సత్య హై అని తీసుకెళ్తారు.

ఈ విధంగా రాముని భావంతో ఇక్కడి ప్రజా జీవనం పెనవేసుకొని ఉంది. ఇంటా ఒంటా అంతటా రామనామమే వినిపిస్తున్నది; కనిపిస్తున్నది. ఇంటింటా రామాయణం ఉంటే ఇంటింటా నీతి నియమాలను స్థాపించినట్లే. ప్రతి వ్యక్తి తన జీవితాన్ని సార్థకం, ధన్యం చేసుకోగలడు. ఒక్క రాముని చరిత్ర 'జీవన దర్శనం' అని అనవచ్చు. అడుగడుగున సమదర్శన, వివేకము, స్థిత ప్రజ్ఞతను నింపిన రాముని జీవనం మానసిక – ఆత్మిక ఉన్నతికి ఒక ఔషధమే. ★

# అయోధ్య రథికుడు

క్రాంతి



మన సంస్కృతిలో రథయాత్ర అనే పదానికి ఎంతో పవిత్రత ఉంది. దేశ వ్యాప్తంగా ఆలయాల్లో జరిగే ఉత్సవాల సందర్భంగా రథయాత్రలు జరపడం ఆనవాయితీ. రథయాత్ర అనగానే మనకు ముందుగా గుర్తు వచ్చేది పూరీ క్షేత్రం. తరువాత గుర్తుకు వచ్చేది అయోధ్య రామ మందిర నిర్మాణం కోసం ఆరంభమైన ఉద్యమానికి మద్దతుగా భారతీయ జనతా పార్టీ నాటి అధ్యక్షుడు లాల్ కృష్ణ అద్వానీ చేపట్టిన రథయాత్ర. దేశ రాజకీయాన్నే మార్చేసింది. సోమనాథ్ నుంచి అయోధ్యకు చేపట్టిన ఆ రథయాత్ర దేశ ప్రజల మదిలో ఈనాటికీ నిలిచి ఉంది. అద్వానీ రథయాత్రకు సుదీర్ఘ నేపథ్యమే ఉంది.

**ఉద్యమానికి బీజేపీ బాసట**

రామమందిర నిర్మాణం కోసం పోరాడాలని విశ్వహిందూ పరిషత్ నిర్ణయం తీసుకుంది. 1984లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ జీవించి ఉన్న సమయంలో ఢిల్లీలో సాధుసంతులతో నిర్వహించిన సమావేశంలో ఈ ఉద్యమానికి పునాదులు పడ్డాయి. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో షాబానో మనోవర్తి కేసు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ముస్లింలను సంతృప్తి పరిచేందుకు ఏకంగా చట్టాన్నే మార్చిన రాజీవ్ లొంగుబాటు ధోరణి ఆలోచింప జేసిందని లాల్ కృష్ణ అద్వానీ తన స్వీయకథ 'మై కంట్రీ మై లైఫ్' (నా దేశం. నా జీవితం)లో ప్రస్తావించారు. అయోధ్య ఆలయం విషయంలో హిందువుల మనోభావాలకు సంబంధించిన న్యాయమైన డిమాండ్‌ను ముస్లింలు వ్యతిరేకించడం, బాబ్రీ మసీదును తమ జీవన మరణ సమస్యగా చిత్రీకరించడం అద్వానీని ఆందోళనకు గురి చేసింది. 1986లో రామజన్మభూమి ఉద్యమం ఊపందుకోవడం, 1989 నాటికి దేశ వ్యాప్తంగా రామశిల కార్యక్రమం వేడిని పెంచాయి.

1989 జూన్ మాసంలో హిమాచల్ ప్రదేశ్ పాలంపూర్‌లో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో బీజేపీ రామజన్మభూమి ఉద్యమానికి పూర్తిస్థాయి మద్దతు ఇచ్చింది. కుహనా లౌకిక వాదానికి వ్యతిరేకంగా నిజమైన లౌకికవాదం, సాంస్కృతిక జాతీయ వాదం కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని అద్వానీ ప్రకటించారు. బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలోనూ అయోధ్య అంశానికి చోటు దక్కింది. అప్పుడు లోక్‌సభలో బీజేపీకి ఉన్న సీట్లు కేవలం రెండే. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 85 సీట్లు దక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీ 197 సీట్లు సాధించింది. రెండో స్థానంలో ఉన్న జనతాదళ్‌కు 143 సీట్లు వచ్చాయి. బీజేపీ, వామపక్షాలు బయటి నుంచి ఇచ్చిన మద్దతుతో విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (జనతాదళ్) నేషనల్ ఫ్రంట్ పేరుతో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

ఎన్నికలకు ముందే సీట్ల సర్దుబాటు కోసం బీజేపీ, జనతాదళ్ మధ్య చర్చల సందర్భంగా అయోధ్య అంశం చర్చకు వచ్చింది. అప్పుడు వీపీ సింగ్ ఓ ఆశ్చర్యకరమైన వ్యాఖ్య చేశాడు. 'అక్కడ మసీదు ఎక్కడుంది.. ఉన్నది మందిరమే.. అ కట్టడం తోపు తోస్తే కూలిపోతుంది..' అన్నారు. ఈ విషయాన్ని ప్రముఖ పాత్రికేయుడు అరుణ్ శౌరీ ఒక వ్యాసంలో ప్రస్తావించారు. ఎన్నికల తర్వాత 1990 ఫిబ్రవరిలో సాధువులు కరసేవకు పిలుపునిచ్చారు..అయితే వీపీ సింగ్ రామాలయ నిర్మాణంపై నాలుగు నెలల్లో పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడంతో వాయిదా వేసుకున్నారు. ఈ గడువు పూర్తయినా ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేశారు. దీంతో ఆ అక్టోబర్ 30న కరసేవ చేయాలని వీహెచ్‌పీ నిర్ణయించింది. ఈ సందర్భంగా అద్వానీ హిందీ వారపత్రిక 'పాంచజన్య'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'వీపీ సింగ్ ప్రభుత్వం కరసేవను భగ్నం

చేయాలని ప్రయత్నిస్తే భారత దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని ప్రజా ఉద్యమం జరుగుతుంది..' అని హెచ్చరించారు.

### పాదయాత్ర నుంచి రథయాత్ర

అక్టోబర్ 30న అయోధ్యలో విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన మహత్తర కార్యక్రమానికి బీజేపీ వంతుగా దేశ ప్రజలను సమాయత్తం చేసేందుకు సిద్ధమయ్యారు అద్వానీ.. ఇందు కోసం సోమనాథ్ నుంచి అయోధ్యకు పాదయాత్ర చేయాలని తలపెట్టారు. ఇదే విషయాన్ని ఆయన నాటి బీజేపీ ప్రధాన కార్యదర్శుల్లో ఒకరైన ప్రమోద్ మహాజన్‌తో ప్రస్తావించారు. సెప్టెంబర్ 25న దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి లేదా అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా పాదయాత్ర మొదలు పెట్టాలని అనుకున్నారు. అయితే ఇంత తక్కువ సమయంలో అంత దూరం పాత్రయాత్ర ద్వారా అయోధ్య చేరుకోగలమా అనే చర్చ జరిగింది. ప్రత్యామ్నాయంగా కారు లేదా జీపులో వెళితే! అనే అలోచన వచ్చింది. చివరకు ప్రమోద్ మహాజన్ చేసిన సూచన అద్వానీకి నచ్చింది. అదే ఈ రథయాత్ర.

రామమందిర నిర్మాణం కోసం తలపెట్టిన ఈ యాత్రకు పవిత్రమైన రథయాత్ర పేరును ఎంచుకున్నారు. సెప్టెంబర్ 12, 1990న రథయాత్రపై ప్రకటన చేశారు అద్వానీ.. సెప్టెంబర్ 25న సోమనాథ్ నుంచి ప్రారంభమయ్యే రథయాత్ర అక్టోబర్ 30న అయోధ్య చేరుకుంటుందని తెలిపారు. రథయాత్ర ఉత్తర భారతదేశానికే పరిమితం చేయకుండా దక్షిణాదికి కూడా సాగాలని నిర్ణయించారు.. 10 వేల కిలో మీటర్ల మేర సాగే ఈ యాత్ర కోసం ఓ మినీ ట్రక్కును రథం రూపంలో సిద్ధం చేశారు. గుజరాత్‌లో(సోమనాథ్) ప్రారంభమయ్యే రథయాత్ర మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, హరియాణా, ఢిల్లీ వరకూ మొదటి దశలో.. రెండో దశలో బెంగాల్ సరిహద్దులో బిహార్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించి అయోధ్య చేరుకోవాలని రూట్ మ్యాప్ రూపొందించారు.

### సోమనాథ్ ప్రాశస్త్యం

అద్వానీ రథయాత్రను సోమనాథ్ నుంచి ప్రారంభించడం వెనుక స్పష్టమైన కారణం ఉంది. గుజరాత్‌లోని సముద్ర తీర పట్టణం సోమనాథ్. ఇక్కడ వెలసిన ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయంపై లెక్కలేనన్ని సార్లు విదేశీ శక్తులు శతాబ్దాల పాటు దండయాత్రలు చేశాయి. మహ్మద్ గజనీ, అల్లావుద్దీన్ ఖిల్జీ సహా ఎందరో ముష్కరులు సోమనాథ ఆలయాన్ని కొల్లగొట్టి ధ్వంసం చేశారు. శివలింగాన్ని పెకిలించి, మసీదుగా మార్చి హిందువుల మనోభావాలను అవమానించారు. ఇండోర్ మహారాణి అహల్యాబాయి సోమనాథ్ ఆలయాన్ని పునర్ నిర్మించినా కాలక్రమంలో శిథిలావస్థకు చేరింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం సోమనాథ్ ఆలయం ఉన్న జునాగఢ్ సంస్థాన స్వాధీనంలో నాటి హోంమంత్రి సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత నాటి కేంద్రమంత్రి కేఎం మున్షీ సోమనాథ్ ఆలయ పునర్ నిర్మాణం చేపట్టారు. ప్రధాని నెహ్రూ వ్యతిరేకించినా పటేల్ అండగా నిలవడంతో ఆలయ పునర్ నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. సోమనాథ్ స్ఫూర్తితో అయోధ్యలో రామాలయ నిర్మాణం జరగాలని అద్వానీ తలపెట్టారు.

### దేశ ప్రజల నీరాజనం

సెప్టెంబర్ 25వ తేదీన సోమనాథ్ మందిరంలో జ్యోతిర్లింగ పూజ తర్వాత లాల్ కృష్ణ అద్వానీ రథయాత్ర ప్రారంభమైంది. బీజేపీ అగ్రనేతలు విజయరాజే సింధియా, సికిందర్ భక్త్, ప్రమోద్ మహాజన్‌తో పాటు పార్టీకి ఆశాకిరణమైన మరో ముఖ్య నాయకుడు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయనే నరేంద్ర మోదీ (నేటి ప్రధాని). సోమ్‌నాథ్ పట్టణం అశేష జనవాహినితో నిండిపోయింది. 'సౌ గంధ్ రామ్‌కీ ఖాతే హై.. మందిర్ వహీ బనాయింగే..' నినాదం మార్మోగింది. గుజరాత్‌లో అడుగడుగునా అపూర్వ స్వాగతాలతో రోజుకు 300 కిలో మీటర్ల చొప్పున 600 గ్రామాల మీదుగా రథయాత్ర సాగింది. జెట్‌పూర్ అనే గ్రామంలో కొందరు యువకులు ఎంతో అభిమానంతో మగ్గు నిండా తమ రక్తాన్ని అద్వానీకి బహూకరించి ఆశ్చర్య పరిచారు. రథయాత్రకు వస్తున్న జనాదరణ చూసి అద్వానీ ఉప్పొంగిపోయారు. అయితే ప్రమోద్ మహాజన్ మాత్రం 'అద్వానీజీ ఇది గుజరాత్ కాబట్టి ఇంత జనం వస్తున్నారు.. మహారాష్ట్రలో ఇంతమంది రాకపోవచ్చు..' అన్నారు. కానీ జరిగింది వేరు. రథం మహారాష్ట్రలో ప్రవేశించినది మొదలు రోజురోజుకీ ఆదరణ పెరిగింది.

అద్వానీ రథయాత్రకు స్వాగతం పలికేందుకు, ఆయన ఉపన్యాసం వినేందుకు యాత్రా మార్గం చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాల నుంచి జన ప్రవాహం తరలి వచ్చేది. పూలవర్షంతో స్వాగతించడంతో పాటు రథానికి హారతులు ఇచ్చి పూజలు చేసేవారు. ఆలయ నిర్మాణ సంకల్పంతో ముడిపడిన రథయాత్రకు అంతటి



శివ ధనుర్భంగం


పవిత్రతా భావం ఏర్పడింది. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు రథయాత్రను స్వాగతించారు. రామాలయ నిర్మాణ అవశ్యకత, జాతీయవాదాలను కలిపి ఆయన ఇచ్చిన ఉద్విగ్నభరిత ఉపన్యాసాలు ప్రజానీకాన్ని ఉత్రూతలూగించాయి. కుహనా సెక్యులరిజం మీద అదొక తిరుగుబాటు.

అద్వానీ రోజుకు 25 నుంచి 30 వరకూ ప్రసంగాలు చేశారు. దీనితో నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం గమ్యస్థానం చేరడం కష్టంగా మారేది. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా యాత్ర కొనసాగేది. కొన్నిసార్లు తెల్లవారి 2 గంటల సమయం దాటిపోయేది. నిద్రకు సమయం సరిపోయేది కాదు. రాత్రి ఎంత ఆలస్యంగా రథయాత్రను ముగించినా, మరునాడు కచ్చితంగా ఉదయం 10 గంటలకు తిరిగి ప్రారంభమయ్యేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ జిల్లాలకు యాత్ర ప్రవేశించిన తర్వాత ఒకసారి తెల్లవారుఝామున 5 గంటల వరకు కొనసాగింది. అయితే మరునాడు నిర్ణయించిన సమయానికే తిరిగి రథయాత్రను ప్రారంభించారు అద్వానీ.

అద్వానీ రథయాత్ర దేశంలో మత ఘర్షణలకు దారి తీసిందనే ప్రచారం జరిగినా అది అవాస్తవం అనే చెప్పవచ్చు. రథయాత్ర సాగిన ప్రాంతాల్లో ఎక్కడా గొడవలు జరిగిన సందర్భాలు లేవు. అయినప్పటికీ కొన్ని పత్రికలు రథయాత్రను రక్తయాత్రగా పేర్కొంటూ శీర్షికలు పెట్టడం ఆయనను బాధించింది. అద్వానీ ప్రసంగాల్లో ఎక్కడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదు. కొన్ని సందర్భాల్లో ఆయన సభలకు హాజరైనవారు అత్యుత్సాహంతో నినాదాలు చేసినా వాటిని వెంటనే

అపి స్వర్ణమయీ లంకా నమే లక్ష్మణ రోచతే
జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి'

**లక్ష్మణా! స్వర్ణమయమైన లంకా నగరం కంటే జన్మనిచ్చిన తల్లి, జన్మభూమి ఉన్నతమైనవి.**






సరిదిద్దేవారు. ఒక సభలో 'జో హిందూ హిత్ కీ బాత్ కరేగా.. వహీ దేశ్ పే రాజ్ కరేగా.. (హిందువుల ప్రయోజనాల గురించి మాట్లాడేవారే దేశాన్ని పాలిస్తారు) అన్న నినాదాన్ని 'జో రాష్ట్ర హిత్ కీ బాత్ కరేగా, వహీ దేశ్ పర్ రాజ్ కరేగా.. (జాతీయ ప్రయోజ నాలను కోరేవారే దేశాన్ని పాలిస్తారు) అని మార్పించారు.

దేశ సంస్కృతి, నాగరికత విలువలు పట్టని కాంగ్రెస్ పార్టీలాంటి కుహనా లౌకికవాద పార్టీలు ఓటుబ్యాంకు కోసమే మైనారిటీలను ఉపయోగించు కుంటున్నాయని అద్వానీ ప్రసంగాలలో ఎండగట్టారు. రామభక్తి ద్వారా ప్రజలు తమ శక్తిని జాగృతం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇస్లామిక్ దేశాల కంటే భారత దేశంలోనే ముస్లింలు భద్రంగా ఉన్నారంటే, అది ఈ దేశ మెజారిటీ ప్రజల సుగుణమని గుర్తు చేశారు. హిందువుల మనోభావాలను గుర్తించి అయోధ్యలో రామమందిర నిర్మాణానికి సహకరించాలని వారిని కోరారు.

మతం భారతదేశ ఆత్మ అని స్వామి వివేకానంద చెప్పేవారు.. ప్రజలకు ఏమైనా చెప్పాలంటే వారి మత భాషలోనే చెప్పాలన్నారు. ఈ కారణానే తాను మతాన్ని జాతీయవాద సందేశ వ్యాప్తికి వాడుకుంటున్నానని అద్వానీ చెప్పారు. ఈ దేశంలో రాముడు అందరికీ తెలుసు. పండుగలు, పబ్బాల సందర్భంగా వీధి నాటకాలు, కథల ద్వారా ఒక తరం నుంచి మరో తరానికి రాముడు పరిచయం అయ్యాడు. రామభక్తి ప్రజల్లో అంత బలంగా ఉన్నందువల్లే అద్వానీ రథయాత్రకు భారీగా ఆదరణ లభించింది.

**రథయాత్రకు అవరోధం**

రథయాత్రకు రోజు రోజుకీ పెరుగుతున్న ఆదరణ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. ప్రధాని వీపీ సింగ్ సమస్య పరిష్కారం దిశగా కొంత మేర ప్రయత్నం చేసినా, ఆయన సొంత పార్టీ జనతాదళ్‌కు చెందిన యూపీ సీఎం ములాయంసింగ్ యాదవ్, బిహార్ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ సాగనివ్వలేదు.

ఒకవైపు అద్వానీ రథయాత్ర కొనసాగుతున్న సమయంలోనే మరోవైపు ప్రధాని వీపీ సింగ్ నుంచి సానుకూల ప్రకటన చేయించే ప్రయత్నాలు జరిగాయి. ఉద్యమ నేతలకు అనుసంధాన కర్తగా ఎస్. గురుమూర్తి ప్రధానితో సమావేశమయ్యారు. యాత్ర కొనసాగుతున్న సమయంలోనే అక్టోబర్ 15న ఢిల్లీలో బీజేపీ జాతీయ కార్యవర్గం సమావేశమైంది. రామాలయ నిర్మాణానికి కేంద్రం అనుమతి





ఇవ్వకపోతే వీపీ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటామని హెచ్చరించింది. అది దీపావళి సమయం.. అద్వానీ తొలిదశ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి పండుగ పూట ఢిల్లీలోని ఇంటికి చేరుకున్నారు. రెండోదశ యాత్రను ప్రారంభించడానికి అక్టోబర్ 18న కోల్‌కతా వెళ్లారు. బిహార్‌లోని ధన్‌బాద్ నుంచి 30 తేదీ నాటికి అయోధ్య చేరుకోవాల్సి ఉంది.

ఢిల్లీలో ఉండగానే ప్రధాని వీపీ సింగ్ అద్వానీని పిలిచారు. సమస్య పరిష్కారం సానుకూలంగా ఉండబోతుందనే రీతిలో మాట్లాడారు. యాత్రను ఒక రోజు వాయిదా వేయమని సూచించారు. 'ఆ తర్వాత మీరు, నేను కలిసి అయోధ్య కరసేవకు పోదాం..' అని ప్రధాని ఆయనతో అన్నారు. కానీ ప్రధాని మాటల్లోని చిత్తశుద్ధిపై అద్వానీకి నమ్మకం కలగలేదు. అక్టోబర్ 21న జరిగిన కేబినెట్ సమావేశంలో అయోధ్యలో భూమి బదలాయింపుపై ఆర్డినెన్స్ తెచ్చారు. కానీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయం హెచ్చరికతో దాన్ని ఉపసంహరించారు. ఈ నిర్ణయం అద్వానీతో పాటు అయోధ్య ఉద్యమకారులను తీవ్ర నిరాశకు గురి చేసింది.

వీపీ సింగ్ ప్రభుత్వం ధోరణిని పట్టించుకోకుండా అద్వానీ తన రథయాత్రను పునః ప్రారంభించారు. అప్పటికే ఏదో కుట్ర జరుగు తున్నట్లు అర్థమైపోయింది. రథయాత్ర అక్టోబర్ 24వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని దేవర్యాలో ప్రవేశించాల్సి ఉంది. కానీ ముందు రోజు రాత్రి అంటే అక్టోబర్ 23న బిహార్‌లోని సమస్తిపూర్‌లో రథయాత్రను లాలూ ప్రసాద్ యాదవ్ ప్రభుత్వం అడ్డగించింది. అద్వానీని అరెస్టు చేసి బిహార్, బెంగాల్ సరిహద్దులోని దుమ్కా (ప్రస్తుతం జార్ఖండ్‌లో ఉంది)లోని నీటిపారుదల శాఖ బంగళాలో నిర్బంధించారు. దీంతో అద్వానీ జీవితంలోని మహత్తర అధ్యాయంగా నిలిచిన రథయాత్ర అయోధ్య చేరకుండానే ఆగిపోయింది. వెంటనే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఉపసంహరించుకుంది. వీపీ సింగ్ ప్రభుత్వం లోక్‌సభ విశ్వాసం కోల్పోవడంతో పడిపోయింది.

'నహి ధర్మ విరుద్ధస్య లోకవృత్తా దపేయుషః
దండా దన్యత్ర పశ్యామి నిగ్రహం హరియూథప'



**ధర్మానికి విరుద్ధంగా ప్రవర్తించిన వానిని, లోకాచారాన్ని అతిక్రమించిన వానిని దండించడం కంటే మరొక మార్గం లేదు.**

అద్వానీ రథయాత్ర దేశ రాజకీయాలను మలుపు తిప్పింది. ప్రజల్లో జాతీయవాద భావాలు బలంగా రూపుదిద్దుకోవడంలో ఈ యాత్ర ఎంతో దోహద పడింది. వీపీ సింగ్ తర్వాత చంద్రశేఖర్ కాంగ్రెస్ మద్దతుతో ప్రధానమంత్రి అయ్యారు. కానీ కొన్ని నెలలకే ఆయన ప్రభుత్వానికి నూకలు చెల్లాయి. వీపీ సింగ్‌తో పోలిస్తే చంద్రశేఖర్ అయోధ్య సమస్య పరిష్కారానికి కొంత చిత్తశుద్ధితో కృషి చేశారని అద్వానీ స్వీయ చరిత్రలో చెప్పడం గమనించవచ్చు.

చంద్రశేఖర్ ప్రభుత్వ పతనం తర్వాత 1991లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. అయోధ్య అంశం దేశాన్ని ప్రభావితం చేయడంతో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అంతా భావించారు. కానీ విధి వక్రీకరించింది.. మే 20న తొలి విడత పోలింగ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. 21వ తేదీన శ్రీపెరంబుదూరు బహిరంగ సభలో ఎల్‌టిటిఈ ఆత్మాహుతి దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ కారణంగా మలి విడత పోలింగ్ తేదీలు వాయిదా పడ్డాయి. జూన్ 12, 15 తేదీల్లో తదుపరి దశ ఎన్నికలు జరిగాయి. తొలి విడత 211 సీట్లకు ఎన్నికలు జరిగితే అందులో బీజేపీకి గణనీయంగా దక్కాయి.. కానీ రాజీవ్ హత్యానంతరం జరిగిన పోలింగ్‌లో సానుభూతి పవనాలు పనిచేసి కాంగ్రెస్ సీట్లు పెరిగాయి. కానీ మెజారిటీ రాకపోవడంతో పీవీ నరసింహారావు నేతృత్వంలో మైనారిటీ సంకీర్ణం ఏర్పడింది.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**



రామమందిర నిర్మాణం కోసం జరిగిన మహోద్యమం ఆధునిక హిందూ సమాజంలో ఐక్యతను నిర్మించిందని భువనేశ్వరీ పీఠం ఆరవ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానందభారతిస్వామి వారు అన్నారు. ఉద్యమంలో సాధుసంతులు, ఇతర హిందూ సంస్థలు, సాధారణ ప్రజలు కలిసి పనిచేశారని ఆయన గుర్తు చేశారు. హిందూ సమాజం కలసి కట్టుగా నిలబడి ఉద్యమం చేసిందని చెప్పారాయన. అయోధ్య ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా జాగృతి కోసం కమలానంద భారతీస్వామి ఇచ్చిన ముఖాముఖిలోని కొన్ని భాగాలు.

# అది హిందూ సమాజంలో వచ్చిన కదలిక

**అయోధ్య మందిర నిర్మాణోద్యమం ఆధునిక భారతదేశ చరిత్రలో విశిష్ట ఘట్టం. ప్రపంచ దేశాలనీ, ప్రపంచ వ్యాప్తంగా హిందువులనీ కదిలించి ఏకం చేసింది. దీనిని హిందూ సమాజ పునరుజ్జీవనోద్యమంగా చూడవచ్చా? దీని వెనుక చోదకశక్తి ఏమిటి?**

జైశ్రీరాం. భారతదేశం గురించి ఆలోచించినప్పుడు ప్రాచీనమైనదీ, సమకాలీన మైనదీ, ఆధునికమైనదీ, అభ్యుదయం ఇలాంటి పదజాలాన్ని వాడుతూ ఉంటాం. కానీ ఈ సమాజం మనకు తెలియకుండానే తన స్వభావాన్ని, తన ఉనికిని తాను స్థిరంగా ఉంచుకున్నదన్న వాస్తవం రామ జన్మభూమి ఉద్యమ వేళ అర్థమయింది. 'రామ' అన్న రెండక్షరాలు చెబితే వెంటనే లక్షలాది మంది లేచి నిలబడ్డప్పుడు ఒక రామశిల పూజ చేసినపుడు, కరసేవకు వెళ్తున్నప్పుడు, ఆ దృశ్యం చూచినప్పుడు ఈ దేశంలో, ఈ జాతిలో రాముడిని రక్తంలో రంగరించి పోతపోసి పెట్టారా అని అనిపించింది. ఇదంతా భౌతికమైన కోరికతో చేసినది కాదు. తనను తాను ఉద్ధరించుకోడానికి లేదా జాతినీ, సమాజాన్నీ ఉద్ధరింప చేయడానికి.. ఒక ఆధ్యాత్మిక భావనతోటి, హిందూ సమాజానికి అంతర్లీనంగా ఉన్న సంస్కారమే ఆ రోజు అలా ప్రకటితమైంది. అప్పటికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ప్రారంభించి 60 సంవత్సరాలు దాటింది. అదే హిందువులందరినీ కలిపే ప్రయత్నం చేస్తున్నది. అయోధ్య ఉద్యమం ఆలోచన ఆనాటి జ్యేష్ఠ ప్రచారకులు మోరోపంత్ జీ పింగళే మెదడు నుంచి వచ్చింది. ఉన్న పళంగా రాలేదు. ఆ ఉద్యమాన్ని సమాజంలోకి తీసుకుపోయిన శక్తి ఆర్ఎస్ఎస్. అయోధ్య ఉద్యమం విజయవంతం కావడానికి అనువైన వాతావరణం ఆర్ఎస్ఎస్ అప్పటికే చేసిన కొన్ని కార్యక్రమాలతో నెలకొన్నదనిపిస్తుంది. అందులో మొదటిది 1986 నాటి రామజానకీ విగ్రహాలతో రథయాత్రలు. అప్పటికి అయోధ్య విషయం పట్ల హిందూసమాజానికి అంత స్పృహ లేదు. ఉత్తర భారత తీర్థ యాత్రలు చేసి వచ్చినవారికి తప్ప జనసామాన్యానికి అవగాహన లేదు. గ్రామాల్లో కర పత్రాలు పంచి, దేవాలయానికి వచ్చిన ఆ నలుగురికి అయోధ్య వివాదం చెప్పటం రామజానకీ రథయాత్ర లతో మొదలయింది. కానీ పెద్దగా స్పందన లేదు. నిజానికి స్పందన గురించి పట్టించుకోలేదు. కానీ ఆశ్చర్యం. 1988-89లో ఒక ఇటుకను పూజించి అయోధ్యకు పంపించే కార్యక్రమం జరిగింది. ఇక సంస్థ చేతి నుంచి ఉద్యమం దాటి పోయింది. ఓ వంద గ్రామాల నుంచి ఇటుకలు పంపించ గలమేమో అనుకుని పనిచేశాం. కానీ మన ప్రమేయం లేకుండానే ఒకే గ్రామంలో ఎన్ని రామాలయాలు ఉంటే అన్నిచోట్లా ఇటుకలకు పూజ చేశారు. ఎన్ని వాడకట్టలు ఉన్నాయో అన్ని పూజలు చేశారు. విశ్వహిందూ పరిషత్‌ను, ఇతర పెద్దలను, లేదా హిందూ సంస్థలను, మఠాలు, ఆశ్రమాలు కావచ్చు; వాళ్లే వెళ్లి సంప్రదించి వాళ్లే ఇటుకను పూజించి గ్రామమంతా ఊరేగించి, ఒక కాషాయవస్త్రంలో చుట్టి, పళ్లెంలో పెట్టుకొని, నెత్తిమీద పెట్టుకొని ఎక్కడ చేర్చాలో పవిత్రంగా చేర్చిన సన్నివేశం



పెట్టుకొని, నెత్తిమీద పెట్టుకొని ఎక్కడ చేర్చాలో పవిత్రంగా చేర్చిన సన్నివేశం తరువాతి స్థాయి. ఉద్యమ స్వరూపమే మారిపోయింది. అయోధ్యకీ మారుమూల గ్రామానికీ బంధంవచ్చింది. హిందూసమాజమే ఆ మహోద్యమం నిర్వహించింది.

ఇక్కడ ఇంకొకటి చెప్పుకోవాలి. మొత్తం భారతదేశంలో శ్రీరాముడి గురించి ఇంత భావావేశం రావడానికి కారణం రామానంద సాగర్ తీసిన రామాయణం (టీవీ) ధారావాహిక. ఆ రోజున ఇంటింటా టీవీలు లేవు. వీధిలో ఒకటో రెండో ఉంటే వెళ్లి చూసేవారు. రాముడి కష్టాలు చూసి సమాజమంతా మౌనంగా రోదించింది. ఈ రామాయణం అయోధ్య ఉద్యమానికి ఒక చోదకశక్తి. శ్రీరామ చంద్రుడి ఆ జీవితం, సీతమ్మవారి ఆదర్శం. అసలు భరతుడు ఏమిటి? సమాజమేమిటి? ఆ మనుషులేమిటి? ఒకరి కోసం కోసం ఒకరు ఇంతింత త్యాగాలు చేస్తారా అని సమాజం ఆలోచించింది. తమకు తెలియక అలవాటు చేసుకున్న సంకుచితత్వం నుంచి బయటకు వచ్చింది. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. పిల్లలు, 15,16 ఏళ్ల యువతీయువకులు, 80 సంవత్సరాల వృద్ధులు కూడా కదిలి వచ్చారు. హైకోర్టులలోను, సుప్రీం కోర్టులో ప్రాక్టీసు చేసే న్యాయవాదులు వచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో ఉండే వనవాసులు, గోండులు వచ్చారు. ఢిల్లీలో ఉండే ధనికుడికి ఈ భద్రాచలం అడవుల్లో, ఆదిలాబాద్ అడవుల్లో బతికే సాధారణ గిరిజనుడికి రాముడితో ఉన్న బంధుత్వం ఏమిటనేది అర్థం చేసుకోవలసిన స్థితిలో పడే స్థాయికి ఉద్యమం ఎదిగింది. సమాజంలో కణకణాన జీర్ణించుకొని యుగాయుగాలుగా ఉన్న జన్యువు ప్రచోదనంతో ప్రభావితమై, ప్రకటితమైన ఉద్యమంగా కనబడింది.

**అయోధ్య, రాముడి పేరు వినగానే హిందూ హృదయం నిజంగానే ఉప్పొంగిపోయింది. అలాంటప్పుడు భారతీయ సమాజానికి రామచంద్ర ప్రభువుకు మధ్య ఉన్న బంధం ఎలాంటిదన్న ప్రశ్న వస్తుంది. ఆ విషయం పాఠకులకు మీ ద్వారా...**

విశాలమైనది హిందూ సమాజం. గ్రామాల్లో ఉంది, నగరాల్లో ఉంది. అడవుల్లో, సముద్రతీరాల్లో ఉంది, కొండల్లో ఉంది. ఇంత విస్తృతంగా ఉన్న హిందూ సమాజంలో సమానంగా ప్రసరించిందీ, ప్రవహించిందీ రామనామమే. ఇది కూడా మనం అయోధ్య ఉద్యమం సమయంలో దర్శించాం. ఎలా అంటే భాష, ప్రాంతం ఏదైనా ద్వారం మీద 'శ్రీరామరక్షా సర్వజగద్రక్ష' అని కనిపిస్తుంది. ప్రామీసరీ నోటు రాసినా, వీలునామా రాసినా పైన శ్రీరామజయం అని రాస్తారు. ఉత్తరం పైన అదే రాస్తారు. జీవితంలో ప్రతి అంశం ప్రారంభం శ్రీరాముడితో ఉంది. శ్రీరాముడిని తలుచుకోకుండా ఈ సమాజం ఎప్పుడూ లేదు. దీనికి ఉచ్ఛ్వాస నిశ్వాసాలు శ్రీరాముడే. ఇది కూడా ఈ ఉద్యమం ద్వారా అర్థమయింది. ఈ రోజున కూడా అయోధ్య నుంచి అక్షితలు రాగానే తండోపతండాలుగా గ్రామాలనుంచి వచ్చి నెత్తిమీద కలశాలు పెట్టుకొని మోసుకుపోతున్నారు. కాబట్టి బాహ్యంగా, భౌతికంగా వచ్చే మార్పులు ఏవి, మన సాంస్కృతికమైనటు వంటి విలువలను కదిలించలేదు. సంఘంలో ఒక చిన్న మాట ఉంటుంది. చేసి నేర్పించు, చూసి నేర్చుకో. చెప్పి నేర్పించవద్దు, నీవు ఆచరిస్తూ ఉండు. చూసి నేర్చుకుంటాడు. మధ్యలో ఎక్కడా మాట ఉండదు. పని జరిగిపోతుంది. మనిషి సంస్కారవంతు డవుతాడు. ఇదే రామాయణంలోనూ మనకు కనపడుతుంది. అదీ సంఘానికీ రాముడికీ ఉన్న బంధం. సుగ్రీవుడు ఇచ్చిన మాట తప్పుతున్నాడు. యుద్ధానికి సన్నద్ధం కావటం లేదు. మాట నిలబెట్టుకోకుండా తప్పతాగి తందనాలాడు తున్నాడు. ఆ దృశ్యాన్ని చూసి లక్ష్మణుడు ఆగ్రహావేశాలతో మాట్లాడి వచ్చిన సందర్భం చూస్తాం. లక్ష్మణున్ని మొదటిసారి పంపించింది ఇక్కడికే. రెండోసారి ఎక్కడకు పంపించారు రాములవారు! తన శత్రువు రావణాసురుడు రణక్షేత్రంలో క్షతగాత్రుడై పడి ఉంటే, దగ్గరికి వెళ్లి జ్ఞానం తెలుసుకురావయ్యా అని పంపారు. శత్రువు దగ్గర నుంచి కూడా మంచిని నేర్చుకొనే గుణం ఉండాలి. మిత్రుడైనా సరే పనిలో మందలింపు ఉండాలి. ఇది రాముడు నేర్పించాడు. అది ఈ రోజు ఆర్ఎస్ఎస్‌లో చూస్తున్నాం. సంఘం హిందూ సమాజంలో భాగం. విడిగా ఉండేది కాదు. కాబట్టి హిందూ సమాజపు స్వభావమే రాముడి తత్త్వాన్ని తీసుకొని నడుస్తున్నది. అంతగా మిళితమైనది మన జీవితం. తెలిసి కానీ, తెలియక కానీ రామాయణం లేదా శ్రీరాముని జీవితమనే చట్రంలోనే మనం ఉంటున్నాం. అప్పుడప్పుడు సుగ్రీవుడివలె పక్కకు పోతుండవచ్చు. మళ్లీ లక్ష్మణుడు వచ్చి దారిలో పెడుతుంటాడు.

**ఉద్యమంలో సాధుసంతుల పాత్రను ఎలా అంచనా వేయగలం?**

అసలు భారతదేశంలోనే సాధుసంతుల పాత్ర గొప్పది. విదేశీ దురాక్రమణ దారుల కంటే ముందు, స్వాతంత్ర్యానంతరం... ధర్మాన్ని అనుసరించి సమాజాన్ని జీవింపచేయడంలో సాధుసంతులు మార్గదర్శకులుగా ఉన్నారు. ఆ రోజుల్లో వారి దగ్గర భిక్షాపాత్ర, కమండలం తప్ప ఏమీలేవు. ఎప్పుడైతే విదేశీ ఆక్రమణ దారులు వచ్చినారో ఒక చేతిలో శస్త్రం, మరో చేతిలో శాస్త్రం రెండూ ఉన్నాయి. తాము స్వయంగా యుద్ధం చేశారు లేదా యుద్ధం చేసేవారిని తయారు చేశారు– ఒక శివాజీని సమర్థ రామదాసు తయారుచేసినట్టు. సిక్కుల్లో వాళ్ల ధర్మగురువులే యుద్ధాన్ని నడిపించారు. గురు తేగ్ బహదూర్ కావచ్చు లేదా గురుగోవిందసింగ్ కావచ్చు. సిక్కులూ హిందుత్వంలో భాగమే. విద్యారణ్యస్వామివారు, శ్రీకృష్ణదేవ రాయల కృషి. అసలు విజయనగర సామ్రాజ్య స్థాపనే ఇలాంటిది. సాధుసంతులు, పీఠాధిపతులు, శంకరాచార్యులు, జీయర్లు స్వాతంత్ర్యోద్యమంలో ముందున్నారు. జైళ్లకు పోయారు. సమాజ పేదరికాన్నే వారూ అనుభవించారు. ఆ పరంపర



సీతా స్వయంవరం

అలా కొనసాగుతూ వచ్చినపుడు అయోధ్య రామజన్మభూమి లేదా కాశీ కావచ్చు, మధుర కావచ్చు– వీటిల్లో మొదటి నుంచి, వందల సంవత్సరాల నుంచి ఆయా ప్రాంతాల్లో ఉన్న అఖాడాలు కావచ్చు, మహా మండలేశ్వరులు కావచ్చు. వాళ్లందరికీ కూడా మొదటి నుంచి ఉద్యమాలతో సంబంధముంది. నిజానికి కోర్టులో కేసులు వేసింది కూడా మహంతులే. అయోధ్య ఉద్యమంలో వాళ్లు ధార్మిక నాయకత్వం వహించి ముందు ఉన్నారు. ఆచార్య ధర్మేంద్రజీ కావచ్చు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ కావచ్చు, వారి గురువుగారు మహంత అవైద్యనాథ్ కావచ్చు. సాధ్వీ రితంబర, ఉమాభారతి వీళ్లందరు ఉన్నారు. ఆ విధంగా మొత్తం భారతదేశమంతటా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఇపుడు తెలంగాణ రాష్ట్రంలో సాధుసంతులు కావచ్చు, ఇక్కడున్నటువంటి సమాజం కావచ్చు అగ్రభాగాన నిలిచారు.

**లాల్ కృష్ణ అద్వానీ గారి రథయాత్ర గుర్తు చేసుకోవాలి కదా!**

కచ్చితంగా జ్ఞాపకం చేసుకోవాలి. అద్వానీగారి రథయాత్ర సాగుతూ ఉంటే పార్టీలకతీతంగా వచ్చి చేరారు. ఇది రాముడి కార్యం కాబట్టి. ఒకటి చెడిపోతే ఉపయోగించడానికి అద్వానీగారి యాత్రలో రెండు రథాలు ఉండేవి. నిర్మల్‌కు అద్వానీగారి కంటే ముందు రెండవ వాహనాన్ని పంపించారు. మొత్తం

వనవాసులంతా హైవే మీదకువచ్చి నిల్చున్నారు. ఇచ్చోట మొదలు అటవీప్రాంతంలో రోడ్ల మీద అందరూ వచ్చేసి దివిటీలు పట్టుకుని నిలుచున్నారు. తీరా రెండవ రథం వచ్చింది. ఆవేశంగా అందరూ హారతులు ఇస్తున్నారు. దాంట్లో అద్వానీగారు లేరని చెప్పారెవరో. వాహనంలో అద్వానీగారు లేకపోవచ్చు. కానీ మీద రాముడున్నారు (బొమ్మ) ఇచ్చేస్తున్నాం అన్నారు. కొన్నిచోట్ల అద్వానీగారు లేరంటే నమ్మలేదు.

రథయాత్ర వేళ అద్వానీగారే శ్రీరాముడన్నంతగా ఆ ప్రజల హృదయాల్లో భక్తి భావన ఏర్పడింది. ఆయనను రాజకీయనాయకునిగా కాదు, రాముడనే భావనతో చూచారు. 80వేలు,లక్షమందితో జరిగాయి సభలు. ఎవరూ లారీలలో తీసుకొచ్చిందిలేదు. అద్వానీ రథయాత్ర నిర్ణయం పెద్దమలుపు. ఎందుకంటే అది హిందూ ఓట్ కన్సాలిడేషన్‌లో భాగం. 1964లో విశ్వహిందూ పరిషత్ ప్రారం భించినపుడు చిన్మయానంద స్వామి ఇచ్చిన పిలుపు–హిందూ ఓటుబ్యాంకు. దానికి ఒక రూపం, స్థాయి 1990నాటికి వచ్చాయి. ఇట్లా హిందూత్వం, సమాజ మంతా ఒక్క తాటిపైకొచ్చి నిలబడిందంటే అది రాముడు మహాత్యం కాక మరేమిటి?

**ఈ ఉద్యమంలో వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలకు భారతీయ సమాజం ఎంతవరకు సహకరించింది?**

హిందూ సమాజ సంఘటన కోసం పనిచేస్తున్నది రాష్ట్రీయ స్వయంసేవక సంఫ్. దేవాలయాలు కావచ్చు, వేద సంరక్షణ కావచ్చు. ఇట్లాంటివి ఏవైతే ఉన్నాయో వాటన్నింటిని కాపాడుకుంటూ, వారందరినీ కలిపే పని విశ్వహిందూ పరిషత్ చేస్తున్నది. బీజేపీ హిందూ సమాజానికి రాజకీయ పార్టీ. రాజకీయ పార్టీకి ఉండవలసిన లక్షణాలు దానికుంటాయి. కానీ హిందూ సమాజంపై జరిగే దుర్మార్గాలు, అకృత్యాలు కావచ్చు. లేదా ఈ దేశంపట్ల జరిగే అకృత్యాలు కావచ్చు. వీటిపట్ల స్పష్టమైన విధానంతో వ్యవహరించడం బీజేపీ లక్షణం. అయోధ్యకు సంబంధించి హిందూ సమాజం బాధపడుతుంటే దేశంలోని ఒక్క రాజకీయ పార్టీ హిందువుల పక్షాన నిలబడలేదు. పైగా బహిరంగంగా వ్యతిరేకిం చాయి. ఆ లక్షణాలు ఇప్పటికీ కూడా వాటిలో పోలేదు. వీళ్లు మారరని హిందూ సమాజం అర్థం చేసుకుంటున్నది. హిందూసమాజంలో ఉన్న ఈ కులము, ఆ కులము, ఈ ప్రాంతం, ఆ ప్రాంతం, వీటన్నింటినీ రామనామం అధిగమిం చింది. అయోధ్య ఉద్యమంతో హిందూ సమాజానికి ఏది నాది అనే విషయం అర్థమయింది.

రామాయణం నాది, భారతం నాది. ఈ దేవాలయం నాది కదా! ఈ గోవు నాది కదా! అనే భావన హిందూ సమాజంలో అవగాహన తీసుకొచ్చింది. ఇక అశోక్‌సింఘాల్,రుషితుల్యులు. గొప్పగొప్ప శంకరాచార్యులు, మన సత్యసాయి బాబావారు, కంచి జయేంద్ర సరస్వతీస్వామివారు, వీళ్లందరూ కూడా సింఘాల్ గారిలో ఒక రుషిని చూశారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఒక విద్యుదుత్పాదక సంస్థ. దాంట్లో ఉత్పత్తయ్యే విద్యుత్తు రకరకాలుగా ఉపయోగ పడుతూ ఉంటుంది. అందువలన ఒక అద్వానీ, ఒక అశోక్‌సింఘాల్ అయినా నాగపూర్ నుంచి వెళ్లినవారే. కానీ సంఘం పనిచేస్తూ ఉన్నా, ఏదీ ఆశించి పని చేయదు. కనీసం పేరు చెప్పుకోదు. సంఘంనుంచి ప్రేరణ పొంది బయట పని చేస్తున్నవారు అదే సంస్కారంతో ఉంటారు. వారు ఏమీ ఆశించరు. 'అయ్యా ఇది మేము చేసింది కాదు, వారు చేసింది (వీహెచ్‌పీ, బీజేపీ)' అని చెబుతారు. అంతవరకే. అయోధ్యలో వారికి ఏర్పాట్లు చేసింది సంఘ అభిమానులే. తిరిగి వాళ్లను ఇంటికి దాకా తీసుకుపోయి ఒక్కొక్క కరసేవకుని అప్పజెప్పి 'అమ్మా! మీ బిడ్డను క్షేమంగా చేర్చా'మని చెప్పిందికూడా సంఘ అభిమానులే. గత వంద సంవత్సరాలుగా ఆగకుండా 24 గంటలూ పని చేస్తున్న సంస్థ సంఘం. తీసుకు పోయి జైల్లో పెడితే జైల్లో కూడా శాఖ పెట్టారు. కాబట్టి హిందూ సమాజానికి వెన్నెముక వలె ఏవైనా ఉన్నాయంటే ఈ సంస్థలే. దీన్ని సమాజం కూడా అర్థంచేసుకుంది.★



శ్రీరాముడు ఐదుశతాబ్దాల వనవాసాన్ని పూర్తి చేసుకుని తిరిగి గృహ ప్రవేశం చేయనున్నాడు. భారతీయ ఆధ్యాత్మిక- సాంస్కృతిక వారసత్వానికి కేంద్రంగా అయోధ్య తిరిగి విలసిల్లనుంది. జాతి యావత్ సంబరాలు చేసుకుంటున్న నేపథ్యంలో అయోధ్య పోరాటం మనకు ఏం నేర్పిందో గుర్తు చేసుకోవాలి. అది పట్టుదల, శ్రమ, మన హక్కును ప్రామాణికం చేసే తిరుగులేని వాస్తవాల అవసరాన్ని బోధించింది. సుప్రీంకోర్టులో మందిర మద్దతుదారులు ఘన విజయాన్ని సాధించినప్పటికీ, ఆ విజయం కోసం కోర్టుకు అందించిన కొండంత ఆధారాల గురించీ, అవి ఏమిటో ఎవరికీ తెలియదు. ఇవే బాబర్ విధ్వంసం చేసిన స్థలంలో మందిరం ఉన్నదని రుజువు చేసే శాసనాలు, విగ్రహాలు, ఇతర ఆనవాళ్లు.



అయోధ్య తవ్వకాలలో బయల్పడిన ఆలయ అవశేషాలు

# సుప్రీం ఎదుట ఆధారాలు

ఈ నేపథ్యంలోనే, జాగ్రత్తగా ఎంపిక చేసిన ప్రదేశాలలో మూడు మసీదులను బాబర్ నిర్మించిన విషయాన్ని మననం చేసుకోవాలి. లోడీ వంశంపై తాను విజయం సాధించిన పానిపట్‌లో మొదటి మసీదును బాబర్ నిర్మించాడు. ఈ విజయమే అతడికి ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలపై ఆధిపత్యాన్ని ఇచ్చింది. పానిపట్‌లో ఇప్పటికీ ఉన్న ఆ మసీదులోని శాసనం బాబర్ దాని సంరక్షకుడు, పోషకుడు అనే విషయాన్ని నిర్ధారిస్తోంది. రెండవ మసీదును సంభల్‌లో ఒక ఆలయాన్ని ధ్వంసం చేసి మరీ నిర్మించాడు. ఈ మసీదులో ఆ ఆలయ భాగాలను ఇప్పటికీ చూడవచ్చు. శ్రీమహావిష్ణువు చివరి అవతారం సంభల్‌లో ఆవిర్భవిస్తుందని హిందువులు విశ్వసిస్తారు. కనుక అక్కడ ఆలయానికి అంత ప్రాముఖ్యం. డిసెంబర్ 1528 లో బాబర్ ఆదేశాల మేరకు మీర్ బక్షి బేగ్ మసీదు నిర్మించినట్టు సంభల్ మసీదులోని శాసనం పేర్కొంటుంది.

బాబర్ కాలంలో నిర్మించిన చివరి మసీదు అయోధ్యలోనిది. సంభల్ తరహాలో హిందువులకు అత్యంత ముఖ్యమైన, పవిత్రమైన ప్రదేశమిది. శ్రీరాముడు జన్మించిన పవిత్ర ప్రదేశంగా హిందువులు భావిస్తారు. మసీదులో హిందూ శిల్పకళా శైలిని పూర్తిగా ధ్వంసం చేయకపోవడానికి ప్రధాన కారణం ముస్లిం అధికారాన్ని, ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికే అయి ఉండవచ్చు.

**పర్షియన్ ఆధారాలు**

పలువురు వామపక్ష చరిత్రకారులు అయోధ్యపై హిందువుల హక్కును సవాలు చేసినప్పటికీ, మధ్యయుగాలకు చెందిన పర్షియన్ రచనలు అయోధ్య పవిత్రతను గురించి, రాముని జన్మస్థలంగా దాని గుర్తింపు గురించి చాలా బహిరంగంగా, స్వేచ్ఛగా పేర్కొన్నాయి. అయోధ్య 'పవిత్ర క్షేత్రం' అని, చైత్రమాసంలోని తొమ్మిదవ రోజున ఒక గొప్ప మతపరమైన పండుగను అక్కడ జరుపుతారంటూ అక్బర్ దర్బారులోని చరిత్రకారుడు అబుల్ ఫజల్ పేర్కొన్నాడు. "రాముడు అయోధ్య నగరంలో జన్మించాడు...ప్రాచీన కాలం నుంచి అత్యంత పవిత్ర క్షేత్రంగా దీన్ని పరిగణిస్తూ వస్తున్నారు" అని కూడా ఆయన వివరించారు.

రామ జన్మభూమికి సంబంధించిన మరొక ఆసక్తికరమైన ప్రస్తావన, 1723 జులైలో మొగల్ అధికారులు జారీ చేసిన సనద్‌లో కనిపిస్తుంది. అయోధ్యలోని హనుమాన్ టీలాకు మార్చి 28, 1600లో ఆరు బీఘాల భూమిని అక్బర్ మంజూరు చేశాడు. అనంతర కాలంలో మొగల్ పాలకుడు ఈ సనద్‌ను 8 జులై 1723న సాధు అభయరామ దాస్ దానిని పునరుద్ధరించారు. ఈ సనద్ రచయిత తాను ఈ పవిత్రక్షేత్రానికి చెందిన వాడినని, ఇది రాముని 'మౌలాద్' (జన్మభూమి) అని ఆ సనద్‌లో పేర్కొన్నాడు. కోర్టు అధికారి హఫీజుల్లా 1822లో ఫైజాబాద్ కోర్టుకు సమర్పించిన ఒక పత్రంలో, 'బాబర్ నిర్మించిన మసీదు దశరథుడి కుమారుడైన రాముని జన్మ స్థలంలోను, రాముని భార్య సీత వంటగది పక్కన (సీతా కీ రసోయి) ఉంది' అని ప్రకటించాడు.

బాబ్రీ మసీదు ముతావల్లి, బ్రిటిష్ ప్రభుత్వానికి నవంబర్ 30, 1858న దాఖలు చేసిన తన తొలి పిటిషన్‌లో వివాదాస్పద కట్టడాన్ని మసీద్ జన్మస్థాన్ అని ప్రస్తావించాడు. అనంతరం జనవరి 21, 1870లో చేసిన అప్పీలులో దానిని మసీద్ బాబరీ వకియా జన్మస్థాన్ అంటూ పేర్కొన్నాడు.

పందొమ్మిదవ శతాబ్దంలో అరబిక్, పర్షియన్, ఉర్దూలలో రచించిన అనేక గ్రంథాలు ఆలయ విధ్వంసాన్ని, దానిపై బాబ్రీ మసీదు కట్టడాన్ని బహిరంగంగా ప్రస్తావిస్తాయి. షేక్ అజమత్ అలీ కకోరావి నమీ (1811- 1893) రచించిన తవరిఖ్-ఇ-అవధ్ అటువంటి రచనలలో ఒకటి. అవధ్ చివరి నవాబు పాలనా కాలంలో జరిగిన అనేక ఘటనలకు అతడు ప్రత్యక్ష సాక్షి. ఈ రచన 1869లో మొదలై 1886లో పూర్తయింది. జన్మస్థాన్ ఆలయంపైనే బాబ్రీ నిర్మాణం వచ్చిందన్న విషయాన్ని ఇందులో కూడా స్పష్టం చేశాడు. నవాబు పాలనా కాలంలో హిందువులు బాబ్రీ మసీదులో ప్రార్థనలు జరుపుకునే వారని, లంచాలు తీసుకుని ప్రభుత్వ అధికారులు గుట్టుగా ఊరుకునేవారని తెలుస్తోంది.

**యూరోపియన్ల వివరణ**

ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు ఆ స్థలంలో హిందూ ఉనికిని ఖరారు చేశారు. బాబర్ విధ్వంసాల తర్వాత 80 ఏళ్లకు, అంటే క్రీ.శ. 1608-1611మధ్య ఈస్టిండియా కంపెనీకి చెందిన విలియం ఫించ్ భారత్‌లో పర్యటించారు. ఆయన తన రచనలలో రాముని జన్మభూమి నగరం పట్ల హిందువులకు గల భక్తిశ్రద్ధలను వర్ణించారు. రాముని జన్మస్థల శిథిలాలలో బ్రాహ్మణులు తిరగాడుతుండడాన్ని చూశారు. అలాగే సరయు నదిలో సంప్రదాయబద్ధంగా స్నానమాచరిస్తున్న వారి పేర్లను ఫించ్ నమోదు చేశాడు. ఆయన ఎక్కడా కూడా తన రచనలో ముస్లింలు నమాజు చేస్తున్న విషయాన్ని, మసీదు గురించి పేర్కొనలేదు. ఆ ఆలయాన్ని విధ్వంసం చేసి, దానిపై మసీదును నిర్మించిన తర్వాత దానిని కొద్ది కాలం పాటు వాడకుండా వదిలివేశారన్న అభిప్రాయానికి ఇది తావిస్తుంది.

అయోధ్యను సందర్శించిన మరొక పర్యాటకుడు ఆస్ట్రియాకు చెందిన క్రైస్తవ మతప్రచారకుడు జోసెఫ్ టీఫెన్‌థేలర్. ఆయన అయోధ్యలో 1766 -1771

మిగతా 44వ పుటలో


వందే
VANDE MEDIA PVT LTD



ఓం దాశరథాయ విద్మహే
సీతావల్లభాయ ధీమహీ
తన్నో రామచంద్ర ప్రచోదయాత్

భూమిపై మానవునిగా ఆవిర్భవించిన శ్రీరాముడు ఎన్నో మంచి విషయాలను ప్రసాదించాడు. అందువల్ల రామ గాయత్రి మంత్రాన్ని పఠించడం కుటుంబాలకు సంపన్నమైన, ప్రశాంతమైన వాతావరణం ప్రసాదించి, ప్రమాదాలు అధిగమించడానికి సహాయపడుతుంది.

## భక్తిపూర్వక నమస్సులతో

**విజ్ఞాన్ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఘట్‌కేసర్, హైదరాబాద్.**
**హెచ్.ఆర్.డి. డిగ్రీ & పిజీ కాలేజ్, నారాయణగూడ, హైదరాబాద్.**
**హెచ్.ఆర్.డి. స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి.**



సుప్రీం ఎదుట ఆధారాలు (33వ పుట తరువాయి)

మధ్య పర్యటించారు. ఆ ఆలయం ఉన్న ప్రదేశం పట్ల హిందువుల నిబద్ధత, అంకితభావాన్ని వీక్షించారు. ఆ ఆవరణలో హిందువులు 'వేది' రూపంలో ఉన్న మతపరమైన నిర్మాణాన్ని (రామ్‌చబూత్రా, రాముని ఊయల)ను పూజించడాన్ని గమనించాడు. అంతేకాదు, 'రామనవమి'రోజున పెద్ద సంఖ్యలో హిందువులు అక్కడ కూడి పూజలు చేయడాన్ని గమనించారు. ముస్లింలు అక్కడ ప్రార్థనలు చేస్తున్న విషయాన్ని టీఫెన్‌థేలర్ కూడా ఎక్కడా ప్రస్తావించలేదు.

**బ్రిటిషర్ల వివరణ**

బ్రిటిషర్లు అవధ్‌ను ఆక్రమించుకున్న తర్వాత, అన్ని అధికారిక రికార్డులను మాత్రమే కాక జిల్లా గెజెట్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆలయం ఉన్న ప్రదేశాన్ని బాబ్రీ మసీదు ఆక్రమించిందన్న విషయాన్ని వలస రాజ్యం కూడా ఏకగ్రీవంగా ఆమోదించింది. అయోధ్యపై ప్రతి బ్రిటిష్ నివేదిక కూడా మసీదులోని నల్లరాతి స్తంభాలను ప్రస్తావిస్తూ, 'ఆ మతోన్మాది అంతరాత్మను సంతృప్తి పరిచేందుకు' వాటిపై ఉన్న అన్ని విగ్రహాలను ఖండించి, వాటిని అలా వదిలివేశారని పేర్కొన్నాయి.

1858లో ఘర్షణ ప్రారంభమయ్యేవరకూ కూడా హిందువులు, మహమదన్లు మసీదు/ ఆలయంలో ఒకేలా ప్రార్థనలు జరిపేవారని ఫైజాబాదు తొలి బ్రిటిష్ కమిషనరు, సెటిల్‌మెంట్ అధికారి పాట్రిక్ కార్నెగీ పేర్కొన్నాడు. ఇరు పక్షాల మధ్య వివాదాలను నిరోధించేందుకు బ్రిటిష్‌వారు రెయిలింగ్‌ను ఏర్పాటు చేశారు. మసీదులో ప్రార్థనలు చేసుకునేందుకు ముస్లింలను అనుమతించి, ఆ కంచెకు ఆవల హిందువులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించారు. కంచె బయట హిందువులు ఒక వేదికను నిర్మించి నైవేద్యాలను సమర్పించేవారని ఆయన పేర్కొన్నారు. అనంతరం వచ్చిన అనేకమంది బ్రిటిష్ పాలకులు కూడా ఇదే పంథాలో విషయాలను నమోదు చేశారు.

**చరిత్రను వక్రీకరించిన వామపక్ష చరిత్రకారులు**

చిత్రమైన విషయం ఏమిటంటే, గుప్పెడుమంది వామపక్ష చరిత్రకారులు మందిరం బహిరంగ భూమిలో నిర్మితమైందని ఆర్భాటంగా నొక్కిచెప్తూ, శతాబ్దాల తరబడి పాతుకుపోయిన విశ్వాసాన్ని వ్యతిరేకించే దుస్సాహసం చేశారు.

ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వామపక్ష చరిత్రకారులు ఒక పద్ధతి ప్రకారం పట్టాలు తప్పించారని, ఇటీవలే ప్రచురితమైన తన ఆత్మకథ 'ఞన్ ఎన్న భారతీయన్' (నేను భారతీయుడని) లో ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఉత్తరభారత) మాజీ ప్రాంతీయ డైరెక్టర్ డా॥ కె.కె.మహమద్ తేటతెల్లం చేశారు. హిందువులు– ముస్లింల మధ్య అగాధం పెంచేందుకు కేవలం బ్రిటిష్ పాలకులు మాత్రమే దానిని విధ్వంసమైన ఆలయంగా పేర్కొంటూ, అయోధ్య బౌద్ధ– జైన కేంద్రమని వాదించారు. ఈ చరిత్ర వక్రీకరణ ఫలితంగా అప్పటివరకూ మసీదును తిరిగి ఇచ్చి, సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఆలోచిస్తున్న ముస్లింల పంథాలో మార్పు వచ్చింది. మసీదును ఇవ్వకూడదనే కొత్త నిర్ణయానికి వచ్చారు.

**1528 నుంచి 1858 వరకు వినిపించని ముస్లిం గొంతుక**

వాస్తవం ఏమిటంటే, 1528 నుంచి 1858వరకు అయోధ్య ప్రదేశంలో ముస్లింల ఉనికికి సంబంధించిన ఏరకమైన ఆధారాన్ని మసీదు కేసు వాదించిన బాబ్రీ మసీద్ యాక్షన్ కమిటీ (బిఎంఎసి) కోర్టు ఎదుట పెట్టలేకపోయింది. అంటే, బాబర్ ఆలయాన్ని ధ్వంసం చేసి ఆ ప్రదేశాన్ని ఆక్రమించాడు. కానీ, కొద్ది కాలంలోనే మసీదును నిర్లక్ష్యంగా వదిలివేశారు. దానితో ఆ ఆవరణలోకి హిందువులు తిరిగి ప్రవేశించారు.


ఆ ప్రదేశంలో ముస్లింల ఉనికికి సంబంధించిన తొలి రికార్డు అవధ్ ఠాణేదార్ నవంబర్ 28, 1858లో ఇచ్చిన రిపోర్ట్. మసీద్ జన్మస్థాన్ నడిబొడ్డున పంజాబ్‌కు చెందిన నిహంగ్ సింగ్ ఫకీర్ ఖల్సా ప్రార్థనలు ప్రారంభించాడని పేర్కొన్నారు.



**మీనాక్షి జైన్**

ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త

రెండు రోజుల అనంతరం, బాబ్రీ మసీదు ముతావల్లి మహమ్మద్ అస్గర్ ఈ విషయంపై బ్రిటిష్ ప్రభుత్వానికి ఒక నివేదన పత్రాన్ని సమర్పించాడు. అప్పుడు నెలకొని ఉన్న పరిస్థితులపై వెలుగును ప్రసరించే అత్యంత పాతదైన వ్యక్తిగత, ప్రైవేటు పత్రమిది. మిహ్రాబ్, మింబర్ సమీపంలో ఒక నిహంగ్ సిక్కు మట్టితో చబూత్రాను నిర్మించి, ఒక ప్రతిమను ప్రతిష్ఠించాడని అందులో పేర్కొన్నాడు. 'అక్కడ పూజ కోసం, వెలుగు కోసం అగ్నిని ప్రజ్వరిల్ల చేశారు, ఇంకా హోమం అక్కడ కొనసాగుతున్నది. మసీదు మొత్తంలో 'రామ రామ' అంటూ బొగ్గుతో రామనామం రాసి నింపివేశారు."




బాబ్రీ మసీదు బయట ప్రదేశంలో, హిందువులు వందలాది సంవత్సరాలుగా పూజిస్తున్న జన్మస్థాన్ నిర్మానుష్యంగా, నిర్జనంగా ఉందని కూడా మహమ్మద్ అస్గర్ ప్రకటించారు. ఠాణేదార్ కుట్ర కారణంగా, బైరాగులు రాత్రికి రాత్రే చబూత్రాను నిర్మించి, దానిని మరింత పెద్దది చేస్తున్నారని కూడా ఫిర్యాదు చేశారు.

ఆ పత్రం విశ్వసనీయత, దానిని రాసిన వ్యక్తి గుర్తింపును సందేహించనవసరం లేదు. హిందువులు రామ్ చబూత్రాలోనూ, మసీదులోనూ, ఆ లోపలి ఆవరణలోనూ, బయట ఉన్న ఆవరణలోని రసోయీలోనూ పూజలు చేసేవారనేందుకు తిరుగులేని ఆధారమిది. ఒకవేళ ఆ ఆవరణ మొత్తం ముస్లింల ఆధీనంలోనే ఉండి ఉంటే, ఇది అసాధ్యమయ్యేది.

ఆ ప్రదేశానికి సంబంధించిన వివాదాలతో కూడిన విస్తృత రికార్డు ఒకటి ఉంది. ఆ ప్రదేశంలో తమ నియంత్రణను విస్తరించేందుకు హిందువులు గట్టిగా పోరాడారనే విషయానికి ఆ రికార్డులే సాక్ష్యం.

**అమీన్ కమిషన్**

సీతా రసోయి, చబూత్రా, జన్మస్థాన్, మహంత్ శిష్యుల (చేలా)కు ఛప్పర్ (ఆవరణ) అన్నీ కూడా మసీదు సరిహద్దు గోడలోపలే ఉన్నాయని డిసెంబర్ 6, 1885 నాటి అమీన్ కమిషన్ నివేదిక పేర్కొంది. ఈ సరిహద్దు గోడకు ఆవల, దానికి పక్కగా నాలుగువైపులా భక్తులు పరిక్రమ చేసేందుకు అనువుగా పల్లంలో మార్గం ఉంది (ఖాయీ పరిక్రమ హర్ చార్ తరఫ్). మరొక మాటలో చెప్పాలంటే, ఈ పరిక్రమ ఆవరించి ఉన్న మొత్తం ప్రదేశం పవిత్ర జన్మస్థానం.

**ముస్లింల ఉనికి ప్రబలంగా లేదని చెప్పడానికి మరిన్ని ఆధారాలు**

బాబ్రీ మసీదులో కేవలం శుక్రవారం ప్రార్థనలే జరుగుతాయని, బయట ఆవరణ అంతా ముస్లిం నియంత్రణ ఆవల ఉందని బాబ్రీ మసీద్ ముతావల్లి 20.11.1943లో రాసిన లేఖ పేర్కొంటుంది.

ఆ ప్రదేశంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలను వక్ఫ్ ఇనస్పెక్టర్ (10.12.1948) నివేదిక ధ్రువీకరిస్తుంది. హిందువుల, సిక్కుల భయం కారణంగా, మసీదులో నమాజ్ ఇషా చేసేందుకు ఎవరూ వెళ్లడం లేదని నివేదిక పేర్కొంది. మసీదు బయిట ఒక ఆలయం కూడా ఉంది. అందులో అనేకమంది పండాలు నివసిస్తూ, మసీదులోపలికి వెళ్లిన ముస్లింలను వేధిస్తుంటారని అందులో ఆరోపించారు.

రెండవ నివేదికలో, మసీదుకు ఎప్పుడూ తాళం వేళాడుతూ ఉంటుంది. ఏ సమయంలో కూడా నమాజు లేదా అజాన్ ఉండదు. మసీదు తాళాలు ముస్లింల వద్ద ఉన్నాయి. ఆ తాళాన్ని తెరిచేందుకు పోలీసులు అనుమతించరు. శుక్రవారం రెండు నుంచి మూడుగంటల పాటు, మసీదులో ఊడ్చి, శుభ్రపరిచి, షబే నమాజ్ చేస్తారు. తర్వాత దానికి తాళం వేస్తారని పేర్కొన్నారు.

## రెవిన్యూ రికార్డులు

నవాబుల, బ్రిటిష్ కాలపు రెవిన్యూ రికార్డులు కూడా ఆలయం కేసును బలోపేతం చేశాయి. రామ్‌కోట్ గ్రామం, హవేలీ అవధ్‌కు చెందిన 1861–1990–91 కాలం మధ్య రెవిన్యూ రికార్డులు, 1861లో జరిగిన తొలి రెగ్యులర్ సెటిల్మెంట్ నుంచి ఆ భూమిని నజుల్ (ప్రభుత్వ) భూమిగా చూపుతుంటే ఎవరూ దీనిని సవాలు చేయలేదు. జన్మస్థాన్ సముదాయానికి మహంతులను యజమానులు (మాలికాన్–ఇ–మతహిత్)గా ప్రకటించారు. ఈ పత్రాలలో ఎక్కడా బాబ్రీ మసీదు రికార్డు లేదు.

## వక్ఫ్ పరిధిలో లేని బాబ్రీ మసీదు

యు.పి గజెట్ ఫిబ్రవరి 26, 1944లో ప్రకటించిన వక్ఫ్ ఆస్తుల జాబితా కూడా ముస్లిం కేసును బలహీనపరచింది. బాబ్రీ మసీదుకు ఎటువంటి వక్ఫ్‌ను మొగల్ చక్రవర్తి బాబర్ సృష్టించలేదని అందులో చూపారు. మసీదు కేసులో అదొక పెద్ద బలహీనత.

## ఆలయ ఆస్తులు శాశ్వతం

మరొకవైపు, ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలయ ఆస్తులపై హక్కులు పోవని హైందవ న్యాయ, ధర్మ చట్టాలు పేర్కొంటున్నాయి. కాత్యాయనుని ప్రకారం, వందల ఏళ్లపాటు అన్యులు, అజ్ఞాతులు ఆ ఆస్తులను అనుభవించినా, ఆలయ ఆస్తులు వారికి దక్కవు. ధర్మశాస్త్రాల ప్రకారం ఆ భగవంతుడి హక్కులు శాశ్వతమైనవి.

## రామాలయ నిర్మాణానికి తొలి ప్రయత్నాలు

స్వాతంత్ర్యానంతరం, మసీదు సమీపంలో రామాలయాన్ని నిర్మించవలసిందిగా హిందూ ప్రజలు యు.పి ప్రభుత్వానికి ఒక దరఖాస్తు అందచేశారు. దీనిపై ఫైజాబాద్ జిల్లా మేజిస్ట్రేటు అక్టోబర్ 10, 1949న తన నివేదికను అందచేశాడు. 'ప్రస్తుతమున్న చిన్న ఆలయం స్థానంలో విశాలమైన, సుందరమైన ఆలయాన్ని నిర్మించాలని హిందూ ప్రజలు ఈ దరఖాస్తు చేసుకున్నారు. మార్గంలో ఏ ఆటంకాలు లేవు, కనుక భగవాన్ రామచంద్ర జీ జన్మించిన ప్రదేశంలో ఒక చక్కటి ఆలయం నిర్మించాలన్న ఆసక్తితో ఉన్న హిందూ ప్రజలకు అనుమతి ఇవ్వవచ్చు. వారు ఆలయం నిర్మించదలచిన ప్రదేశం నజుల్,' అని పేర్కొన్నాడు.

## రామ్‌లల్లా ప్రతిష్ఠ

డిసెంబర్ 23, 1949న బాబ్రీ మసీదులో రామ్‌లల్లా ప్రతిమను ప్రతిష్ఠించారు. చిత్రంగా ఏ ముస్లిం కూడా తాను ఉపయోగిస్తున్నాని చెప్పుకునే మసీదులో అవరోధాలు కల్పిస్తున్నారని లేదా లాక్కుంటున్నారని ఫిర్యాదు చేస్తూ ఎఫ్ఐఆర్ కూడా దాఖలు చేయలేదు. అయోధ్య ఠాణా సీనియర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఎఫ్ఐఆర్)ను దాఖలు చేశాడు. అప్పటి నుంచి అక్కడ ప్రార్థనలు కొనసాగాయి.

## ఇస్లాం ప్రదేశానికి పవిత్రత ఆపాదించదు

డా॥ ఎం ఇస్మాయిల్ ఫరూకీ అండ్ అదర్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్ (1994) కేసులో ఇస్లాం మతంలో మసీదు అన్నది అత్యవసర భాగం కాదని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఒక ముస్లిం బహిరంగ ప్రదేశంలో కూడా నమాజ్ చేయవచ్చు. మరొకవైపు, హిందువుకు ప్రార్థన అన్నది పవిత్ర ప్రదేశాలు, గుర్తుల చుట్టూ కేంద్రీకృతమై ఉంటుంది.

## మందిర పార్టీ కోర్టులో ఏ కేసూ ఓడలేదు

1950ల నుంచి ప్రతి కోర్టు తీర్పూ కూడా మందిర్ పార్టీలకు అనుకూలంగా ఉంటూ రావడం గమనార్హం. అంతేకాదు, సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డు దానిని అధీనపరచుకునేందుకు కేసు దాఖలు చేయలేదు; వివాదాస్పద ఆవరణ హోదాపై ప్రకటనను కోరింది. మసీదులోని మధ్య బురుజు కింద స్థాపించిన ప్రతిమల (డిసెంబర్ 23, 1949) పన్నెండవ వార్షికోత్సవానికి ఐదురోజుల ముందు బోర్డు డిసెంబర్ 18, 1961లో లిటిగేషన్‌లోకి ప్రవేశించింది. కానీ అప్పటికే ఎటువంటి హక్కుకైనా కాలం చెల్లిపోతుంది.

## ఆలయ చరిత్రను చెప్పే గహదావలా శాసనం

డిసెంబర్ 6, 1992న వివాదాస్పద కట్టడం కూల్చివేత వందలాది పురాతన ఆధారాలను వెలుగులోకి తీసుకువచ్చింది. అన్నింటిలోకీ ముఖ్యమైనది గహదావల శాసనం. కూల్చివేత సమయంలో గోడ నుంచి ఈ శాసనం ఊడిపడిపోయింది. ఆ ప్రదేశం కింద ఆలయం ఉందని చెప్పేందుకు ఇది తిరుగులేని ఆధారం, అత్యవసరమైనది. అయితే, వామపక్ష చరిత్రకారులు, ఆర్కియాలజిస్టులు ఒక పద్ధతి ప్రకారం దీని పట్ల విశ్వాసం లేకుండా చేసే ప్రయత్నం చేశారు.

## ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

తర్వాత, బాబ్రీ అనుకూల గ్రూపులు వాదిస్తున్నట్టుగా బాబ్రీ మసీదును ఖాళీ స్థలంలోనే కట్టారని నిర్ధారించడానికి ఆ ప్రదేశంలో ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) తవ్వకాలు చేపట్టాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. కాగా, అక్కడ తవ్వకాలలో బయిటపడిన వస్తువులు, ఆ ప్రదేశం



దశరథుని వరాలు కోరాలని కైకకు మంథర ఉద్బోధ

క్రీపూ తొలి శతాబ్దం నుంచే ఆక్రమణలో ఉన్నదనే విషయాన్ని వెల్లడించాయి. అందులో బయిటపడిన వాటిలో ఏడు నుంచి పదవ శతాబ్దానికి చెందిన ఇటుకలతో గుండ్రంగా నిర్మించిన ఆలయం కూడా ఉంది. అది దెబ్బతిన్నప్పటికీ, దాని ఉత్తర ద్వారంలో మాత్రం ప్రణల అంటే, సమకాలీన ఆలయాలలో ప్రముఖంగా కనిపించే నీరు బయటకు ప్రవహించడానికి ఏర్పాటు చేసిన తూము వంటిది యథాతథంగా ఉండటం కనిపించింది. ఇక క్రీశ 11, 12వ శతాబ్దాలకు సంబంధించి, ఒక భారీ కట్టడపు శిథిలాలు వెలికి తీశారు. ఇది ఎక్కువ కాలం నిలిచిన నిర్మాణం కాదు. దాని శిథిలాలపై మరొక భారీ నిర్మాణం జరిగింది. ఇది 12 నుంచి 16వ శతాబ్దాల వరకు ఉనికిలో ఉన్నది. అక్కడ ఒక నిర్మాణం ఉందనే పూర్తి జ్ఞానం, అవగాహనతోనే బాబ్రీ మసీదును నిర్మించారని తవ్వకాలలో వెల్లడైంది. వామపక్ష చరిత్రకారులు వక్రీకరించడానికి ఆస్కారం లేకుండా పోయింది.

## సుప్రీం కోర్టు తీర్పు, రామ్‌లల్లా ప్రతిష్ఠ


అంతిమంగా, మందిర్ పార్టీకే మొత్తం ప్రదేశాన్నీ నవంబర్ 9, 2019న సుప్రీంకోర్టు అప్పగించడంతో కేసుకు తెరపడింది. శతాబ్దాల నిరీక్షణ, నిర్మాణానంతరం ఇప్పుడు జనవరి 22, 2024న ప్రాణప్రతిష్ఠ జరుగబోతోంది. రాముడు శతాబ్దాల వనవాసం నుంచి తిరిగి ఇంటికి చేరుకుంటున్నాడు. ★

# ఆసేతుహిమాచలం

'కదలేవాడు గాడే రాముడు కథలెన్నో గలవాడే
మొదలై తానైనా తుదమొదలే లేనివాడైనాడే
కల్పనలెన్నడు లేడు సంకల్పములే కలవాడు శేష
తల్ప శయునుడే వాడు శ్రీత్యాగరాజు సుతుడైనాడే"
అని త్యాగయ్యస్తుతించినా..

"రామచంద్రుడితడు రఘువీరుడు...కామిత ఫలములీయ గలిగెనిందరికి
గౌతము భార్య పాలిట కామధేనువితడు.. ఘాతల కౌశికుపాలి కల్పవృక్షము
సీతాదేవి పాలిటి చింతామణి ఇతడు... యీతడు దాసుల పాలిట ఇహపర దైవము" అని అన్నమయ్య కొలిచినా..

తన జీవితం ద్వారా మానవాళికి ఆధ్యాత్మిక, ధార్మిక, నైతిక వెలుగులను అందించి అమరత్వం పొందే బాటను ఆవిష్కరించిన ఒక అద్భుత దీప్తి.. శ్రీరామచంద్రమూర్తి. ఆ పురాణపురుషుని గాథయే శ్రీరామాయణం. భారతీయ వాఙ్మయంలో రామాయణం ఆదికావ్యంగానూ, దానిని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహాముని ఆదికవిగాను ప్రసిద్ధులు. ఈ కావ్యం భారతీయ భాషల్లో రామామృతపానం, రామకథా గానం చేసిన మహాకవుల గురించి తెలుసుకుందాం.



### వాల్మీకి రామాయణం

శ్రీరామచరితం ప్రపంచానికి మొట్టమొదట తెలిసింది వాల్మీకి రామాయణం ద్వారానే. క్రీ.పూ. 3వ శతాబ్దంలో వాల్మీకి రచించిన రామాయణంలో 24 వేల శ్లోకాలున్నాయి. అవి బాల, అయోధ్య, అరణ్య, కిష్కింధ, సుందర, యుద్ధ, ఉత్తర కాండ.. అని ఏడు కాండలుగా విభజించి కనిపిస్తాయి. వాల్మీకి రామాయణాన్ని ఆధారంగా తీసుకుని కొన్ని శతాబ్దాలుగా ఎందరో కవులు రామాయణ కథను స్థానిక భాషల్లో వెలువరించారు. దానికి ప్రాంతీయంగా మార్పులు చేర్పులు చేశారు. సాహిత్య సంప్రదాయం పునరుజ్జీవానికి తమ వంతు కృషి చేస్తూ..భక్తి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. మహర్షి వాల్మీకితో సమానంగా వారందరినీ ప్రజలు పూజ్యభావంతో కొలుస్తున్నారు.

### తెలుగులో

గోన బుద్ధారెడ్డి (రంగనాథ అని కూడా ఆయనను పిలుస్తారు) దక్షిణాది పాలకుడు, కవి. ఆయన రచించిన 'రంగనాథ రామాయణం' తెలుగు భాషలో అందంగా చెప్పిన రామాయణాల్లో ఒకటిగా ప్రాచుర్యం పొందింది. చాలా మంది మేధావులు ఆయన సాధారణ శకం 1300–1310 మధ్య తన కుటుంబ సభ్యుల సహకారంతో ఈ రచన చేసినట్టుగా చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ జనజీవనంలో అది భాగంగా మారింది. తోలుబొమ్మల రూపంలో దానిని వివరించేవారు. గోన బుద్ధారెడ్డి కుమారుడు గోనగన్నారెడ్డి (1262–1296) రంగనాథ రామాయణాన్ని తెలుగులో ద్విపద కావ్యంగా మలిచారు.

రామాయణం మీద తెలుగు కవుల భక్తికి ఇంకా ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. వాల్మీకి మూల కావ్యాన్ని అనుసరించి ఎందరో కవులు, రచయితలు, విద్వాంసులు వివిధ ప్రక్రియలలో రాసి, గానం చేసి లోకానికి అందించారు. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం, మొల్ల రామాయణం, రఘునాథ రామాయణం, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ('రామాయణ కల్పవృక్షం. ఈ కావ్యానికే విశ్వనాథ జ్ఞానపీఠ పురస్కారం అందుకున్నారు. తెలుగులో రామాయణమే తొలి జ్ఞానపీఠాన్ని నెలకొల్పింది.) విహారి, భళ్లపూడి వేంకట చిరంజీవిరావు, భాస్కరుడు, పుట్టపర్తి నారాయణాచార్యులు (జనప్రియ రామాయణం) దొడ్ల రామాయణం, ఎర్రాప్రెగ్గడ, జొన్నాభట్ల పెదనరిసింహా శాస్త్రి (రావణాయనం)మున్నగునవి ప్రశస్తమైనవి. భక్త రామదాసు కీర్తనలు, దాశరథి శతకం, శ్రీనివాస శిరోమణి, డాక్టర్ దాశరథి రంగాచార్యులు, ఉప్పులూరి కామేశ్వరరావు, డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు, అయ్యదేవర పురుషోత్తమరావు, ఉషశ్రీ రాసిన వచన రామాయణాలు అలరిస్తున్నాయి.

### కశ్మీరీలో

కశ్మీరీ ఆధ్యాత్మిక కవిప్రకాష్ రామ్ కుర్గామి (19వ శతాబ్దం) రామాయణాన్ని రచించారు. 19వ శతాబ్దానికి చెందిన 'రామావతార్ చరిత్' కశ్మీరీ భాషలో వచ్చిన తొలి రామాయణం. అది ఎన్నో రకాలుగా విశిష్టమైనది. ఆ భాషలోని ఏడు రామాయణాల్లో అది ఒక్కటే ప్రచురణకు నోచుకుంది. మహాశివునికి, పార్వతికి మధ్య సంభాషణ రూపంలో సాగే ఈ కథనంలో, మధ్యలో ఎందరో శ్రోతలు, వక్తలు కనిపిస్తారు. ఆ భాస రామకథలో ఎన్నో మార్పులు, మళ్లింపులు చోటు చేసుకున్నాయని చాలా మంది అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూంటారు.

### బెంగాలీలో

బెంగాలీ భాషలో తొలి రామాయణాన్ని మహాకవి కృత్తివాస ఓఝూ (1389)లో రచించారు. ఆయన మూలకథను వాల్మీకి రామాయణం నుంచి

# రామకథా గానం

తీసుకుని ఎన్నో మార్పులు చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నో అంశాలను జోడించారు. 'కృత్తివాస రామాయణం' చాలా ప్రాచుర్యం పొందింది. ఎన్నో బెంగాలీ కుటుంబాలు ఆ పుస్తకాన్ని పూజ్యభావంతో చదువుతాయి. మధ్య యుగం నాటి బెంగాలీ సాహిత్య రూపమైన సంప్రదాయ రామాయణ పాకలి రూపంలో ఈ రచన సాగుతుంది. మధ్యయుగం నాటి బెంగాలీ సమాజం, సంస్కృతి ఇందులో కనిపిస్తాయి. భక్తి ఉద్యమంలో కృత్తివాస రామాయణం కీలక పాత్ర పోషించింది. బెంగాల్లోని గంగాపరీవాహక ప్రాంతాల్లో వైష్ణవం వృద్ధికి అది దోహదం చేసింది.

బెంగాల్లో రామాయణం అనేక రూపాల్లో కనిపిస్తుంది. కైలాస బాసు (1586) అద్భుత రామాయణం రచించారు. ఆ తర్వాత 17వ శతాబ్దంలోనూ అదే పేరుతో ఇంకో రామాయణం విడుదలయ్యింది. 17వ శతాబ్దంలో బెంగాలీ కవయిత్రి చంద్రావతి రామాయణ కథను తనదైన ఆధ్యాత్మిక భావవతో

జానపద కళారూపంగా మలిచారు.

**గుజరాతీ**

గుజరాత్‌లో 6వ శతాబ్దానికి చెందిన భర్తృహరి సంస్కృతంలో రాసిన 'భట్టికావ్యం' రామాయణ కథను చెప్పిన తొలిరచన. అలాగే 14వ శతాబ్దంలో ఆసాయిత్ రచించిన 'రామర్ లీలా న పాడో' ఆ భాషలో వచ్చిన తొలి రామాయణం అన్న అభిప్రాయం ఉంది. 15వ శతాబ్దంలో, భలానా 'రామవివాహ' అనే రచన చేశారు. అనంతరం వేర్వేరు కాలాల్లో 50 వరకూ రామాయణాలు వెలుగు చూశాయి. అన్నింటిలోకి 20వ శతాబ్దంలో వచ్చిన ' గిరిధారదాస' బాగా ప్రాచుర్యం పొందింది.

స్వామినారాయణ్ సంప్రదాయానికి చెందిన సాధువు, స్వామినారాయణ పరమహంసగా పిలిచే ప్రేమానంద స్వామి (1784–1855) తులసీదాసు రామచరితమానస్‌ను గుజరాతీలోకి అనువదించారు.

**పంజాబీలో**

10వ సిక్కు గురువు, గోవింద్‌రాయ్‌గా జన్మించిన గురుగోవింద్ సింగ్ (1666–1708) ఆధ్యాత్మిక వేత్త, కవి, తత్త్వవేత్త. రామాయణాన్ని 'రామావతార్ ఇన్ గురుముఖి' పేరుతో రామాయణ గాథను 24 అవతారాల్లో వర్ణించారు. 'చౌబీస్ అవతార్' అనేది దశమగ్రంథ్ అనే దానిలో ఓ భాగం. గురుగోవింద్ సింగ్ రచించిన 10 గ్రంథాల్లో ఒకటి.

**హిందీలో**

శ్రీరాముని జీవిత గాథను హిందీ (అవధి) భాషలో చెప్పిన రచనల్లో ఆధ్యాత్మిక కవి తులసీదాస్ రచించిన 'రామచరితమానస్'ను అత్యుత్తమమైనదిగా చెప్పాలి. తులసీదాస్ (1532–1623) గోస్వామి తులసీదాస్‌గా ప్రాచుర్యం పొందారు. ఉత్తర భారతదేశానికి చెందిన రామానంద వైష్ణవ కుటుంబానికి చెందిన వాడు. శ్రీరాముని పరమభక్తుడు. సంస్కృతం, అవధిలలో శ్రీరామునిపై అనేక రచనలు చేశారు. ఆయన రచనలు మొత్తంగా 'భారతీయ సంస్కృతికి సమగ్రరూపం'గా నిలుస్తాయి. మధ్యయుగం నాటి భారతీయ కవిత్వంలో శిఖరాయమానంగా నిలుస్తాయి.

ఆధ్యాత్మిక సాహిత్యంలో, భారతీయుల విశ్వాసాలను పరిరక్షించడంలో మేలిమి రచనలని చెప్పుకోవాలి. వీటితో పాటు హిందీ మాండలికాల్లోనూ జానపద రీతుల్లోనూ రచనలు సాగాయి. రాధేశ్యామ 'రామాయణ్', మైథిలీ శరణ్ గుప్తా 'సాకేత' రామయణం గొప్పతనాన్ని చాటిన ప్రధాన రచనలని చెప్పాలి.

**కన్నడంలో**

కన్నడంలో శ్రీరాముని కథ తొలిసారిగా చావుందరాయ పురాణంలో ప్రస్తావన కొచ్చింది. 978 లో 'పంపా రామాయణం'గా ప్రాచుర్యం పొందిన 'రామచంద్ర చరిత పురాణ' ను 11వ శతాబ్దంలో నాగచంద్ర, లేదా అభినవ పంప రచించారు. కన్నడ భాషలో వచ్చిన తొలి రామాయణంగా దాన్ని చెప్పుకోవాలి. అది సంప్రదాయకమైన చంపూ మీటర్ పద్ధతిలో, విమలాసురుని పౌమ చరిత విధానంలో ఉంది. ఇందులో 16 అధ్యాయాలున్నాయి. వాల్మీకి మూల రచన నుంచి పక్కకు సాగుతుంది.

క్లాసికల్ కన్నడలో చెప్పిన రామాయణం 'కుముదెందు రామాయణం (జైన్ పద్ధతిలో) 13వ శతాబ్దంలోనూ, కుమార–వాల్మీకి తొరావే రామాయణం 16వ శతాబ్దంలోనూ వచ్చాయి. దానితో పాటు రమాకాంత నరహర రచన కూడా చెప్పుకోదగ్గవి. అతన్ని 'కుమార వాల్మీకి' గా పిలుస్తారు. వాల్మీకి రామాయణంలోని అంశాలను ఎక్కువగా స్వీకరించటం వల్ల ఆయనకు ఈ పేరు వచ్చింది. 19వ శతాబ్దపు కవి ముద్దన్న శ్రీరాముని పేరుమీద 'అద్భుత రామాయణం', 'రామాశ్వమేథ', 'రామపట్టాభిషేం। అనే రచనలు చేశారు.

**మరాఠీలో**

సంత్ ఏకనాథ్ (క్రీ.శ1533–1599) హిందూ సాధువు, తత్త్వవేత్త, కవి.



సీతారామ లక్ష్మణులు వనవాస పయనం

కృష్ణ భగవానుని భక్తుడు. వర్కారీ సంప్రదాయానికి చెందిన ప్రముఖ వ్యక్తి. 'భావార్థ రామయణం' పేరుతో రామాయణ ఇతిహాసానికి భిన్నమైన భాష్యం చెప్పారు. దీనితో పాటు 12 లేదా 13వ శతాబ్దంలో రామాయణం మరాఠీలోకి అనువాదం అయినట్టు ఆధారాలు చెబుతున్నాయి.

**కొంకణిలో**

రామాయణం కొంకణి అనువాదం 'రామాయణం' రచయిత కృష్ణదాస శర్మ (క్రీ.పూ 15వ శతాబ్దం), ఆయన గౌడ సారస్వత బ్రాహ్మణుడు. గోవాలోని కోర్టలిం సమీపాన గల క్వెలోస్సిమ్ (కెలోషి) ఆయన స్వగ్రామం. కొంకణి భాషలో ఆయన రచనలు పోర్చుగల్‌లోని బాగా పబ్లిక్ లైబ్రరీలో 771, 772 సంకేతాల రూపంలో అందుబాటులో ఉన్నాయి. రామాయణ,మహాభారతాలు వచనం రూపంలో ఇందులో కనిపిస్తాయి. డాన్ ఫ్రాసిస్కో గ్రాసియా అధీనంలో రాచోల్ (రాయితూర్) శిక్షణ సంస్థలో అందుబాటులో ఉన్నాయి. 16వ శతాబ్దంలో జెసూట్ మేధావులు రోమన్ భాషలోకి దీనిని లిప్యంతరీకరణ (ట్రాన్స్ లిటరేట్) చేశారు. కొంకణి భాషలో తొలిగా ఉనికిలో వచ్చిన వచన రచనగా వాటిని మనం చెప్పుకోవాలి.

**ఒడిశాలో**

బలరామదాస (క్రీ.శ.1472–1556) ఒడిశా కవి, సాహిత్యకారుడు. భక్తి

ఉద్యమంలో ఒడియా సాహిత్యం పంచశాఖలో ప్రాచుర్యం పొందిన ఐదుగురు కవుల్లో ఆయన ఒకరు. ఆయన ప్రాచీన రామాయణాన్ని 'జగమోహన రామాయణం' పేరుతో రచించారు. వాల్మీకి రామాయణానికి పునర్ వ్యాఖ్యానం చేశారు. కొన్నిసార్లుమూల రచన నుంచి పక్కకు మళ్లారు.

**తమిళంలో**

సంగం సాహిత్యంలో రామాయణానికి సంబంధించిన ఆధారాలు కనిపిస్తాయి. అది వాల్మీకి రామాయణం అంత పురాతనమైనది. పురాణనన్నూరు సంకలనంలో ఒక పద్యం-రావణుడు సీతను అపహరించటం గురించి చెబుతుంది. కంబార్ (క్రీ.శ 1180-1250) మధ్యయుగం నాటి తమిళకవి. కంబ రామాయణంగా ప్రసిద్ధమైన రామావతారం రచయిత. రామాయణ ఇతిహాసానికి తమిళ అనువాదం. 11వేల చరణాలున్న కంబ రామాయణం వాల్మీకి రామాయణానికి యథాతథమైన అనువాదం కాదు. రాముని కథను పునర్లిఖించారు. కొందరు మేధావులు కంబార్ క్రీ.శ 9వ శతాబ్దానికి చెందిన వాడుగా చెబితే, మరికొందరు ఆయన 12వ శతాబ్దానికి చెందిన వాడని వాదిస్తారు.

**మలయాళంలో..**

తుంచత్తు రామానుజన్ ఎజుతచ్చన్ (క్రీ.శ.16వ శతాబ్దం)మలయాళ భక్తకవి, అనువాదకుడు, భాషావేత్త. ఆధునిక మలయాళ భాషకు పితామహునిగా గుర్తింపు పొందారు. కేరళ సాహిత్యరంగాన్ని (భక్తి ఉద్యమంతో ముడిపడి ఉన్న దేశీయ మతపరమైన పాఠ్యాంశాలు)మలుపుతిప్పిన అగ్రగణ్యుల్లో ఒకరు. చిలుక పలుకల్లా అత్యంత సరళంగా ఆధ్యాత్మిక రామాయణం రూపొందించటం ఎజుతచ్చన్ కు విశిష్టతను తెచ్చిపెట్టింది. ఆధునిక మలయాళంలో దీనిని రూపొందించారు.

**అస్సామీలో**

కవిరాజ మాధవ కందలి 14వ శతాబ్దానికి చెందిన అస్సామీ కవి. ఆయన రచన 'సప్తకంద రామాయణం' తొలి అనువాదాల్లో ఒకటిగా ప్రసిద్ధి పొందింది. కంభర అనువాదం తర్వాత రచనగా ప్రసిద్ధికెక్కింది. అస్సాంలో వచ్చిన మొట్టమొదట రచనల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. బొర్హ మహారాజు మహామాణిక్య ఆదేశాల మేరకు జనసామాన్యం అభిరుచుల మేరకు రాసిన సప్తకంద రామాయణ జానపద బాణీని అనుసరించటంతో మరింత ప్రాచుర్యం సంతరించుకుంది.

**సాహిత్య సాంప్రదాయాల్లో..**

బుద్ధిజం:బౌద్ధ సాహిత్యంలో రాముని గాథను వివరించే మూడు జాతక కథలున్నాయి. ఇవన్నీ క్రీ.పూ.మూడో శతాబ్దానికి చెందినవి. దశరథ రామాయణంలో రాముడిని రామ-పండితుడు అని వ్యవహరిస్తారు.

**జైన్లు** : సంస్కృతం, ప్రాకృతం, కన్నడ ... ఇలా వివిధ భాషల్లో జైన రామాయణాలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో విమల సూరి రచించిన పౌమ చారీయం అనేది మిగిలిన వాటి అన్నింటికంటే పురాతనమైనది.

**నేపాలి** : భానుభక్త ఆచార్య (1814-1868) నేపాలీ కవి, రచయిత, అనువాదకుడు. రామాయణాన్ని సంస్కృతం నుంచి నేపాల్లోకి అనువదించిన తొలి వ్యక్తి. ఆయనను నేపాలీ భాషలో ఆదికవి అని గుర్తించి గౌరవించారు. భానుభక్త రామాయణం అనేది హిందూయిజాన్ని ప్రజాస్వామీకరించటంలో కీలకమైన తొలి అడుగుగా చెబుతారు. అది బహుముఖంగా నేపాలీ జనసామాన్యంలోకి చొచ్చుకెళ్లింది.

**పర్షియన్** : మొగల్ చక్రవర్తి అక్బర్ బాదుషా పర్షియన్ భాషలో రామాయణాన్ని అనువదించాల ఖాదర్ బదౌనీని ఆదేశించారు. అయితే జహంగీర్ హయాంలో సాదుల్లా మాషీ పాని ఈ బాధ్యతను తలకెత్తుకుని దానిని విజయవంతంగా పూర్తి చేశారు.

**ఆర్గనైజర్ సౌజన్యంతో**

**అను : డాక్టర్ పార్థసారథి చిరువోలు**

**రామచంద్ర ప్రభువు భారతీయులకు పరమ పూజనీయ పురాణ పురుషుడు. ఆ ఆదర్శపురుషుడి గాథను వాల్మీకి మహర్షి సంస్కృత కావ్యంగా మలిచాడు. అంటే ఆ సుమనోహర చరితం మన నేలకు ఆనాటికే సుపరిచితం. తరువాత 15వ శతాబ్దంలో తులసీదాస్ 'రామచరిత మానస్'తో రాముడు భారతీయులకు మరింత చేరువయ్యాడు. ఆయన చిత్రంతో పాలకులు నాణేలు విడుదల చేసి చలామణీలోకి తెచ్చారు. ఇది ఆయా కాలాలలో పాలకులు మర్యాదారాముడి పట్ల చూపిన భక్తిప్రపత్తులకు నిదర్శనం. ఆఖరికి మొగలాయి పాలకులు కూడా ఆయన బొమ్మతో నాణెం విడుదల చేయక తప్పలేదు.**

# రామటంకాలు

శ్రీరామచంద్రుడి ఏ ప్రతిమ, చిత్రం చూసినా కొన్ని విశిష్టతలు కనిపిస్తాయి. నిలిచి ఉన్న భంగిమలో ఉంటే కుడి చేతిలో బాణం, ఎడమ చేతిలో విల్లు కనిపిస్తాయి. ఒకటి కాదు రెండు కాదు, ఎన్నో రూపాలలో ఆ పురాణ పురుషుడి దివ్యరూపాన్ని కళాకారులు, శిల్పులు, చిత్రకారులు రూపుకట్టించారు. మూల విరాట్లుగా, ఉత్సవ విగ్రహాలుగా, శిల్పాలుగా, నేటి గోడ చిత్రాలలోను ఆ కళాకారుల ప్రతిభ దర్శనమిస్తుంది. అలాగే నాణేల మీద కూడా. సీతారామ లక్ష్మణులు, పరమ భక్తుడు మారుతి కలసి ఉన్న చిత్రంతో ఎన్నో నాణేలు కనిపిస్తాయి.

కొన్ని కాలాలకు చెందిన నాణేల మీద పట్టాభిషేకం దృశ్యం కనిపిస్తుంది. వీటి మీద రాములవారి సోదురులు లక్ష్మణ, భరత, శత్రుఘ్నులను కూడా చూస్తూ ఉంటాం. అరుదుగానే కావచ్చు, కొన్ని నాణేల మీద రాములవారి కుమారులు కుశలవులను కూడా గమనించవచ్చు. 'రామటంకా'ల మీద వీర హనుమ రూపం కనిపిస్తుంది. మధ్య యుగాల పాలకులు విడుదల చేసిన నాణేల మీద, ముద్రికలపైన హనుమ రూపం విధిగా కనిపిస్తుంది. తరువాతి కాలాలలో ఆయన బొమ్మ కనిపించడం తక్కువే. చాలా చిత్రంగా మొగలాయి పాలకుడు అక్బర్ కూడా రాముని ప్రతిమతో కూడిన నాణేలు విడుదల చేశాడు. ఇక్కడ ఒక విషయం గమనించాలి. నాణేలు చలామణిలో ఉన్న కారణంగా, కొన్ని లుప్తమైపోయినా ముద్రికలు లేదా చిహ్నాలు (టోకెన్లు) భద్రంగా మిగిలాయని అనుకోవచ్చు. ఎలా అంటే, వాటిని గుళ్లకు వెళ్లినప్పుడు హుండీలలో వేసేవారు. తిరుమల తిరుపతి దేవస్థానాల హుండీలో కూడా ఈ ముద్రికలు పడ్డాయి.

రామటంకం కూడా ఒక నాణెమే. బంగారం, వెండి, రాగి లోహాలతో అచ్చు వేశారు. భారతీయ నాణేల చరిత్రలో వీటికి విశిష్ట స్థానం ఉంది. వీటి గురించి మొదట ప్రస్తావించినవాడు థక్కురాఫెరు. ఢిల్లీ సుల్తానుల యుగంలో టంకసాల అధికారి ఇతడు. 1318లో ఇతడు రాసిన పుస్తకం- 'ద్రవ్యపరీక్ష'. ఈ ముద్రికలు యాదవ రాజ్యాల నుంచి దోచుకున్నవే. యాదవ వంశీయులను యుద్ధంలో ఓడించిన సుల్తాన్లు ఆరున్నర టన్నుల బంగారం చేజిక్కించుకున్నారు. అందులో భాగమే ఈ ముద్రికలు.

రామటంకాల మీద ఆంగ్లంలో తొలివ్యాసం 1884లో వెలువడింది. గిబ్స్



**డా॥ దేమె రాజారెడ్డి**

**న్యూరో సర్జన్, అపోలో**

అనే పురావస్తు శాస్త్రజ్ఞుడు ఇది రాశాడు. తరువాత ఇదే అంశం మీద 1892లో చక్రవర్తి అనే మరొక పురావస్తు శాస్త్రవేత్త వ్యాసం రాశాడు. రామటంకాల పట్ల పురావస్తు శాస్త్రవేత్తలలో ఆసక్తి ఎంతగా ఉండేదంటే, 1990లో హోండా, 2001లో మిషెనీర్ వీటి గురించి పరిశోధనా వ్యాసాలు వెలువరించారు. వీటన్నిటి బట్టి ఒక విషయం తెలుస్తుంది.

రాముని చిత్రంతో ఉన్న రామటంకాలను మిగిలిన నాణేలంత విరివిగా ప్రజానీకం చలామణిలో పెట్టలేదు. భక్తితో లేదా ఒక సంపదగానే రామటంకాలను భారతీయులు భద్రపరుచుకున్నారు. లేదా హుండీలలో వేశారు. ఇప్పుడు తిరుమల శ్రీవేంకటేశుని హుండీ నుంచి లభ్యమైన కొన్ని రామటంకాల వివరాలు పరిశీలిద్దాం (నరసింహమూర్తి, రాజారెడ్డి, 2012). శతాబ్దాల నాటి విలువైన నాణేలు వేంకటేశుని సంపదలో ఇప్పటికీ ఉన్నాయి.

1. బరువు 7.92 గ్రాములు. పరిమాణం 2.50, 2.50 సెంటీమీటర్లు. ఆకృతి: అష్టభుజి. ఉపయోగించిన లోహం: బంగారం. బొమ్మవైపు: సీతారామ లక్ష్మణులు, ఇతర సోదరులు, హనుమ, వసిష్ఠాది రుషులను చెక్కారు. బొరుసు: నిలబడి ఉన్న మారుతిని చిత్రించారు. కింద నాగరిలో 'రామాయనమ: శ్రీసియా నమ: శ్రీహనుమంతాయనమ:' అన్న అక్షరాలు ఉన్నాయి.



2. బరువు 10.86 గ్రాములు. పరిమాణం 3.33 సెంటీమీటర్లు. ఆకృతి గుండ్రటి నాణెం. ఉపయోగించిన లోహం: బంగారం. బొమ్మ వైపు: సీతారాములు నిలిచి ఉన్నారు. మిగిలిన అంశాలు స్పష్టంగా లేవు. బొరుసు: అనేక మంది సేవకులతో 'శక్తి' కనిపిస్తుంది.



3. బరువు : 8.74 గ్రాములు. పరిమాణం 1.8 సెంటీమీటర్లు. గుండ్రటి వెండి నాణెం. బొమ్మ వైపు రాముడు, లక్ష్మణుడు సపరివారంగా నిలిచి ఉన్నారు. బొరుసు: పాదాల దగ్గర హనుమ కూర్చుని ఉన్న రామ పట్టాభిషేక దృశ్యం చిత్రించారు.





4. బరువు 9.14 గ్రాములు. పరిమాణం 2.9 సెంటీమీటర్లు. గుండ్రటి రాగి నాణెం. బొమ్మ వైపు: అయోధ్య సభ కొలువై ఉంది. బొరుసు: వివిధ అంకెలతో యంత్రం వేసి ఉంది. తొమ్మిది చోట్ల ఈ అంకెలు ఉన్నాయి.

5. బరువు 10.07 గ్రాములు. పరిమాణం 2.3 సెంటీమీటర్లు. వెండితో చేసిన గుండ్రటి నాణెం. బొమ్మ వైపు: సీతారామ కల్యాణం దృశ్యం ఉంది. బొరుసు వైపు రాముడు, లక్ష్మణుల చిత్రాలు ఉన్నాయి.



6. బరువు 11.64 గ్రాములు. పరిమాణం 2.8 సెంటీమీటర్లు. రాగి నాణెం. బొమ్మ వైపు రామపట్టాభిషేకం ఉంది. బొరుసు వైపు రామ లక్ష్మణుల బొమ్మలు కనిపిస్తాయి.



**విజయనగర రాజుల నాణేలు: శ్రీరాముని చిత్రం**

ఈ నాణేలలో రాముడు పెద్ద మకుటంతో, కుడిచేతితో అభయముద్ర దాల్చి , వామభాగంలో సీతమ్మతో సింహాసనం మీద ఉన్నట్టు చిత్రించారు. వీరి వెనుక లక్ష్మణుడు చేతులు కట్టుకుని వినయంగా నిలబడి ఉన్నాడు. ఆయన భుజానికి బాణం తగిలించి ఉంది. బొరుసు వైపున తిరుమలరాయల చిత్రం ఉంది.

1568-1572 మధ్య పాలించిన విజయనగర వంశీకులలో ఒక్క తిరుమల రాయల కాలంలోనే ఈ నాణేలు చలామణి అయినట్టు కనిపిస్తుంది. రాజధాని పెనుకొండకు మార్చినప్పుడు తిరుమలరాయలు విరూపాక్ష విగ్రహం స్థానంలో రాముడి విగ్రహాన్ని ఉంచాడు. నిజానికి విజయనగర ఏలికలంతా వారు విడుదల చేసిన నాణేల మీద హిందూ దేవతలు, దేవుళ్ల ఆకృతులను ముద్రించేవారు. ఈ సంప్రదాయం విజయనగర సామ్రాజ్య ఆవిర్భావం నుంచి కనిపిస్తుంది. తొలినాటి పాలకులు శైవులని ప్రసిద్ధి. తరువాత కాలాల పాలకులు వైష్ణవాన్ని పోషించారు. అప్పటికి తిరుమల వేంకటేశ్వరుడి ఆరాధన ప్రాచుర్యంలోకి వచ్చింది. పాలకులు కూడా ఆయనను విరివిగా ఆరాధించారు. కానీ ఆరవీడు వంశీకుడైన ఒక పాలకుడు మాత్రం తన నాణేల మీద సీతారామ లక్ష్మణులను చిత్రించుకున్నాడు.



**శ్రీరాముడికి గుహుడి అతిథి పూజ**

**అక్బర్ కాలంలో సీతారాముల నాణేలు**

మొగలాయి పాలకుడు అక్బర్‌కు చెందినవిగా చెప్పే నాలుగు నాణేల మీద రాముడిని చిత్రించడం కనిపిస్తుంది (అగర్వాల్ 1942, వర్మ 1990). వీటిలో ఒక నాణెం బ్రిటిష్ పురావస్తు ప్రదర్శనశాలలో ఉంది. మరొకటి కేబినెట్ డి ఫ్రాన్స్‌లో (పారిస్)లో ఉంది. మూడోది బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలోని భారత్ కళాభవన్‌లో ఉంది. వీటన్నిటిలోను సీతారాముల చిత్రాలే ఉన్నాయి. నాలుగో నాణెం ఒక ప్రైవేటు వ్యక్తి దగ్గర ఉంది.

తన కాలం నాటి మతాల సారాంశాన్ని తెలుసుకోవాలని తన పాలన చివరికాలంలో అక్బర్ ప్రయత్నించాడు. ఈ నాణేలు అలాంటి సమయంలో ముద్రించి ఉంటాడని పురావస్తు శాస్త్రవేత్తల అంచనా. కొంత హిందూధర్మం వైపు మొగ్గ చూపాడని, తను అధ్యయనం చేసిన అన్ని మతాల సారంతో ఒక కొత్త ధర్మాన్ని సృష్టించాలని అక్బర్ భావించినట్టు చరిత్ర పుస్తకాలు చెబుతాయి కూడా. అంటే భారతీయ సంస్కృతి, మిగిలిన సంస్కృతుల సమ్మేళనంతో ఇది రూపొందాలని అతడు అనుకున్నట్టు చెబుతారు. తన పాలనకు యాభయ్ ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఒక ఉత్సవం నిర్వహించి, అప్పుడు అక్బర్ సీతారాములు ఉన్న నాణెం విడుదల చేశాడు. ★

# నాకు తెలిసిన సత్యం,

రామజన్మభూమి ఉద్యమ స్ఫూర్తి అంతా రాముని ఆలయాన్ని ధ్వంసం చేసి వివాదాస్పద కట్టడాన్ని నిర్మించారన్న కీలక భావన నుంచి వచ్చిందే. వివాదాస్పద కట్టడం కింద అంతకు ముందే నిర్మించిన భారీ ఆలయం ఉనికిని పురావస్తు శాఖ ఆధారాలు నిర్ధారించాయి.

అయోధ్య అంశం 1990ల్లో తీవ్రతరమైంది. అంతకుముందే, 1978లోనే ఆర్కియాలజీ విద్యార్థిగా ఉన్న నాకు అయోధ్యను సర్వే చేసే అవకాశం వచ్చింది. ఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ఆర్కియాలజీ విద్యార్థిగా ఉన్న నేను ప్రొఫెసర్ బిబి లాల్ నాయకత్వం వహించిన బృందంలో సభ్యుడిని. అంతకు ముందే ఉనికిలో ఉన్న ఆలయానికి ఆధారంగా ఉన్న ఇటుకలతో కూడిన పునాదులను మేం కనుగొన్నాం. అంతటి వివాదాస్పదమైన ఆధారాలను బహుశ ప్రస్తుత రోజుల్లో ఎవరూ చూసి కూడా ఉండరు. ఆర్కియాలజీ నిపుణులుగా మేం వాస్తవాలను ఒక చారిత్రిక కోణం నుంచి పరీక్షించాం. బాబ్రీ మసీదు గోడల్లో ఆలయ స్తంభాలు పొందుపరిచి ఉన్నాయి. ఈ స్తంభాలను నల్ల పింగాణతో చేశారు. ఈ స్తంభాల కింద భాగంలో 'పూర్ణ కలశాల' చిత్రాలు చెక్కి ఉన్నాయి. ఇది 11-12వ శతాబ్దాలకు చెందిన



ఒక సాధారణ సంప్రదాయం. 'పూర్ణ కలశం' అనేది శుభప్రదమైన ఎనిమిది పవిత్ర సౌభాగ్య చిహ్నాలలో ఒకటి. మసీదును 1992లో ధ్వంసం చేయకముందు ఒకటి లేదా రెండు కాదు మొత్తం పద్నాలుగు అటువంటి చిహ్నాలు ఉండేవి. మసీదు పోలీసు సంరక్షణలో ఉన్నా, ఎవరినీ లోపలకి అనుమతించకున్నా, మేం పరిశోధన బృందం సభ్యులమైనందున మమ్మల్ని నిలువరించలేదు. కనుక, నేను ఆ స్తంభాలను చాలా సన్నిహితంగా చూడగలిగాను. ప్రొఫెసర్ బిబి లాల్ నేతృత్వంలోని బృందంలో ఎఎస్‌ఐ అధికారులతో పాటు 12మంది స్కూల్ ఆఫ్ ఆర్కియాలజీ విద్యార్థులం ఉన్నాం. మేం దాదాపు రెండు నెలలపాటు అయోధ్యలో వివిధ అన్వేషణలలో పాల్గొన్నాం. బాబార్ సైన్యాధ్యక్షుడు మీర్ బక్షి ఈ మసీదును విధ్వంసం చేసిన ఆలయ శిథిలాలపై నిర్మించాడు.

మసీదు వెనుక, పక్కన తవ్వకాలు జరుపుతున్నప్పుడు, ఈ నల్ల పింగాణితో చేసిన స్తంభాలు నిలిపిన ఇటుకలతో నిర్మించిన వేదికలను కనుగొన్నాం. ఈ వాస్తవాల ఆధారంగానే, 1990లో బాబ్రీ మసీదు కింద ఆలయం ఉందనే ప్రకటన చేశాను. అప్పటికే వాతావరణం పూర్తిగా ఉద్రిక్తమైంది. హిందు, ముస్లిం నాయకులు పరస్పర విరుద్ధ వైఖరిని అవలంబిస్తున్నారు. ఇరువైపులకు చెందిన కొందరు మితవాదులు రెండు పక్షాల మధ్య రాజీని కుదిర్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కానీ, వీహెచ్‌పీ అప్పటికే రామజన్మభూమి అంశాన్ని తన అజెండాగా అందిపుచ్చుకుంది. ముస్లిం లోని కొందరు మితవాదులు అయోధ్యను హిందువులకు వదిలి, వివాదాన్ని పరిష్కరించడం మంచిదని



కె.కె. మహమ్మద్

యోచన చేయడం ప్రారంభించారు. కొందరు ముస్లిం నాయకులు కూడా ఇదే అభిప్రాయంలో ఉన్నారు కానీ, ఎవరూ ఆ విషయం చెప్పే సాహసం చేయలేదు. అయోధ్యను హిందువులకు ఇచ్చివేస్తే వీహెచ్‌పీ ఆత్మవిశ్వాసాన్ని అది నిరుత్సాహపరుస్తుందనే అభిప్రాయంలో కొందరున్నారని నాకు తెలుసు. అటువంటి వారి గొంతుకలకు ప్రాధాన్యత లభించి ఉంటే, పరిస్థితిని చల్లబరిచేందుకు అవకాశం ఉండేది. కానీ కొందరు వామపక్ష చరిత్రకారులు ప్రతిఘటనాత్మక ముస్లింలతో కలిసి, విషయాన్ని వక్రీకరించారు. ఎస్. గోపాల్, రొమిలా థాపర్, బిపిన్‌చంద్ర నాయకత్వంలోని చరిత్రకారులు రామాయణ చారిత్రికతను ప్రశ్నించడం ప్రారంభించారు. 19వ శతాబ్దానికి ముందు ఏ ఆలయాన్ని ధ్వంసం చేసిన రికార్డు లేదని వాదించారు. అయోధ్యను బౌద్ధ-జైన కేంద్రంగా కూడా ప్రకటించేశారు. ప్రొఫెసర్ ఆర్ఎస్ శర్మ, అక్తర్ అలీ, డిఎన్ ఝా, సూరజ్ భాన్, ఇర్ఫాన్ హబీబ్ తదితరులు ఇందులో చేరడంతో అది భారీ బృందమైంది. వీరిలో కేవలం సూరజ్ భాన్ ఒక్కరే ఆర్కియాలజిస్టు. ఆర్ఎస్ శర్మ గ్రూపులోని చరిత్రకారులు బాబ్రీ మసీద్ యాక్షన్ కమిటీ (బీఎంఏసీ) తరుపు నుంచి నిపుణులుగా వివిధ అధికారిక సమావేశాలలో పాల్గొన్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ (ఐసీహెచ్ఆర్) చైర్మన్‌గా ఉన్న డా॥ ఇర్ఫాన్ హబీబ్ అనేక బీఎంఏసీ సమావేశాలను నిర్వహించారు. బీఎంఏసీ సమావేశాలను ఐసీహెచ్ఆర్‌లో నిర్వహించడం పట్ల మెంబర్ సెక్రెటరీ ఎంజీఎస్ నారాయణన్ అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, ఇర్ఫాన్ హబీబ్ వాటిని కొట్టి పారేశారు. ఈ వామపక్ష చరిత్రకారులకు దినపత్రికలు, పక్ష పత్రికలలో అద్భుతమైన పరపతి ఉండేది. అయోధ్య వాస్తవాలను ప్రశ్నిస్తూ వారు రాసిన వ్యాసాలను మీడియా ప్రచురించడం అన్నది సాధారణ ప్రజల మనసులను అయోమయంలో పడేసింది. ఈ చరిత్రకారులు, ప్రచురణ సంస్థలు కూడా ఈ విషయాన్ని పరిష్కరించుకోవడానికి సుముఖంగా ఉన్న మితవాద ముస్లింలు కూడా ఆ వైఖరి నుంచి పల్టీ కొట్టడానికి కారణమైంది. ఒకానొక కాలఖండంలో హిందువులకు అనుకూలంగా తమ హక్కులను వదులుకోవాలనే ఆలోచన చేస్తున్న సాధారణ ముస్లింలు కూడా నెమ్మదిగా తమ వైఖరిని మార్చుకోవడం ప్రారంభించారు. ఫలితంగా మితవాదులు కూడా మసీదును వదులుకోలేమనే మాటకు కట్టుబడ్డారు. కమ్యూనిస్టు చరిత్రకారుల జోక్యాలు వారి మనసును కలుషితం చేశాయి. ఒకవేళ మితవాదులు కోరుకున్న రాజీ జరిగి ఉంటే, దేశంలోని హిందూ- ముస్లింల సంబంధాల చరిత్రలో అది ఒక ప్రధాన మలుపు అయి ఉండేది.

చేజారిపోయిన ఈ అవకాశం కేవలం హిందూ-ముస్లిం మతోన్మాదమే కాదు, కమ్యూనిస్టు ఉన్మాదం కూడా దేశానికి అంతే ప్రమాదకరమనే విషయాన్ని పట్టి చూపింది. నా ప్రకటన డిసెంబర్ 15, 1990లో వెలువడింది. ఆ సమయానికి చరిత్రకారులు, ఆర్కియాలజిస్టులు కూడా ఇరువైపుల నుంచి తీవ్రమైన వాదనలు ప్రారంభించారు. మసీదు వెనుక భాగంలో నేను ఆలయ శిథిలాలు చూశాననే విషయాన్ని నేను నా ప్రకటనలో స్పష్టం చేశాను.

అప్పుడు నేను చెన్నైలో ఏఎస్ఐలో డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టుగా పని చేస్తున్నాను. నేను ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఐరావతం మహదేవన్, ఐఏఎస్ రాసిన వ్యాసాన్ని చదివాను. తన పదవీవిరమణ అనంతరం ఆయన తమిళ దినపత్రిక 'దినమణి'

ఎడిటర్‌గా పని చేస్తున్నారు. "కింద ఒక మందిరం ఉందా అనే విషయాన్ని చరిత్రకారులు ఇంకా అనుమానిస్తే, మరొకసారి తవ్వి ఆ సందేహాన్ని తొలిగించవచ్చు. కానీ, చారిత్రక కట్టడం (బాబ్రీ మసీదు) కూల్చివేత ద్వారానే చారిత్రక తప్పిదాన్ని సరిచేయాలని భావించడం సరికాదు," అని పేర్కొన్నారు.

నేను ఆయన తటస్త వైఖరి పట్ల గౌరవం కలిగి, ఆయనను ప్రశంసిస్తూ ఒక లేఖ రాశాను. అందులో 1976–77లో తవ్వకాలు జరిపిన బృందంలో నేను కూడా ఒక సభ్యుడనని ప్రస్తావించాను. "చారిత్రక తప్పిదానికి ప్రతీకారం తీర్చుకోవడం తప్పన్న మీ అభిప్రాయం ప్రశంసనీయమైంది. మీ ఉదారవాద అభిప్రాయాలను పంచుకున్నారు," అని ప్రశంసించాను. నా లేఖ అందిన రోజే తమిళనాడు సెక్రటేరియేట్‌లో క్లైవ్ బిల్డింగ్‌లో ఉన్న మా కార్యాలయానికి ఆయన స్వయంగా వచ్చారు. నా లేఖను అచ్చువేసేందుకు ఆయన నా అనుమతి కోరారు. "మీరు ప్రభుత్వ అధికారిగా ఉన్నందున ముందస్తు ప్రభుత్వ అనుమతి లేకుండా ఇటువంటి సున్నితమైన అంశాలపై రాయడం ఆత్మహత్యాసదృశం. మీపై అధికారులు మీకు అనుమతినివ్వరు. అయితే, సత్యాన్ని ఎప్పుడూ మరుగున ఉంచకూడదు. కనుక, మీరు తగిన నిర్ణయం తీసుకోండి" అన్నారు. మేం సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్టు బి. నరసింహయ్యతో చర్చించి, అంతముఖ్యమైన సమాచారాన్ని దాచిపెట్టకూడదనే నిర్ణయానికి వచ్చాము. ప్రొఫెసర్ బిబి లాల్ మార్గదర్శనంలో మేం మసీదు దిగువన తవ్వకాలు జరుపుతున్నప్పుడు ఇటుకతో కట్టిన ప్లాట్‌ఫాంను కనుగొన్న సమయంలో నరసింహయ్య సాధారణ సూపర్‌వైజర్‌గా ఉన్నారు. కానీ, మతోన్మాద శక్తులన్నింటి నుంచి సమానదూరంలో ఉండాలని భావించాం.

## నేను చెప్పిన సత్యం


అంతిమంగా, నా ప్రకటన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఎడిషన్లన్నింటిలోనూ లెటర్స్ టు ది ఎడిటర్ కాలమ్‌లో ప్రచురితమైంది. తర్వాత, దానిని అన్ని భాషలలో ఇతర పత్రికలు ప్రచురించాయి. నాకు అనేక ఫోన్ కాల్స్ వచ్చాయి. కానీ, నా చుట్టూ జరుగుతున్న దానిలో జోక్యం చేసుకోకుండా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. అయోధ్య విధ్వంసం సందర్భంలో బయటపడిన అత్యంత ముఖ్యమైన కళాఖండం విష్ణు హరి శిల అనే రాతి ఫలకం. బలిని, రావణుని హరించిన విష్ణువుకు ఈ ఆలయంన్ని అంకితం అంటూ 11–12 శతాబ్దాలకు చెందిన సంస్కృతంలో, నగరి లిపిలో ఆ ఫలకం మీద చెక్కి ఉంది.

1992లో డా॥ వైడి శర్మ, డా॥ కెఎం శ్రీవాస్తవ ఆ ప్రదేశాన్ని పరిశీలించినప్పటికీ, వారు విష్ణు అవతారాలు, శివపార్వతులకు సంబంధించిన చిన్న మట్టి విగ్రహాలను మాత్రమే కనుగొనగలిగారు. ఇవి కుషాణుల కాలం (క్రీ.శ.100–300) కి చెందినవి. 2003లో అలహాబాద్ కోర్టు ఆదేశాల మేరకు తిరిగి తవ్వకాలు జరిపినప్పుడు, ఆలయ స్తంభాలకు ఒకప్పుడు పునాదిగా ఉన్న యాభైకి పైగా ఇటుక పునాదులు బయటపడ్డాయి. సాధారణంగా ఆలయ శిఖరం పై కనిపించే 'అమలక', అభిషేక జలాలు ప్రవహించే 'మకర ప్రణాళి' ని కూడా తవ్వకాలలో బయిటపడ్డాయి. యు.పి ఆర్కియాలజీ డైరెక్టర్ డా॥ రాగేష్ తివారీ ఆ నిర్మాణపు ముందు ఆవరణను సమతలం చేసినప్పుడు ఆలయానికి సంబంధించిన 263 కళాకృతులు బయటపడ్డాయని నివేదికను సమర్పించారు.

తవ్వకాల సమయంలో బయటపడిన ఆధారాల సమగ్ర విశ్లేషణ, చారిత్రిక కళాఖండాలను కనుగొన్న తర్వాత బాబ్రీ మసీదు కింద ఒక ఆలయం ఉందనే నిర్ణయానికి ఏఎస్ఐ వచ్చింది. అలహాబాద్ హైకోర్టు కూడా అదే నిర్ధారణకి వచ్చింది. ఈ తవ్వకాలు ఎటువంటి పక్షపాతం లేకుండా జరిపేందుకు , 131 మంది తవ్వకాల బృందంలో 52 మంది ముస్లింలను కలుపుకునేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాదు, ఈ తవ్వకాలు బీఎంఏసీ బృందానికి చెందిన చరిత్రకారులైన సూరజ్ భాన్, మొండల్, సుప్రియా, మీనన్ ఎదుట జరిగాయి.

హైకోర్టులో తీర్పు వెలువడిన తర్వాత కూడా వామపక్ష చరిత్రకారులు తమ పిల్లిమొగ్గలను ఆపలేదు. దీనికి ప్రధాన కారణం, బీఎంసీ నుంచి దాని ప్రతినిధులుగా తవ్వకాలలో పాలు పంచుకున్నవారు చరిత్రకారులు మాత్రమే. వారిలో ముగ్గురు లేదా నలుగురికి మాత్రమే ఆర్కియాలజీకి సంబంధించి ఎంతో కొంత జ్ఞానం ఉంది. అయితే, వారికి ఫీల్డ్ ఆర్కియాలజీ (క్షేత్రస్థాయి ఆర్కియాలజీ) గురించి ఏమీ పరిజ్ఞానం లేదు. కనుక వారు, డా॥ బిఆర్ మణి వంటి ప్రముఖ అర్కియాలజిస్టుల ముందు మరగుజ్జులు. బీఎంఏసీకి ప్రాతినిధ్యం వహించిన జేఎన్‌యూ, ఆలీగఢ్ యూనివర్సిటీలకు చెందిన వ్యక్తులకు ఫీల్డ్ ఆర్కియాలజీ పరిజ్ఞానం లేకపోవడంతో, ఏఎస్ఐకి చెందిన ఇతర ఆర్కియాలజిస్టులు వారిని పరిగణనలోకి తీసుకోలేదు.

బీఎంఏసీకి చెందిన ప్రముఖ నాయకులలో ఒకరైన సయ్యద్ షహబుద్దీన్ కేంద్ర మంత్రి అనంతకుమార్‌కు రాసిన లేఖలో కేంద్రంలో బీజేపీ ఉన్నప్పుడు కూడా బీజేపీ ఎమ్మెల్యే జవాహర ప్రసాద్ ఆలయాన్ని విస్తరించకుండా సాహసోపేతంగా ఎఎస్ఐ అడ్డుకున్నందుకు ప్రశంసించారు. ఈ అధికారిక లేఖను




భరతుడు రామపాదుకల స్వీకరణ

ఎఎస్ఐ డైరెక్టర్ జనరల్ నాకు పంపారు. నేను సయ్యద్ షహబుద్దీన్‌కు వివరణాత్మక జవాబు రాస్తూ అందులో అయోధ్య అంశాన్ని కూడా ప్రస్తావించాను. ప్రొఫెసర్ బిబి లాల్ నాయకత్వంలో నేను అయోధ్య తవ్వకాలలో పాలుపంచుకున్నానని, బాబ్రీ మసీదు కింద అనేక ఆలయ గుర్తులను చూశానని పేర్కొన్నారు. ఈ సత్యాన్ని అర్థం చేసుకొని, అనుకూలమైన ముస్లిం అభిప్రాయాన్ని మలచి, అయోధ్య సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకోమని కోరాను. ఈ అంశాలపై తదుపరి సమావేశంలో ముస్లిం నాయకులతో చర్చిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆ సమావేశానంతరం, తాను ప్రతిపాదించిన దానికి ఎవరూ అంగీకరించలేదని చెప్పారు. నేను ఆయనతో సుదీర్ఘమైన చర్చ జరిపాను. కానీ బాబ్రీ మసీదును హిందువులకు తిరిగి ఇచ్చేందుకు ఆయన అంగీకరించలేదు.

నా తిరుగు ప్రయాణంలో నేను లోతుగా ఆలోచించాను. ఒకవేళ భారతదేశం ముస్లిం మెజారిటీ సెక్యులర్ దేశం అయితే (ముస్లిం మెజారిటీ దేశం ఎప్పుడూ సెక్యులర్‌గా ఉండదనుకోండి), ఒకవేళ ఒక ముస్లిం నాయకుడు చట్టవ్యతిరేకంగా ఒక ఆలయం ఆవరణలో మసీదును విస్తరింపచేసేందుకు ప్రయత్నించాడు అనుకోండి (అది ఒక జాతీయ స్మారక చిహ్నం కూడా), ఒక హిందూ అధికారి దానిని వ్యతిరేకిస్తే, ఎంతమంది ముస్లింలు ఆ అధికారికి మద్దతుగా ఉండేవారు? ఇది భారతీయ సెక్యులరిజం గొప్పదనం.

**(రచయిత: ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త)**



శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వామి

అయోధ్యలో రామమందిర నిర్మాణంలో ప్రపంచానికి పండుగ అన్నారు, హంపీ విరూపాక్ష పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వామివారు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఆయన జాగృతికి ఇచ్చిన ముఖాముఖిలో, గుడి అంటే సంస్కృతీ సంప్రదాయాలకు నిలయమని చెప్పారు. పాశ్చాత్య విద్యతో మనం కోల్పోయిన మనదైన విద్య, జ్ఞానం తిరిగి తెచ్చుకోవాలంటే గుడి కేంద్ర బిందువుగా ఉంటుందని ఆయన చెప్పారు. ఇదే స్ఫూర్తితో అయోధ్యలో ఒక విశ్వవిద్యాలయం కూడా ఏర్పడాలని ఆయన కోరారు. అయోధ్య ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన కరసేవకులకు అక్కడ ఒక శాశ్వత స్మారక చిహ్నం అవసరమని కూడా సూచించారు. స్వామివారి ముఖాముఖిలోని కొన్ని అంశాలు పాఠకుల కోసం:

**మందిరం ప్రతిష్ఠకు సిద్ధమైంది. దీనిని ఎలా చూడాలంటారు?**

రాములవారు అయోధ్యలో జన్మించారు. దాన్ని కొన్ని వందల సంవత్సరాల కిందట ఆక్రమించుకొని, ఒక నిర్మాణం చేసి దానికి బాబ్రీ మసీదు అని పేరు పెట్టారు. ఇది మొత్తం ప్రపంచానికి తెలిసిన సత్యం. అసలు రాముడు ప్రపంచానికి ఆరాధనీయుడు. ఈ రోజుకి భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాలలో రాములవారి పూజ అత్యంత వైభవంగా సాగుతుందనడానికి నిదర్శనం– ఇండొనేషియాలో నెలరోజులు సాగే రామాయణం కథా కార్యక్రమం. రామ ఉత్సవాలు చేస్తారు. ఇంకా అనేక దేశాల్లో రాములవారి ఆనవాళ్లు కనపడుతున్న మాట నిజం. కాబట్టి రామజన్మభూమి ఆలయాన్ని తిరిగి మనం నిర్మించడం ప్రపంచానికే పండుగ. అంతేకాకుండా, రాములవారు మర్యాదా పురుషోత్తముడనే విషయం మనందరికీ తెలిసిందే. భారతీయుల కల సాకారమవుతున్న సమయమిది.



# కరసేవకులకో స్మారకం కట్టాలి!

**రాములవారు భారతీయ సమాజం మీద వేసిన ముద్ర ఎలాంటిది?**

రాములవారు గొప్ప ఆదర్శం. ఆటవీకులను సమీకరించి, సంఘటితం చేసి దుష్టశిక్షణ చేసిన ఘనత ఆయనది. ఇచ్చిన మాట తప్పలేదు. అందుకే హిందీలో, 'రఘుకుల రీతి సదా చలి ఆయీ, ప్రాణ్ జాయే పర్ వచన్ నా జాయె' అని చెబుతారు. రెండవది, పితృవాక్య పరిపాలన. విశేషమేమిటంటే, శరణు కోరిన తర్వాత రాములవారు విభీషణుడిని లంకకు రాజును చేస్తానని మాట ఇస్తారు. వెంటనే లక్ష్మణునికి అనుమానం వస్తుంది, ఒకవేళ రావణాసురుడే కనుక సీతమ్మవారిని తీసుకువచ్చి మీకు అప్పగించి మీ శరణు కోరితే? ఆయనే కదా మరి లంకకు రాజు, మరి ఆయనకేం ఇస్తారు? అని అడుగుతాడు. అప్పుడు రాములవారు, నేను ఇచ్చిన మాట తప్పేవాడిని కాదు. అదే జరిగితే, రావణాసురునికి అయోధ్యా రాజ్యాన్ని ఇచ్చేస్తానంటాడు. పితృవాక్య పరిపాలనలో ఆదర్శనీయుడు. తండ్రి చెప్పలేదు వెళ్లమని, కానీ ఆయనే తల్లి దగ్గర అనుమతి తీసుకొని వెళ్లిపోతారు. ఇది, మనం రాములవారి నుంచి నేర్చుకోవలసింది.

**కరసేవకుల త్యాగం గురించి చెప్పండి!**

అక్కడ పెట్టిన ప్రదర్శన, శాశ్వతమైన స్మారక చిహ్నం అక్కడ ఆహుతైన కరసేవకుల ఫోటో, వారి పేర్లు, చిరునామాలు, వారు చేసిన సేవ, వారు ఎవరు వంటి వివరాలతో పెట్టాలి. అప్పుడు వారిని నిజమైన త్యాగులుగా మనం గుర్తించగలుగుతాం.

**అయోధ్య ప్రపంచ ప్రఖ్యాత ఆలయం కాబోతున్నది. మీ దృష్టిలో ఆ క్షేత్రం ఎలా ఉండాలి?**

అయోధ్య మందిరం అంటే గుడి కట్టడం కాదు. అది మన సంస్కృతి సంప్రదాయాలకు, పౌరాణిక స్ఫూర్తికి మూలస్తంభం. ఇప్పుడు గుడి అంటే పూజల కోసమే అనుకుంటున్నారు. గుడి అన్నా, ఆలయమన్నా అందులో ఐదు నిక్షిప్తమై ఉండాలి–మొదటిది విద్యాలయం, రెండవది వైద్యాలయం, మూడవది అనాథాలయం, నాలుగవది గ్రంథాలయం, ఐదవది న్యాయాలయం. వీటితో పాటు సంస్కృతికి కేంద్రంగా విలసిల్లాలి. ఇదీ దేవాలయం గురించి మనకు మొదటి నుంచీ ఉన్న కల్పన. ఆలయాలు సమాజ శ్రేయస్సు కోసం కట్టారు. ఆధ్యాత్మికం అంటే నేడు చాలా మంది ఏమనుకుంటున్నారంటే, దీక్షలు తీసుకోవడం, నోములు నోచుకోవడం, వ్రతాలు చేసుకోవడము, పూజలు చేయడం, అర్చనలు, అభిషేకాలు.. ఇంతవరకే అనుకుంటున్నారు. కానీ, హోమాలు, దీక్షలు, వ్రతాలు, నోములు ఇవన్నీ ఆధ్యాత్మికంలో 25 శాతం మాత్రమే. మిగిలిన 75శాతం సృష్టిలోని సకల జీవరాశులకీ మేలు చేసే కార్యమే, అదే ఆధ్యాత్మికం. ఇందుకు ఆ ఐదు ఆలయాలు తోడ్పడతాయి. ఇప్పుడు కొన్ని సంస్థలు అలా చేస్తున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా విద్యాలయం నడుస్తున్నది. వైద్యాలయం నిర్వహిస్తున్నారు. అలా ప్రతి ఒక్క దేవాలయంలో జరిపినట్లయితే సమాజ సర్వోన్నతాభివృద్ధి జరుగుతుంది. ఈ రహస్యాన్ని




# నాటి కిష్కింధ నేటి హంపీక్షేత్రం



### హంపీ విరూపాక్ష పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి

**రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేదసే। రఘునాథాయ నాథాయ సీతాయా పతయేనమః॥**

అయోధ్య మర్యాదాపురుషోత్తమ రామచంద్ర స్వామివారికి శిరసాభివందనం చేస్తూ, రామాయణంలో మనం చెప్పుకునే కిష్కింధే నేడు పంపాక్షేత్రంగా, అక్కడ హంపీ అనే నగరంగా వెలిసింది. ఈ ప్రాంతానికి రాములవారు వచ్చినట్టుగా మనకు మూడు ప్రత్యక్ష ప్రమాణాలు కనపడుతున్నాయి. మొదటిది, వాలి, సుగ్రీవులు – ఇద్దరూ కూడా కలిసి ఉంటారు. అంటే, కోతులు, కొండముచ్చులు కలిసి ఉంటాయి. వాటి మధ్యన గొడవలుండవు. రెండవది, రాములవారితో పాటు ఎక్కడ చూసినా ఆంజనేయ స్వామి దర్శనమిస్తుంటారు. కానీ ఆ క్షేత్రంలో రాములవారితో పాటు, సీతామాత, లక్ష్మణస్వామితో పాటుగా, నిలబడి ఉన్న సుగ్రీవుడు కనపడతాడు. సాలగ్రామ శిలలు పద్నాలుగడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తులో చేసిన వారి విగ్రహాలు ఉంటాయి అక్కడ. అక్కడే తుంగభద్రా నది ఉత్తరవాహిని, దాని ఎదురుగానే ఉన్న కొండని అంజనాద్రి అంటారు. అది ఆంజనేయస్వామి జన్మస్థలమని కూడా చెబుతుంటారు. ఇక మూడవ ప్రమాణము, రాములవారు ఎక్కడైనా కానీ మనకు ఒంటరిగా నిలబడి కనబడతారు కానీ, ఒంటరిగా కూర్చున్న విగ్రహాలు కనపడవు. ఒకవేళ రాములవారు కూర్చొని ఉంటే, ఆయన తొడపై సీతమ్మవారు కూర్చుని కనబడతారు. కానీ, ఆ క్షేత్రం రాములవారు చాతుర్మాసం చేసినటువంటి స్థలం. మాల్యవంత పర్వతంలో రాములవారు, సీతామాత, లక్ష్మణస్వామి ముగ్గురూ విడివిడిగా కూర్చున్న విగ్రహాలు ఉంటాయి. అంతేకాకుండా, వానరులకు దొరికిన ఆభరణాలు ఆంజనేయస్వామికి ఇచ్చినట్టుగా ఈరోజుకి కూడా కనపడుతుంది. ఇలా ఈ రెండు దేవాలయాల్లో నేటికి కూడా సజీవత ఉంటుంది. అంటే, లివింగ్ టెంపుల్స్‌గా రోజూ పూజ, ఇత్యాది కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. రామాయణంలో వర్ణించిన పంపా క్షేత్రమే నేడు హంపిగా తెలుస్తున్నది.

పసిగట్టాడు మెకాలే. భారతదేశం శక్తి ఏమిటనేదీ కనిపెట్టాడు. 1835లో భారతదేశానికి వచ్చి, అంతా తిరిగి తన దేశానికి వెళ్లాడు. ఇంగ్లాండులో ఉపన్యాసం ఇచ్చాడు. నేను యావత్ భారతదేశం తిరిగి వచ్చాను. కానీ నాకు అక్కడ ఒక బీదవాడు కానీ, భిక్షగాడు కానీ, దొంగ కానీ కనిపించలేదన్నాడు. అందుకు కారణం ఏం చెప్పాడంటే, వారి నిత్యజీవితంలోని ఆచారాలు, సంస్కృతి అన్నాడు. ఈ ఆచరాలు, సంస్కృతి మూడుమార్గాల ద్వారా లభిస్తున్నాయన్నాడు. అవి భారతమాత, గోమాత, గాయత్రీమాత. భారతమాత తల్లి– తల్లి ఒడి, పిల్లల బడి. ఆ తల్లిని నిర్వీర్యం చేశాడు, మమ్మీ, మమ్మీ అనిపించి. గోమాతను నిర్వీర్యం చేశాడు (డబ్బా పాలను) మొదలుపెట్టి. ఎక్కువ పాలిచ్చే ఆవులని మనకిచ్చి, మన గోమాతలను చంపించాడు. గాయత్రీ మాతకు ఆశ్రయం దేవాలయం. దేవాలయాన్ని వారి గుప్పిట్లో పెట్టుకున్నారు, ఎండోమెంట్ అని. ఎప్పుడైతే ఎండోమెంట్లోకి పోయిందో, గుడిలో నుంచి విద్యాలయం పోయింది. కార్పొరేట్ బళ్లు వచ్చాయి. కార్పొరేట్ బడుల ద్వారా ఏం జరుగుతున్నదీ అందరికీ తెలుసు. అసలు మనదైన విద్య ఏదీ? జీవితాంతం ఉపయోగపడే పాఠాలు నేర్పేవారం పిల్లలకి. ఆ పద్యాలనండీ, కథలనండీ, వేరేవి కానివ్వండి. ఎటువంటివి? చిన్న చిన్న పద్యాలు చూడండి. 'తన కోపమె తన శత్రువు తన శాంతమే తనకు రక్ష ..' ఇది ఏ కులానికి, ఏ మతానికి, ఏ సంప్రదాయానికి సంబంధించిన పద్యమండీ? ఎవరిదీ కాదు. ఇది ఒక గొప్ప నీతిసూత్రం. సుమతి శతకము, నీతి శతకము, భాస్కర శతకము వీటన్నింటినీ మెకాలే పక్కన పెట్టి, ఏం ప్రవేశపెట్టాడు? 'రెయిన్ రెయిన్ గో అవే' అని మొదలు పెట్టించాడు. ఇట్లా మొట్ట మొదటిగా విద్యాలయాలను కార్పొరేటైజ్ చేశాడు. తర్వాత వైద్యాలయాలు... మన వైద్యమెటువంటిది? కేవలం శరీరంలో నాడి పట్టుకొని, ఆరునెలల తర్వాత మన శరీరంలో ఎటువంటి సమస్య వస్తుందో చెప్పగల పద్ధతి మన ఆయుర్వేదం. నేడు ఎంఆర్ఐ, సిటి స్కాన్ చేసినా కూడా రోగనిర్ధారణ చేయలేకపోతున్నారు. పాశ్చాత్య వైద్య విధానం వచ్చిన తర్వాత, సమాజ ఆరోగ్యం దిగజారిపోయింది కానీ, మెరుగుపడింది లేదు. మరి దీన్నెందుకు ఇంకా పట్టుకొని కూర్చున్నాం మనము? బానిస మనస్తత్వం.

ఇంక మూడవది, గ్రంథాలయాలు పోయాయి రీడింగ్ రూంలు వచ్చాయి. తర్వాత, అనాథాలయం పోయింది, ఓల్డ్ ఏజ్ హోంలు వచ్చాయి. ఎవరూ లేనివారికి పెద్ద మండపాలు ఉండేవి, వారు అక్కడ ఉండి దేవాలయ సేవ చేసుకుంటూ, జీవితం గడిపేవారు. సంస్కార కేంద్రాలు ఉండేవి, అవీ పోయాయి. క్లబ్బులు వచ్చాయి. ఒక దేవాలయాన్ని వారు కంట్రోల్లో పెట్టుకుని, మెల్లమెల్లగా మిగిలిన వాటిని ప్రభావితం చేశారు. అందుకే భారతదేశంలో కావచ్చు, ప్రపంచంలో కావచ్చు ఆలయాలు నడవాలి. సమాజమంతటి శ్రేయస్సు కోసమే దేవాలయం, దర్శనం కోసమే కాదు. కనుక,అయోధ్య రాములవారి ఆలయంలో కూడా దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలు తీసుకొని రావడం కాదు. కాశీలో విశ్వనాథుడే కాకుండా విశ్వవిద్యాలయం ఉన్నది. అలాగే, రాములవారు ఉన్నచోట కూడా ఒక విశ్వవిద్యాలయం రావాలి. 'ప్రభు రామచంద్ర' విశ్వవిద్యాలయమనో, ఏదో మంచి పేరు పెట్టి, ఆ విశ్వవిద్యాలయం ద్వారా ఇవన్నీ జరగాలి. మన ప్రాచీన విద్యలన్నింటికీ అది ఒక కేంద్రం కావాలి. ఇవాళ బెనారస్ అంటే ప్రపంచ వ్యాప్తంగా పేరు వచ్చింది. అలాగే, అయోధ్య విశ్వవిద్యాలయాన్ని నలంద, తక్షశిల స్థాయికి తీసుకొని వెళ్లాలి.

**వర్తమాన తరం, భవిష్యత్ తరం ఈ ఆలయాన్ని, ప్రతిష్ఠను ఎలా తీసుకోవాలి?**

ఒక నమూనాగా తీసుకొని, ఇక ముందర ఏవైతే ఆలయాలు కట్టబోతున్నామో, వాటికిది ఆదర్శంకావాలి. రాముల వారు మనకు ఆదర్శం కాబట్టి అంత భవ్యమైన ఆలయాన్ని కట్టాము. కానీ, తర్వాత కట్టబోయే ఏ ఆలయానికైనా మొదటి నుంచే దానికి కొంత ద్రవ్యం తీసిపెట్టి, విద్యాలయం, వైద్యాలయానికి దోహదం చేయాలి. సమాజ శ్రేయస్సు దేవాలయ మార్గంలో జరిగినప్పుడు తప్పులు జరుగవు.

**ఈ మార్పు వర్తమాన తరం ఆలోచనా విధానం మీద ఎలాంటి ప్రభావం చూపుతుంది? యువత దీన్ని ఎలా తీసుకోవాలి?**

దేవాలయ మాధ్యమం ద్వారా విద్యాలయం వైద్యాలయం మార్గం ద్వారా జరిగేలా చూడాలి. ఈ రెండూ అందరికీ కావలసినవే కదా? ప్రతి ప్రభుత్వం ఈ రెండింటినీ ఉచితంగా ఇస్తామని చెబుతోంది. అది దేవాలయ మాధ్యమం ద్వారా జరిగినప్పుడు అక్రమాలు జరుగవు. ఆలయానికి ఇచ్చేవారు చాలామంది ఉంటారు. దాన్ని సక్రమంగా ఉపయోగించడానికి చాలామంది దోహదపడతారు కూడా. అట్లా ప్రతి దేవాలయానికి కూడా చేసినట్లయితే సమాజం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. దీనికి అయోధ్య ఆలయం శ్రీకారం చుడుతుందని ఆశిద్దాం. ★

# శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర







**అయోధ్యలో భవ్యమైన రామమందిర ప్రాణ ప్రతిష్ఠ సందర్భముగా**
**విశ్వవ్యాప్తంగా 2024 జనవరిలో జరిగే**
**శ్రీరామ పూజిత అక్షతల వితరణ మహోత్సవములో**
**శ్రద్ధా భక్తులతో పాల్గొని... రామకార్యంలో పునీతులమవుదాం...**

## ప్రతి హిందువు చేయవలసినవి

- అయోధ్య అక్షతలను మీ గృహాలకు అందజేయడానికి వచ్చే రామభక్తులను సాదరంగా ఆహ్వానించండి. సాంప్రదాయ వస్త్రధారణతో పవిత్ర అయోధ్య అక్షతలను స్వీకరించండి.
- మీ ఇంటిలో ముందుగానే సిద్ధం చేసుకున్న అక్షతలతో కూడిన హారతి పళ్లెంలో రామ భక్తులు ఇచ్చే అయోధ్య అక్షతలను స్వీకరించండి.
- అక్షతలను జనవరి 22 వరకు పూజా మందిరంలో ఉంచి ప్రతిరోజూ "శ్రీరామ జయరామ జయ జయరామ" తారక మంత్రాన్ని 108సార్లు పఠిస్తూ పూజించండి.
- అయోధ్యలో బాలరాముని ప్రతిష్ఠ మహోత్సవం (జనవరి 22) నాడు మీకు సమీపంలోని దేవాలయంలో హిందూ బంధువులంతా ఉదయం 10 గం॥ నుండి సామూహికంగా శ్రీరామ తారక మంత్రం, హనుమాన్ చాలీసా, భజనలు చేస్తూ మధ్యాహ్నం 12.00 గం॥ల తరువాత అక్కడ ఏర్పాటు చేసిన టి.వి.లలో ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించండి. తీర్థ ప్రసాదాలు స్వీకరించండి.
- మీ మీ గృహాలకు చేరుకొని పూజామందిరములోని అయోధ్య అక్షతలను కుటుంబ సభ్యులంతా శిరస్సుపై వేసుకోండి.

జనవరి 22నాడు ప్రతి హిందు ఇంటిని అందముగా అలంకరించి, ఇంటి ముందు ముగ్గులు వేసి,
సంధ్యా సమయంలో 5 ఆ పై మనం కోరుకున్న సంఖ్యలో దీపాలు వెలిగించి,
శ్రీరాముని పట్ల, హిందూ ధర్మం పట్ల మనకున్న భక్తి ప్రపత్తులను, స్వాభిమానాన్ని చాటుకుందాం.

జై శ్రీరామ్ **హిందువునని గర్విద్దాం... హిందువుగా జీవిద్దాం...** జై జై శ్రీరామ్



# కరసేవా

అయోధ్య ఉద్యమ చరిత్రలో ఈ ఘట్టం అత్యంత రక్తసిక్తమైనది. కరసేవకుల మీద ఆంగ్లేయుల కాలాన్ని మించి భద్రతాదళాలు పైశాచికత్వం ప్రదర్శించాయి.  ఎంత నిర్బంధించినా 'జైశ్రీరాం' అనుకుంటూనే కదిలిపోయారు. అడవుల గుండా, పంట పొలాల గుండా, పగలూ రాత్రీ వందల కిలోమీటర్లు నడిచి అయోధ్య చేరినవారే వారంతా. 1990, 1992 సంవత్సరాలలో రెండు దఫాలుగా సాగిన కరసేవలో రామభక్తులు పడిన బాధలు వర్ణనాతీతమే. స్త్రీలు, బాలలు, వృద్ధులు అంతా పాల్గొన్నారు. 1990లో కరసేవకుల మీద సాగిన దమనకాండ అత్యంత పాశవికమైనది. ఎంతమంది మరణించారో

## తెలుగువారే ముందున్నారు



పి.ఎస్.వి.ప్రసాదరావు, ప్రాంత మాజీ ప్రధాన కార్యదర్శి, విశ్వహిందూపరిషత్, పూర్వాంధ్ర

1983లో విశ్వహిందూపరిషత్ సమావేశంలో సాధుసంత్‌లు అయోధ్యలో రామాలయ నిర్మాణానికి కరసేవ ప్రారంభించి ప్రజలను చైతన్యవంతులని చేయాలని నిర్ణయించారు. ఆ ప్రకారం మొదట ఆలయం నిర్మించడానికి కావలసిన ఇటుకలు దేశ వ్యాప్తంగా పంచబడి పూజించే ఏర్పాటు చేశారు. ప్రతీఒక్కరు రూ. 1.25పై॥ చొప్పున నిధిని ఇవ్వాలని కోరారు. అలా పూజించిన ఇటుకలు అయోధ్య చేరాయి. ఆ తర్వాత వివిధ గ్రామాల్లో, పట్టణాల్లో శ్రీరాములవారి పాదుకల ఊరేగింపులు జరిగాయి. భక్తుల పూజలందుకున్నాయి. విశ్వహిందూపరిషత్, సాధుసంతుల ఆధ్వర్యంలో అయోధ్యలో కరసేవ చేయాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్లిన వారు ఉత్తరప్రదేశ్‌లో ప్రవేశించగానే 'మానిక్‌పూర్' అనే ప్రదేశంలో రైళ్ల నించి దించివేశారు. ఒక కటకటాల షెడ్‌లో ఉంచితే వారికి ఊరిజనం చపాతీ, కూర పంచారు. అందరినీ చాలా జిల్లాలు తిప్పి జైళ్లు ఖాళీలేక బంద్రానగరంలో ఒక కాలేజీలో ఉంచారు. సుమారు 6వేల మంది కరసేవకులను అక్కడ ఉంచారు. పోలీసులు వచ్చి మీ ఇష్టమొచ్చినట్లు ఉండి, పోలీసులకు చిక్కకుండా రాత్రికి వెళ్లమన్నారు. అయోధ్య చేరుకున్న ఇతర కరసేవకులను విడిచిపెట్టగానే రాష్ట్రం నుండి వచ్చిన కరసేవకులను కూడా విడిచిపెట్టారు. నెల్లూరు నుండి 350మంది ఏడురోజులపాటు నడిచి అయోధ్య చేరారు. నవంబర్ 7న కర్ఫ్యూ రద్దుచేయడంతో రామ్‌లల్లా దర్శనం లభించింది.

1992 డిసెంబరు 6న అయోధ్యలో మళ్లీ కరసేవకు పిలుపు నిచ్చారు. ఆ సమయంలో ఆంధ్ర ప్రాంత ప్రముఖ్‌గా నన్ను ముందస్తు ఏర్పాట్లు చూడమన్నారు. దాదాపు పది రోజులు ముందే నేను, మా శ్రీమతి అక్కడికి చేరుకున్నాము. నెల్లూరు నుండి సుంజర రాజ, వారి పిల్లలు, మాధవరెడ్డి, అమలాపురం నుండి ఇద్దరు డాక్టర్లు, అనకాపల్లి నుంచి శ్రీహరి రాజుగారి దంపతులతో పాటు సుమారు 150మంది వనవాసీలు వచ్చారు. విశాఖపట్నం నుండి వేలాది మంది  కదలి వచ్చారు. స్వామి ధర్మేంద్ర, సాధుసంతులు, సంఘ అధికారులు, భారతీయ

## ఆ ఉత్కంఠ మరువలేను



సికింద్రాబాద్ నుంచి మేమంతా గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో మొదట ప్రయాగ తరువాత అయోధ్య వెళ్లాం. పదిరోజులు ముందే చేరుకున్నాం. రెండో బృందంలో మా అమ్మ, అన్నయ్య కూడా కరసేవకి వచ్చారు. చిత్రంగా కొన్ని వార్తా సంస్థలు కరసేవకులు తిండిలేకుండా పస్తులుంటున్నారని చెప్పడానికి చూశాయి. మాకు గుడికి సమీపంలోనే డేరాలు వేశారు. నేను మా జట్టుకు సహ ప్రముఖ్‌ను. ఒకసారి డేరా బయటకు వెళ్లినవాళ్లకి కొన్ని రొట్టెలు, బిస్కెట్లు కిందపడి కనిపించాయి. మామూలుగానే కొందరు వాటిని తీసుకుంటూ ఉంటే బీబీసీకి చెందిన కెమేరామెన్ వచ్చి షూట్ చేయడం ఆరంభించాడు. మేం  ప్రతిఘటించాం. కరసేవకులకు తిండితిప్పలు లేవని చెప్పడం వాళ్ల ఉద్దేశం. కరసేవ కంటే ముందు పెద్దల ప్రసంగాలు మొదలయ్యాయి. సరిగ్గా అదే సమయంలో కొందరు గుమ్మటాల మీదకు ఎక్కడం కనిపించింది. జారిపోతారేమోనన్న భయంతోనే మేం చూస్తూ ఉన్నాం. ఎంత ఉత్కంఠతో చెప్పలేను. పైన గుమ్మటం పగులుతుంటే కింద గేటును కూల్చేపని కొందరు (ఇందులో నేనూ ఉన్నాను) చేశారు. ఎవరి దగ్గర పెద్దపెద్ద ఆయుధాలు మాత్రం లేవు. ఎక్కువగా స్వహస్తాలతోనే అంతా చేశారు. గుమ్మటం కూలిన రాత్రే తిరిగి బయలుదేరిపోయాం. అప్పుడు నా భార్యకు ఏడో నెల. అబ్బాయి పుట్టాడు. వాడికి శ్రీరాములు అని పేరు పెట్టాను. అక్కడ కరసేవకులే కష్టాలు పడ్డారు తప్ప, వారు ఎవరినీ ఇబ్బంది పెట్టలేదు.

– రామచంద్రుని శ్రీనివాసరావు,  హైదరాబాద్.




1992లో గోదావరి నుండి బయలుదేరిన కరసేవకులలో మహిళల జట్టు కూడా ఉంది. అందులో నేను పాల్గొన్నాను. అంతకు క్రితం కరసేవకు (1990) నా భర్త అనిల్‌కుమార్ గారు వెళ్లారు. కాశీలో పోలీసులు అరెస్టు చేసి జైలులో పెట్టారు. 10 రోజుల తర్వాత విడుదల చేశారు. ఈ మారు ముగ్గురు పిల్లల బాధ్యత మా వారికి అప్పజెప్పి నేను అయోధ్యకు బయలుదేరాను. మా జట్టులో కరీంనగర్ నుండి నేను,




లెక్క తెలియలేదు. గాయపడిన వారి సంగతి చెప్పనక్కర లేదు. రోడ్ల మీద నెత్తురోడుతున్న శవాలు, సరయూ నదిలో తేలియాడిన మృతదేహాలు కరసేవకులవే. దేశం మొత్తం నుంచి కరసేవ కోసం రామభక్తులు వెళ్లారు. అత్యధికంగా కరసేవకులను పంపిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు దక్కింది. టైగర్ నరేంద్ర నాయకత్వంలో కరసేవకులు వెళ్లారు. అందులో కొందరి అనుభవాలు ఇక్కడ చదువుదాం. ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఆనాటి మృత వీరులకు స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటిద్దాం..

జనతాపార్టీ అధికారులు డిసెంబరు 6న కరసేవకులందరూ సరయు నదిలో స్నానంచేసి ఉపవాస దీక్షలో తలా ఒక గుప్పెడు ఇసుకను మూటకట్టుకుని తెచ్చారు. గుడి దగ్గర తలా ఒక గోతిలో ఇసుకను పోయండని చెప్పారు. వివాదస్పద స్థలంలోకి జనాలు వెళ్లకుండా ఉండేందుకు ఇనుపగొట్టాలతో కంచెను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉదయం పదిగంటలకు కరసేవ మొదలయింది. ముందు ఆంధ్రవారే ఉన్నారు. సరిగ్గా అదే సమయంలో కర్రలతో కొట్టుకున్న శబ్దాలు వచ్చాయి. మిలటరీవాళ్లు కరసేవకులను కొడుతున్నారనే పుకార్లు చెలరేగాయి. దీనితో కరసేవకులు ఇనుప గొట్టాలను విరగ్గొట్టి లోపలికి వెళ్లారు. ఈ గొట్టాల మోత ఎక్కువైంది. ఆ తర్వాత కరసేవకుల ధాటికి తట్టుకోలేక మిలటరీవాళ్లు పారిపోయారని ఆనందంగా వేస్తున్న కేకలు వినిపించాయి. కరసేవకులు లోపలికి దూరి శిఖరాల మీదకు ఎక్కారు. ఇరవైఏళ్ల యువకుడు గుమ్మటం ఎక్కి ఇనుప చువ్వలతో పొడుస్తున్నారు. కొద్దిసేపటికే మొదటి గుమ్మటం కూలిపోయింది. ఆ తర్వాత రెండుమూడు గంటల్లో మిగతా గుమ్మటాలు నేలపాలయ్యాయి. ఆ ప్రాంతమంతా దుమ్ము పేరుకు పోయింది. ఆ రోజు అయోధ్యలో కొవ్వొత్తులు వెలిగించి దీపావళి పండుగ జరిపారు. అదే స్థలంలో సాయంత్రం రామలల్లా విగ్రహాన్ని ప్రజాపతి పీఠాధిపతి ప్రతిష్ఠ చేశారు.



మాయలేడి రూపంలోని మారీచుడి వధ

## 'ఇది నా అదృష్టం'

గోదావరిఖని నుండి ఇంకొంతమంది సేవికలు మా జట్టులో ఉన్నారు. అయోధ్య చేరుకున్నాం. అందరం సరయూ నదిలో స్నానమాచరించి భగవంతుడిని ప్రార్థించాం. వివాదాస్పద కట్టడం వద్ద భారీ బందోబస్తు ఉంది. పోలీసులు మోహరించి ఉన్నారు. సరయూ నదిలో నుండి అందరం పిడికెడు మట్టి, చెంబుతో నీళ్లు తీసుకొని బయలుదేరి ఆ వివాదాస్పద కట్టడం ముందు ఉంచాం. కరసేవకులు గుమ్మటాలు ఎక్కుతున్నారు. మాలో ఉత్సాహం పెరిగింది. కొద్ది సమయానికి గుమ్మటాలు కూలిపోయాయి. తర్వాత ఆ రాళ్లు పక్కకు వేసాం. సాయంకాలం వరకు తాత్కాలిక కట్టడం నిర్మాణం ప్రారంభించారు. నేను గర్భగుడి నిర్మాణానికి ఇటుకలు మోసాను. భగవంతుడు నాకు ఈ అదృష్టాన్ని కలిగించాడని భావిస్తాను.

**– కాసావార్ రమాదేవి, హైదరాబాద్**



## పాణప్రతిష్ఠ వార్తతో అదంతా మరచిపోయాం!

ఒక పిట్టను కూడా అయోధ్యలోకి అడుగుపెట్టనీయనని నాటి ముఖ్యమంత్రి ములాయం సింగ్ చేసిన హెచ్చరికను కరసేకవకులు సవాలుగా తీసుకున్నారు. ప్రాణాలకు తెగించి అయోధ్య బాటపట్టారు. మా దృష్టంతా అయోధ్య మీదే అప్పటి దాకా ఎవరం అయోధ్యను చూడలేదు. హైదరాబాద్ విడిచిపెట్టి ఊరు చూడలేదు అందుకే బయలుదేరాం. ఇటార్సి దగ్గర దిగిన తరువాత ఎక్కడ తిన్నామో తెలియదు. మధ్యప్రదేశ్‌లో కార్యకర్తల బోగీలో వారణాసి వెళ్లి, అక్కడి నుండి ఫైజాబాదు వెళ్లాం. అక్కడి నుంచి కష్టాలు మొదలయ్యాయి. రైలు దిగాక ఎక్కడికి పోతున్నామో తెలియదు. ఆ భగవంతుడు చూపినట్లుగా అడవిబాట పట్టాం. దట్టమైన అడవిలో తప్పిపోతే కష్టం. అలాంటి బాటలో వందలమైళ్ల దూరం నడిచాము. కాళ్లకు చెప్పులు లేవు, కప్పుకోవడానికి దుస్తులు లేవు. గూగుల్ మ్యాప్ లేదు, ఫోన్లు లేవు. లాఠీదెబ్బలకు, తుపాకీ గుళ్ల పట్ల భయమూ లేదు. శ్రీరామనామ స్మరణ శరీరాన్ని కవచకుండలాల్లా కాపాడి, కరసేవకులకు దారి సుగమం అయింది. ఇప్పుడు జనవరి 22వ తేదీన జరుగునున్న ప్రాణ ప్రతిష్ఠను తలచుకుంటే అవన్నీ మరిచిపోయాం. చాలా ఆనందపడుతున్నాం.

**– బుచ్చిరెడ్డి, హైదరాబాద్**

# తుపాకి మోతలు ఇప్పటికీ చెవులలో మార్మోగుతాయి!

బృందాలు బృందాలుగా వెళ్లాం అయోధ్య. ఆలయ నిర్మాణానికి శాంతియుతంగా జరిగే శంకుస్థాపనకు హాజరుకావడం, రామ జన్మభూమి చూసి రావడం.. ఇదే ఆశయం. అక్టోబర్ 12 (1990)న మా బృందం అలహాబాద్‌లో రైలు దిగింది. మూడువందల మంది. బయట రెండు బస్సులున్నాయి. అయోధ్య వెళ్లేవారు అందులో ఎక్కాలన్నారు. బస్సు బయలుదేరింది. కొద్ది సేపటికే ఆపి, దిగమన్నారు. దిగితే... ఎదురుగా నైనీ సెంట్రల్ జైలు. ఆ బస్సులు ఉత్తరప్రదేశ్ పోలీసులు ఏర్పాటు చేసినవి.



మాలో ఎక్కువ మంది బేగంపేట (హైదరాబాద్) ప్రకాశ్‌నగర్ శాఖ వాళ్లమే. నేను ముఖ్య శిక్షక్. నిజానికి ముఖ్య శిక్షక్ ఆపై బాధ్యతలలో ఉన్నవారే ప్రధానంగా అయోధ్య వచ్చారప్పుడు. మేం శిలాన్యాస్ కోసం ఇటుకలు సేకరించాం. ఇటుకలతో పాటు, ఇంట్లోనే ఉన్న నూనె. ఒక చెమ్బా లేదా రెండు చెమ్బాలు... ఇంకా ఎంతయినా. ఆ నూనెతోనే అక్కడి ఆలయంలో రామజ్యోతులు వెలిగించారు.

నేను కూడా ఒక దీపం వెలిగించాను. 10న సికింద్రాబాద్‌లో రైలెక్కాం. 12వ తేదీన జైలులో ఉన్నాం,12 రోజులు. లోపలే శాఖ నడిపాం. ఇళ్లకి ఉత్తరాలు రాశాం. జైలులో ఉంచిన సంగతి మాత్రం రాయలేదు. నాన్న బీఎంఎస్ నాయకుడు. అందుకే 20 ఏళ్లే ఉన్నా నేను కరసేవకు వెళ్లడానికి ఒప్పుకున్నారు. అక్టోబర్ 24. మా బృందంలో ఒక న్యాయవాది ఉన్నారు. ఆయన పుణ్యం కాబోలు. ఆరోజు మమ్మల్ని తీసుకువెళ్లి అలహాబాద్ బస్టాప్‌లో వదిలి పెట్టేశారు. తిరిగి వెళ్లిపోతామంటే రైలు ఎక్కిస్తామని కూడా పోలీసులు చెప్పారు. ఒకాయన ఒప్పుకున్నారు. కానీ మేం త్రివేణీ సంగమంలో స్నానాల కోసం వెళతామంటే వదిలిపెట్టారు. అక్కడే స్నానం చేసి చిన్న ప్రతిజ్ఞ లాంటిది చేశాం.

చివరికి మిగిలిన 30 మంది అయోధ్య వైపు బయలుదేరాం. అక్టోబర్ 25న నడక ఆరంభించాం. కొన్ని రోజుల పాటు పొలాలలో, అడవులని తలపించే పల్లెటూళ్ల గుండా వెళ్లాం. అయోధ్య సమీపిస్తున్న కొద్దీ వార్తలలో తీవ్రత ఎక్కువైనట్టుండేది. మాలో మళ్లీ ఇంకొందరు తిరుగు ప్రయాణం చూసుకున్నారు. చివరికి 20 మంది మిగిలాం. మొత్తం 150 కిలోమీటర్లు. అంతా నడకే. అక్టోబర్ 31 నాటికి అయోధ్య చేరుకున్నాం. అక్షరాలా కరసేవకుల, రామభక్తుల సాగరమే కనిపించింది. నవనాడులు కుంగిపోయేటట్టుగా ఉద్రిక్తత. గుండెలదిరిపోయేటట్టు పోలీసుల కవాతులు. అంతకు ముందురోజే కరసేవకులకీ, ఖాకీలకీ అక్షరాల ఘోర యుద్ధం జరిగింది. అయినా నవంబర్ 2వ తేదీన కరసేవకు మరొక ప్రయత్నం జరుగుతుందని చెప్పారు. అంతా ఆలయంలోకి వెళ్లాలని నిర్ణయించినట్టు చెప్పారు.



నవంబర్ 1న ఒక మైదానంలో హోమం చేశారు. తరువాత నిర్ణయం ప్రకటించారు. ఎంత నిర్బంధించినా, హింసించినా మరునాడు ఆలయంలోకి వెళ్లాలి. ఇదే కార్యక్రమం. నవంబర్ రెండో తేదీ వేకువనే నాలుగు గంటలకు అంతా లేచాం. సరయూ నది మీద వంతెన దాటి వెళ్లాం. నదిలో తేలుతూ శవాలు. అవి రెండు రోజుల క్రితం జరిగిన కాల్పులలో మరణించిన వారివి. ఒకచోట పోలీసులు అడ్డగించారు. అంతమంది పోలీసులని మళ్లీ నేను చూడలేదు. అక్కడికి ఆలయం కొద్ది దూరంలోనే ఉంది. వెనక్కి వెళ్లమన్నారు పోలీసులు. అయినా ముందుకే సాగారు కరసేవకులు. పోలీసులు కొట్టడం మొదలుపెట్టారు. తల, ఛాతి, భుజాలు... దెబ్బలతో పగులుతున్నాయి. చెదిరిపోతున్నారంతా. వెనక్కి కాదు, ముందుకే. తరుముతుంటే మరొక గల్లీలోకి మళ్లాం. అలా తిరిగామో లేదో, ఎప్పుడూ వినని మోత. పేలుడు శబ్దం. వెన్నులో చలి పుట్టించే విధంగా హాహాకారాలు. ముందుకు పరుగెడుతుంటే ఎవరో ఇటు పరుగెత్తమని నెట్టారు. కానీ ఎదురుగా దూసుకొస్తున్న పోలీసులు. పక్కకు తప్పుకునే లోపునే నా కుడి చేతికి ఏదో వచ్చి తాకింది. చర్రున కాల్చినట్టే అనిపించింది. నేను ఎక్కడ ఉన్నానో నాకే తెలియదు. ఎవరో వచ్చి పట్టుకున్నారు. అప్పుడు కొంచెం తేరుకుని కాల్చినట్టు సలుపుతున్న ఆ ప్రదేశం దగ్గర చూసుకున్నాను, చేయి ఎత్తి. వెంట్రుక వాసిలో తప్పింది. ఛాతిని తాకవలసిన తూటా కుడిచేతిని తాకింది. చేయి నల్లగా మారిపోతోంది.

ఆ సందుగొందులలో నుంచి నన్ను భుజాల మీద వేసుకుని నడిపించుకొస్తుంటే చూశాను, రోడ్డు మీద శవాలు, చెల్లాచెదురుగా. ఆ దారుణమైన దృశ్యం చూశాక నా బాధను తాత్కాలికంగా మరచిపోయాను. ఏ శవాన్ని చూసినా రక్తమోడుతున్న తలే. దగ్గర నుంచి కాల్చేశారు. నేను త్వరత్వరగా లెక్క పెట్టాను. ఇరవై ఏడు శవాలు... గబగబా సత్రంలోకి తీసుకుపోయారు. అక్కడ సిద్ధంగా ఉన్న డాక్టర్ కట్టుకట్టారు. ఒక గ్రామం నుంచి వచ్చిన వాళ్లు... హృదయ విదారకంగా ఏడుస్తున్నారు లోపల. ఒక కరసేవకుడు ముగ్గురుని తీసుకువచ్చాడు. ఇద్దరు సరయూ దగ్గర కాల్పులలో చనిపోయారు. ఆ ఇద్దరు కూడా ఆ స్వయం సేవక్ సోదరి కొడుకులు. ఆ దృశ్యాలను నేను ఎప్పటికీ మరచి పోలేను.

నా చేతికి తూటా చేసిన గాయం కాస్త తగ్గడానికి వారం పట్టింది. అంతవరకు అక్కడ ఉన్నాను. హైదరాబాద్ బయలు దేరాను. అప్పటికి సరిగ్గా నెల. వేకువనే సికింద్రాబాద్‌లో దింపింది రైలు. ప్రకాశ్‌నగర్ వైపు నడిచి వెళుతున్నాను. ఆఫీసుకు వెళుతున్న నాన్న దారిలో కనిపించారు. ఒక్కసారిగా కౌగిలించుకున్నారు. హైదరాబాద్ నుంచి వెళ్లినవాళ్లలో ఒకే ఒకరికి తూటా తగిలిందట, నీకే కదా! ఎంతో నమ్మకంగా అన్నారాయన. ఔనన్నాను.

మా ప్రచారక్ కృష్ణకుమార్ ఇంటికి వచ్చారు. యోగక్షేమాలన్నీ అడిగిన తరువాత బయటకు వెళదాం రమ్మన్నారు. ఆ గుడి దగ్గరకే తీసుకువెళ్లారు. ఒక్క దీపం వెలుగుతోంది. ఎందుకు వెలుగుతోందో తెలుసా? అన్నారాయన. తెలియదన్నాను. అది నువ్వు వెలిగించినదే. కానీ నెల్లాళ్లుగా వెలుగుతూనే ఉందంటే కారణం, ఇక్కడి వాళ్లు. రోజూ నూనె పోస్తూ, నీకు ఏమీ కాకూడదనీ, సురక్షితంగా రావాలనీ దేవుడికి మొక్కేవారని చెప్పారాయన. తరువాత ఆ దీపాన్ని ఆయనే నీళ్లలో వదిలి పెట్టించారు. ఇదంతా ఒక ఎత్తు. కరసేవ మీద పత్రికలు రాసిన వార్తలు, కథనాలు విన్నాక కలిగిన బాధ మరొక ఎత్తు. మేం ఉన్మాదులం కాదు. దెబ్బలు తిన్నది మేం. మరొక మసీదు జోలికి కానీ, మరొక మతస్థుడి జోలికి కానీ కరసేవకులు వెళ్లలేదు. అక్కడ కరసేవకుల మీద జరిగిన పాశవిక కాండ గురించి ఎవరూ రాయలేదు. సరయూలోకి తోసేసిన శవాల గురించి, సందుసందునా కనిపించిన శవాల గురించి, గోనె సంచులలో కుక్కి పడేసిన మృతదేహాల గురించి ఏ పార్టీ నాయకుడు అడగలేదు.

– రాజా విజయరఘురామ్ పటేల్, హైదరాబాద్

# ఎన్ని లాఠీ దెబ్బలో బుల్లెట్ గాయాలో!



మేము ఎనిమిది మంది స్వయంసేవకులం సికింద్రాబాదు నుంచి ప్రయాగరాజ్ (ఇలహాబాద్) వరకు ఇబ్బందులు ఎదురైనా సంతోషంగా ధైర్యంగా వెళ్లాం. అక్కడికి చేరుకోగానే పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ రాత్రి మా సామాన్లు అక్కడే వదిలేసాం. జైలు నుంచి పారిపోయి బయటకు వచ్చాం. ఎక్కడికి వెళ్లాలో తెలియదు. ఇలహాబాద్ రైల్వే స్టేషన్‌లోనే ఆ రాత్రి గడిపాం. ఉదయం అయోధ్యకు ఎలా వెళ్లాలని అలోచిస్తూ వుంటే బీజేపి నేత ఏలే నరేంద్ర కనిపించారు. మా సంతోషానికి అవధులు లేవు. వెంటనే వారిని కలిశాం. ఆ రాత్రి రైల్వేస్టేషన్లో కొంత మంది రాయలసీమ స్వయంసేవకులు కలిశారు. అక్కడినుంచి అందరం బీఎమ్ఎస్ కార్యాలయానికి వెళ్లాం. ఆ సమాచారం పోలీసులకు తెలిసింది. స్థానిక బీఎమ్ఎస్ కార్యకర్తలు మమ్మల్ని బజాజ్ సేవాశ్రమం తీసుకొని వెళ్లారు. ఆ తరువాత నరేంద్రగారు రేపు ఉదయం అద్వానీ రథంతో పాటు వెళ్లాలని చెప్పారు. అప్పటికే అద్వానీని బిహార్‌లో అరెస్ట్ చేశారని తెలిసింది. అక్కడ నుండి కాలినడకన వారణాసి బయలుదేరాం. మొత్తం రోడ్లన్నీ పోలీసుల పహారాలో ఉన్నాయి. ఆటోల్లో ఇద్దరిద్దరుగా విడిపోయి ఫుల్పూర్ చేరుకున్నాం. అక్కడ కరసేవకులకు భోజన వ్యవస్థ పెద్దయెత్తున చేశారు. స్థానికుల సహాయంతో అయోధ్యవైపు కాలినడకన బయలుదేరాం. పొలాల్లోంచి అడ్డదారులనుంచి ప్రయాణం చేస్తున్నాం. అప్పటికే భోజనం చేసి రెండు రోజులయింది. అందరం ఆకలితో నీరసంగా ఉన్నాం. ఒక కాలువ గట్టున వెళ్తుంటే మమ్మల్ని ఒక కానిస్టేబుల్ చూశాడు. వెంటనే అతడు సైకిల్ వెనక్కి తిప్పి వేగంగా నడుపుతున్నాడు. నాకు అనుమానం వేసింది. ఇతడు వెళ్లి పోలీసులని తీసుకొని వస్తాడని పరుగులు తీసాం. కొంత దూరంలో ఒక చెరువు కనిపించింది. చుట్టూ చెట్లతో ఆహ్లాదకరంగా కనిపించింది. అక్కడ కాస్సేపు కూర్చుందామని అనుకొన్నాం. అప్పటికే తిండితిని రెండు రోజులైంది. అలసటతో ఉన్నాం. బాగా నిద్ర పట్టింది. కొంతసేపటికి ఏదో అలజడి. లేచి చూస్తే పక్కన ఉన్న బస్తీ అంతా మమ్మల్ని చుట్టు ముట్టింది. అందులో ఇద్దరు తుపాకులు ఎక్కుపెట్టి చూస్తున్నారు. మాకు చాలా భయం వేసింది. వాళ్లు మమ్మల్ని చంపాలని నిర్ణయించుకున్నారు. అందులో ఒకాయన భార్య కాల్చవద్దు వీళ్లని చూస్తే బందిపోటుల్లా కనిపించడం లేదు అని వాళ్లను నిలువరించింది. మేం కరసేవకు వచ్చామని చెప్పడంతో వాళ్లు మాకాళ్ల మీదపడి అయ్యయ్యో ఘోరం జరిగేది. ఇక్కడ బందిపోట్లు బెడద చాలా ఎక్కువ అందుకే తుపాకులతో వచ్చామన్నారు. కాల్పులు జరపకుండా ఆపిన భార్యాభర్తల్లో అతనిని అందరూ సాధుబాబా అని పిలుస్తారు. ఆయనే మమ్మల్ని వాళ్ల ఇంటికి తీసుకొని వెళ్లారు. నేను వారితో దారిలో కానిస్టేబుల్‌ను చూసిన విషయం చెప్పాను. అప్పుడు సాధుబాబా, మీరు వెంటనే భోజనాలు చేయండి. మిమ్మల్ని సురక్షితమైన ప్రదేశానికి తీసుకువెడతాను అన్నారు. భోజనం చేస్తున్నాం. ఇంతలో ఎవరో పోలీసులు వస్తున్నారని చెప్పారు. వెంటనే అక్కడ నుంచి సాధుబాబా మరోచోటకి తీసుకెళ్లి, ఉపాధ్యాయ అనే మరొకరికి మమ్మల్ని అప్పచెప్పి వెళ్లిపోయారు. అన్నింటిని అధిగమించి అయోధ్యలో అడుగుపెట్టాం. అక్కడ వాల్మీకి భవన్‌లో వీహెచ్‌పీ పెద్దలు ఒక బైఠక్ నిర్వహించారు. ఒకవేళ కాల్పులు జరిపితే ఎవరైనా మరణిస్తే వారి దేహాన్ని వాల్మీకి భవన్‌కి తీసుకుని రండి లేకపోతే పోలీసులు శవాలను మాయం చేస్తారు అని చెప్పారు. బయటకు వచ్చాం. అంతే పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి ప్రారంభించారు. ఏలే నరేంద్రకి చెయ్యి ఫ్రాక్చర్ అయినది. మా అందరికీ బాగా దెబ్బలు తగిలాయి. మమ్మల్ని తీసుకొని వెళ్లడానికి పోలీసులు బస్సు తీసుకుని వచ్చారు. ఇంతలో అప్పటి వరకు అండర్ గ్రౌండ్‌లో ఉన్న అశోక్ సింఘాల్ అక్కడ ప్రత్యక్షమయ్యారు. జనం పెరిగేసరికి పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారు. సరిగ్గా అప్పుడే అశోక్‌సింఘాల్‌జీని ఒక పోలీసువాడు లాఠీతో నుదుటిపై కొట్టాడు. వారి నుదురు చిట్లి రక్తం కారుతోంది. ఎప్పుడయితే అశోక్‌జీ రక్తం కళ్ల బడిందో కార్యకర్తలు పెల్లుబికిన ఆవేశంతో పోలీసుల మీద తిరుగుబాటు చేశారు. అక్కడ యుద్ధవాతావరణం నెలకొంది. ఇంతలో మమ్మల్ని అరెస్ట్ చేయడానికి తీసుకు వచ్చిన బస్సుని ఒక సాధువు హైజాక్ చేశారు. మేము అందరం ఆ బస్సులో ఎక్కాం. సాధువు చాలా వేగంగా బస్సును నడిపిస్తూ బారికేడ్లను ఢీకొంటూ రామమందిరం సమీపం వరకు తీసుకుని వచ్చారు. మిలటరీవాళ్లు పైన హెలికాప్టర్ లోంచి కాల్పులు జరిపారు. కొంతమంది స్థానిక పోలీసులు కూడా వారికి తోడైనారు. నా సహచర స్వయంసేవక్ శ్రీనివాస్ కాలికి బులెట్ తగిలింది. వెంటనే అతడిని తీసుకుని ఫైజాబాద్ జిల్లా ఆసుపత్రికి వచ్చాం. అది బుల్లెట్లు, లాఠీల దెబ్బలతో గాయాలపాలయిన వాళ్లతో కిటకిట లాడుతోంది. శ్రీనివాస్‌ను బెడ్ మీద పడుకోబెట్టి వైద్యం మొదలు పెట్టారు. కొంతసేపటికి శోషతో ఒక్కక్కరే పడిపోయాం. కొంతసేపటికి లేచి చూస్తే మమ్మల్ని చూడడానికి వచ్చిన వాళ్లు ఏదో చేయాలి అనే ఆతృతతో వంద, అయిదువందలు, వేయి.. ఇలా డబ్బులు వేశారు. వీహెచ్‌పీ కార్యకర్తలు ఎవరైనా ఉంటే పిలవండి



సీతాపహరణ–జటాయువు ప్రతిఘటన

అని వారినే కోరాము. శ్రీ రాజ్‌బహదూర్ తివారీని తీసుకొని వచ్చారు. ఆయనకు ఆ డబ్బు అందజేశాం. ఆయన ఆ రోజు నుండి రాజ్‌బహదూర్ అందరికీ భోజనం వ్యవస్థ చూసేవారు. ఫైజాబాద్‌లోని పి.ఎస్.పాండే గారి కుటుంబం మాకు వరి అన్నం తీసుకొని వచ్చేవారు. పాండేగారు మిలటరీలో పని చేసేవారు. ఆయన సుమారు రెండు నెలలు సెలవు పెట్టి మా వద్దనే ఉన్నారు. వారి పరివారం మొత్తం మాకు సపర్యలు చేశారు. వారితో పాటుగా మిశ్రా, రాయ్, అలోక్ ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు, మమ్మల్ని కంటికిరెప్పలా కాపాడారు. గాయాలపాలైన వారిని చూడడానికి అద్వానీ వచ్చారు. అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. మహమ్మద్ అబ్బాస్ నక్వీ, విజయరాజే సింధియా, కోటేశ్వరశర్మ ఇంకా అనేకమంది ప్రముఖులు తరచుగా వచ్చి చూసేవారు. మూడు నెలలపాటు ఆసుపత్రిలోనే ఉన్నాము. అక్కడికి అశోక్ సింఘాల్‌జీ వచ్చి మాకు శాలువా ప్రశంసాపత్రం బహుకరించారు. మేము తిరిగి ఇంటికి వచ్చిన తరువాత మళ్లీ అశోక్‌జీ, జి.పుల్లారెడ్డి తదితర పెద్దలు వచ్చారు. తదుపరి కరసేవ నల్లేరుపై నడకలా సాగింది. అప్పుడు కల్యాణ సింగ్ ప్రభుత్వం కనుక ప్రశాంతంగా వెళ్లి వచ్చాం.

**– రవిశంకర్ భార్గవ, హైదరాబాద్.**

## సరయూలో దిగితే కాళ్లకు శవాలు తగిలాయి



జీయర్‌స్వామి ప్రేరణతో రెండుసార్లు (1990,1992) కరసేవకెళ్లాను. మొదటిసారి వెళ్లినప్పుడు,అలహాబాద్‌లో అరెస్టు చేసి ఒక పాఠశాలలో మూడు రోజులు పెట్టారు. మమ్మల్ని భరించలేక, ఆహారం పెట్టలేక అర్ధరాత్రి వదిలేశారు. మరొకచోట రాత్రంతా ఆపారు. పోలీసు అధికారి ఒకరు 'మీరు శ్రీరామసేన గదా! వెళ్లండి వెళ్లండి'అని వదిలేశారు. అక్టోబర్ 29, 1990న ఫైజాబాద్‌లో అరెస్టు చేశారు.వీహెచ్‌పీ నేత అశోక్‌సింఘాల్ అయోధ్యలో ప్రవేశించారని తెలిసి మమ్మల్ని దాచిన మిల్లు గోదాము దూకి తప్పించుకొని సరయూ తీరం చేరాం. స్నానాలు చేయబోతే కాళ్లకు ఇసుక బస్తాలు తగిలాయి. తీరా చూస్తే అవి కరసేవకుల మృతదేహాలు. ఒక క్షణం గుండె జల్లుమనిపించినా ధైర్యం తెచ్చుకొని గుమ్మటాలవైపు పరుగెత్తాం. ఫైజాబాద్ అయోధ్య మధ్యలో సరయూ నది వంతెనపైన శవాలు పడి ఉన్నాయి. మాకు తీవ్ర ఆవేశం వచ్చింది. తిరిగి అరెస్టు అయ్యాం. ఉత్తరప్రదేశ్‌లో ప్రవేశించాక రాత్రిపూట గ్రామాల్లో ఆగినపుడు మాకు వేడినీళ్ల స్నానం, ప్రేమతో ఆహారం పెట్టడమేగాదు నడచి నడచి వచ్చామని మా కాళ్ల వాపులు చూసి కాళ్లు వత్తేవారు. మాకు ఆనందబాష్పాలు వచ్చాయి. అయోధ్యకు బయలుదేరే ముందు వీడ్కోలు చెప్పడానికి స్టేషన్‌కు వచ్చిన మా నాన్నగారు డా॥ మాదిరాజు రామచంద్రరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, ఒక విద్యార్థితో 'ఒంటి మీద బట్టలతో ఇన్ని రోజులు ఎలా' అని ఒంటిమీద బట్టలు తీసి ఆ విద్యార్థి కిచ్చి తాను బట్టలులేకుండా ఇంటికి తిరిగి రావడం అందరికీ ప్రేరణ నిచ్చింది. రాముని అనుగ్రహంతో కరసేవకుల సంకల్పం ఫలించిదని భావిస్తున్నాను.

**– మాదిరాజు మాధవ – విజయవాడ**

## ఎంతో ఆనందంగా ఉంది!



డిసెంబర్ 6న జరిగిన కరసేవలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. నాతోపాటు గిరిజన తెగలకు చెందిన మహిళలు ముఖ్యంగా విశాఖ జిల్లా పాడేరు, శ్రీకాకుళం నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గుంటూరు నుంచి సరోజిని, తూర్పు గోదావరి జిల్లా నుంచి సుశీల, హైదరాబాద్ నుంచి చాముండేశ్వరి పాల్గొన్నారు. మేమంతా ప్రధాన ఆలయం ఎదురుగా కూర్చునేది. ప్రతీరోజు స్వామి ధర్మేంద్ర భజన చేయించేవారు. వివాదస్పద కట్టడం నేలమట్టమయ్యే ఘట్టాన్ని కనులారా వీక్షించాం. అయోధ్య కరసేవలో పాల్గొన్నందుకు మా జన్మధన్యమైంది.

**– పి.సౌభాగ్యవతి, గుంటూరు.**

## తొలి కరసేవకుల్లో ఒకరు..



దేశం నలుమూలల నుంచి కరసేవకులు బయలుదేరారు. వివాదస్పద కట్టడం కూల్చేశారు. అప్పట్లో తొలి కరసేవకుల బృందంతో అయోధ్యకు వెళ్లిన వారిలో నేటి కరీంనగర్ పార్లమెంట్ బండి సంజయ్ ఒకరు. ఆ అనుభవాలు ఓ మధుర జ్ఞాపకాలని చెప్పారాయన. కరీంనగర్ నుంచే మొట్టమొదటి కరసేవకుల బృందం అయోధ్యకు వెళ్లింది. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు సొంత జిల్లా కరీంనగర్ నుంచే తొలి బృందం బయలుదేరాలని పార్టీ నిర్దేశించింది. ఆ విధంగా పదహేనుమంది కరసేవకులం వెళ్లామని బండి చెప్పారు. తొలి నాలుగు రోజులు టీ తాగుతూ, బిస్కెట్లు తింటూ గడిపామన్నారు. ఆపై ఇతర ప్రాంతాల నుంచి కరసేవకులు తరలివచ్చిన తరువాత భోజన ఏర్పాట్లు చేశారని వివరించారు.

**– బండి సంజయ్, కరీంనగర్**

## 'వారి ఆత్మలకు శాంతి చేకూరాలి'

1990వ సంవత్సరం జరిగిన మొదటి కరసేవకు బాపట్ల నుండి 11 మంది బయలుదేరాం.గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం దగ్గర మమ్మల్ని అటకాయించచూసిన ముస్లింలను ఎదుర్కొని జిల్లా కరసేవకులతో కలసి రైలులో ఇటార్సీ చేరాం. శ్రీమతి విజయరాజే సింధియా నేతృత్వంలో కరసేవ సేనతో సుదీర్ఘ దూరం నడిచాం. దారిలో పోలీసులు అరెస్టుచేసి, లారీల్లో తీసుకుపోయి అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండే మొరేనా గ్రామానికి తరలించారు. స్థానికులు ఆదరించి ఆహార పదార్థాలు ఇచ్చి, ఆశ్రయమిచ్చారు. మాకు కాపలాగా ఉన్న పోలీసులకు అన్నపానీయాలు అందచేయలేదు. 'మేమూ రామభక్తులమే.మా

## నిషేధాజ్ఞల మధ్య పాదయాత్ర



మొట్టమొదటి కరసేవకు (1990) ఉమ్మడి కరినగర్ జిల్లాకు చెందిన సుమారు 2500 మంది కార్యకర్తలం అయోధ్యకు బయలుదేరాం. అంతకు ముందు గోదావరిఖనిలోని శారదానగర్ శిశుమందిర్‌లో అప్పటి జిల్లా కార్యవాహ నాయని ఆగయ్య, జిల్లా ప్రచారక్ లింగం సుధాకర్‌రెడ్డి మార్గదర్శనం చేశారు. భాగ్యనగర్ నుంచి వారణాసి వెళ్లే రైలు ఎక్కాం. మరుసటి రోజు రాత్రి 11 గంటలకు ఉత్తరప్రదేశ్ సరిహద్దుకు చేరుకోగా, అక్కడి పోలీసులు రైలు దించారు. అక్కడి నుంచి సుమారు 15 కి.మీ. నడిచి ఒక పురాతన రైస్‌మిల్‌కు చేరుకున్నాం. కనీసం మంచినీటి సౌకర్యం, కరెంటు లేవు. అయితే ఉదయం 8 గంటలకు కరసేవకులందరికీ అటుకులు, పాలకోవా కలిపిన అల్పాహారం, మధ్యాహ్నం 12 గంటలకు పూరీలు, ఆలుగడ్డ కూర స్థానికులు అందచేశారు. భాగ్యనగర్, మంచిర్యాల, కాగజ్‌నగర్, కరినగర్, మహారాష్ట్ర కరసేవకులు, చంద్రాపూర్, బల్లార్షాకు చెందిన సుమారుగా 15వేల మంది జమఅయ్యాం.

అక్కడ మధ్యాహ్న భోజనం చేసి పాదయాత్ర ప్రారంభించాం. అడవులలో 120 కి.మీ. ప్రయాణించి, మధ్యప్రదేశ్ సరిహద్దులోని 'డబోరా' రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాం. డబోరా నుంచి అయోధ్యకు రైలు ప్రయాణం. కానీ అయోధ్యకు కాకుండా మమ్మల్ని వేరే స్టేషన్‌కు తీసుకువెళ్లారు. అక్కడ పోలీసులు కరసేవకులను అదుపులోకి తీసుకుని నాలుగు ప్రదేశాలకు తరలించారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, చంద్రాపూర్ కరసేవకు లందరిని "నైని" జైలుకు తీసుకువెళ్లి 11 రోజులు నిర్బంధించారు.

అక్కడ కల్యాణ్ సింగ్ కూడా ఉన్నారు. ఈ కరసేవకులలో అనేక క్షేత్రాలవారు, రాజకీయ నాయకులు కూడా ఉన్నారు. వీరందరికి పర్యవేక్షక్‌గా నేను సూచనలు, సలహాలు ఇచ్చాను. జైలులో ఉదయం శాఖ, సాయంత్రం ఆటలు, జరిగే విధంగా చేశాను. కల్యాణ్‌సింగ్‌గారి మార్గదర్శనం కూడా లభ్యమయింది. సౌకర్యాలు లేకున్నా జైలు సిబ్బంది, కింది సిబ్బంది కరసేవకులకు అనుకూలంగా ఉన్నారు. ఈ మొత్తం ప్రయాణంలో ఉత్తరప్రదేశ్ ప్రజల సహకారం అన్ని విధాల లభించింది. రామభక్తులు త్యాగం చేస్తూ వస్తున్నారని మార్గమధ్యంలో రాత్రి సమయాల్లో కూడా పూరీలు, అటుకులు, కోవా వంటివి అందచేశారు. అక్టోబర్ 30న కరసేవకులు అయోధ్యలో గుమ్మటాలపైన భగవాధ్వజం ఎగురవేసిన తర్వాత జైలు నుండి అందరి కరసేవకులను వదిలిపెట్టారు. మాలో కొందరం అయోధ్యవైపు వెళ్లాం. మరికొందరు తిరుగు ప్రయాణమయ్యారు.

**– మల్లోర్ఘుల కిషన్‌రావు**

## నా కళ్లతో మందిరం చూస్తున్నాను!



ఆత్మకూరు నుంచి పెద్ద సంఖ్యలో అయోధ్యకు బయలుదేరిన కరసేవలకులలో నేనూ ఒకడిని. కాశీలో రైలు దిగి వేరే వాహనంలో అయోధ్య బయలుదేరాం. ఆ వాహనం మున్లింది. సాధారణంగా కరసేవకులు వారి వాహనాలలోల ప్రయాణించరు కదా? కనుక అలా వెళితే పోలీసుల నిఘా ఉండదని మా ఆలోచన. డ్రైవర్ మళ్లింపు దారిలో తీసుకవెళుతూ చాలా వరకు పోలీసుల తనిఖీల నుంచి బయటపడేసేందుకు సహకరించాడు. అయినా పోలీసుల అడ్డంగింపులు తప్పలేదు. ఒక బంక్ దగ్గర కూర్చుని ముచ్చటించుకుంటుండగా, అటుగా వచ్చిన ఒక వ్యక్తి మా గురించి అడిగారు. విషయం చెప్పాం. మాకు ఆశ్రయం కల్పించారు. ఆయన స్వయంసేవక్. రామభక్తుడు. తిరిగిప్రయాణం సాగిస్తున్నప్పుడు ఒకచోట చిన్న నది వద్ద ములాయంసింగ్ మనుషులు మమ్మల్ని అరెస్టు చేయించి సెంట్రల్ జైలుకు పంపించి15 రోజులు ఉంచారు. మొత్తం మీద గమ్యం చేరాం. ఇపుడు నాకు 82 సంవత్సరాలు. నేను బతికి ఉండగా రామమందిర నిర్మాణం కావడం నా అదృష్టంగా భావిస్తాను.

**– డాక్టర్ రంగసాయి , నందికొట్కూరు**

## 'కళంకం' చెరిగిపోయింది



అయోధ్యలోని కళంకాన్ని చెరిపివేసే పని చేసిన కరసేవకులలో నేనూ భాగస్వామిని కావడం గర్వకారణం. అప్పుడు మొదటి సంవత్సరం విద్యార్థిగా గుంతకల్ నుంచి మూడువందల మంది కరసేవకులతో బయలేదేరాను. ఒకవైపు పోలీసు నిర్బంధాలు, అయినా ఆర్ఎస్ఎస్, ఇతర ధార్మిక సంస్థల సహకారంతో అయోధ్య చేరుకున్నాం. రైలు ఆగిన ప్రతిస్టేషన్‌లో మార్గదర్శనంతో పాటు చపాతీలు బెల్లం కట్టిన ప్యాకెట్స్ గంపలు గంపలుగా ఇచ్చేవారు. అయోధ్యలో మిలిటరీటెంట్లు ఇచ్చారు. 15 రోజులు ఆ గుడారాల్లో ఉన్నా. డిసెంబర్ 6 ఉదయం 11:45 నుంచి సాయంత్రం 4. 45 నిమిషాల వరకు ఆ కళంకాన్ని తుడిచివేసి బాల రామునికి మందిరం నిర్మాణం చేశారు. ఆ సమయంలో నేను కూడా పైకి ఎక్కాను. కొందరు పోలీసులు కూడా ఆ సేవలో పాల్గొన్నారు. 'వెంటనే ఇక్కడి నుండి అందరూ కరసేవకులు వెళ్లిపోవాలి కర్ఫ్యూ అమలవుతుంది'అని ప్రకటించడంతో తిరుగు ప్రయాణమయ్యాం.

**– పిరమసాని నల్లపరెడ్డి, కాలాపురం, అనంతపురం జిల్లా**



వృత్తిధర్మాన్ని మేం నిర్వర్తిస్తున్నాం'అని పోలీసులు విన్నవించుకోవడంతో ఆహారాన్ని అందించారు. అయోధ్య మార్గంలోనే పోలీసులు అడ్డుకోవడంతో కొందరు పైజాబాద్‌లోనే ఆగిపోయారు. నేను, మరికొంత మంది అయోధ్య సమీపంలోని గ్రామానికి చేరుకున్నాం. కరసేవ ప్రారంభం అయ్యేటప్పటికి అశోక్ సింఘాల్‌జీ, హైదరాబాద్‌కు చెందిన ఆలె నరేంద్ర అక్కడికి చేరారన్న సమాచారంతో రెట్టింపు ఉత్సాహంతో అయోధ్యకి వెళ్లాం. ఇన్ని సంవత్సరాల వివాదాలు, వేలాదిమంది రామభక్తుల వీర మరణాల తరువాత మందిరానికి ఇప్పుడు ప్రాణప్రతిష్ఠ జరుగుతోంది. వందలాది కరసేవకుల ఆత్మలకు శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నాను.

**– వల్లూరు భావనారాయణ, బాపట్ల**



రామలక్ష్మణులకు శబరి ఆతిథ్యం



మొదటి కరసేవకు నేను వెళ్లాను అప్పుడు నా బాధ్యత నల్గొండ జిల్లా, మిర్యాలగూడ ఖండ కార్యవాహ. నేను నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్స్‌లో ఇంజినీర్‌ను. అప్పుడు నా వయసు 45 ఏళ్లు. మిర్యాలగూడ నుంచి హైదరాబాదు వచ్చి దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌లో కరసేవకు బయలుదేరాం. ఇటార్సీ, అక్కడ నుంచి కాశీ వెళ్లి అక్కడ అయోధ్యకు రైలెక్కాం. ఎవరూ కూడా ఉచితంగా వెళ్లడానికి వీలులేదు. టిక్కెట్ తీసుకునే వెళ్లాలి. ఇది నియమం. ఎప్పుడైతే అయోధ్యకు మాకు టిక్కెట్లు రిజర్వ్ అయ్యాయో, పోలీసులకు సమాచారం వెళ్లింది. రైల్లోనే అరెస్టు చేశారు.

బస్సుల్లో వారణాసి పోలీసు బ్యారెక్స్‌కు తీసుకువెళ్లారు. పక్షిని కూడా లోపలికి రానివ్వమని ప్రభుత్వం ప్రకటనలు చేసిన నేపథ్యంలో ఉమాభారతి నాయకత్వంలో ఒక బస్సులో కరసేవకులు పోలీసు వలయాన్ని, వ్యూహాన్ని ఛేదించుకొని అయోధ్యకు వెడుతున్న సమయంలో మేం జైల్లోనే యజ్ఞం చేశాం. ఆ యజ్ఞానికి విశేషముంది. యజ్ఞానికి కూర్చోవాలంటే దంపతులు అవసరమంటారు కదా? మా అల్లుళ్లు వాళ్లు వచ్చి ఉన్నారు, కనుక మేం కూర్చొని మీ యజ్ఞంలో పాల్గొంటాం అన్నారు జైలు సూపరింటెండెంట్. హోమం వైభవంగా జరిగింది. తర్వాత మమ్మల్ని సెంట్రల్ జైలుకి తరలించారు. నిజానికి, ఒక ధర్మసత్రంలో పెట్టారు.

## 'ఆనాడు అయోధ్యంతా రామనామమయం'

మేం ఐదువందల వరకు ఉన్నాం. అందరం తెలుగువాళ్లమే. ఒకచోటే ఉన్నాం. ఆ తర్వాత విడుదలకు కొంత ఇబ్బంది అయింది. ఎవర్నీ జైల్లో ఉంచద్దు, కరసేవకులందర్నీ రైళ్లెక్కించి పంపేయండి ఉచితంగా, ఇది తట్టుకోవడం కష్టం అంటూ నాటి ప్రధాని వీపీ సింగ్ నిర్ణయం తీసుకున్నారు. బయటపడిన తర్వాత మొగల్‌సరాయ్ చేరుకున్నాం. అక్కడ పెద్ద ఊరేగింపు కనిపించింది. అందులో పాల్గొనే అదృష్టం కలిగింది. కానీ అక్కడ రైలు ఎక్కడం కష్టమైంది. టాప్ ఎక్కి అయోధ్యకు వెళ్లాం. తర్వాత కట్టడం వద్దకు వెళ్లాం. అప్పటికి ఆ బురుజు అవీ ధ్వంసం కాలేదు? బాలరాముడి దర్శనం చేసుకొని, తిరిగి వచ్చాం. నిజంగా, అదంతా రామమయం.

కరసేవకులు సదా శ్రీరామ జయ రామ జయజయ రామ అన్న మాట పలకడం తప్ప మరొకటి లేదు. ప్రభుత్వ ఉద్యోగిని అయినప్పటికీ వచ్చినాక ఇబ్బందేం కాలేదు. ఎందుకంటే, అది మాస్ అరెస్టు. అభియోగాలేం లేవు. ఆ కరసేవ అంటే సరయూ నది నుంచి ఇసుకను తీసుకువచ్చి రామాలయం దగ్గర వేయడమే.

**– రామ్మూర్తి, శ్రీకాకుళం జిల్లా**

## ఉద్యోగం కన్నా కరసేవ మిన్న



కరసేవకులను ఆనాడు వేధించిన తీరు దారుణం. మొదటి కరసేవలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా సదాశివ పేట మండలం నిజాంపూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడు వరదాచారి అనుభవం అలాంటిదే. తన ఇద్దరు కుమారులతో వెళ్లారాయన. అయోధ్య పంచకోశ పరిక్రమకు వెళ్లే హక్కు హిందువుగా తనకు ఉందని, ఆ మేరకు వెళుతున్నానంటూ, ప్రధానోపాధ్యాయునికి లేఖతో కూడి సెలవు చీటి పంపారు. తిరిగి వచ్చాక 'కరసేవలో పాల్గొన్న మిమ్మల్ని ఎందుకు సస్పెండ్ చేయకూడదు' అంటూ సంజాయిషీ నోటిసు జారీ చేసి, ప్రభుత్వం ఉద్యోగం నుండి (2001) తొలగించింది. ఆయన ధైర్యం కోల్పోకుండా ఆర్‌ఎస్‌ఎస్ కార్యం కోసం పూర్తి సమయం వెచ్చించారు. దాదాపు 11 సంవత్సరాలపాటు సగం జీతంతోనే ఆనందంగా కుటుంబాన్ని పోషించారు. తాను కరసేకవకు కాకుండా వ్యక్తిగత పనులపై వెళ్లానని రాసి ఇవ్వాలని ప్రభుత్వం వత్తిడి తెచ్చినా అంగీకరించలేదు. ఒక హిందువుగా పంచకోశ పరిక్రమకు వెళ్లే హక్కు తనకు ఉందని, అబద్ధం చెప్పాల్సిన అవసరం లేదని సమాధానం ఇచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ నిషేధిత సంస్థ కాదని, అందులో సభ్యుడనైనందుకు గర్వపడు తున్నానని విచారణ సందర్భంగా చెప్పారు. ఉద్యోగం నుంచి సస్పెండ్ అయినప్పటి నుంచి ఉద్యోగపరంగా చాలా ప్రయోజనాలు కోల్పోయినా, రవ్వంత కూడా బాధపకుండా చివరి దాకా రుషిలా జీవనం సాగించిన సంఘ తపస్వి వరదాచారి. సస్పెన్షన్ ఉమ్మడి మెదక్ జిల్లా సహకార్యవాహగా సంఘ బాధ్యతలు నిర్వహించారు.

**– వరదాచారి, సదాశివపేట, సంగారెడ్డి జిల్లా**

## ఆత్మస్థైర్యం.. జాతి గౌరవం



భారతజాతి ఆత్మ న్యూనతాభావం నుండి విముక్తం కావడానికి జరిగిన ప్రతి ప్రయత్నంలోనూ నేను పాల్గొనడం నా పూర్వజన్మ పుణ్యఫలం. 1992లో కరసేవలో పాల్గొనడానికి ప్రయాణమైన నా జన్మ రాముని పాదాలకు అంకితం. తిరిగి రాగలమో లేదా అన్న సందిగ్ధంలో అయోధ్య చేరుకున్న మమ్మల్ని అక్కడి ప్రజలు స్వాగతించడం అనిర్వచనీయమైన అనుభవం. డిసెంబర్ 6వ తేదీ ఉదయం అందరం అయోధ్యలో శోభాయాత్రలతో వెళుతుంటే వీర తిలకాలు దిద్ది పూలు కురిపించి రాముని గుడి మనది అన్న నినాదాలు మిన్నంటాయి. అందరం పులకించిపోయాం. ఏమైనా సరే ఈ రోజే మందిర నిర్మాణం ప్రారంభించాలన్న ఉద్రేకం మహిళలను భజనలు చేయమంటూ వచ్చిన పిలుపుతో కాస్త చల్లారింది. మహిళలంతా పారవశ్యంతో భజనలు చేస్తుంటే హఠాత్తుగా బురుజుపై యువకులు కనిపించారు. వారికి ఏమైనా అవుతుందేమోనన్న భయం మమ్మల్ని చుట్టుముట్టింది. ఒక్కసారిగా ఉద్రిక్తత ఏర్పడింది. ఇంతలో గాలిలో దుమ్ము లేచింది. బురుజు కూలింది అన్న వార్త విన్నాం. ఆ క్షణంలోని జయ జయ నినాదాలతో వ్యక్తమైన ఆనందం వర్ణనాతీతం. ప్రతి ఇంట దీపాల వెల్లువ. ఆరోజే అయోధ్యకు దీపావళి.

బాలరాముని మళ్లీ ప్రతిష్ఠించడానికి చిన్న గుడి కట్టటానికి మేము ఇటుకలు సిమెంట్ ఇసుక అందించి గుడికి నిర్మాణంలో ఉడత సాయం చేశామని ఈనాటికి మేమే కాదు మా పిల్లలు కూడా గర్వంగా చెప్పుకుంటారు. మేము జీవించి ఉండగా భవ్యం నిర్మాణం జరగటం మా అదృష్టం. నా జన్మ ధన్యమైంది.

**– సాయి లక్ష్మి, అమలాపురం**


22 జనవరి 2024 అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ
జరుగుతున్న సందర్భంగా హిందూ బంధువులందరికి
శుభాకాంక్షలు...



ISHWAR KUMAR NAREDI B.E.(Mech)
Proprietor
Off : 64540692, 23720171,
Cell : 9849536579

SHIV ENTERPRISES



Manufacturers of :
Press Components, Deep Drawing Components,
Metal Framing (Spinning) In Ferrous & Ferrous Metals

Plot no.113, CIEEP Gandhinagar, Balanagar Township, Hyderabad- 500037

They only live, who live for others - Vivekananda

## కొఠారి సోదరులు



రామ్ కుమార్ కొఠారి(23), శరత్ కుమార్ కొఠారి(20) అయోధ్యలో జరిగిన కాల్పులలో మరణించారు. ముప్ఫయ్ ఏళ్ల క్రితం అయోధ్యలో కరసేవకుల మీద జరిగిన కాల్పులలో ఈ సోదరులు ఇద్దరు కూడా చనిపోయారు. అక్టోబర్ 30–నవంబర్ 2 మధ్య ఈ రక్తకాండ జరిగింది. ఈ ఇద్దరు పోలీసులు సమీపం నుంచి కాల్చడం వల్ల మరణించినట్టు వెల్లడి కావడంతో దేశంలో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కోల్‌కతాకు చెందిన ఈ ఇద్దరు సోదరులు అయోధ్య వెళ్లి సోదరి పూర్ణిమ కొఠారి వివాహానికి హాజరు కాగలమని చెప్పారు. కానీ తరువాత కాల్పులలో మరణించినట్టు సమాచారం అందింది. ప్రతి కార్తీక పున్నమికి పూర్ణిమ అయోధ్య వెళ్లి సోదరులకు నివాళి ఘటించి వస్తారు. ఈ ఇద్దరు పుట్టిన చోటు నుంచి, మూడు ఆర్ఎస్ఎస్ శాఖల స్థలాల నుంచి కూడా మట్టి తీసుకుని పూర్ణిమ భూమిపూజకు హాజరయ్యారు.

## మరపురాని డిసెంబర్ 6



నేను డిసెంబర్ 6, 1992న జరిగిన అయోధ్య కరసేవలో పాల్గొన్నాను. అందుకు చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. నేను, మా మిత్రబృందం 12 మంది రంగారెడ్డి జిల్లా హస్తినాపురం, వనస్థలిపురం నుండి నుంచి (అంటే భాగ్యనగర్ జట్టు మొత్తం 250 మంది) బయలుదేరాం. అంతా నవంబర్ 28, 1992న రైలులో బయలుదేరి 29 రాత్రికి అలహాబాద్ చేరుకున్నాం. ఎవరైనా అరెస్ట్ చేస్తారేమోనన్న భయంతోనే బస్సులో రాత్రిపూట ప్రయాణం చేసి 30వ తేదీ ఉదయం అయోధ్యకు చేరుకున్నాం. మా 12 మందికి ఒక చిన్న గుడారంలో వసతి లభించింది. అయోధ్యలో అడుగుపెట్టినప్పటి నుంచి మా మనసులో రామ్ లల్లా దర్శనం గురించి ఒకటే ఉత్సుకత. దర్శనం తరువాత ఆ బాబ్రీ కట్టడం చూస్తుంటే మనస్సులో బాధ. ఎప్పుడు డిసంబర్ 6 వస్తుంది అని ఎదురుచూపు.

అయోధ్య దర్శనం ఒక ప్రత్యేక అనుభూతి. నగరం మొత్తంలో 10,000 దేవాలయాలు ఉంటాయంటే మొదట ఆశ్చర్యం కలిగింది. సరయూ నది, హనుమాన్ ఘడి ఇప్పటికి మదిలో గుర్తుకొస్తాయి. డిసెంబర్ 6 అమృత ఘడియలు వచ్చాయి. అంతా ఒక కలలాగా కండ్ల ముందు జరిగిపోయింది. నేను అనుకున్న నా కల సాకారమయింది. ఆతరువాత సాయంత్రం ఒక టెంట్‌లో రామ్‌లల్లా విగ్రహాలను చూసి అపుడే సంకల్పం తీసుకున్నాం రామ్ లల్లా హమ్ ఆయేంగే మందిర్ వహి బనాయేగే. అక్కడి నుండి కష్టంగా డిసెంబర్ 10 నాటికి భాగ్యనగర్ చేరుకున్నాం. అప్పుడు పోలీసుల ద్వారా మా ఇబ్బందులు మొదలయ్యాయి.

కొంతమంది ద్వారా మాపేర్లు బయటకు వచ్చాయి. కొన్ని రోజుల తర్వాత మేమే పోలీస్ స్టేషన్లో సరండర్ అయి బెయిల్ తెచ్చుకున్నాం. మొత్తంమీద ఆనాటి నా కల నేటికి సాకారం అయ్యినందుకు చాలా సంతోషంగా ఉన్నది.

జైశ్రీరామ్..

– మామిడి శాంతిదేవ్ మిత్ర, హైదరాబాద్.



# బాధ్యత, దాతృత్వమే ఆయన మూర్తిమత్వం




జి. పుల్లారెడ్డి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) నాయకులలో మాననీయ జి.పుల్లారెడ్డి అగ్రగణ్యులు. రాష్ట్ర అధ్యక్షులుగా కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తూ చెరగని ముద్ర వేశారు. నేను 1982లో వీహెచ్‌పీలో ప్రవేశించి హైదరాబాద్ వచ్చాను. అప్పటి నుంచి వారితో అనుబంధం. వచ్చిన వెంటనే నాతో అన్నారు, 'ఒక కారు నీ దగ్గర ఉంచుకో! అవసరానికి ఉంటుంది' అని. నేనన్నాను, 'మీరైతే కారు ఇస్తారు, నేను పెట్రోలు పోసుకోవాలి, తుడుచుకోవాలి, డ్రైవర్ను పెట్టుకోవాలి. రక్షించుకోవాలి. ఇవన్నీ పనులు నాతో కాదులేండి. మీ దగ్గరే ఉంచండి! నేను అడిగినపుడు ఇద్దురు' అని చెప్పాను. 'భలేవాడివయ్యా!' అన్నారు. ఆ రకంగా వారు ఏ అవసరం వచ్చినా ఆదుకునేవారు. స్వభావంలో ప్రతి మనిషినీ జాగ్రత్తగా పరిశీలించడంలో నేర్పరి. ఆయన చదువుకున్నది తక్కువే. కానీ చదివినవాడిలా అందరినీ చదవగలిగిన వ్యక్తి. ఆ 1987 వీహెచ్‌పీ కార్యక్రమాల్లో కీలకమైనదిగా చెప్పాలి. అప్పుడు తిరుపతి ధర్మసమ్మేళనం జరిగింది. 90 ఎకరాల మైదానంలో రేణిగుంట-తిరుపతి మధ్యలో 42 వేలమందితో 3 రోజులపాటు జరిగిన పెద్ద కార్యక్రమం. నిజం చెప్పాలంటే ఆ భారీ కార్యక్రమ నిర్వహణకు మా దగ్గర చిల్లి గవ్వ లేదు. ఆ రోజుల్లో పుల్లారెడ్డిగారే రూ.3 లక్షల అడ్వాన్స్ ఇచ్చి, కార్యక్రమానికి టెంట్లు అన్నీ సమకూర్చి పెట్టారు. కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఆ రోజుల్లో 50 లక్షలకు పైగా వసూలు చేసి, ఖర్చులన్నీ పోను 13 లక్షలకు మిగిల్చి నేడున్న 'విజయశ్రీ భవనం' నిర్మాణానికి ధన సేకరణ కార్యక్రమంలో మొదటి వ్యక్తిగా విజయవంతంగా నిర్వహించారు. ఇది పరిషత్ పని ద్వారా తెలిసే పుల్లారెడ్డిగారి ఔదార్యం.

---

1990-92 సమయం. వారి మిఠాయి దుకాణంలో 150-200 మంది వరకు పనిచేస్తుండేవారు. ఒక్కొరికి నెలకు రూ. 5వేలు జీతం. కొడుకుకీ, అల్లుడికీ కూడా అదే జీతం. కానీ అవసరమైనప్పుడల్లా, ప్రతి నెల రూ.2 లక్షలు ఢిల్లీకి పరిషత్ సేవా కార్యక్రమాలకు పంపేవారు. కొడుకు అడిగేవాడు, 'మాకెందుకు ఎక్కువ ఇవ్వట్లేదని?' 'ఇంతమంది పనిచేస్తున్నారు. ఎవరికైనా 5వేల కంటే ఎక్కువ ఇచ్చామా? పనిచేసేవాడికి అంతే వస్తుంది. నీకూ, నాకూ ఎక్కువ ఎలా వస్తుంది? నేనూ అంతే తీసుకున్నాను. మిగతాది సమాజానిది. సమాజానికి వాపస్ చేస్తాను.' అనేవారు. ఆ రోజుల్లోనే నాకు తెలిసి ఏడాదికి ఒక్క పరిషత్‌కే 24 లక్షలు ఇచ్చేవారు. ఇక సంఘం, ఏబీవీపీ, బీజేపీ- అన్నింటికీ ఇచ్చిన విరాళం కోటిరూపాయల వరకు ఉండేది. తన ఖర్చులు తగ్గించుకొని సమాజానికి ఎక్కువ సమర్పించుకోవాలనే ఆయన భావన నాకు ఆ రోజుల్లోనే అర్థమైంది.



ఇంటికెళ్లి చూశాను. కేవలం సిమెంట్ ఫ్లోరింగ్. మార్బుల్ స్టోన్‌ను అనుమతించేవారు కాదాయన. భార్య, కోడలు, కూతురు ఎవరికీ ప్రజాల నగలు ఇచ్చేవారూ కాదు. 'బయట రెండు పూటలా భోజనం లేని సోదరులు ఎంతోమంది ఉన్నారు. ఇవి వేసుకొని ఏమి చేస్తావు?' అనేవారు. బనియన్ చినిగితే, అది రెండు రుమాళ్లయ్యేది. మధ్యాహ్నం పనివారికి వంట చేస్తే భార్యభర్తలు ఇద్దరూ వారితోనే భోజనం చేసి మనమంతా ఒకే కుటుంబం అని కంట తడి పెట్టుకునేవారు.

సంఘ సాహిత్యం, రామకృష్ణ మిషన్, గాయత్రీ పరివార్, పరిషత్ సాహిత్యమంతా తెచ్చి షాప్‌లో పెట్టేవారు. కష్టమర్స్‌కి మిఠాయి పాకెట్‌తోపాటు ఇది చదువుకో అని ఉచితంగా పంచుతుండేవారు. 'సంపాదించే శక్తి నాకు భగవంతుడు ఇచ్చాడు. ఆలోచించాల్సింది సమాజం కోసం' అన్న చింతనతో

జీవితాన్ని సాగించారు పుల్లారెడ్డి. ఉదయం ఆరుకు ఇంటి నుండి బయటకు వస్తారు. 10 గంటలవరకు గృహ సంపర్కం అని ఇంటింటికి ఒక మిఠాయి తోపాటు పుస్తకం ఇచ్చేవారు. ఒక కార్యకర్తను వెంబడి తీసుకొనిపోయేవారు. ఎలా జీవించాలో చెప్పేవారు. 10 గంటల నుండి సాయంత్రం ఆరు వరకు షాపులో కూర్చునే వారు. మరల 6 తరువాత గృహ సంపర్కం. 'వ్యక్తి, కుటుంబం, సమాజం– ఈ మూడూ సమానం. భగవంతుడిచ్చిన 24గంటల్ని మూడు సమాన భాగాలుగా చేసి, ఇంటి కోసం 8 గంటలు. అంగడి తరువాత సమాజం కోసం 8 గంటలు, సంపర్కం, మన కోసం 8 గంటలు అంటే, స్నానం, పూజ, భోజనం నిద్ర' అనేవారాయన. ఈ రకంగా 88 ఏళ్లు పరిపూర్ణ జీవితం చూసి తనువు చాలించారు.

పుల్లారెడ్డి కాలం చేసిన సంవత్సరం తరువాత రాఘవరెడ్డి (కుమారుడు) పరిషత్ అధ్యక్షులుగా తీసుకున్న సమయంలో విజయవాడ కార్యాలయ ప్రారంభోత్స వానికి వచ్చారు. అశోక్ సింఘల్ కూడా ఉన్నారు. రాఘవరెడ్డిని మాట్లాడమని కోరారు. ఆయన అన్నారు, 'నాన్న చనిపోయేటప్పుడు ఒకమాట అన్నారు. ఏమిటంటే సంపాదనలో అంటే లాభంలో 1/3వంతు ఇంటికి, 1/3 వంతు వ్యాపారానికి 1/3 వంతు సమాజానికి. ఈ విధంగా మూడు భాగాలుగా చేశాను. ఇది మీకు ఇష్టమేనా అని అడిగారు. ఇష్టమే అన్నాం. ఇప్పుడు సంవత్సరం గడిచింది. రాత్రి నాన్న కలలోకి వచ్చారు. ఏరా పోయిన సంవత్సరం 30 శాతం మీరు సమాజానికి ఖర్చు పెట్టారా అని అడిగారు. నేనన్నాను 27 శాతమే ఖర్చు పెట్టాను అని. 3 శాతం తగ్గిందన్నాను. ఎందుకు? అన్నారు. వచ్చే సంవత్సరం ఈ 3 శాతం కలిపి సమాజం కోసం ఖర్చు పెడ్తానన్నాను.'

**రామజన్మభూమి విషయానికి వస్తే...**

1984– అంటే ప్రారంభం నుంచి ఏ రకంగా సహకరించాలా అని ఆలోచిస్తూండగా 1989లో శంకుస్థాపన జరిగింది. ఆ సమయంలో పుల్లారెడ్డి ఉన్నారు. అది తెలిసి కర్నూలులో ఆయన షాప్‌ను తగలబెట్టేశారు అక్కడి మహమ్మదీయులు. సుమారుగా 10,15 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. వెంటనే వారి మీద చర్య తీసుకోవద్దా అని పనిచేసే ఉద్యోగులు అడిగారు. అందుకు పుల్లారెడ్డి, పొరపాటున కూడా ఆ పని చేయవద్దని చెప్పారు. సమాజానికి కూడా మనం తెలియాలి. సమాజ కార్యం చేస్తున్నప్పుడు కొన్ని నష్టాలు ఎదురవుతాయి. అయినా సహించాలన్న విషయం సమాజానికి అర్థం కావాలి. మనం చేయవలసిన పని చేస్తూ ముందుకు పోవాలి అన్నారు. ఆ రకంగా కార్యకర్తలకు, సమాజానికి మంచి సందేశం ఇచ్చినట్లయింది. ఇక ఇంట్లో చూస్తే తన భార్య నారాయణమ్మ, 'ఏమిటండీ! పొద్దున లేస్తూనే రసీదు పుస్తకం పట్టుకుని కలెక్షన్లకు బయలుదేరుతుంటారు, ఏమిటిది? రోజూ ఇదే పనేనా' అంటే, 'మాది మామూలు ముష్టి కాదే, ఇది వీరముష్టి' అనేవారు. లక్ష్మీనారాయణ అగర్వాల్ స్పిన్నింగ్ మిల్స్ ఉండేది. 1990లో ఆయన దగ్గరికి నేను, పుల్లారెడ్డి కలిసి విరాళాల కోసం వెళ్లాం. ఆయన, ఏమండి ఇలా వచ్చారు?' అన్నారు. 'ఏదో భిక్షానికి వచ్చానయ్యా!' అన్నారు. ఇంత పెద్దవారు భిక్షం అంటారెందుకు? అన్నాడు. అందుకు, 'ఇంత పెద్దవాడను అని నువ్వు అన్నావు గదా, నేను పెద్దవాడిని ఎలా అయ్యాను? ఈ సమాజం కారణంగా అయ్యాను. ఈ సమాజానికి అవసరమైనప్పుడు భిక్షమెత్తడం తప్పా?' అందుకాయన, 'బాబు! నీకు ఏమి కావాలో చెప్పు' అన్నాడు. అప్పుడు 'నీవయస్సెంత' అన్నారు పుల్లారెడ్డి. 72 ఏళ్లు అన్నాడతడు. అయితే రూ. 72 వేలు ఇమ్మన్నాడు. ఆయన చెక్కు రాసి 72 వేలు ఇచ్చాడు. నీవు ఎంత వసూలు చేసి ఇస్తావు అన్నారు పుల్లారెడ్డి. బాబు నాకది సాధ్యం కాదు, ఆ 28 వేలు కూడా నేను ఇస్తాను అని కలుపుకొని లక్ష రూపాయలు ఇచ్చాడు. ఇది అక్కడితో ఆగలేదు. అప్పుడు అగర్వాల్‌తో అన్నారు పుల్లారెడ్డి. 'ఏమయ్యా నీకు తినడానికి దేవుడిచ్చాడు, ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికీ బట్ట ఇచ్చాడు. ఇవన్నీ భగవంతుడు ఇచ్చింది నీ కోసమా? ఏ సమాజం కోసమైతే ఏదైతే భగవంతుడు ఇచ్చాడో, అది ఎవరి కోసం? ఇవాళ నేను వచ్చాను కాబట్టి ఇచ్చావు. మరొకరైతే ఇచ్చేవాడివా? భగవంతుడు ఇచ్చిన గుర్తింపుతో సమాజం కోసం నీలాంటివారు బయటికి రాకపోతే ఎవరు వస్తారు? ఎవరో వస్తే ఎవరు ఇస్తారు?' అని ఒప్పించి, ఐదు లక్షలవరకు వసూలు చేసి ఇస్తానండి అనిపించుకొని బయటికి వచ్చారు రెడ్డిగారు. ఒక పనిచేస్తున్నప్పుడు ఎంత నిబద్ధత కావాలో దాన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు.

ముఖ్యంగా రామజన్మభూమి వ్యాజ్యం నడుస్తున్న సమయంలో 2010న అలహాబాద్ బెంచ్ తీర్పు ఇచ్చారు. ఆ తీర్పులో ముగ్గురు మూడు భాగాలు తీసుకోమని చెప్పారు కదా. జడ్జిమెంట్ ఏమో రామజన్మభూమిది అని చెప్పినా కూడా వాళ్లు మనకు ఇవ్వడానికి భయపడి ముగ్గురికీ మూడు భాగాలుగా తీసుకోమన్నప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లారు. కానీ ఈ జడ్జిమెంట్ రాకముందు ఎలా జరిగేదంటే, రోజూ సుప్రీంకోర్టులో న్యాయవాదులను పెట్టి వాదించేవారు. ఒక్కొక్క న్యాయవాది గంటకు లక్ష, లక్షన్నర అడిగేవారు. ఇంకొక ఆరునెల్లు కేసు నడవవలసి వచ్చింది. అపుడు పుల్లారెడ్డిగారి దగ్గరికి వచ్చారు అశోక్ సింఘల్‌జీ. 'రెడ్డిగారూ! ఇంకా ఆరునెలలు నడవాలి. నా ఉద్దేశం కనీసం 3 కోట్లయినా ఖర్చవుతుంది. ఏమి చేయమంటారు?' అన్నారు. వెంటనే అశోక్‌జీ



హనుమకు రామలక్ష్మణుల ప్రథమ దర్శనం

చేయి పట్టుకొని బయటికి తీసుకొచ్చి ఈ ఇల్లు అమ్మి పారేస్తాను. అయిదు కోట్లు వస్తుంది, మీకు అయిదు కోట్లవరకు అనుమతి ఉంది. మీరు ఎలా ఖర్చు పెడ్తారో పెట్టండి. కానీ జీవితంలో ఏదో ఒకటి చేసి మరణిద్దాం. ఇల్లూ వాకిలీ ఏం చేసుకోవాలి? అన్నారు. ఈ మాటకు పులకించిన అశోక్‌సింఘల్ పుల్లారెడ్డికి పాదాభివందనం చేసి 'మీరు సామాన్యులు కాదు. పూర్వజన్మలో ఏ ఋషో, మునో అయి ఉంటారు. ఇలాంటి వ్యక్తులను భారతమాత కనిపెంచింది. అందుకు నేను గర్వస్తున్నాను' అన్నారు.

అటల్ బిహారీ వాజపేయి ప్రధానమంత్రి కాగానే పుల్లారెడ్డి వారిని కలవడానికి వెళ్లారు. కలవగానే 'వాజ్‌పేయిజీ! దేశం అప్పులపాలై ఉంది. ఎలా నెగ్గుకు వస్తారో'? అని అన్నారు. అందుకు అటల్‌జీ, 'రెడ్డిగారు! నాకు ఈ సమాజం మీద విశ్వాసం ఉంది. నేను ఈ దేశంలో ఉన్న సంపన్నులందరినీ ఉద్దేశించి, అయ్యా ఇంటికి ఒక్క తులం బంగారం పంపించండి అని అన్నాననుకో, పంపించరా?' అని. 'మీరు నిజంగా ఆ మాట అనండి! నేను కిలో బంగారం ఇప్పుడే పంపిస్తాను' అని అన్నారు పుల్లారెడ్డి.

ఆత్మవిశ్వాసం ముఖ్యం. అది ఇవ్వడానికి ఎంత పెద్ద స్థాయివాడికైనా, ఎంత చిన్న స్థాయి కార్యకర్తకైనా ఒక స్ఫూర్తిగా నిలిచి, అందించేవారు పుల్లారెడ్డి. ఆయన జీవితం ధన్యమైనది.

**– రాఘవులు, అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు, విహెచ్‌పి**



కేకే నాయర్

డిసెంబర్ 23, 1949 అర్ధరాత్రి అయోధ్య వివాదాస్పద కట్టడంలో హఠాత్తుగా రాంలల్లా విగ్రహాలు వెలిసాయి. అప్పటివరకు అది కట్టుదిట్టమైన పోలీసుల రక్షణలో ఉన్న ప్రాంతం. కొంతమంది భక్తులు అర్ధరాత్రి భద్రతావలయాన్ని ఛేధించి అందులోకి ప్రవేశించినట్లు పహారాగా ఉన్న పోలీసులు పై అధికారులకు నివేదించారు. మరుసటిరోజు ఆ వార్త దావానంలా వ్యాపించింది. ప్రజలు తండోపతండాలుగా వచ్చి రాంలల్లా దర్శనం చేసుకుంటున్నారు. మరో వర్గానికి ఇది మింగుడుపడలేదు. వెంటనే కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. నాటి ప్రధాని నెహ్రూ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించారు. ఆ విగ్రహాలు తొలగించాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి గోవింద్‌వల్లబ్ పంత్‌ను ఆదేశించారు. విగ్రహాలు తొలగిస్తే హిందువుల ఆగ్రహానికి గురికాక తప్పదు. ఇది అగ్నికి ఆజ్యం పోసినట్లవుతుంది. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమవుతుంది. ఇటువంటి సున్నితమైన అంశాన్ని ఎలా పరిష్కరించాలని ఆనాడు అధికారుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు నేడు సుప్రీంకోర్టు తీర్పునకు కీలక ఆధారాలు అయ్యాయి. విగ్రహాలను తొలగిస్తే జరిగే పరిణామాలు వివరిస్తూ యూపీ ముఖ్య కార్యదర్శికి ఫైజాబాద్ డిప్యూటీ కమిషనర్ రాసిన ఉత్తరం ఇది. 1949 నాటి పరిస్థితులకు అద్దంపడుతుంది.

# ‘రాముడిని తొలగిస్తే జనం సహించరు’

**శ్రీ భగవాన్ సాహే ఐ.సీ.యస్.**
**ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి**
**లక్నో డిప్యూటీ కమిషనరు భవనం, ఫైజాబాద్**

27 డిసెంబర్ 1949

ప్రియమైన భగవాన్ సాహేగారూ,

అయోధ్య వ్యవహారంలో నా డీ.సీ. నం. 301/సీ కి ఇది కొనసాగింపుగా రాస్తున్నాను.

కమిషనరుగారు లక్నో నుండి తిరిగి వచ్చి నాకూ, పోలీసు సూపరింటెండెంట్ గారికి విగ్రహాన్ని మసీదు నుండి దాని వెలుపల ఉన్న జన్మభూమి దేవాలయానికి రహస్యంగా చేర్చే విధానంపై రేఖా మాత్రంగా వివరించారు. ఈ పథకంపై కమీషనరు, డి.ఐ.జీ., యస్.పి. నాకూ మధ్య నిన్న సమాలోచన జరిగింది. తరువాత మళ్లీ సాయంకాలం ఐ.జీ., డిఐజీ, యస్.పి., నాకూ మధ్య జరిగింది. మళ్లీ అందరం కలిసి ఈ ఉదయం కూడా చర్చించాం.

విగ్రహాన్ని తొలగించటం అనేదాన్ని నాకుగా నేను అంగీకరించే విషయం కాదు. అది నేను చొరవ తీసుకుని చేసే పనికాదు. ఎందుకంటే అది జిల్లా వ్యాప్తంగా అల్లకల్లోలాన్ని సృష్టించే పెను ప్రమాదంతో కూడుకున్న పని గనుక; ఈ వివాద చరిత్రలో కనీవినీ ఎరుగని భయానకపు దహనకాండకు దారి తీయవచ్చు. జిల్లా అంతా అట్టుడికి పోతుంది. తుపాకు లైసెన్స్‌దారులు అవసరమైతే తమ ఆయుధాలతో ముందుకొచ్చి ఈ వివాదంలో పోలీసులకు, అధికారులకు మద్దతిస్తామని హామీ ఇచ్చినట్లు వార్తలందుతున్నాయి. అటువంటి ఘోరకలిని అడ్డుకునేందుకు జిల్లాలోని ఆయుధాల లైసెన్స్‌దారులందరి నుండి ఆయుధాలను సేకరించటం అంత సులభమూ కాదు. త్వరితగతిన జరిగే పనీకాదు. ప్రస్తుత స్థితి ఏర్పడేందుకు ఔచిత్యం విషయంలో నేనెరిగిన హిందువులలో భేదాభిప్రాయాలున్నా ఆ విగ్రహం అక్కడే ఉండాలనే విషయంలో అందరిదీ ఒకే మాట. దానికోసం వాళ్లు ప్రాణం తీయటానికైనా, ప్రాణాన్ని కోల్పోవటానికైనా సిద్ధమే. ఉద్యమం వెనుకగల లోతైన భావనల్ని, తాడోపేడో తేల్చుకోవాలనే దశలో వాళ్ల కృతనిశ్చయాన్నీ, ప్రతిజ్ఞల్నీ చిన్న చూపుచూడటంగానీ, గేలిచేయటంగానీ కాని పనులు. ఒకసారి ఉప్పెన విరుచుకుపడిందంటే పట్టణ పరిధిలోని దాడుల్ని మనకున్న బలగాలతో అణచివేయవచ్చునుగాని, అయితే తప్పనిసరిగా కాల్పులు జరపవలసి ఉంటుంది. కాల్పులవల్లనే గాక దెబ్బకు దెబ్బ తీర్చుకునే విస్ఫోటనాలతో జిల్లా అంతటా భారీ ఎత్తున ప్రాణనష్టం వాటిల్లుతుంది. విగ్రహాన్ని తప్పక తొలిగిస్తారనే వదంతులు ఈ రోజు బాగా ప్రబలటంతో హిందువులు ముస్లిముల ఆవాసాల పైకి వెళ్లి కొల్లగొట్టటం, నిప్పుపెట్టటం వంటి చర్యలకు పాల్పడేందుకు సిద్ధమయ్యారని తెలియవచ్చింది. ఒకవేళ అలా జరిగేట్లయితే అల్లర్లు చెలరేగే అన్నిచోట్లా ముస్లిముల ప్రాణాలకు రక్షణ కల్పించలేక పోవటమే గాకుండా మన అధికారులకి వాళ్ల ఆస్తుల్ని కూడా రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతవరకు విగ్రహాన్ని తొలగించే చర్యను సమర్థించే హిందువు కనీసం కాంగ్రెసు వాళ్లలో సైతం నాకు కన్పించటంలేదు.

ఇటువంటి భావనలతో నిండిన ఈ పరిస్థితులలో మీరు చెప్పినట్లు చేయటం దట్టించిన ఫిరంగిపైన మండే అగ్గిపుల్లను ఉంచటం వంటిది. కనుక ఫలితాలను నేను సమబుద్ధితోనూ, సమర్థనీయంగానూ ఊహించజాలను.

అదీగాక ఈ జిల్లాలో అర్హుడైన పూజారి విషయం వదిలేయండి, కనీసం ఎవరో ఒక పూజారి మనం ఎంతగా ప్రలోభపెట్టినా విగ్రహాన్ని తొలగించే క్రతువులో పాల్గొనేందుకు నాకు లభించడు. తప్పని పరిస్థితుల్లో ఈ క్రతువును నిర్వహించే వ్యక్తి కోసం వెతుకులాటలో కృపాల్‌సింగ్, నేనూ అయోమయ స్థితిలోపడిపోయాం. ఈ సమయంలో ప్రభుత్వానికి సాయపడేందుకు సిద్ధమయ్యే వాళ్ల ప్రాణాలకు, ఆస్తులకు హిందువులందరి దృష్టిలో తిలోదకాలిచ్చినట్లే. మా అన్వేషణలో జిల్లా స్థాయిలో పరిమితంగా ఉన్న వనరుల కారణంగా విజయావకాశాలు కనుచూపు మేరలో కన్పించనందువల్ల హిందువులైన కమీషనరు గారు, ఐ.జీ.గారు, డీ.ఐ.జీ.గారు ఈ పనిచేయగల వ్యక్తిని బయటి నుండి తెచ్చేందుకు సాయపడమని కోరాం. కావలసిన సాయమందించేందుకు వాళ్లు సిద్ధపడలేదు. మేము మా ప్రయత్నాలలో విఫలమైతే ప్రభుత్వం తగిన వ్యక్తిని చూచిపెట్టగలదనే విషయంలో నా సందేహాలు నాకున్నాయి. పైగా అర్హత గలిగిన

పూజారి కొరకు వెతకితే అతను కాదంటే మనం మన ప్రయత్నాన్ని మానుకోవటమే– అతను కాదనేందుకే ఎక్కువ అవకాశం ఉంది. అయితే విగ్రహాన్ని ఏదో విధంగా ఎవరో ఒకళ్లతో తొలగించే కార్యక్రమాన్ని చేపడితే ఆగ్రహం, నిరసనల వెల్లువ కట్టలు తెంచుకొని జిల్లాను దాటిపోగలదు. అది సంబంధిత అధికారులనేగాక ప్రభుత్వాన్ని కూడ దూషిస్తూ కళంకితం గావించగలదు. పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించి శాంతియుతంగా రాజీ ధోరణితో పరిష్కారం కనుగొనే దానికంటే బలప్రయోగంతో పరిష్కరించటమే మేలని నిర్ణయించేందుకు ఒక గౌరవనీయ మంత్రిని ప్రభుత్వం పంపలేకపోయినట్లుంది. ప్రభుత్వానికి నా మనఃపూర్వక విన్నపమేమంటే– బలప్రయోగంతో పరిష్కారాన్ని కనుగొనాలని చేసే ఏ ప్రయత్నాన్నయినా ప్రస్తుతం నెలకొన్న బలమైన తెగింపు తప్పక భయంకర దుర్ఘటనలకు దారితీయగలవనే నా మాటను వినిపించుకుని ఆమోదించాలని.

పోలీసు సూపరింటెండెంట్ కూడా దీనిని అంగీకరిస్తున్నారు. మాకై మేము చొరవ తీసుకొని బలప్రయోగంతో హిందువులను హింసకు పాల్పడ కుండా, దోపిడీలకు దిగకుండా లొంగదీయటం అనేది జరిగే పనికాదు. కనుక ఇటువంటి పరిస్థితుల్లో ఏం చేయాలన్నది మనకు ఎదురయ్యే ప్రశ్న. మసీదులో విగ్రహాన్ని ప్రతిష్ఠించటమనేది ముమ్మాటికీ న్యాయసమ్మతంకాని చర్య. అది స్థానిక అధికారుల్నే గాక ప్రభుత్వాన్ని కూడా ఇరకాటంలో పెట్టింది. సాధ్యమైనంతవరకు త్యాగాలు, నష్టాల్లేకుండా యథాస్థితికి తెచ్చేట్లు చూడాలి. ప్రభుత్వ పరిశీలనకు నేనొక పరిష్కార మార్గాన్ని సూచిస్తాను.

మసీదును జప్తు చేయాలి. దానిలోకి హిందువులను గాని, మహమ్మదీయులను గాని ప్రవేశింపనీయరాదు. అయితే పూజాదికాలు నిర్వహించేందుకు అతి తక్కువ సంఖ్యలో పూజారులను అనుమతించవచ్చును. పూజారుల సంఖ్య మూడు నుండి ఒకటికి మెల్లగా తగ్గించుకుంటూ పోయి మరో ప్రతిష్ఠంభన ఎదురవ్వకుండా చూసుకోవాలి. పూజారి విగ్రహం ముందు పూజలు నిర్వహించ వచ్చు. భోగం సమర్పించవచ్చు. ఇదంతా లోపలే జరుగుతుంది. పూజారి గాని, పూజారులు గాని మేజిస్ట్రేటు ఉత్తర్వులమేరకే నియమింపబడతారు. వాళ్ల వాళ్ల హక్కుల కోసం ఉభయవర్గాలు కోర్టుకెళ్లవచ్చు. సివిల్‌కోర్టు ఆ మేరకు ఉత్తర్వులు జారీచేసేవరకూ దానిని ముస్లింలకు స్వాధీనపరచరాదు.

నిజమే. ఇది బలవంతంగా దొంగచాటుగా జరిగిన ఒక అన్యాయపు ఆక్రమణను శాశ్వతీకరించబోతున్నదనీ, వెనువెంటనే అంతకు ముందున్న స్థితిని అది నెలకొల్పజాలదనే విమర్శలు ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ దానికి గల ఈ క్రింది ప్రశంసింపదగిన లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంది.

1. సివిల్ దావాలో తీర్పు హిందువుల పరమైతే అమిత బాధలు రక్తపాతాలు దేశవ్యాపిత ప్రతి చర్యల్ని నివారించవచ్చు.

2. విషయం కోర్టులో నడుస్తూండగా ఏదయినా రాజీ కోసం ప్రయత్నించ వచ్చు (అది సాధ్యపడుతుందని నా నమ్మిక). ఈ విధమైన విశ్వాసం గల ముస్లింలు కొద్దిమందయినా వాళ్లకు మసీదును స్వచ్ఛందంగా వదలివేస్తే సమీపంలోనే మరో మసీదును అంతే విలువైన దానిని నిర్మించియిస్తామని నచ్చజెప్పవచ్చు. పరిస్థితి దాడులకు దారితీసిందా ముస్లింలు ఇందుకు కూడా అంగీకరించరు. పరిస్థితి ఎప్పటికప్పుడు దాడికి సిద్ధమన్నట్లుగా ఉంటుంది.

3. రాజీ కుదరక చివరకు కోర్టు ముస్లింల పక్షాన తీర్పునిస్తే పరిస్థితి ఇప్పుడున్న దానికంటే ఏమీ దారుణంగా ఉండబోదు. అప్పటికి ఈ వేడి ఎంతో కొంత తగ్గిపోగలదు.

4. పూర్వపు స్థితిని వెంటనే పునరుద్ధరించలేకపోయిందనే నిందను ప్రభుత్వం భరించవలసి వచ్చినా విషయం కోర్టులో ఉండనే ఉందనే సాకును చూపవచ్చు. ఆస్తిని మేజిస్ట్రేట్‌పరం చేస్తామని చెప్పవచ్చు. ఆయన అందులోకి హిందువులను గాని ముస్లింలను గాని ప్రవేశింపనీయరని చెప్పవచ్చు. పూర్వపు యథాస్థితిని సమకూర్చే విషయం ఆయన న్యాయపరమైన విజ్ఞతకు వదలివేస్తున్నామని చెప్పవచ్చు. నేను ఈ సందర్భంగా గట్టిగా చెప్పదల్చుకున్నదేమంటే ప్రభుత్వం నుండి నాకు గాని, ఆ మేజిస్ట్రేటుకు గాని తిరిగి యథాస్థితిని పునరుద్ధరించమని ఆదేశాలు పంపటం న్యాయవిరుద్ధమవుతాయి. ఆ విషయంలో తుది నిర్ణయం ఆ మేజిస్ట్రేట్ చట్టపరమైన విజ్ఞతకే వది లేయాల్సి ఉంటుంది. ఒక చట్ట సమ్మతంకాని చర్యకు పూనుకోరాదు– అదీ విషయం కోర్టు ముందున్నప్పుడు.

నిజమే. పూర్వపు స్థితిని పునరుద్ధరించటం యోగ్యమైన విషయమే. అయితే దానిని మనం సంతృప్తిని తెచ్చే ఓ దివ్యమైన కీర్తికి ఆలవాలం చేయరాదు. ఇన్నాళ్లూ నేను ఘటనా స్థలంలోనే ఉంటూ ఏ విధమైన సహాయ సహకారాలు లేకుండా పరిస్థితిని చక్కదిద్దుకుంటూ వస్తున్నా. ఇవ్వాళ వాళ్లు బయట ఇస్తున్న నినాదమేమంటే– 'నయా అన్యాయ్ కర్నా ఛోడ్ దో–నాయర్! భగవాన్‌కా ఫాటక్ ఖోల్‌దో (నూతనంగా అన్యాయాన్ని చేపట్టకు– నాయర్! భగవంతుని తలుపులు తెరుచుకోనీ) నేనీ ద్వేషభావాన్ని సంయమనంతో, ఆవేదనకు దూరంగా భరిస్తూ వస్తున్నా. అయితే నిత్యం నన్ను తిడుతూ, నన్నూ మొత్తం అధికార యంత్రాంగాన్ని బాగా ఇరుకున పెడుతున్న ఈ గుంపు పట్ల ఎందుకు సుతిమెత్తగా వ్యవహరించాలో అర్థం గాకుండా ఉంది. ఇంత జరుగుతున్నా నేనింకా శాంతి వచనాలే ఎందుకు



వారధి నిర్మాణం

వల్లిస్తున్నానంటే ఈ చట్ట వ్యతిరేక చర్యల వల్ల సంభవించిన పరిస్థితిలోని తీవ్రతను, చిక్కును, స్థితిని ప్రభుత్వం కంటే తక్కువగా అనుభవించటంవలన కాదు. ప్రాణహాని, ఆస్తినష్టం వాటిల్లకుండా, శాంతికి, ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన చెలరేగకుండా ఉండేందుకే నేనిలా చెప్పటం.

విగ్రహం అనేది తొలగించటాన్ని పోలీసు సూపరిండెంట్‌గాని, నేను గాని అంగీకరించజాలం. మా అంతట మేము చొరవ తీసుకొని ఆ పనిని నిర్వ హింప జాలం. దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వానికి నేను సూచించిన దాని ప్రకారమైతే శాంతిని, ప్రభుత్వ విధానాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఈ పరిష్కారాన్ని ప్రభుత్వం అంగీకరింపజాలక విగ్రహాలను తప్పక తొలగించాలనే నిర్ణయానికి వచ్చి దాని పర్యవసానాలను ఎదుర్కొ నేందుకు సిద్ధమైతే ఆ పనిని ప్రభుత్వ విశ్వాసాన్ని కోల్పోయిన నావంటి వానిపై ఆ బాధ్యత పెట్టటం సరైన ప్రభుత్వ నిర్ణయం కాబోదనీ, దాని అవసరమూ లేదని, ఆ సలహా ఇవ్వతగినది కాదనీ, చట్ట సమ్మతమూ కాదని భావించే నావంటి వానికి ఆ పనిని అప్పగించ రాదు. ఒకవేళ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనైనా సరే విగ్రహాన్ని తొలగించాలనే నిర్ణయానికి వచ్చి ఉన్నట్లయితే నా వివేచనకు అందని మంచిని గ్రహించగల అధికారిని నా స్థానంలో నియమించి నన్ను ఈ బాధ్యతల నుండి తప్పించ వలసినదిగా మనవి.

**తమ విశ్వసనీయుడు**

**కే.కే.నాయర్, ఐ.పీ.యస్.**

**'అయోధ్య 6 డిసెంబర్ 1992' పి.వి.నరసింహారావు (2006) రచన నుంచి**



చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ | జస్టిస్ ఏ.ఎస్.బోబ్డే | జస్టిస్ డి.వై. చంద్రచూడ్ | జస్టిస్ అశోక్ భూషణ్ | జస్టిస్ అబ్దుల్ నజీర్

# అయోధ్య శ్రీరామచంద్రుడిదే

అయోధ్యలోని 2.77 ఎకరాల వివాదాస్పద స్థలం రామలల్లాకే చెందుతుందని ఐదుగురు సభ్యులు ఉన్న సుప్రీంకోర్టు ధర్మాసనం నవంబర్ 9, 2019న చరిత్రాత్మక తీర్పు ప్రకటించింది. ఈ భూఖండాన్ని మూడు భాగాలుగా పంచాలంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ ఇచ్చిన తీర్పు సరికాదని కూడా అత్యున్నత న్యాయస్థానం తీర్పులో స్పష్టం చేసింది. ఇది మొత్తం రామునికే, అంటే రామలల్లాకు చెందుతుందని తేల్చింది. అయోధ్య హిందువులదేనని చెప్పడానికే ఎక్కువ ఆధారాలు ఉన్నట్టు కోర్టు నిర్ణయానికి వచ్చింది. అలాగే అయోధ్యలో ఆలయ నిర్మాణ బాధ్యతల కోసం మూడు మాసాలలోగా ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని సూచించింది. మసీదు నిర్మించుకోవడానికి అయోధ్యలోనే తగిన స్థలంలో ఐదు ఎకరాల భూమిని సున్నీ వక్ఫ్‌బోర్డుకు అప్పగించాలని కూడా కోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు నాటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నాయకత్వంలోని ఆ ధర్మాసనంలో జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్ఎ బాబ్డే, జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉన్నారు. వీరు 1045 పేజీల తీర్పు వెలువరించారు.

**ముఖ్యాంశాలు:**

హైకోర్టు ఇచ్చిన తీర్పు సమస్యను పరిష్కరించే అవకాశం లేకపోవడంతో సుప్రీంకోర్టు తీర్పును వెలువరించవలసి వచ్చింది. 2010 హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో 14 అప్పీళ్లు దాఖలయ్యాయి. ఏకబిగిన 40 రోజుల పాటు విచారించిన కోర్టు చరిత్రాత్మకమైనే తీర్పును వెలువరించింది. ఇందులో కొన్ని ఆధారాలను పరిగణనలోనికి తీసుకుంది. పురావస్తు శాఖ నివేదికను గౌరవించింది. శతాబ్దాలుగా హిందువులు ఆ స్థలంలో పూజాదికాలు చేసుకుంటున్న వాస్తవాన్ని కూడా మన్నించింది. అయితే ఇది స్థిరాస్థికి సంబంధించిన వివాదం. విశ్వాసాలు, నమ్మకాల ఆధారంగా కాకుండా సాక్ష్యాల ప్రాతిపదికన కేసును పరిష్కరిస్తున్నట్టు స్పష్టం చేసింది. మసీదు కింద 8–10 శతాబ్దం నాటి వలయాకార ఆలయం ఆనవాళ్లు కనిపించాయి, కానీ అవి ఇస్లాం నిర్మాణాలకు సంబంధించినవి కావని కోర్టు అభిప్రాయపడింది. మసీదు నిర్మాణం ఖాళీ స్థలం మీద జరగలేదని రుజువవుతున్నదని కూడా కోర్టు నిర్ద్వంద్వంగా వెల్లడించింది. అయితే 1949లో మసీదులో విగ్రహాలు పెట్టడం, 1992, డిసెంబర్ 6న బాబ్రీ కట్టడాన్ని కూల్చడం తప్పేనని కూడా స్పష్టం చేసింది.

విచారణలో ఉన్న స్థలం రామజన్మభూమి అని భావించడంలో ఎలాంటి సందేహం అక్కరలేదని, అయినా తాము విశ్వాసాల ఆధారంగా తీర్పు ఇవ్వడంలేదని, చట్టపరమైన ఆధారాలనే పరిగణనలోనికి తీసుకున్నామని

# కర్మయోగి పరా

‘యతో ధర్మః స్తతో జయః’ అన్న ఆర్యోక్తి నిజమైంది. ధర్మం జయించింది. రామ్‌లల్లాదే రామ జన్మభూమి అని, మరెవరికీ దానిపై హక్కు లేదని సర్వోన్నత న్యాయస్థానం ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం నవంబర్ 9, 2019న ఏకగ్రీవ తీర్పును వెల్లడించింది. అలా దశాబ్దాలుగా సాగుతున్న న్యాయ పోరాటానికి సర్వోన్నత న్యాయ స్థానం తెర దించింది. ఈ తీర్పు నేపథ్యంగా, రామ్‌లల్లా తరపున వాదనలు వినిపించిన న్యాయశాస్త్ర పితామహుడు, పరాశరన్ పేరు ప్రముఖంగా వినిపించింది. రామజన్మ భూమి వివాదం కేసులో ‘రామ్‌లల్లా విరాజమాన్’ పక్షాన న్యాయ పోరాటం సాగించిన పరాశరన్, అందుకే పుట్టారు, అందుకే జీవించారు అన్నట్లుగా 92 సంవత్సరాల వయసులో న్యాయ పోరాటాన్ని ముందుండి నడిపించారు. ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకోవాలి.

రామచంద్ర ప్రభువులానే పరాశరన్ మూర్తీభవించిన ధర్మానికి ప్రతిరూపంగానే కనిపిస్తారు. అందుకే, ఆయనతో సన్నిహిత సాంగత్యం ఉన్నవారు, ఆ నడక, ఆ నడత, ఆ మాట, ఆ సున్నితత్వం, ఆ కరుకుతనం, ఆ ధర్మబద్ధత, ధర్మసూక్ష్మాల అవగాహన, ప్రతిభ, పవిత్రత.. ఇలా ఏ కోణం నుంచి చూసినా రామచంద్ర ప్రభువే మన మధ్య కదలాడుతున్నారా! అనిపిస్తుందంటారు తెలిసినవారు. అందు వల్లనే 92 ఏళ్ల వయసులో ఆయన వరసగా 40 రోజులు కోర్టులో నిలబడి వాదనలు వినిపించగలిగారు. ఆయన వయసును దృష్టిలో ఉంచుకుని కూర్చుని వాదనలు వినిపించమని నాటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గొగోయ్ కోరినా, పరాశరన్ వృత్తి ధర్మానికి కట్టుబడి నిలుచునే వాదనలు కొనసాగించారు. ఒక్కసారి కూడా ఆయన సహనాన్ని కోల్పోలేదు. ముస్లిం పర్సనల్ లా బోర్డు తరపున వాదిస్తున్న న్యాయవాది రాజీవ్ ధావన్ తీవ్ర అసహనంతో చేతిలోని కాగితాలను చించివేసినా, కొన్ని అసంబద్ధమైన వ్యాఖ్యలు చేసినా పరాశరన్ మాత్రం ఎక్కడా గీత దాటలేదు. న్యాయ కోవిదుడిగానే కాదు, జ్ఞానపూరిత కర్మయోగిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు. చివరకు వాదనలు పూర్తయిన తర్వాత కోర్టు బయట రాజీవ్ ధావన్‌ను కలిసి ఆలింగనం చేసుకున్నారు. రామచంద్ర ప్రభువు ఆచరించిన మిత్ర ధర్మాన్నే కాదు, శత్రు

న్యాయమూర్తులు వెల్లడించారు. వివాదా స్పద స్థలంలోనే రాముడు జన్మించాడని హిందువుల విశ్వాసం. ముస్లింలకు ఆ అంశంలో విభేదం లేదు. వారు కూడా అదే చెబుతారు. అక్కడ సీతా రసోయి (సీతమ్మ వారి వంటిల్లు), రామ్ చబుత్ర, బందర్ గృహ ఉండడం ఆ ప్రాంతం మతపరమైన వాస్తవానికి దర్పణం పడుతోంది. ఆ స్థలానికి లాంఛనప్రాయంగా రాముడే యజమాని అని ధర్మాసనం తీర్పు చెప్పింది. అయినప్పటికీ సున్నీ వక్ఫ్‌బోర్డ్, హిందూ సంస్థ నిర్మోహి అఖాడా, రామ్‌లల్లా విరాజమాన్ అనే మూడు పక్షాల మధ్య స్థల వివాదానికి సంబంధించిన వ్యాజ్యంగానే దీనిని పరిగణిస్తున్నామని న్యాయమూర్తులు చెప్పారు.

ఈ తీర్పునకు పురావస్తు ఆధారాలను కూడా అత్యున్నత స్థానం ప్రాతిపదికగా తీసుకుంది. మసీదు కింద హిందూ శిథిలాలు ఉన్నట్టు పురావస్తు శాఖ తవ్వకాలలో బయటపడిందని, ఆ నిర్మాణం 12వ శతాబ్దానిదని వారు పేర్కొన్నారు. 1975-76లలో ఒకసారి, 2003లో అలహాబాద్ హైకోర్టు ఆదేశం మేరకు ఒకసారి అయోధ్యలో తవ్వకాలు జరిగాయి. భూమిలోని కట్టడపు గోడలను ఆధారం చేసుకునే మసీదును నిర్మించారు. ఆ హిందూ నిర్మాణానికి 17 వరసలలో ఐదేసి వంతున మొత్తం 85 స్తంభాలు ఉన్నాయి. కానీ ఆ హిందూ కట్టడాన్ని ఎందుకు ధ్వంసం చేశారో, దాని మీదే ఎందుకు మసీదు కట్టారో స్పష్టం కావడం లేదని తీర్పులో పేర్కొన్నారు.

ఇక తరతరాలుగా సాగుతున్న హిందువుల పూజాదికాలను కూడా కోర్టు పరిగణనలోనికి తీసుకుంది. మసీదు గుమ్మటాల వెలుపలి భాగంలో హిందువులు అప్రతిహతంగా పూజలు సాగించారని చెప్పడానికి పటిష్ట ఆధారాలు ఉన్నాయని కోర్టు అభిప్రాయపడింది. 1857లో గోడ నిర్మాణం జరిగింది. అయినా హిందువుల పూజలు ఆగిపోలేదు. దీనిని బట్టి నిర్మాణం బయటి భాగం హిందువుల అధీనంలోనే ఉన్నట్టు స్పష్టమవుతున్నది. లోపల కూడా 1857లో అవధ్ (అయోధ్య) ప్రాంతాన్ని ఆంగ్లేయులు అధీనంలోకి తెచ్చుకునే వరకు కూడా హిందువులు పూజాదికాలు సాగించారని కోర్టు విశ్వసించింది. అలాగే 16వ శతాబ్దం నుంచి 1857 వరకు కట్టడం లోపలి భాగం పూర్తిగా తమ అధీనంలోనే ఉన్నదని నిరూపించే ఆధారాలను ముస్లింలు ఇప్పుడు సమర్పించ లేకపోయారని కూడా అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. కానీ 1949 వరకు అందులో నమాజ్ జరిగిందని చెప్పే ఆధారాలు మాత్రం ఉన్నాయని పేర్కొన్నది.

మసీదులో విగ్రహాలు పెట్టడం (డిసెంబర్ 22, 1949) ద్వారా అక్కడ నమాజ్ జరిగే అవకాశం లేకుండా పోయింది. ఆ సంవత్సరం డిసెంబర్ 16 వరకు కూడా అక్కడ నమాజ్ జరిగిందని చెప్పేందుకు ఆధారాలు ఉన్నాయి. అలాగే డిసెంబర్ 6, 1992న మసీదును కూల్చారు. ఇది చట్ట విరుద్ధం. ఆ తప్పును సరిదిద్దాలి. మసీదును కోల్పోయిన ముస్లింలకు దక్కవలసిన హక్కులను కోర్టు విస్మరించలేదు. అది న్యాయం చేకూర్చినట్టు కాదు. ఇందుకోసం రాజ్యాంగం లోని 142 అధికరణం ఇచ్చిన అధికారాలను ఉపయోగించుకుంటున్నామని న్యాయమూర్తులు తెలిపారు.

వివాదాస్పద ప్రాంతం 1500 చదరపు గజాలు. ప్రార్థనా స్థలాన్ని చట్ట విరుద్ధంగా కూల్చినందున పరిహారం ఎలా ఉండాలని ఆలోచించి సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డుకు అయోధ్యలోనే తగిన చోట ఐదు ఎకరాలు ఇవ్వాలని ఆదేశిస్తున్నట్టు తీర్పులో చెప్పారు. భూమిపై నేరుగా ఎవరికీ కూడా కోర్టు అధికారం ఇవ్వలేదు. ఆ భూమిని కేంద్ర ప్రభుత్వ రిసీవర్‌కు అప్పగించాలని ఆదేశించింది. ఆ రిసీవర్ ట్రస్ట్‌కు స్వాధీన పరచాలి. బాబ్రీ కట్టడం గుమ్మటాల కింద భాగం, బయటి భాగం కూడా రామ్ లల్లా విరాజమాన్‌కు దక్కుతుంది. దీనిని కేంద్రం 3 మాసాలలోగా నియమించే ట్రస్ట్‌కు అప్పగించాలి.

–జాగృతి డెస్క్



సంజీవని ఓషధితో సౌమిత్రికి స్వస్థత

## శరన్



ధర్మాన్ని కూడా ధర్మబద్ధంగా పాటించారు. ఒక సందర్భంలో 'నేను మరణించే లోగా ఈ కేసును పూర్తి చేయాలి, అదే నా అంతిమ కోరిక' అని కోర్టులో పేర్కొన్న పరాశరన్ చివరకు, జీవిత సాఫల్యాన్ని పొందారు. తమిళనాడులోని శ్రీరంగంలో జన్మించిన పరాశరన్, తండ్రి బాటలో న్యాయవాద వృత్తిని చేపట్టారు. ఇంకా కుటుంబ వారసత్వాన్ని నిలబెడుతూ వేదవేదాంగాలను, పురాణ, ఇతిహాసాలను ఔపాసన పట్టారు. 1958లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించిన పరాశరన్, 1983-89 మధ్య కాలంలో అటార్నీ జనరల్‌గా పనిచేశారు. అయోధ్య, శబరిమల కేసులు సహా పలు హిందూ ధర్మ రక్షణకు సంబంధించిన కేసుల్లో వాదించిన పరాశరన్‌ను కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్, పద్మవిభూషణ్ బిరుదులతో సత్కరించింది.

సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించిన అనంతరం రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్, సర్ కార్యవాహ భయ్యాజీ జోషి స్వయంగా పరాశరన్‌ను కలిసి శ్రీరాముడి విగ్రహాన్ని బహుకరించారు. నిజంగా, ఆ తీర్పు పరాశరన్ రూపంలో రామచంద్ర ప్రభువు మనందరికీ ఇచ్చిన దివ్య కానుక.

– రాజనాల

రామాయణం ఒక కాలానికే సంబంధించినది కాదు. భారతీయుల పవిత్ర జాతీయ గ్రంథం. ఇది ఒక మతానికి చెందినది కాదు. ఒక సంప్రదాయానికి పరిమితం కాదు. ఒక కులానికో, మతానికో ప్రాతినిధ్యం వహించదు. మతాలు వేరైనా మనుషులు ఒక్కటే అన్నట్లు మానవుడు మనుగడ ఎలా సాగించాలి అని తెలిపే 'వ్యక్తిత్వ వికాస' కరదీపిక. సామాజిక, రాజకీయ నైతికత విలువల సుగుణధామం. నేటి పాలకులు, పాలితులు... ముఖ్యంగా యువత ఆచరించవలసిన, అనుసరించ వలసిన ఎన్నో అంశాలు, రహస్యాలు ఇందులో ఉన్నాయి. 'ఫలానా రాజ్యం తెస్తాం/ స్థాపిస్తాం' అనే నేటి నేతలు, ఏలికలు మొదట 'రామరాజ్యం' గురించి తెలుసుకోవాలి. రామాయణాన్ని విమర్శించేవారు, వ్యాఖ్యానించేవారు అందులోని సమరసత, సమత, మమత తదితర అంశాల పట్ల అవగాహనం పెంచుకోవాలి.



# రామరాజ్యం అంటే...!

ఆదర్శజీవనానికి,భారతీయ సంస్కృతికి ఉజ్జ్వలమైన జ్ఞానశిఖ శ్రీమద్రామకథ. చతుర్వేదసారంగా భావించే రామాయణం ఎన్నో కలాలను, గళాలను పునీతం చేసింది. ఎంత పాడుకున్నా అంతులేని కావ్యం. ఎన్నిమార్లు విన్నా, ఎందరు రాసినా నవ్యాతి నవ్యం శ్రీమద్రామాయణం. 'రామ+అయనం' అంటే 'రాముని మార్గం' అని అర్థం. అంటే.. ఎదురైన సమస్యలను రాముడు ఎలా అధిగమించాడో తెలుసుకుని అనుసరించగలిగేదని పెద్దలు చెబుతారు. 'రామ' అంటే స్త్రీ అని అర్థం కనుక, సీత చూపిన ఉత్తమశీల మార్గంగానూ రామాయణ శబ్దాన్ని అన్వయిస్తారు. 'సీతాయాశ్చరితం మహత్' (సీతకు సంబంధించిన మహనీయ చరిత్ర) అనే ప్రశస్తి ఉంది. అలా రామాయణ శబ్దం సీతారాములకు వర్తిస్తుంది.

ధర్మానికి పట్టుకొమ్మే రామరాజ్య స్థాపన. దీనినే ఆధ్యాత్మిక రాజ్యమని చెబుతారు. రామరాజ్యంలో ఏకాత్మభావన,స్వేచ్ఛ, సమైక్యత అనే మూడు లక్షణాలను ప్రధానంగా చెబుతారు. ఏకాత్మ భావన ధార్మికత వల్ల, ధార్మిక భావన ఆధ్యాత్మిక చింతన ద్వారా వస్తుంది. కనుక ఆధ్యాత్మికత అత్యంత అవసరమని అంటారు. స్వేచ్ఛాయుత జీవితం అంటే స్వచ్ఛందమయ జీవితమే తప్ప స్వైర ప్రవృత్తి, విశృంఖలత్వం కాదు. స్వేచ్ఛను ఆధ్యాత్మికత నియంత్రిస్తూ ఉంటుంది. సమైక్యతను సంఘటన అనీ అనవచ్చు. సమష్టి భావనతో అసాధ్యాలను సుసాధ్యం చేయవచ్చన్నది రామరాజ్య సందేశం.

వాల్మీకి విరచిత రామాయణ కావ్యం అత్యంత రమణీయమే కాక మానవాళికి అనుసరణీయం. రాముని గుణగణాలు మహోన్నతాలు. మానవ జాతికి ఆదర్శాలు. రాముడు సత్యసంధుడు, ధర్మజ్ఞుడు, జ్ఞానసంపన్నుడు, కృతజ్ఞుడు, ప్రజాహితరతుడు, యశస్వి, స్థిరచిత్తుడు, సమదర్శనుడు, సమతామూర్తి, త్యాగశీలి.




డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్


ప్రజాభిప్రాయం మేరకే అధికారాన్ని వారసులకు అప్పగించిన సౌజన్యశీలి. ఈ విషయంలో తండ్రి దశరథుడి ఆదర్శాన్ని తు.చ.తప్పక పాటించాడు. వృద్ధాప్యపు ఛాయలు కనిపించిన దశరథుడు రాజులు, మంత్రులు, పురోహితులు, రాజ్యంలోని ప్రముఖులను సమావేశ పరచి 'వృద్ధుడినవుతున్నాను. సంప్రదాయం ప్రకారం జ్యేష్ఠుడు రాముడిని యువరాజ పట్టాభిషిక్తుడిని చేయాలనుకుంటున్నాను. నా ఆలోచన సమంజమనిపిస్తే ఆమోదించండి. లేదా ప్రత్యామ్నాయం చూపండి' అని కోరాడు. లవకుశుల విషయంలో శ్రీరామచంద్రుడూ ఇదే సంప్రదాయాన్ని పాటించాడు. జ్యేష్ఠుడు రాజ్యాధికార అర్హత కలిగి ఉన్నా అధికార బదిలీ (పట్టాభిషేకం)కి ప్రజామోదాన్ని కోరడం నభూతో న భవిష్యతి. నేటి పాలకుల విషయంలో అది ఊహకు అందని అంశంగా భావించాలి.

'పాలకుల శక్తి సామర్థ్యాలు, వారి నడవడిపైనే ప్రజాసంక్షేమం ఆధారపడి ఉంటుంది. ఏలిక విజ్ఞానవంతుడైతే చాలదు. ధర్మపరుడు కూడా కావాలి' అని రామాయణం చెబుతోంది. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యమిచ్చిన రాముడు, 'ధర్మ, ప్రజాభిమతానికి విరుద్ధమైన అంశాల జోలికి పోలేదు. పాలనారథం సాగడంలో మంత్రులు, అధికారులకు స్వేచ్ఛనిచ్చాడు. జనాభిప్రాయ, జనవాక్య సమీకరణే కాదు వాటిని గౌరవించే సత్ సంప్రదాయాన్ని పాదుకొల్పాడు. కీలక అంశాలలో నిర్ణయాలు తీసుకునే ముందు ప్రజాబాహుళ్యంతో సంప్రదించేవాడు.

పాలన సక్రమంగా సాగేందుకు ఆర్థిక వనరులు అవసరం. అలా అని ప్రజలపై పన్నుల భారం మోపకూడదు. అధిక పన్నులు ప్రజలకు భారమే కాక వాటి ఎగవేతకు ఆస్కారం ఉంటుంది. పరిమిత స్థాయిలో సుంకాల విధింపు వల్ల కోశాగారం కళకళలాడుతుందన్నది రాముని రాజనీతిజ్ఞత. అందుకే 'ప్రజలపై అనవసర పన్నుల భారం మోపడం లేదు కదా?' అని భరతుడిని ప్రశ్నించాడు. జీతభత్యాలపై ఆధారపడే ఉద్యోగులకు, సైనికులకు సకాలంలో ప్రతిఫలం అందు తోందా? అని ఆరా తీశాడట. 'ఆదాయ వ్యయాల మధ్య

సమతూకం పాటించాలి. అపాత్రదానాలు కూడదు' అని హితవు పలికారు. ఆధునిక కాలంలో ప్రజాకర్షక/ఉచిత పథకాల వల్ల ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులపై శ్రీరామచంద్రుడు ఆనాడే ఇలాంటి హెచ్చరిక చేశారని వ్యాఖ్యానించుకోవచ్చు.

వనవాస సమయంలో రుషులు, మునులు తాము ఎదుర్కొంటున్న రాక్షస బాధలను వివరించినప్పుడు... స్వీయరక్షణ, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా సంక్షేమం ప్రధానమని రుజువు చేశాడు. 'ప్రజాక్షేమానికి బాధ్యత వహించని రాజు మహాపాపి అని మన రాజశాస్త్రం చెబుతోంది. ఈరోజు వరకు నేను మీకు సరైన రక్షణ కల్పించలేకపోయాను. సజ్జన రక్షణ, దుర్జనే శిక్షణ చేపడతాను. అంతవరకు అయోధ్య ప్రవేశం చేయను' అని భీషణ ప్రతిన బూనాడు. సాంకేతికంగా చూస్తే ఆయన రాజు కాదు. రాజభోగాలు అనుభవించడంలేదు. అధికారం ఇచ్చే హక్కు లేవీ ఆయన వద్దలేవు. అయినా రాజుకు సంబంధించిన కర్తవ్యం, బాధ్యతలను విస్మరించలేదు. పైగా ఆపన్నులను ఆదుకోవడం క్షత్రియధర్మంగా భావించాడు.

రామరాజ్యం గురించి వాల్మీకి మహర్షి వర్ణించిన ప్రకారం... అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాల భయం లేదు. ప్రతి ఒక్కరికి గౌరవనీయ బ్రతుకుతెరువు ఉన్నందున అక్రమ మార్గంలో ఆర్జనకు తావుండేది కాదు. రాజు ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడం వలన నిత్యారోగ్యం వర్ధిల్లేది. పెద్దలు సజీవులుగా ఉండగా పిన్నలు కాలం చేసేవారు కాదు.

## సమష్టి, సమతా భావన

సమష్టి సహకారంతో ఎంతటి విపత్తునైనా అధిగమించవచ్చని, ఎలాంటి కార్యాన్నయినా సాధించవచ్చని నిరూపించాడు శ్రీరాముడు. రాక్షస సంహారం అందుకు ఉదాహరణ. తానే రాక్షసులను సంహరించగల ధీశాలి అయినా, అందరిని కలుపుకొని వెళ్లాడు. ఆ విజయంలో అందరికి పాలు పంచాడు. విజేయుడైన తర్వాత లంకా రాజ్యాన్ని ఆక్రమించాలని, సామ్రాజ్య విస్తరణ చేపట్టాలని భావించలేదు. తాను ఓడించిన రాజులు తన ఆదుపాజ్ఞలలో ఉండాలని కోరుకోలేదు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కర్తవ్యంగానే భావించాడు. లంకను వారసులకే (విభీషణుడు) అప్పగించాడు. తన అవిక్ర పరాక్రమాన్ని దుర్వినియోగం చేయలేదు. పాలితుల కోపం ఎన్ని త్యాగాలనైనా మౌనంగా భరించాడు తప్ప ఇతరులను తప్పు పట్టలేదు, నిందించనూ లేదు.

నాగరీకుడి నుంచి ఆటవికుడు, ఉడత నుంచి జటాయువు, సామాన్య వీరుని నుంచి మహాయోధుడి వరకు ఒకే భావన. అదే సమత. ఆయనకు తండ్రి దశరథుడు ఎంతో ప్రత్యర్థి దశకంఠుడూ అంతే. ఆపదలో ఉన్నవాడు, శరణాగతి కోరిన వాడు పగవాడైనా అభయానికి అర్హుడన్నది రామతత్త్వం. 'మిత్ర భావంతో ఆశ్రయించిన వారిని ఎన్నటికి కాదనను' (మిత్ర భావేన సంప్రాప్తం సత్యజ్ఞేయం కథంచన...) అంటాడు శ్రీరామచంద్రుడు. వర్తమాన సమాజానికి ఇది అత్యంత ముఖ్యాంశంగా చెప్పవచ్చు

## కృతజ్ఞతాభి రాముడు

ఇతరుల నుంచి వంద అపకారాలు ఎదురైనా పట్టించుకోని శ్రీరాముడు, ఎవరి వల్ల ఏ చిన్న ఉపకారం పొందినా ఎంతో సంతుష్టి చెంది, కృతజ్ఞత చాటేవాడట. సీతాపహరణంతో దారితెన్నూ తెలియక ఆరాటపడుతున్న సోదర లక్ష్మణ సమేత రాముడికి శబరి ఆతిథ్యం ఇచ్చి, హనుమ సుగ్రీవుల గురించి చెబుతుంది. ఆ మాట సాయానికే ఆర్ద్రుడైన ఆయన,'దిక్కుతోచక పరితపి స్తున్న మాకు దిశానిర్దేశం చేసిన నీవు చల్లని నదీమ తల్లివై మానవాళిని తరింపచేస్తావు' అని వరమిచ్చాడు. అది ఆయన కృతజ్ఞతాభావానికి నిదర్శనం. సీతాపహరణ సమయంలో రావణుడిని ఎదిరించి నేలకూలిన జటాయువును చూసి దుఃఖంతో చలించిపోయాడు. 'సీతాపహరణం కంటే నా కోసం జటాయువు మరణించడమే ఎంతో బాధ కలిగిస్తోంది లక్ష్మణా!' అని విలపిస్తూ. ఆ పక్షి పట్ల కృతజ్ఞతా భావంతో అంతిమ సంస్కారం నిర్వహించాడు.

అధికారం, ఆస్తుల కోసం అన్నదమ్ములు పగలు పెంచుకుంటున్న కలికాలంలో రాముని సోదర ప్రేమ కనువిప్పు కలిగించాలి. రాముని సోదర ప్రేమ అసాధారణం. చిన్నతనం నుంచి తమ్ములను అత్యంత ప్రేమగా చూచుకుంటూ సంరక్షించేవాడు. తనకు లభించిన ఉత్తమ ఆహారం, అమూల్య వస్తువులను వారిక అందచేసిన తరువాత స్వీకరించేవాడు.

**'భ్రాతృ పుత్ర న యౌచాపి / ద్రష్టవ్యేచ విశేషతః**
**త్వమా భరత శతృఘ్నే / ప్రాణైః ప్రియత కామమ'**

'జానకీ! నా సోదరులైన భరత శత్రుఘ్నులు నాకు ప్రాణాధిక ప్రియులు. కనుక నీవు వారిని నీ సోదరులుగాను, పుత్రులుగాను ప్రేమపాత్రులు గాను చూచుకోవాలి) అని సూచించాడు. 'రాజ్యాధికారాన్ని తిరిగి స్వీకరించేందుకు మీరు అంగీకరించేంత వరకు ఈ పర్ణశాల ఎదుట ధర్భాసనంపై అన్నపానీయాలు ముట్టకుండా కూర్చుంటాను' అని భరతుడు అన్నప్పుడు, రాముడు మృదువుగా తిరస్కరించాడు. 'మన తండ్రి నాకు అనుగ్రహించింది వనవాసం. దానిని ముగించుకుని తిరిగి వస్తాను కదా! అంతదాకా రాజ్యాన్ని జాగ్రత్తగ చూసుకో?' అని అనునయించాడు.

యుద్ధరంగంలో లక్ష్మణుడు మూర్ఛిల్లినప్పుడు ఆ దుఃఖంతో రాముడు...

**'దేశే దేశే కళత్రాణి దేశే దేశే చ బాంధవాః**
**తంతు దేశం న పశ్యామి యత్ర భ్రాతా సహోదరః'**

ఏ దేశంలోనైనా భార్యలు లభించవచ్చు. ఏ దేశంలోనైనా బంధువులు




**రావణ సంహారం**

లభించవచ్చు. తనతో పుట్టిన సోదరుడు మాత్రం ఏ దేశంలోనూ లభించడు) అంటాడు. రామరాజ్యంలో బాంధవ్యాలకు గల విలువలకు ఇదో ఉదాహరణ. కనుకనే రాముడిని వాల్మీకి 'సర్వశాస్త్రార్థ తత్త్వజ్ఞ' అని, సుగుణాభిరాముడని ప్రస్తుతించారు.

అంతటి ఉదాత్త లక్షణాలు గల మర్యాదా పురుషోత్తముడు కనుకనే, శ్రీరాముని దర్శింపని వాడును, ఆయన దృష్టికి రానివాడు తనును తాను దురదృష్ట వంతుడిగా భావించుకుంటూ, నిందించుకుంటాడు (యశ్చ రామం న పశ్యేత్తు యం చ రామో న పశ్యతి/నిందితస్స జనో లోకే స్వాత్మాప్యేనం విగర్హతే) అంటారు. శ్రీరాముని ప్రజాభిమానం, ఆయన పట్ల ప్రజానీకానికి గల ఆదరాభిమానాలకు ఇదొక చక్కటి నిదర్శనంగా చెబుతారు. కవి సమ్రాట్ విశ్వనాథ తమ కృతికి పేరుపెట్టినట్లు 'రామాయణం కల్పవృక్ష'మే. ఈ మహాకావ్యం శాశ్వత ధర్మానికి కేంద్రం. త్యాగభావానికి, త్యాగశీలతకు నిలయం, నిత్య సంపదకు స్థావరం. జడత్వానికి, భవరోగానికి దివ్యౌషధం. రసజ్ఞానికి రమణీయ కావ్యం. సామాన్యులకు అందమైన కథ. నీతివేత్తలకు నీతిశాస్త్రం.యోగులకు యోగశాస్త్రం, మంత్రసాధకులకు మంత్రరాజం మహిమాన్వితం, ముముక్షువులకు మోక్షప్రదం. సర్వజన శ్రేయోదాయకం, సర్వమంగళప్రదం. ★

# జాగృతి.. ఒక మేలుకొలుపు.. ఒక వేకువ పిలుపు..



జాగృతిని చదువుదాం.. చదివిద్దాం..
జాతీయ భావనను బలోపేతం చేద్దాం..
సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుందాం..



జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

విడి ప్రతి
రూ.20/-

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

## రిజిస్టర్డ్ పార్సిల్ సదుపాయం కోసం...

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్ (మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/- + మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ. 624/- )

వెల : రూ.1474/-
https://payit.cc/S32796

**సూచనలు :**

- మీ చందాని చెల్లించేటప్పుడు పూర్తి చిరునామాని పిన్‌కోడ్, ఫోన్ నెం.తో సహా వ్రాయాలి.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీ ఫోన్ కి CP-JAGRIT అనే ఐ.డి.తో ఎస్.ఎమ్.ఎస్. వస్తుంది. ఆ వెంటనే పత్రిక అందుతుంది.
- పత్రిక అందకపోయినా, మీ చిరునామాలో తేడాలున్నా మీ చందా నెం. లేదా ఫోన్ నెం. వివరాలతో మా కార్యాలయానికి ఉ॥11 గంటల నుండి సా॥6 గంటల మధ్య ఫోన్ చేయగలరు.

Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,
Hyderabad
IFSC : UTIB0002157,
PAN : AAATJ3829L

ఇతర వివరాలకు సంప్రదించండి
సర్క్యులేషన్ మేనేజర్ : 040-27561453 / 9959997013

jagritiweekly.com  facebook.com Jagriti Telugu Weekly  youtube.com/@Jagrititv  3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.



అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంతో మమేకమైన మరొక పేరు అశోక్ సింఘాల్. కరసేవ వేళ లాఠీదెబ్బల కారణంగా నెత్తురోడుతున్న తలతో సింఘాల్ ఫోటోలు కనిపించినప్పుడు దేశం విస్తుపోయింది. నిప్పులు కురిసినట్టు ఉండే ఉపన్యాసాలు, తిరుగులేని ఉద్యమ వ్యూహం ఆయన సొంతం. భారతీయ జీవన విధానానికి ఆత్మ గౌరవ స్పృహను అద్దిన విశ్వహిందూ పరిషత్ కోసం ఆయన రెండు దశాబ్దాలు శ్రమించారు. కార్యదర్శిగా, కార్యనిర్వాహక అధ్యక్షునిగా, అంతర్జాతీయ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవ ఎనలేనిది. ఆరున్నర దశాబ్దాల పాటు ఆయన హిందూ సమాజ ఉద్ధరణకు పాటుపడ్డారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సింఘాల్‌ను స్మరించుకోవడం మనందరి బాధ్యత.

# అయోధ్య.. అశోక్ సింఘాల్

**హిం**దువులంతా కలసికట్టుగా సాగించిన ఈ ఉద్యమానికి రామ జన్మభూమి న్యాస్ అధిపతి రామచంద్ర పరమహంస 1934లో శ్రీకారం చుట్టారనీ, విశ్వహిందూ పరిషత్ నాయకుడు అశోక్ సింఘాల్ (1926–2015) ఆకృతి ఇచ్చారనీ, బీజేపీ నాటి అధ్యక్షుడు లాల్ కృష్ణ అద్వానీ ఉద్యమాన్ని రథంతో దేశవ్యాప్తం చేశారనీ అనేవారు. ఉద్యమానికి పెద్ద కదలికను తెచ్చినదే 1984 నాటి ధర్మ సంసద్. ఆనాడు వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సింఘాల్ ఆ సంసద్ పేరుతో సాధుసంతులను ఒక వేదిక మీదకు తెచ్చారు. తరువాత ఆయన పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షుడయ్యారు. తరువాత కాలమంతా సాధుసంతులకు, అయోధ్య ఉద్యమంతో సంబంధం ఉన్న అన్ని హిందూ సంఘాలకు మధ్య వారధిగా గొప్ప పాత్రను సింఘాల్ పోషించారు. 1989 నాటి పార్టీ ఎన్నికల ప్రణాళికలో అయోధ్య అంశాన్ని చేర్పించిన ఘనత కూడా ఆయనదేనని చెబుతారు. అప్పుడు అద్వానీయే బీజేపీ అధ్యక్షుడు. ఆ విధంగా హిందుత్వ జాతీయవాదం చుట్టూ భారత రాజకీయాలు తిరగక తప్పని పరిస్థితి ఏర్పడింది.

ఆగ్రాకు చెందిన సింఘాల్ బాలాసాహెబ్ దేవరస్, భావురావ్ దేవరస్ అడుగుజాడలలో ఆర్‌ఎస్‌ఎస్‌లో పనిచేశారు. గోరఖ్‌పూర్, బెనారస్ వంటి ప్రాంతాలలో ఆయన సంఘ విస్తరణకు కృషి చేశారు. అత్యవసర పరిస్థితి కాలంలో ఏబీవీపీ విస్తరణ పనిలో ఉన్నారు. అప్పుడే జైలుకు కూడా వెళ్లారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ పట్టా తీసుకున్న సింఘాల్ క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో సంఘ్‌లో చేరారు. ఢిల్లీ, హరియాణా ప్రాంత ప్రచారక్‌గా పనిచేశారు. 1980లో ఆయనకు వీహెచ్‌పీ బాధ్యత అప్పగించారు. అదెంత సరైన నిర్ణయమో తరువాత తెలిసింది. ఆయన ఈ బాధ్యత స్వీకరించిన తరువాత ఎదుర్కొన్న పెద్ద సమస్య మీనాక్షిపురం మతాంతరీకరణలు. అక్కడ రెండువందల హిందూ దేవాలయాలను దళితుల కోసం నిర్మించిన తరువాత మతాంతరీకరణలు ఆగిపోయాయని సింఘాల్ చెప్పారు. సమస్యని ఆ విధంగా పరిష్కరించారాయన. తరాతరాలుగా హిందూ సమాజం ఎదుర్కొంటున్న సమస్యను సామాజిక దృష్టితో దర్శించి పరిష్కరించడానికి తన వంతు ప్రయత్నం చేశారాయన.


1984లో సింఘాల్ నేతృత్వంలో జరిగిన ధర్మ సంసద్‌కు (ఢిల్లీ) అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అందులో మొదటిది హిందుత్వ పునరుజ్జీవనోద్యమానికి



మహాసామ్రాజ్య పట్టాభిషిక్తుడు రామచంద్రుడు

తీసుకోవలసిన చర్యల గురించి సాధుసంతులు ఒకే వేదిక మీద చర్చించారు. అయోధ్య ఉద్యమానికి ఊపు తేవడం గురించి ఇక్కడ మంచి చర్చ జరిగింది. అయోధ్యతో పాటు కాశీ, మధురలలో కూడా హిందువులు హక్కుల ప్రకటించుకోవడం గురించి ఇక్కడ ప్రస్తావనకు వచ్చింది. తరువాత ఆయనే అయోధ్య ఉద్యమానికి అగ్రనేతగా ఎదిగారు. 1986లో సింఘాల్ వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి దాదాపు ఆరేళ్లు ఉద్యమాన్ని తిరుగులేని రీతిలో నడిపించారు. అందులో ముఖ్యమైన శిలాపూజ కూడా ఆయన నాయకత్వంలోనే జరిగింది. దీనితోనే అయోధ్య ఉద్యమం గ్రామగ్రామానికి చేరింది. రాజీలేని ధోరణిని అనుసరించారు. వాజపేయి నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మందిర నిర్మాణానికి ఎలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా ఆయన ఆమరణ నిరాహార దీక్షకు ఉపక్రమించారు. అయోధ్య అంశం, కరసేవకుల పట్ల మీడియా చూపిస్తున్న వైఖరిలో కుట్ర ఉన్నదనే ఆయన నమ్మారు. బీబీసీనీ, కొందరు భారతీయ పత్రికారచయితలు కూడా ఇందుకు బాధ్యులని ఆయన దుయ్యబట్టారు. 1990 నాటి కరసేవా కార్యక్రమాన్ని సింఘాల్ ముందుండి నడిపించారు. అప్పుడే కరసేవకుల మీద ములాయం సింగ్ ప్రభుత్వం కాల్పులకు ఆదేశించింది.

– జాగృతి డెస్క్


22 జనవరి 2024 అయోధ్యలో
బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న
సందర్భంగా హిందూ బంధువులందరికి
శుభాకాంక్షలు...
DR. R. RAVINDRANATH REDDY
BJP State Executive Member,
Telangana
DR.R.PARIJATHAM
MD.DGO
RAHUL
MULTI SPECIALITY HOSPITAL
DR. MANISHA REDDY
MBBS, MD, IDPCCM
PAEDIATRICS & GOLD MEDALIST
Regd. No. 0471
DR. HARIN REDDY ILLURI
MBBS, MS, FMAS, GENERAL&
Laparoscopic Surgeon)
Regd. No. 08900
SERVING TO THE PEOPLE SINCE 45 YEARS
RAHUL MULTI SPECIALITY HOSPITAL
KOTHAKOTA - 509381 , Wanaparthy Dist.

# లక్ష దీపోత్సవము

2024 జనవరి 22న అయోధ్య శ్రీ రామ జన్మభూమిలో నిర్మితమైన భవ్య మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగబోతోంది. ఈ సందర్భంగా 22 జనవరి 2024 న **వనస్థలిపురంలోని ఎన్.జీ.ఓస్ కాలనీ నాగార్జున స్కూల్** ఎదురుగా **శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ మైదానంలో సాయంత్రం 6 గం.లకి** లక్ష దీపోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సుమారు 10 వేల మంది హాజరవుతారు. సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత ప్రముఖ్ అప్పాల ప్రసాద్ ముఖ్య వక్తగా పాల్గొంటారు. మనమందరం పాల్గొని శ్రీరాముని కృపకు పాత్రులమవుదాం.

**శ్రీ రాముని దయతో నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం...**



# NAAGARJUNA®

SINCE 1991

## GROUP OF SCHOOLS

**SPECTACULAR RESULT IN S.S.C 2022-23**

**GPA 10/10**

SUCCESS STRIKES LIKE A FLASH OF LIGHTNING

**IIT OLYMPIAD (A/C Campus)**

**45**

SPECTACULAR RESULT IN S.S.C 2022-23

| GPA (GRADE POINTS AVERAGE) | 10 | 9.8 & Above | 9.7 & Above | 9.5 & Above | 9.0 & Above |
|---|---|---|---|---|---|
| NO. OF STUDENTS | 45 | 96 | 142 | 200 | 398 |

Total 10 Points in all Subjects **1560**

## Salient Features

- Integrated ICSE / CBSE / SSC Syllabi.
- Exclusive Campus with A/C Classrooms and comfortable seating.
- Multiple periods with Main & Associate faculty in MPC / BPC.
- Well Qualified & Experienced faculty selected through objective tests.
- Evaluation, analysis, remedial measures by mock IIT & NEET Test every week.
- First hand knowledge away from the classroom by educational field trips.
- Real time tracking & bench marking of academic performance through online assessments.
- Online Tracker for parents to pursue ward's Home Work & Academic performance.
- Our Montessori school is a dreamland: PARENTAL LOVE AND TENDER CARE.
- Play - Way method of teaching for experiencing the joy of learning.



SCIENCE LAB



TRANSPORT



MEDITATION & YOGA



LIBRARY



LANGUAGE LAB



SPORTS



PLAY HALL



COMPUTER LAB




PERSONALITY DEVELOPMENT

| VANASTHALIPURAM | HASTINAPURAM | MANSOORABAD | NGO'S COLONY | MEERPET | KARMANGHAT | MEDCHAL |
|---|---|---|---|---|---|---|
| 703 666 3006 | 703 666 9944 | 703 666 3061 | 703 666 3009 | 703 666 3031 | 703 666 3016 | 9154609333 |

Reach Us @ 900 000 1296 / 703 666 3011 : ngsnhs@gmail.com www.naagarjunaschools.co.in FOLLOW US

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 10

